50884

శ్రీమద్వాల్మీకిరామాయణ కల్పవృక్షము


సుందర కాండము



విశ్వనాథ సత్యనారాయణ


శ్రీమద్రామాయణ కల్పవృక్షము-

సుందర కాండము




విశ్వనాథ సత్యనారాయణ

సర్వహక్కులు :
గ్రంథకర్త కుమారులవి



ఆఱవ ముద్రణ : 1992
ప్రతులు : 2000




ధర : రూ. 55/-.
లైబ్రరీ ప్రతి : రూ. 80/-

D.T.P., Printing
INDIA BLOCK MAKERS
VIJAYAWADA - 520 003.

ప్రతులకు:

విశ్వనాథ పబ్లికేషన్స్
విశ్వనాథపురము,
మారుతీనగర్, విజయవాడ - 520 004.



This Book is Published with the financial assistance of

TIRUMALA TIRUPATI DEVASTHANAMS

under their Scheme aid to publish relegious books.

ఒక్కమాట

విశ్వనాథ సత్యనారాయణగారు 1895 సెప్టెంబరు 10న (అనగా మన్మథ నామ సంవత్సర భాద్రపద బహుళ షష్ఠి) కృష్ణాజిల్లా నందమూరు గ్రామంలో జన్మించారు.

1976 అక్టోబరు 18న (అనగా నలనామ సంవత్సర ఆశ్వయుజ బహుళ దశమి) పరమపదించారు. హారీత సగోత్రీకుడైన వీరి తండ్రి శోభనాద్రిగారు, తల్లి పార్వతమ్మగారు.

ఈ కల్పవృక్ష రచన 1932 ప్రాంతాలలో ప్రారంభింపబడింది. 1944లో నాటి ముక్త్యాల జమీందారుగారి ద్రవ్య సహాయంతో బాలకాండ ప్రథమ ముద్రణ అయింది. 1944 ప్రాంతాలలోనే అయోధ్యకాండ కూడా పూర్తయింది. దానిని కూడా ముక్త్యాల వారే ముద్రింపించారని వినికిడి. 1950 ప్రాంతాలలో అరణ్య, కిష్కింధకాండలు పూర్తి అయినాయి. వాటిని ఎలాగో అలాగ విశ్వనాథవారే ముద్రింపించుకో గలిగారు.

1950 నుంచి 1962 వరకు సుందర, యుద్ధకాండల రచన సాగింది. సుందరకాండ తొలిముద్రణ 1956. యుద్ధకాండ తొలిముద్రణ 1962 నవంబరు. ఇవికూడా విశ్వనాథవారు స్వయంగా ముద్రించినవే. 1970లో ఈ మహాకావ్యానికి భారతీయ జ్ఞానపీఠం వారి లక్షరూపాయల బహుమతి లభించింది.

1976లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు, విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావుగార్ల కృషి వలన ఐదవ ముద్రణకు ప్రభుత్వ సహాయం కొంత లభించింది. అప్పుడు విశ్వనాథవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థాన కవి.

ఐదవ ముద్రణ ప్రతులు అయిపోయి చాలాకాలం అయింది. ఎంతో మంది ఔత్సాహికులు రామాయణ కల్పవృక్షం ప్రతులు కావాలి, కావాలి అని అడుగుతున్న ప్పటికీ- పెరుగుతున్న ధరలకి తట్టుకోలేక ఇంత పెద్ద కావ్యాన్ని ముద్రించటానికి పూనుకోలేక పోయాము.

మా నాయనగారైన విశ్వనాథ సత్యనారాయణగారిచే "తొలుతటి జనుస్సు లందలి చెలిమికాడు"గా వర్ణింపబడిన (భ్రష్టయోగి-ఖండకావ్య సంపుటి- అంకిత పద్యాలు) శ్రీ జువ్వాడి గౌతమరావుగారు ఇంతలో మాకు అండగా నిలిచారు. మరి కొంతమంది సహృదయ వదాన్యులు ద్రవ్యసంపత్తి నందించారు. వారి సహాయ సంపత్తులతో ఈ అరవ ముద్రణము ఆంధ్రపాఠకలోకం ముందుంచగలు గుతున్నాము. వారి పేర్లు గ్రంథముచివర ముద్రింపబడి ఉన్నవి. వారికి మేము సర్వదా కృతజ్ఞులము. వీరంతా కలిసి మాకు కల్పవృక్ష ముద్రణకు కావలసినదాని కంటే కొంత ఎక్కువే అందించారు. ఆ మిగిలినదానితో ఒక పద్యకావ్యసంపు టము, ఒక నవల కూడా అందించే ప్రయత్నం చేస్తున్నాము.

ఇది కంప్యూటర్ సాయంతో చేయబడిన ఆఫ్‌సెట్ ముద్రణ. దీనిలో పాఠ్య మైనంత వరకు ముద్రాస్ఖలిత్యాలు లేకుండానే జాగ్రత్తపడ్డాము. వీలైనా కొన్ని ఉంటే వాటిని వచ్చే ముద్రణలో తప్పక సవరిస్తాము. పూర్వపు ముద్రణలలో లేని, ఈ ముద్రణలోఉన్న విశేషం విషయసూచిక.

రామాయణ కల్పవృక్షంపై ఇంతవరకు దాదాపు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని విశ్వ విద్యాలయాలలోను M.Phil‌లు Ph.D.‌లు ఎన్నో జరిగాయి. ఇంకా అనేకం జరు గుతున్నాయి. వాటిలో కొన్ని ముద్రణ కూడా అయినాయి.

విశ్వనాథ పావనిశాస్త్రి

ఈ గ్రంథము ఆరవ ముద్రణకు ద్రవ్యసహాయము చేసిన దాతలు

శ్రీ కందుకూరి శివానందమూర్తిగారు, (భీమునిపట్నము) వారిశిష్యులు		15,000-00
* శ్రీ బి.వి.ఎస్.ఎస్. మణిగారు	మద్రాసు	18,000-00
కీ.శే. జువ్వాడి చొక్కారావుగారి జ్ఞాపకార్థము		
శ్రీ జువ్వాడి గౌతమరావుగారు	కరీంనగరము	12,000-00
శ్రీ జువ్వాడి రామేశ్వరరావుగారు	కరీంనగరము	8,000-00
శ్రీ జువ్వాడి రఘునాథరావుగారు M.D.	నిజామాబాదు	20,000-00
కీ.శే. జువ్వాడి వరదరావుగారి జ్ఞాపకార్థము		
శ్రీ జువ్వాడి హనుమంతరావుగారు	కరీంనగరము	5,000-00
శ్రీ జువ్వాడి రామచంద్రరావుగారు	కరీంనగరము	5,000-00
శ్రీ జువ్వాడి మదనమోహనరావుగారు	వరంగల్లు	5,000-00
కీ.శే. జువ్వాడి తిరుమలరావుగారి జ్ఞాపకార్థము		
శ్రీ జువ్వాడి మధుసూదనరావుగారు	కరీంనగరము	4,000-00
శ్రీ వెలచాల కొండలరావుగారు	కరీంనగరము	4,000-00
శ్రీ చీటి అయోధ్యరామారావుగారు	కరీంనగరము	4,000-00
శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారు	కరీంనగరము	2,500-00
శ్రీ వేదునూరి బాబూరావుగారు	కరీంనగరము	2,400-00
శ్రీ వేదునూరి మనోహరరావుగారు	కరీంనగరము	1,000-00
శ్రీ విమ్మగడ్డ రామమోహనరావుగారు	కరీంనగరము	1,116-00
శ్రీ జి. రంగాచారిగారు	కరీంనగరము	1,000-00
శ్రీ చీటి ముత్యంరావుగారు	కరీంనగరము	1,000-00
శ్రీ ఎస్. జగన్మోహనరావుగారు	కరీంనగరము	1,000-00
శ్రీమతి మంగాదేవిగారు	కరీంనగరము	1,000-00
శ్రీ పిరికొండ ప్రభాకరరావుగారు	కరీంనగరము	1,000-00
శ్రీ మాకలమఱ్ఱి గంగయాచారిగారు	కరీంనగరము	2,000-00
శ్రీ గండ్ర నారాయణరావుగారు	హైదరాబాదు	1,000-00
శ్రీ ఆర్. మాధవరావుగారు	హైదరాబాదు	1,000-00
శ్రీ తులా ప్రభాకరరావుగారు	హైదరాబాదు	1,000-00
శ్రీ పిరికొండ వేంకటరావుగారు	సిద్ధిపేట	1,000-00
శ్రీ ఎ. రామరాజుగారు	సిద్ధిపేట	1,000-00
శ్రీ అవటపల్లి రాధాకృష్ణమూర్తిగారు	సిద్ధిపేట	1,000-00
శ్రీ పి.హెచ్. రామచంద్రరావుగారు	సిద్ధిపేట	1,000-00
శ్రీ డి. చంద్రారెడ్డిగారు	సిద్ధిపేట	1,000-00
శ్రీ ఉప్పల వేంకటేశముగారు	సిద్ధిపేట	1,000-00

శ్రీ బి. రవీందర్ గారు	సిద్దిపేట	1,000-00
శ్రీ టి. పద్మనాభంగారు	సిద్దిపేట	1,000-00
శ్రీ పొన్నాల తిరుమలరెడ్డిగారు	సిద్దిపేట	1,000-00
శ్రీ కె. చంద్రశేఖరరావుగారు	సిద్దిపేట	1,000-00
శ్రీ బి. రాజారెడ్డిగారు	సిద్దిపేట	1,000-00
శ్రీ కోవెల సంపత్కుమారాచార్యగారు	వరంగల్లు	4,000-00
శ్రీ అనుమాండ్ల భూమయ్యగారు	వరంగల్లు	1,000-00
శ్రీ బి. అప్పయ్యశాస్త్రిగారు	ఖమ్మం	1,000-00
శ్రీ జనమంచి కామేశ్వరరావుగారు	రాజమండ్రి	4,000-00
శ్రీ సత్తి చంద్రారెడ్డిగారు	రాజమండ్రి	4,000-00
శ్రీ పిరిపురం పరదేశిగారు	రాజమండ్రి	1,000-00
శ్రీ ఎల్లాప్రగడ రామకృష్ణగారు	రాజమండ్రి	1,000-00
శ్రీ కుతపా వేంకటేశ్వరరావుగారు	రాజమండ్రి	1,000-00
శ్రీ పెదపాటి సత్యనారాయణగారు	రాజమండ్రి	1,000-00
శ్రీ బేతవోలు రామబ్రహ్మంగారు	రాజమండ్రి	1,000-00
శ్రీ కళ్ళి నాగార్జున శ్రీ గారు	చిల్లంగి	1,000-00
శ్రీమతి జి. పుల్లమాంబగారు	గుంటూరు	558-00
* శ్రీమతి భద్రమ్మ శ్రీ మల్లినరామచంద్రరావు దంపతులు	తణుకు	4,000-00
* శ్రీమతి విజయ శ్రీ చిట్టూరిబాపినీడు దంపతులు	తణుకు	4,000-00
* శ్రీమతి యశోదాదేవి శ్రీ కరటూరు సూర్యారావుదంపతులు	బెంగళూరు	4,000-00
* శ్రీమతి రంగనాయకమ్మ సకలానరసింహులుచెట్టిచారిటీస్	బెంగళూరు	4,000-00
* శ్రీ ఎం. రుక్మాంగదనాయుడుగారు	బెంగళూరు	1,000-00
* శ్రీ ఎన్. రాజారెడ్డిగారు	బెంగళూరు	1,000-00

కీ.శే. సీతామహాలక్ష్మి, తంగిరాల వెంకటసుబ్బావధానులుగార్ల (తణుకు) జ్ఞాపకార్థము

* శ్రీ తంగిరాల సోదరులు : సోమయాజులు, వేంకటసుబ్బారావు, భాస్కరరావు, కృష్ణమూర్తిగార్లు		2,000-00
శ్రీ తుమ్మపూడి కోటేశ్వరరావుగారు	అనంతపురం	1,500-00
శ్రీ శలాక రఘునాథశర్మగారు	అనంతపురం	516-00
శ్రీ ముక్తినూతల గురునాథరావుగారు	విజయవాడ	4,000-00

* వీరు సుందరకాండ *(2000 కాపీలు)* ముద్రణకై ప్రత్యేకముగా సమర్పించిరి.

విషయ సూచిక

(అంకెలు పద్య సంఖ్యను సూచించును)

పూర్వరాత్ర ఖండము - పుటలు 1-44

హనుమ వార్తి లంఘనోన్ముఖత 2- అంబుధిపై హనుమ 20- మైనాకుని ఆతిథ్యము 38- సురసచెట్టిన పరీక్ష 64- సింహికా వధ 84- త్రికూట గిరిపై హనుమ 92- లంకను జూచిన హనుమ 101- లంకా ప్రథమప్రాకారప్రవేశం 127- హనుమ, లంకిణి 145- హనుమ లంకాప్రవేశము 162 - రావణాంతఃపురము 174- చంద్ర వర్ణన 177- హనుమంతుడు సీతకై ఇంటింట వెదకుట 198- కుంభకర్ణవిభీషణుల ఇండ్లు 113- రావణ సౌధములలో హనుమ 130- పుష్పకము 263- పుష్పకములో హనుమ గవేషణ 276- రావణ దర్శనము 320- మండోదరీ దర్శనమున హనుమకు సీతాభ్రాంతి 334- హనుమవిచారణ -337 పునర్గవేషణ 344- లంకాప్రాకారాధిరోహణము 353- హనుమ నిర్వేదము, తపోభావన 365.

పరరాత్ర ఖండము - పుటలు 45-87

హనుమ అశోకవనప్రవేశము 2- అశోకవనములో అన్వేషణ 11- సీతా సందర్శనము 46- రాక్షసస్త్రీలమధ్యసీత 83- ప్రభాతమున సపరివారముగా సీతవద్దకు వచ్చిన రావణుడు 107- రావణుని చూచిన హనుమంతుని భయము, కోపము 126- రావణుడు చూచిన సీత 134- సీతతో రావణుని చాటూక్తులు 148- సీతాదేవి తృణీకారము 182-సీత చెప్పిన హితము 211- రాక్షసస్త్రీలకు రావణాజ్ఞ 222- ధాన్యమాలిని 229- రావణ నిర్గమనము 233- సీత, రాక్షసస్త్రీలు 244- త్రిజటాస్వప్నము 337- సీతాదుఃఖము 397- శుభశకునములు 409.

ఉత్తర ఖండము - పుటలు 88-129

హనుమంతుని రామకథాగానము, సీతకుహనుమద్దర్శనము 54- సీత ఆలోచన 60- హనుమ, సీత 91- సీత చెప్పిన రామకథ 106- హనుమ చెప్పిన అనంతరకథ 120- హనుమను రావణుడని యనుమానించిన సీత 130- హనుమ చేసిన రామలక్ష్మణ వర్ణన 141- అంగుళీప్రదానము 206- హనుమ స్వస్వరూప ప్రదర్శనము 273- హనుమంతుని అభిజ్ఞాయాచన 292- కాకోపాఖ్యానము 297- రాముని గూర్చి సీత విన్నపము 333- చూడామణి ప్రదానము 343- హనుమ సీత వోదార్పులు 362- సీతాసందేశము 362- సీతపూర్వవృత్తులు 378 - హనుమతో సీత చివరిమాటలు 384.

దివా ఖండము- పుటలు 130-173

హనుమ ధర్మకోపము 2- అశోకవనభంజనము 19- సీతతో రాక్షసస్త్రీలు 33- రాక్ష సస్త్రీలతో సీత 42- రావణునికి వనపాలుర విన్నపము 51- హనుమపై రావణుడు పంపిన కింకరులు 63- కింకర వధ 72- జంబుమాలి వధ 86- రావణుని ఆలో చన 109- మంత్రులపుత్రుల వధ 114- సేనాపతి పంచక వధ 146- అక్షవధ 174- ఇంద్రజిత్తు 200- హనుమదింద్రజిద్యుద్ధము 210- హనుమ బ్రహ్మాస్త్రముచే బంధింపబడుట 225- రావణదర్శనము 231- హనుమను జూచిన రావణుడు 238- హనుమదుపన్యాసము 254- ప్రాడ్వివాకులు, హనుమ 305- విభీషణుడు చేసిన విశ్లేషణ 313- హనుమద్రావణుల ఊహలు 338- శిక్షానిర్ణయము 355- హనుమం తుని తోకకునిప్ప 366- అగ్ని హనుమకు చల్లనగుట 377- లంకాదహనము 382- వారిధిలో తోకచిచ్చు చల్లార్చుట 412.

సంధ్యా ఖండము - పుటలు 174-218

సీతను గూర్చి హనుమ భీతి 2- హనుమంతుని సీతా పునర్దర్శనము 6- రామునకు సీతా సందేశము 10- హనుమ తిరుగుపయనము 14- మహేంద్ర గిరిపై కపులు 24- హనుమ కపులను చేరుట 29- కపులకు సీతాక్షేమవార్త 31- కపులకు లంకా వృత్తాంతకథనము 35- హనుమ సముద్రయానకథ 71- కపుల తిరుగు ప్రయాణము 102- మధువన మథనము 111- వనపాలుడైన దధిముఖుడు సుగ్రీవునకు కోతుల చేష్టలు తెల్పుట 128- రామునితో సుగ్రీవుడు 129- జాంబవదంగదాదులు ప్రస్ర వణగిరి చేరుట 136- రామునితో హనుమ సీతావార్తాకథనము 137- జంటలుగా అంగదాదులు రాముని దర్శించుట 156- దండయాత్రకు బయలు దేరుట 201- మహేంద్రగిరి చేరుట 217- దక్షిణ సముద్రము 218- సుగ్రీవాదులు రాముని వద్దకు వచ్చి విభీషణుని రాకను విన్నవించుట 253- విభీషణ శరణాగతి 296- అభయప్రదా నము, విభీషణుడు చెప్పిన రావణుని కథ 311- దర్భశయనము 321- సముద్రునిపై రాముని కోపము 326- సముద్రుని రాక 354- సేతుబంధనము 377.

సుందర కాండము

పూర్వరాత్ర ఖండము

క. శ్రీలీనభక్తహృదయ మరాళీ కార్తిక పయోధరాయితదేహా!
మాలూర దళ పరిమళ మాలా రమ్యాభిషేక మసృణ శరీరా!

చ. వెలుఁగు మతొక్క పే రఖిలవిద్యలకున్ బరమార్థభూతమై
వెలుఁగులు తమ్ము మించి మఱి విశ్వమునందున వేఱుచోట లే
వలఘుఁడు శిష్యవత్సలుఁడు నంబుధి శోషణ దాహమూర్తి వె
ల్గుల నిధికిన్ గురూత్తమునకున్ జగదక్షునకున్ నమస్కృతుల్.

చ. విహర దమోఘ బాణ పదవీ నదవీయసి ముజ్జగమ్ము సం
గ్రహకృత కార్యబుద్ధి విశిఖాస శిఖాకృతి ధర్మశాస్త్ర మే
నృహరికి మార్పిరావ బధిరీకృత గాఢనభోంతరాళ ది
క్కుహరునకున్ సలక్ష్మణునకున్ రఘురామునకున్ నమస్కృతుల్.

ఉ. జీవులఁ గామసంగత విశిష్టుల దుష్టుల దుష్టధర్మవుం
ద్రోవలు మాని వెన్నెముకతో హరియించెడు ధర్మమూర్తియై
యావృత వృత్రనామ తిమిరౌఘ విదారణ భాస్కరుండు ర
క్షో విమతారి వాసవునకుం ద్రిజగత్పతికిన్ నమస్కృతుల్.

ఉ. పుట్టుచునే వియత్తెగురఁ బోవకపోయిన, నన్ ద్రిలోక స
మ్రాట్టు పవిన్ ఘటింపక, కుమారుఁవిపై దన కింత ప్రేమ యు
న్నట్టుల నెట్లుగాఁ దెలియనమ్యెడి దింతటి యవ్రధృష్యఁ డే
నెట్టుల నౌదు! నప్పిత సమీరణదేవునకున్ నమస్కృతుల్.

చ. అవికృతుఁ డౌచుఁదా వికృతి నంది మొదల్, జగమింత యింతయై
న వికృతి చేసి, తొల్లిటి ఘనస్థితిఁ గాంచఁగ ధర్మమొండు వే
ద విహితమున్ ఘటించి, యది తప్పిన శిక్ష యటంచుఁబెట్టి యు
త్సవ వయ దూర్ణనాభి కృత తంతునకున్ విధికిన్ నమస్కృతుల్.

మధ్యాక్కర.
మఱియు బ్యుగ్వీథులయందు మర్యాద మలఁచు కొన్నట్టి
వరుణదేవునియొక్క మహిత ప్రథమరూపంబైన దొరకు
ధరణి దేవత వెప్పు కన్నతండ్రినాఁ దనకొఁగిటం బొ
నరఁ దాల్చుచున్నట్టి జలధినాథుని వా నతుల్ పొందు.

మ. అనుచున్ వార్నిధి లంఘనోజ్జ్వలిత కార్యారంభ సూర్యాదిదే
వ నమస్కారమనస్కుఁడౌచు, దనుభావం బద్రిభావంబుగా
మిను దిక్కుల్ హరియించుచుం బెరుఁగు సామీరిన్ విలోకించి, భీ
తిని బొందెన్ గపి సంచయంబు వయనాధీనంబుగాఁ బ్రాణముల్.

చ. ఒక పదివేల యేనుఁగుల కుండినయంత బలంబు కల్గు న
ప్రకటు మహేంద్రపర్వతము, వానర భూర్జటి పాదఘాతనా
ధిక వరిపీడనాసహమతిన్ దరుసూన మహాభిషేక ప
క్షికుల విరావ సంస్తుతులు సేసెఁ, బ్రసన్ననిఁ జేయనెంచుచున్. 9

మ. కపిలోకేశ్వరుఁ డంత నూరుయుగ జంఘాక్లిష్టిఁ గుప్పించు య
త్నవడం, బర్వత మున్విగర్తకృత ప్రత్న ప్రౌఢ సంధిశ్లథన్
వివరీతోగ్ర రవంబుగా బెనకి యొప్పెన్, గానిపింపన్ సరీ
సృవముల్ బీఱనరాలుగాఁ గదలుధాత్రీదేవి దంతం బనన్. 10

చ. వరమ కపీశ్వరాంఘ్రియుగవారిజ ఘట్టనజాత లంఘన
త్వరఁ గుదిలింపఁగాబడి విదారణభాగ్గశశేఖరంబులై
విరిసినయట్టి కోకనద విభ్రమ వార్నిధియై మహేంద్రభూ
ధరపతి వేయికన్నులను దాలిచె నద్భుత దర్శన స్పృహన్. 11

ఉ. ఒయ్యన జూఱి వైఁబడు గుహోపలరాజి భుజంగరాజి తా
మయ్యెడ దంష్ట్రలం గఱువ, నగ్నులు పుట్టి జ్వలింప మోమునన్
వ్రయ్యనువేయఁగాబడిన వైఖరిఁ బర్వతరాజు కందగ
డ్డయ్యె విశీర్ణ నిష్ఠుర మహోంబులు స్వేదము పుట్టినట్లులై. 12

ఉ. సుందరసుందరుండు పతి, సుందరి వేఱొకతన్ భజించుచున్
గుందుచు మాఱిపోయి, తనకున్ బహుకాలము కాకపోయి యా
ముందటి కోర్కి లేదనిన పోలిక ధారుణి దక్షిణ స్తన
స్పందము పొందునన్నటుల క్ష్మాధర మల్లలనాడె నుగ్రమై. 13

ఉ. ఆ యవనీధర స్థిత మహర్షులు సిద్ధులు కొండ బ్రద్ద లౌ
నో యని సంశయించి గగనోత్పతనం బొనరింప భక్ష్యపా
నీయములాదిగా వదలి నింగికి నెంగిలిచేతు లొప్పఁగా
బోయిరి మధ్యవీడి వనభోజన మోదము యక్షదంపతుల్. 14

మధ్యాక్కర.

ఇతడు మహానుభావుండు కపీశ్వరుఁ డీ వార్ధి దాఁటి
క్షితిసుతాపతి రామచంద్రసేవా విశిష్టకార్యార్థి
మతిమద్విభుం డతిలోకమహిమముండు మహానీయమూర్తి
క్షితిధరంబున నుండి గగనసీమ వేంచేయుచున్నాఁడు. 15

మ. అని సిద్ధుల్ వచియింపగా నభయులై యాకాశచారుల్ వినూ
తన-హేలా మధురాక్షులం గనుఁగొనం దన్వంగు లంగీకృతా
శనకేళీనివహాల్ మఱిం జనఁ గుభృత్సంస్థాన మూహించి రం
తన సామీరి పయోధి సంప్లవన సౌందర్యంబు వీక్షించుచున్. 16

చ. కనఁగ రసాతలంబున దిగంబడఁ బోవుచునున్నధాత్రిఁ బూ
నను జనుదెంచినాఁడన ననంతుడు మారుతి పుచ్ఛమెత్తి వే
సెను గిరియెల్ల జుట్టికొన క్షీరవయోనిధి త్రచ్చునాఁ డకం
పనుఁ డహిరాజు వాసుకియు మంథరపర్వత మూనుకైవడిన్. 17

మ. నడుమున్ మూఁపులువంచి గ్రీవము సఘున్నత్యుజ్జ్వలంబై మొగం
బుడురాజోదయ మట్లు కన్పడఁగ డాసూరుల్ పరిశ్లిష్ట యే
ర్పడ బాహద్వితయంబు పార్శ్వఘటనావశ్చాత్పసారంబు చొ
ప్పడఁ జక్రాకృతి వాయునూనుఁడు మహావార్యున్మఖీకృన్మతిన్. 18

చ. ముది హరిపీరులం గని వమోవచనంబుగ నేను పోయి వ
చ్చెద ధరణీతనూజఁ గని చెచ్చెర వచ్చెద లంక లేనిచోఁ
ద్రిదివము పోయి చూచి యరుదెంచెద లంకను బెల్లగించి తె
చ్చెద దశకంఠు పాదములు చేతులు కట్టి ధరాజ లేనిచో. 19

ఉ. కంపిత సర్వభూమిధర కానన కందర మౌచు రామకా
ర్యంపు మహోభరంబు తన యంసము నందునఁ దాల్చినట్లు కు
ప్పింపగఁ బోవుపేళ్ఁ గనిపించెను మారుతి, యింతబర్యు రూ
పింపఁగ నున్నదంచనఁగ భీమభుజాంచన వినత్యుదారతన్. 20

మ. తనకుం జిన్నతనంబునుండియు సముద్యద్బుద్ధిలో సామ్య మా
తనితో నా వినతాసతీసుతునితోఁ దా నట్లుగా బిట్టు చాఁ
చిన హస్తంబులతో నమున్నత గళ శ్రీతో మఱిం దానుగా
వినతాపుత్రుఁ డటంచు నెంచుకొనియెన్ వీరుండు భావంబునన్.

క. ఇమ్ముగ మహేంద్రగిరి ప్రాణమ్ములు లేచె నన బాహనాశోరూరూ
గ్రమ్ముగఁ బెలుచన వాకాశమ్మునకున్ లేచెఁ గపివృషాకపి యంతన్. 22

ఉ. ఇచ్చటనున్న శైలమిది యిచ్చటనుండె మఱిట్లు చూచినన్
వచ్చుచునుండె మిన్నెగిరి పర్వతరాజము కామరూపమై
యచ్చువడన్ ద్విధాకృతి వియత్తున సీచనరూప మొక్కఁడై
యిచ్చట నున్నదొండనుచు నెంచిరి తత్- క్షణమందు ఖేచరుల్.

మ. హరి లోకేశ్వరుఁ డట్లులేచి, యవనీజానేకముల్ తోడురా
నరుగన్ మార్మొగముంచి చూడకవనీజాన్వేషణార్థంబు ని
ర్భరమౌనట్టి తిరస్కృతిం బడి, కుజవ్రాతంబు పాథోధిని
ర్భరపాతంబునఁ జూచెడున్ గుమమనేత్రంబుల్ సముద్రాంబులై.

ఉ. అక్తనవారుణారుణ నిభానన భూననమూర్తి దక్షిణా
దిక్తట రాక్షసావశద దేశ విదాహక రామచావ ని
ర్ముక్త శతఘ్ని బాణమన రూక్ష వియత్పవిదారణ క్రియా
శక్తము వాయుసూతి సహసాప్లవమాన మహోగ్రవేగుఁడై. 25

ఉ. అంత సమర్థుఁడైన కొడు కంబుజలోచను రామకార్యసం
క్రాంత మనస్కుఁడౌచుఁ జనఁగా, బవమానుఁడు భీతిమాలి వృ
త్తాంత మెఱింగివచ్చునను ధైర్యముచే సుతుఁగౌఁగిలించుకొం
చంతట వెన్క కేగె భ్రమదాకృతి యీలలు వేసికొంచొగిన్.

ఉ. సత్యము నైగమార్థపరిశుద్ధము తేజము సీత, సోమకా
పత్యనిభుండు రావణుఁడు, వాయుతనూజుఁడు మత్స్యమై సదా
గత్యవమానమూర్తి కనఁగా బొలుపొందెడు ఖేచరీ నరీ
నృత్య దుదారనేత్ర శఫరీ వియదర్ణవ మీఁదుచుండఁగన్. 27

శా. సామీరిన్ మహితున్ ప్లవంగ వృతవాసాహ్వున్ మహేంద్రాద్రిరా
డ్భూమీజంబులు గుచ్చ గుచ్చ వికిర త్పుష్పవ్రతానంబు నా
సీమాంతంబు ననువ్రజించి మరలెన్ సీతా పరీప్సిక్రియో
ద్దామాశ్చర్య సముద్ర లంఘన నవోద్యద్దేవతా సన్నిభున్. 28

ఉ. జానుగఁ బుచ్ఛమున్న తెరచావ వియత్పవమాన సంగ్రహ
స్థానముగాఁగ నూరువులు దారుణ బాహువు లన్న తెఱ్ఱగాఁ
బూనిక వాయునూతి మినుపోయెడునప్పుడు కానిపించె సిం
హానన మైన నావ యొకఁడాకసమ న్నడిసంద్ర మేగునాన్. 29

ఉ. కవ్వపుఁగొండయుం దిరుగఁగాఁ దెనుఁబామవుత్రాడు త్రివ్వఁగా
నవ్వల నివ్వలన్ సురలు నాశరులున్ జిలుకంగ లేక యే
ఱివ్వను వాయునూతి తొడ రేఁగిన గాలులచేత వార్ధిక్రొం
బువ్వుల కోర్కిచెట్టు కలుముల్ ఘటియించుఁ దరంగ ధూతిచే. 30

చ. అవిదితపూర్వమైన యొక యద్భుతగోళము వహ్నిచంద్రమో
రవి ముఖ మాకసంబున ధురా పరివేగము నన్యగోళ కృ
ష్టి విరహితోగ్రశక్తికము జిమ్మున పోయెడు నంచు నంజనా
భవుఁగని వైదికర్షితతి భ్రాంతి వహించిరి జ్యోతిరాశయుల్. 31

మ. అరయన్ నేత్రమనోభికృష్టిగ బలీయంబౌన తానుత్తరో
త్తరమున్ రూపగుణ క్రియాశ్రయము సౌందర్యంబు రూపాశ్రయం
బురు దేహోంచిత గాఢబంధ కలితం బొప్పారు సౌందర్య భా
స్వరుఁ డం చెంచిరి లోన ఖేచరవృషస్కంతుల్ హనూమంతునిన్.

మ. పవమానాత్మజుఁ డీ మహోత్ముఁ డని సంభావింతురే కాని యా
పవమానుండు మహోగ్రమూర్తి వివరింపన్ వేగవత్తత్తనూ
భవుఁ డేపారెడు వార్ధి నిర్భర పయోభంగోర్మిమాలా మహా
సరిదావర్తక దృశ్యమాన తిమిరాట్సంతాన కైవర్తుఁడై.

ఉ. దిమ్మపుతావులై వరుణదేవత దక్షిణ మల్లికా లతాం
తమ్ముల తోఁటయందున మదభ్రమ దూర్జితబంభరమ్ము జుం

జుమ్మను మ్రోఁతగా నెగురుచొప్పున మారుతసూతి ముగ్ధము
గ్ధమ్ముగ నేగె నంబరవథమ్మున యామ్యదిశాంబురాశిపై. 34

చ. తలఁచి సురారి బాధలకుఁదాశఁగఁజాలని సర్వదేవతా
వలి హృదయాంతరస్థములు భావము లాశలు మూటకట్టి వ్ర
జ్వలితముగాఁగ నౌచుఁ గపిసత్తము రూపము నంది మింటిలో
వలఁ జనుచున్నయట్లు కనువచ్చెను భూతచయాంతరంబులన్. 35

ఉ. ఆ వనిమీఁద వాయునుతుఁ డంబరవీథిని బోవునంచు నా
గూ వరమేశ్వరుల్ ముఖులకున్ సురపాళికి భూతరాజికిన్
ధీవరిణద్ధ వస్తువుగఁ దెల్లముగా దెలియన్ మనస్సులం
దోవరు రాక్షసవ్రజ మహో! యిది యిందుకటుంచు మూర్ఖులై.

చ. రవికులమంత్రియై ప్లవగరాజు విరాజితవార్ధి దాఁటుచో
రవికులఖాతమూర్తి జలరాశి సమార్ద్ధహృదంబుజాతుఁడై
తవిలి సవర్యచేయ సముదార మహో విభవాబ్ధిమూర్తికిన్
నవమతినెంచె సాగర మనాగనుసంధి మనోనుసంధియై. 37

క. తనలోన లీనుఁడై తనయునికి నెవరు నెఱుఁగకుండ నుండిన మైనా
కు నవశ్యాయ మహోగిరి తనయునిఁ గని యిట్టులనియెఁ దాత్పర్యమునన్. 38

ఉ. నీ జనకుండు నాకుఁ గడునేస్తము నీవయి నెంతొ ప్రేమ నా
కీ జలకందరాస్థలి ననేకయుగంబులు నీవు సౌఖ్యధీ
భాజనమై మనన్ విడిదివట్టుగ మున్నొకనాఁడు నేనుగా
నీ జిగిమాన మూని యొకఁడేదియు నిన్నడుగన్ మహోచలా! 39

ఉ. సీతను గొంచుఁబోయె నవశీకృత చిత్తుఁడు వాఁడు మార్కు వా
ర్ధాతము లెల్ల నాడుకొన మొన్నను నీవును వింటి వా వరి
స్ఫీతగుణాంబుధిన్ వెదక వెళ్ళుచు నుండెనుమింట వేలుపౌ
కోతియొకండు నూరువులఁ గ్రుమ్ముచు భీకొని మిన్నుమిన్నుగా.

ఉ. నీ జనకుండు మున్ను గగనేచరుఁడై చన నేనుచూచితిన్
నీ జనకుండు తా మరల నింగిని బోయెడు నంచుఁ జూచితిన్
రాజిత బాహువిక్రమ ధురంధరుఁడా కపిరాజు, మింట నీ
రాజన మెత్తు వక్త్రమిహరచ్ఛవి భూత నవర్య చేయుచున్. 41

శా. చేతోభద్రముగాఁ త్రిలోకగత దాక్షిణ్యుండు పాతాళపుం
గోతుల్ వెల్వడి దుష్టరాక్షసులు నాగుల్ వత్తురం చింద్రుఁడున్
భీతిన్ గర్తముఖంబు మూయఁగ నినుంబెట్టెన్ మహోవత్యకా
శ్రీతార్క్ష్యకృతి ధాత్రి భూతముల రక్షింతొ కుమారాచలా. 42

ఉ. మిన్నులయందు తొక్కలగమిన్ ఎహారించుచు నుండు నంట యా
మున్ను మహోచలంబు లని భూవ్రజ యాడుఁబె కాని యెన్నఁడుం
గన్నదిలేదు తొక్కలవి కల్గిన నీ వొకఁడున్ బయోనిధి
స్సన్నత నింద యున్కి హిమశైల తనూభవ సాధుసాధ్వీ. 43

శా. ఇక్ష్వాకుల్ సగరాత్మజాతులు మదీయాకార సర్వస్వరే
ఖాక్ష్వేడాకలవా పితామహులు, తత్ క్ష్మాధీశు లన్నన్ బ్రమో
ద క్షేత్రాకృతి వౌదు వీవు, రఘునాథస్వామి కార్యంబు వుం
డ్రేక్ష్వాస్యాద్యుఁడ వీవు డెందమున నిన్నేలా వ్రశంసింపఁగన్. 44

ఉ. ఖేచరులైన నింతవడికిన్ గగనేచరులైన డస్సిపో
రే చొఱగొండు రావణుఁడు నీయన లంకకుఁ జేరినంతలో
నాచరణీయ మంత కలయప్పటి కిచ్చటనే శ్రమంపడన్
వే చని యేమిచేయు? నొక విశ్రమమార్గము చూడఁగావలెన్. 45

మ. అన మైనాకుఁడు వేగ విహ్వాలితవృక్షానీకుఁడై హేమశృం
గ వితాంతచ్ఛవిచేఁ గబంధ విహార త్కాశ్మీర వర్ణమ్ము కం
దను మున్ మందరపర్వతంబు మథనాంతంబందుఁ దానెట్టు ల
ట్లను లేచెన్ జలరాశి గుండమది కొల్లారంబుగాఁ దోఁపఁగా. 46

సీ. నడిమి న్నతిక్రమించి డిగం జనున్ హేళి పశ్చిమాశా తటీభాగమందు
నుదయాస్తమయముల నొందు దిక్కిదికాదు దక్షిణాశా వియద్ధాత్రి యిద్ది
యుదయాంశురాగ వర్యుషిత బింబంబుగా నీ వికర్తనుఁడుదయించు చుండె
నొకఁడొక్కఁడుం బొసంగక హేతు సంతతి భూత సంతతి తర్కమూఢమైక
గీ. కుప్ప కనుచుండఁగా గను లప్పగించి హిమగిరి తనూజుఁ డాకాశ మెగిరినంత
నెదురుగా వానిఁగాంచి కపీశ్వరుండు నతని నెఱుంగక యంతరాయంబటంచు.

ఉ. వీఁ డెవఁడో మహోనురుఁడు వీనిని ఱొమ్మున వ్రక్కలించెదన్
బోడిమిమాలు నట్లనుచు బొంయిన మారుతి గాడ నేయఁగాఁ
జూడిన వ్రస్తమై పగులుసూపెను శైలము వాయుసూతి య
వ్వాఁడిమి లోనెఱింగి గిరిబాలుఁడు సంతసమందె నెంతయున్. 48

శా. అంతన్ మానుషరూపమంది గిరి యిట్లాడెన్ మహోశూరుఁడా!
వింతంబొందకు మేను శత్రుచని యక్షీణ ప్రభావంబునం
జింతాకంతయు నిల్వఁజాలని వియత్సీమన్ జన న్నీవు వి
శ్రాంతిం బొందెద వంచు వచ్చితి మహోస్సత్కూట దేశంబులన్.

ఉ. ఉర్విధరంబు లెల్ల వినియుందువు చండతఁ బక్షవంతముల్
పూర్వము సంచరించుట విభుండగు దుశ్చ్యవనుండు కోపియై
గుర్వసిచేత తొక్కలను గోసెను నేను భయంబు పొంది సో
పర్వజగన్మహోగ్రప్రతిభాగతి నీ పిత నాశ్రయించితిన్. 50

ఉ. ఆయన తెచ్చి యిచ్చి నునమాశ్రయమీయన వార్ధి వేల్సుమల్
నాయునికిన్ వచించు భువనంబులు కన్నది కాదు నన్ను నా
యీ యెఱుకల్ జగాజిగియు నీమిరికాదు భవత్ప్రతృవ్రమీ
తాయత మైన సత్కరుణ యంటిన చిక్కని వైగనిగ్యమౌ. 51

కా. ప్రాపై యుప్పలుకానివార్ధివతి భావంబందుఁ బుంఢ్రేక్ష వీ
వీ పాథోధి నతిక్రమించి చనుచో నిట్లాడె నన్ సాగరుం
డీ పాథేయము కొంచుఁబోయి యిది నీకిమ్మంచు మచ్ఛ్రుంగకే
ళీ పాలాశ ఫలవ్రజంబు తరుపాళి స్నిగ్ధ పాద్యాంబువుల్. 52

గీ. నీవు మాయింటి విందవు నీవు రామ కార్య రచనా ధురంధరాగ్రణివి మణివి
సర్వ కపిలోకమునకు భాస్వరము గాఁగ స్వీకరింపవే యాతిథ్య శిష్టవిధిని. 53

ఉ. ఆర్యులు పండితోత్తము లహంవిదులై చనువారి కెందు నా
శ్చర్య మటంచు గ్లగ్లదు రసాతలమందున వారుకూడ నా
శ్చర్యము గాంతు రొక్కవుడు శైలము తెక్కలతోడఁ జూచి యా
శ్చర్యము పొందె మారుతి వ్రవన్న పురాణ మహోర్ధరూపమున్. 54

ఆ. నను క్షమింపుమయ్య నగరాజ! కార్య త్వరాయమాణ చిత్తుఁడైన యేను
నిమ్ము లొమ్ముతోడ నెగచితి వగచితి నువ్వె నీవు రాక్షసుండ వనుచు. 55

మ. అనుచుం జిట్లనచోటఁ జే నిమిరి నాకాఁగంగ నీవే కనుం
గొను వీలించును గల్గునే మఱియు మీకున్ వే నమస్కారముల్
వవధీంద్రున్ వచియింపు నా దగు నమోవాకంబు నాకాంబు వ
ల్లనమై వచ్చిన యాతిథేయ మిదిస్వీకార్యంబు నా కంచునున్. 56

వ. వవమానసూతి ప్రమదాకృతి వవమానవథంబునవేగఁ బొచ్చిన వింధ్రుడు
మైనాకుం గనియోయి సునాభ! నీదుకృతి యుజ్జ్వల మైనది నీ కింక
వజ్రభీతియు లేకుండెడుంగాక యని యేగిన సువా భుండు మరిగిన సుఖంబు
నేమరఁజాలక వయోనిధి నిమగ్నుఁడయ్యె.

చ. మఱియు మహోద్భుతంబు హనుమంతుని విక్రమమున్ భుజబలం
బురువినయంబు కార్యకరణోర్జిత మార్దవమున్ శచీపురం
దరుఁడు మదిం గనుంగొనుచుఁ దన్మహనీయుని భావనా సమా
ధి రచిత దేవతాకృత మతిం దలపోసె హృదంతరంబునన్. 58

ఉ. మంగళరూప! యయ్య! హరిమర్కటమర్కట! పంచవక్త్ర! ఖ
ట్వాంగ మహోసి ఖేట కుధరామృత కుంభ నృణి వ్రదీపితో
త్తుంగ కరాంబుజాత! నవతోయదమూర్తి! త్రివంచనేత్ర! వ
ర్వాంగదకంఠహార! యసురావళి మర్దనబాహు! మారుతీ! 59

శా. ప్రావంగ్యోత్త కకుద్భుజావనత! సర్వజ్ఞా! సమీచీన బా
హా సంపాదిత రామకార్య! దితిసూ! నిత్యతృప్తా! స్వతం
త్రా! సింహానన! వైనతేయ! చటులాస్యా! యుగ్మగర్భా! మహో
త్మా! సర్వగ్రహభీనివారణ! సముద్రాంభో మహోత్తరీ! 60

చ. మఱియు మహోద్యుతంబు హనుమంతుని రెండవ విక్రమంబు న
బ్బురముగఁ జూచి మానసికపూజ యొనర్చెడు శ్రీశచీపురం
దరబుషిఁ గాంచి సర్వబుషినాథులు సిద్ధులు సాధ్యులున్ మహో
బరగత సర్వభూతములు ప్రస్తుతిచేసిరి మారుతాత్మజున్. 61

ఆ. సరగ శూర్పశూర్ప పరిమితంబులుగ నాకాశమెల్ల దీర్ఘకరము లాంచి
మ్రింగుచున్నయట్లు మెలఁగె సామీరి కామారి ప్రళయవేళ నడరినట్లు. 62

ఉ. ధీ శితవేగ బాహు పరిధీకృత మౌచు ననంతమైన యా
కాశము సాంతమైనటులఁ గన్పడె వెన్బడి మున్బడిన్ మహో
గ్రాశరపట్టణాగ్ర సుమహో కనకచ్ఛవిదీప్త గోపుర
శ్రీ శిఖరాగ్ర రత్నఘృణి చిన్నరితార విధాన దోఁవఁగన్. 63

శా. ఆ లెక్కించనఁగా మరుత్సుతుఁడు తానై లంకలోఁజొచ్చుచోఁ
వేశాదుష్టముగాఁ గనంబడి మదిన్ వేల్పుల్ ముహూర్తంబు తా
మాలస్యంబు ఘటింప నెంచి సురసాఖ్యన్ నాగమాతన్ ద్యుతి
వ్యాలోలాగ్ర సహస్రభానుసమ సంప్రార్థించి రాబద్ధులై. 64

మ. హనుమంతుండని వాయునూతి యొకఁడమ్మా! వార్ధిలంఘించెడున్
వినమచ్ఛత్రువు నీవు వానివథికిన్ విఘ్నంబు గావింపవే
తన నేర్పెట్టిదొ చూడగావలయునే దంష్ట్రాకరాళాకృతిన్
ఘనభూమీధర ఘోర రూపమున వేగంబోయి వారింపవే. 65

గీ. నిన్నుపాయంబుగాఁ దప్పికొన్న సరియె కాద యేనియు రామ కార్యోదయంబు
నుండి తొలఁగినసరియె వాయుసుతుపటిమ మేమెఱుంగనుగోరుచున్నాము తల్లి.

మ. అని ప్రార్థించిన నాగమాత జగదేకాభీల రూపంబు తా
ల్చి నితాంతాఖిలలోక దంశన మహాశీరాస్య చండంబుగా
వనధి వ్యోమ నిరుద్ధమై నిలుచుచున్ వాతాత్మజుం జూచి యి
ట్లనె నాహారముకమ్ము నాకు సురసంఘాశంసిత ప్రక్రియన్. 67

క. నా నోటిలోనికిం జను మీవాక్కృతి నిన్ను నమలి మ్రింగెద ననినన్
వే నాగమాతఁ గని పవమానాత్మజుఁ డంజలించి మడవక పలికెన్. 68

మ. హనుమంతుండనువాఁడ వాయుజుఁడ నమ్మా! రామకార్యా
చనుచుంటిన్ రఘురాముఁ డేక శర శిక్షాశాలి లోకాలికిన్

నను దూతం బనుచున్ నురారిపురికిన్, నాశికవక్త్రేక్షణన్
జనకక్ష్మావతి కూంతు నెత్తుకొని రక్షస్స్వామి పోయెన్ మఱిన్. 69

శా. ఈ యన్యాయముసేంత చూడంగదె యాయెవ్వాని కెవ్వానికిన్
జేయన్ జేయముకాని ముజ్జగము తిర్చెన్ గోల్తలా స్వామికిన్
నా యిందున్కిగ వత్తుఁజూచి ధరణీనాథాంగనన్ నీ బుధు
క్షాయోగ్యంబుగఁదిందుకాని చనసీ నంస్తోత్ర పాత్రాకృతీ! 70

గీ. అనుచు మిమ్మన నాఁగకచనుచునున్న హనుమఁగని నాగమాత యిట్లనియె నాకు
బ్రహ్మదత్తవరం బిదబ్బాయి! నమ్మ లేరు తప్పించుకొని పోలేరు యెవరు. 71

వ. అనిన హనుమంతునకుఁ గోపమువచ్చి నేనువట్టునంత నోరు చేసికొమ్మని వది
యోజనంబుల మేను పెంచిన నురస యిరువది యోజనంబులు నోరు చేసిన
మారుతి మువ్వది యోజనంబులు మేను పెంచిన, నామె నలువది యోజనం
బులు వదనంబు తెఱచినఁ బావని యేఁబదియోజనంబులు పెరిఁగె. నురస
యఱువది యోజనంబుల మొగంబు తెఱచె. అంజనేయుండు డెబ్బది యోజ
నంబుల దేహపరిణాహంబూనిన, నాగమాత యెనుబది యోజనంబుల యాస్య
గహ్వరంబు నెఱపె. వుంజికస్థలానుతుండు తొంబది యోజనంబుల దేహంబు
ప్రదర్శించిన, నమ్మహోదేవి శతయోజన విస్తీర్ణ ముఖంబు వివృతంబుసేసె. 72

చ. విలయవయోధి, ప్రాణితతి బీజములన్నియు సంగ్రహించి, యు
జ్జ్వలతరమైన పెద్ద తెరచాప ఘటించి హిరణ్యగర్భుఁడం
బులు విహరించు నోడకడువుంబలె దంతచయంబు జిహ్మయున్
గలిగిన నోరు కన్గొని ప్రకంపననూనుఁడు నంతసించుచున్. 73

ఉ. బొట్టనవ్రేలియంత పొడవుంగని బుద్ధిమదగ్రగణ్యుఁడి
ట్టట్టనకుండ నామె వివృతాస్యముచొచ్చి వినిర్గమించి నీ
వట్టినవట్టు చెల్లినది వక్త్రిముచొచ్చితిఁ దిర్గి వచ్చితిన్
బట్టితి మోడ్పుఁగేలును గృపంగను మమ్మ! ననున్ మహేశ్వరీ!

మ. తనకున్ నంతసమైన నిట్లనియె నద్ధాక్షాయణీదేవి నీ
చను కార్యంబున సీకు నెల్ల యెడలన్ సాఫల్యమొంగాక! రా
మున వైదేహునిఁ గూర్చుమీ యనఁగ మున్ముందాకసంబైనఁ బా
వని సిద్ధాదినుతుల్ వియత్సలిని సంబాధంబు లేతేరఁగన్.

చ. మఱియు మహోద్భుతంబు హనుమంతుని విక్రమమున్ భుజాబలం
బురువినయంబు కార్యకరణోర్జితమార్దవమున్ శచీపురం
దరబుషి చూచి దివ్యుఁడయి తన్మహనీయుని భావనా సమా
ధి రచిత దేవతాకృతమతిం దలపోసె హృదంతరంబునన్. 76

ఉ. మంగళరూప! యయ్య! హరిమర్కటమర్కట! వంచవక్త్ర! ఖ
ట్వాంగ మహోసి ఖేట కుధరామృత కుంభసృణి ప్రదీపితో

త్తుంగకరాంబుజాత! నవతోయదమూర్తి! త్రివంచనేత్ర! స
ర్వాంగదకంఠహార! యసురావళి మర్దనబాహ! మారుతి! 77

శా. ప్రాసంగ్యోత్త కకుద్భుజావనత! సర్వజ్ఞా! సమీచీనబా
హో సంపాదిత రామకార్య! దితిసూ! నిత్యతృప్తా! స్వతం
త్రా! సింహనన! క్రోడవక్త్ర9! తురగాస్యా! యగ్నిగర్భా! మహా
త్మా! సర్వగ్రహపీ నివారణ! సముద్రాంభోమహావత్తరీ! 78

చ. మఱియు మహోద్భుతంబు హనుమంతుని మూఁడవ విక్రమంబున
బ్బురముగఁ జూచి మానసికపూజ యొనర్చెడు శ్రీశచీపురం
దరబుషి గాంచి సర్వబుషినాథులు సిద్ధులు సాధ్యులున్ మహో
బరగత సర్వభూతములు ప్రస్తుతిచేసిరి మారుతాత్మజున్. 79

అ. హనుమ కొక్క యూహ తనరారె నెడందలో మరక వెరిఁగి వందయోజనములు
వెరిగి కాలు లంకబెట్టినఁ జాలదే సంద్ర మెగురు టనవసర మటంచు. 80

ఉ. హేలగ విండ్రచావ మన నెత్తిన వన్నెలు వన్నెలైన లాం
గూలముతోడ నేఁగెఁ గపికుంజరుఁ డున్నమ దుజ్జ్వలత్పతా
కా లలితంబు నాకపతికల్పిత దివ్యరథంబులోలె మే
ఘాలికి మధ్య దేశమునయందున దాఁగిలిమూఁత లాటగా. 81

ఉ. వారిధరంబు లొక్కొకటి వారిపృషత్తుల సాంద్రతాల్పతా
స్తార విభేద సంఘటన వారిజబంధు నవాంశమండల
శ్రీరుచులెక్కు భేదమునఁ జిత్రిత మేఘచయంబునందుఁ గి
ర్మీరితదేహుఁడై చనె సమీరణపుత్రుడు మేఘగాత్రుఁడై. 82

ఉ. సంచితవారిబిందు పరిష న్మధుమూర్తులు, సంధ్యయున్ సమీ
పించుకొలంది మేఘములు పెంపెనలారు వియత్తలంబులన్,
గాంచనమూర్తి మారుతి విగాహితమేఘసమూహుఁడై విము
క్తుంచితవేష వేచిచనునట్టి మహోశనివోలె వేగెడున్. 83

మ. హరిలోకేశ్వరు మింటఁజూచి యశనాయా పీడితాకార సా
గరలీనాకృతి యొక్క రాక్షసి కడంకన్ సింహికానామ శా
క్వర దేహం దిని యిన్నివాళ్ళకు బుభుక్షందీర్చుకో నెంచి గ
హ్వారవక్త్ర9ంబును విచ్చిచూచుచును ఛాయాగ్రహముం జేసినన్.

సీ. వేణ్యధస్సల శిలా విధృత ప్రవాహమం దింతింతగా నెదు రీఁదినట్లు
ధృష్ణ ఝంఝూమరు ద్ధూత చతుష్పథమందు నింతింతగా నెదురేఁగినట్లు
నాకాశమన్న శూన్యంబైన భూతంబు కోఅలతో గుంజుకొనెడు నట్లు
నాశితంభవ గతోహ ప్రడీనోద్యత్ప రేతరాడ్దిశ కికురించునట్లు
గీ. బారకును రెండు బారలు పట్టి యుదరి వెనుకకున్ లాగుచున్నట్లు విగతవేగుఁ
డైన హనుమంతుఁ డిట్టట్లు లరసి కాంచెఁ దన్మహాయాతుధానిఁ బాతాళవక్త్ర9.

మ. కొని యూహా! యిది సీడవట్టుకొని లాగున్ వన్ను భీచేష్టగా
వినుపారన్ మముఁబంచునాఁ డవుడు దీనింగూర్చి కాఁబోలుఁ దె
ప్పెను సుగ్రీవుఁడు సింహికాఖ్య యిది దర్వింగూర్చి వేల్వంగనై
తననీడే తనుఁబట్టి మ్రింగుననఁ జేతఃక్లిష్టతం గూర్చెడున్. 86

మ. అనుకొంచాదితిజామహోన్య వరిణాహోత్రిక్రమం బొప్పమే
నును దెంచన్ దితిజాత వక్త్రవివృతిన్ మూల్కొన్నపాతాళగ
ర్తనితాంతోగ్రముగాఁగ వచ్చెఁ గపిభర్తన్ మ్రింగఁగా వార్ధి పా
ర్శిణతాకాశ మపూర్ణ మంబరము గీర్ణింగైకొనన్ వచ్చునాన్.

మ. మఱియున్ మారుతి క్షత్తదేహుఁడయి సమ్యగ్వ్రజాగాఢాంగ బం
ధురుఁడై రాక్షసిమోమునం దుఱికెఁ జండుం డా మహోలంఘనో
ద్ధురతన్ రాక్షసిలోని యంగిలి భిదాధూపాయితంబై పొరిం
బొరి నివ్వందిన వార్చుకొంచుఁ దినసౌపోల్కిన్ దలంపూనఁగన్.

చ. తొడిం దనయంతఁదాను గనె దూఁకెనొ రక్కసి లాగెనొక్కొ యి
ర్వడి కనుచుండి నేర్వరు సువర్చులు గాఢవిషణ్ణభావు లే
ర్పడఁ గపిరాజు లోనఁ జని రక్కసి గుండియ వ్రక్కలించి వె
ల్వడె నిమునంబులో దితిజ బాహిరయోయిన ప్రాణమైచనన్. 89

గీ. గుండె యూఁగి చత్తురుగాని గుండెలోనఁ జట్టుపొడియయి చచ్చిన చావులేదు
దానిచచ్చినచావు సంద్రంబునందు బాములకుఁ దెప్పయైన శవంబు చెప్పఁ. 90

గీ. అతిసమీపంబునందు నున్నట్టిలంక మేలుకనియున్న జనహోషమిళిత మగుచు
పిద్ద చారణ స్తోత్ర గీశ్శేఖరములు రేఁగె మిన్నుల నవి యేర్పరింవరాక. 91

ఉ. అవతితోగ్రమూర్తి జవమందుకొనంగను బోయి సాగరా
నూవ మనోజ్ఞ దేశమునయందు సువుష్పిత కాననావళుల్
చూవున కందునంతటన చూచుచుఁదృప్తిఘటిల్ల జిత్తనం
దీపితదైత్యవట్టణు డుదీర్ణ జవంబును బూన కేగుచున్. 92

శా. నా యీ పర్వతమంతమేను గని నానాదైత్యులున్ వీఁ డెవం
డో యం చచ్చెరువంది చూచెదరు తీవ్రోద్యోగ నైష్ఠ్యమై
నా యన్వేషణ సాగదం చవఘనానంతత్వమున్ సంవృతిం
గా యాదృచ్ఛిక మల్పరూపమునఁ బోఁగాఁజొచ్చె నామేరకున్.

చ. బురుజుల నిల్చి నిచ్చలును బోయెడు వచ్చెడు శత్రుచారమున్
గరికొని చూడఁగాఁదగిన కౌణవరాజభటుల్, ప్రమత్తులై
గరువముచేత వార్ధివయిఁగాంచరు మారుతి వచ్చుటే యెఱుం
గరు వరిగుప్తయాత్రుఁడు ప్రకంపనసూనుఁడు చేరునంతకున్ 94

ఉ. కొంచెము సేపు వానరము కొంచెము సేపు మృగేంద్రమున్ మఱిం
గొంచెము సేపు గృధ్రమును గ్రోడము కొంచెము సేపు చూడఁగా
గొంచెముకాల మశ్వమును గుజ్జగు రూపము లంది యేగుచున్
వంచనచేసెఁ జూపఱను బావని పావనమూర్తి ధృష్టుఁడై 95

శా. పాథోజీవన మల్ప జంతువు జగత్ప్రాణాక్షిప త్తిర్య గూ
ర్ధ్వాధ స్సంచలనంబు పొందుచు సముద్రాంభోమహోకాశవే
గాధూతంబయి యాడి క్రిందఁబడుచున్న ట్లొప్పు పామీరి లం
కాధాత్రీగత వార్ధితీర కుధరాగ్రంబందు వ్రాలెన్ వడిన్. 96

మ. ధృతహార్యక్షశరీర మగ్నిముఖమున్ దేవారి గర్వావహం
బతినిర్వారి పరాక్రమోల్బణము దేవాధీశ సంతోషణం
ఇబతిహోర్ధాకృతియున్ ద్రిణేత్రము ధరాభృత్వాణియో వెల్గొకం
డతిలోకంబు డిగెన్ సురారిపుర పర్యంతాద్రికూటంబునన్. 97

శా. భ్రాజచ్చండ మహోగ్నిగర్భము మహాప్రారంభపౌష్కల్య మం
భోజాంతస్థితకర్ణికాభము మహామోఘప్రభావంబు వే
ళా జాగర్యము నిత్యతృప్తము విశాలస్కంధ మాలధీలమౌ
నాజనేయు మొకండు దూఁకినది లంకగ్రక్షమాభృత్తటిన్. 98

శా. గ్రావాళీలము నిత్యతృప్తము స్వతంత్రం బుజ్జ్వలత్రోథ దే
శావిద్ధం బసురావనీదహనకోపాటోప వంఢంబు నా
సా వాయూపరిధూత వర్త్యసురరాజ స్తబ్ధరోమంబు లం
కా వారాన్నిధి సంధిభూధ్ర శిఖరాగ్రంబందుఁ గ్రీడించెడున్. 99

మ. చిగురుంగన్నులు కాంతిపుంజముల రాజీవాప్తకల్హార బం
ధ గుహాదేశములట్లు గన్పడఁగ బంధూకారుణచ్ఛాయ పొ
ల్పుగ నాగ్నేయ మనోజ్ఞ గోళమనఁ బొల్చున్ మేనఁజక్రాకృతిన్
ఖగరా జొక్కఁడు వేరెముల్ తిరిగె లంకా ప్రాంత భూభృత్తటిన్. 100

మ. చిరకాలంబు శచీ పురందర మహర్షి ధ్యేయమున్ దృష్ట, మం
బర మాకారముగొన్న మోహన మహామంత్రాధిదైవంబు, నా
శర రాట్పట్టణ వప్రగోపుర దిధక్షా ప్రౌఢతేజంబు, వా
నరరూపం బొక తేజ మబ్ధితట మంథానాద్రి రూపంబునన్. 101

మ. విహరించెం బ్రభువాంజనేయుఁడు నగోర్వీన్ వాయుపుత్రుండు స్వా
మి హనూమంతుఁడు తత్త్రికూటగిరి భూమీజాళి లాజాళి చ
ల్లి హరిం బూజయొనర్చెఁ బుష్పభర వల్లీ నృత్యమర్యాద సూ
పెహిమానీ మధుబిందు పాద్యములఁ దన్పెన్ దేవతార్చావిధిన్. 102

ఆ. హనుమ బాహాకృష్టి నాయాసవడుటచేఁ జెమటపట్టె మేఘ శీకరముల
మరల నెగురునేమొ మహనీయుఁ డన్నంత భయముపేసె గగన భాగమునకు.

గీ. హనుమ యెగిరినట్టి యాకాశముం గాంచి నవ్యకొనియె నుంత ద వ్యటంచు
నవ్లెచనిన నున్న యాకాశమంతయుఁ బట్టదేమొ చెమటబొట్టు తనకు.

శా. ఈ లోకాద్భుత కర్మ చేసినసుతున్ హేలాచలద్వీచి బా
హోలంబంబుగఁ గౌఁగిలించుకొనియన్ హోరివ్రమోదాకృతిన్
వేలాసంచర దబ్ధికరచయావిష్కార చేతస్సమా
ర్ద్రాలేఖ్యంబగు భాషణంబుగ జగత్ప్రాణుం డషేక్షామతిన్. 105

మ. నగకూటంబున సంచరించుచును నానాజాతివృక్షావళుల్
చిగురుల్ పూవులునున్ ఫలంబులను లక్ష్మింగుప్పగాఁ బోసిన
ట్లుగ నొప్పారఁగ మాతరిశ్వసుతుఁ డాలోకించి యాఖాతినే
ల గగుర్పాటున కుమ్మలించె దితిజాలంబోల్బణోగ్రస్థితిన్. 106

ఉ. కోటకు మత్తరంబుదిశఁ గ్రుమ్మరుచుం గపిరాజు తత్త్రియా
మాటుని వీడు వట్టుకొనైన యుపాయపుఁ బర్యవేక్షణన్
వీటలు గోడబోలు శిల విచ్చిన చోటులు రక్ష లేనివా
చోటులు గల్గునో యనుచుఁ జూచుచు వజ్ర పరీక్ష చేయుచున్. 107

క. ద్వితటీ మహాశిలా నిర్మితమై కూలంకషాంబు రీఢామూర్తిన్
ప్లుతభంగోత్తతమౌ నగడిత వారాశ్యగాధడిండిమవోలెన్. 108

ఉ. ఇంతటి దుర్జనత్వమున కింతటిలక్ష్మికి నెట్లుకూర్చునో
చింత యొనర్ప రామికిఁ గుశేశయ గేహము లా యగడ్తలో
వింత ఘటింప వందలును వేలును గట్టెను లక్ష్మిదేవి వి
శ్రాంతివదంబు లెన్నఁగ రసాతలమందున జిత్రమయ్యెడున్. 109

ఉ. వీకతలిర్ప దోర్బలులు పెద్ద యగడ్తను ద్రవ్విపెట్టిరి
క్ష్వాకులు మున్ను సాగరులు భావి విరోధము వారితోడ నై
క్ష్వాకులతోడ వచ్చినను జాలదటంచును వే యగడ్తన
స్తోక మహోంబురాశి గడుసుందన మొప్పఁగ ద్రవ్వె దైత్యుఁడున్

చ. మొలచిన నిట్టదిస్సమొల భూతము నింగిని గంటి కందకన్
నిలిచినయట్టు లున్నయది నిర్భరశైలమయంబు వ్రమా
వల నొకఁడెవ్వడేని యెగఁబ్రాకఁగ నూహయుఁ జేయరాని యా
నిలువునఁ జూచినంతటన వీరయిపోయెడు నట్లు గుండెయున్. 111

చ. ఉడుగక వేలయేం డ్లుదధియూర్మి మహోన్నత శీకరంబులం
దడువఁగఁ బాఁచిపట్టి చెయితాపిన జొఱుచునుండి పట్టు వ
చ్చడమన నీఁగవ్రాలినను జాతెడునట్టుల వ్రమొప్ప నే
యుడుమును బ్రాకఁజాలనిది యూఁతగఁ గాలును మోవరానిదిన్. 112

చ. దళముగ వంకదార వయి దద్దళముల్ సుభటాభిరక్షితం
బులుగను బ్రాణముల్ గొనెడు భూధ్రములంతటి లగ్గదింపులై

కొలకొల బాణముల్ వదలుకోసము పెట్టిన యేటవాలు తూ
ములుగల కొమ్మలన్ దితిజ భూపతి దుర్గము నవ్రధర్వ్యమై. 113

మ. మమతాభావము రూపుగొన్నయటులన్ మందాకినీ భంగ సం
గి మహోద్యచ్ఛతపత్ర వారిరుహ గాంగేయోజ్జ్వలత్కర్ణికా
ట్ట మరాళి సుమనోహారంబుగఁ ద్రికూటక్ష్మాధరాగ్రంబునం
దమరున్ దానవనాథు వెన్నగరు సౌధానేక మధ్యస్థితిన్. 114

చ. బహువిధ దైత్యదానవ సభా విభవాధికమై ధగద్ధగ
త్ప్రహరణ పాణి దుష్ప్రసహరాక్షసయోధ పిచండమై క్రుధా
విహరణదేశమై గగన వీథిచర దృమదంష్ట్రవోలెనై
యహరతిలోకభీషణము యామిని ఘోరము గాఁగనొప్పెడున్.

చ. పృథులమయయ్యు వానరమహీశ్వర సేనయు నిచ్చటన్ నభా
యుధ మరుదెంచి చేయునది యున్నది దానికి మున్ను వచ్చు వీ
వధమును లేద యిచ్చటికి వచ్చిన నల్వుర మేము నేమనున్
వృథివిశతారి యంగదుఁడు వీరుఁడు నీలుఁడు చాల రే వెఱల్.

చ. ప్రభువగు రామచంద్రుఁడును వచ్చి పొనర్చెడి దేమి చావకో
టి భువనముల్ విదిర్చెడి పటిష్ఠిత వేఱుము, గార్యసాధనా
నుభవ సమర్థతా వథ వినూతన చాతురి వేఱు, మృత్యు ఘో
ర భుజగదంష్ట్రలో విసము ప్రాణము నిల్చెడి చొప్పవేఱుగా. 117

ఉ. ఇప్పటికెందు కావిషయ మెచ్చట నున్నదొ దేవిఁగాంచి పై
పొప్పడు కార్యవేళఁ దలపూవెడు వ్రశ్న మ దివ్వడేల తాఁ
దప్పక చూచుచుంటి నని దర్శనముం బొనరించినట్టులం
జెప్పె జటాయు నన్న యిట సీతయు నెచ్చట నున్నదోకదా! 118

ఉ. చేకొనకుండ దైత్యులను జెందిన నేనయి నేనుగాని యీ
యాకృతితోడ నేగిన మహోసురరాజి కుతూహలాస్పదం
బైకడు వెంబడించునయవాంతముగా క్షితిజాత యెచ్చటో
నా కని యేగుత్రోవ యగునా వరిగుప్తిఁ జరింపఁగావలెన్. 119

ఉ. నన్నును రాక్షసాళి కనినం బని పాడయిపోవు లోకపుం
గన్నును గానిపింపని జగాజగి జీకటియందు నేగ నా
చన్నది యేర్పరించుటకు జాలదు రాక్షసపాళి యింకఁ బ్రొ
ద్దున్నది ప్రొద్దుక్రుంకి చను టొప్పఁ గడుం బరిగుప్తికల్గగా. 120

చ. కడుకొని దైవ మెట్లు చనఁగా దగియున్నదొ గుర్తువట్టి వెం
బడి చను మానుషంబు ఫలవంతముగాఁ దగుఁగాక తొందరం
పడి చెడిపోవఁ జేయుఁబని మానవనాథునిబంటు జ్ఞానిమా
నుఁడు తనచేతయొక్క యదనుం దెలియంగను లేక చేయుచున్.

చ. ఇంతగఁ గార్యసాధన మహియము మార్గమువచ్చి మూలు పో
గంత వ్యతిక్రమం బెనఁగునట్లుగఁ జేసినఁ దొందరించి వే
గింత మటన్నచో మొదటికిం జెడు సర్వము రామకార్యపు
ష్పాంతమునందుఁ జెట్టపురుగై తొడిమన్ దిమరీతి నయ్యెదవ్.

చ. నిభృతమతిన్ నిశాకరముని వ్రభుచూచిన యర్థమున్ రసా
నభములయంత నోరుగల నాగజగజ్జనయిత్రి దీవనల్
శుభ మని నింగి దాఁటి పొడసూపిన యిచ్చటి నాదునున్కి యా
ఖుభుజము బోర్ల ద్రోపికొను గోనుగనై చనుఁద్రావ లేనిదై. 123

చ. కడవఁగ రాయబారము సుఖంబవుఁ గేవలనీతిమంతుఁ డె
క్కుడు భుజశాలి శౌర్యమువకున్ ములుసూపుచునుండు శౌర్యవం
తుఁడు మతినీతిమంతుఁడయి తోడ జితేంద్రియుఁడైనఁగాని చొ
ప్పడదు నృపాలకార్యము శుభవ్రతిపాదకమై సుఖాంతమై. 124

ఉ. రాతిరి సూర్యదేవుఁడు కరవ్రకటోగ్ర సహస్ర మండలం
బాతత శౌర్యవంతుఁడునువై యుపనంహ్యతిచేసి చంద్రము
స్ఫీత మనోజ్ఞ బింబమునఁ జేర్చెడునట్టుల రాయబారి తే
జోతివిలీనుఁడై చనుటయందుఁ బ్రసన్నత సంగ్రహించెడున్.

మ. మలవ్రక్కన్ గుడిదోరవన్నె వెలయింపన్ మిన్నులుం జిట్టి ము
బ్బులు జీర్ణాలు వ్రదోషకాలమున గబ్బుల్ క్రొఢ కల్హార కాం
తలు నీళ్ళాడినవేళఁ జిమ్ముకొన సంధ్యామందమందానిలం
బులు ప్రాకారము దూఁకి వేణునినదంబుల్ దుర్గమం దేగఁగన్.

మ. మఱియున్ మేనుకుదించుకొంచుఁ బృషదంశస్వల్పమూర్తిన్ విని
ర్భర జంఘాలుఁడు చిత్రలంఘనముగాఁ బ్రాకారముందూఁకి య
బ్బురపాఁకై పెనునిట్టగాలి తెరవంపుల్ వాఁకు రెమ్మంబలెన్
హరి లోకేశుఁడు నిల్చె దుర్గమున సౌధాగ్రైక దేశంబునన్. 127

శా. వీడంతస్తుల మేడపై నిలిచియట్టి ట్టక్షి రేఖా చల
త్క్రీడా మంజులమూర్తి కన్గొనియె శ్రీకృష్ణాగురుద్రవ్యమున్
మోడల్ నిల్చిన యట్టులున్న భవనంబుల్ సుంతలో నూరు న
ల్వాడల్ పొల్చెను దీవతోరణములన్ బ్రాలంబముక్తాచ్ఛవిన్.

శా. ఏదన్ స్వాత్మ విచారణ శ్రమము లేకింతేని జ్ఞానంబు కా
మాదుల్ తీవ్రములై వెలుంగనగు జీవాకారమై తోఁచె లం
కా దుర్గాంతర వట్టణంబు వెనుఁజీకట్లందు సౌధస్థలీ
ప్రాదుర్భూత విచిత్ర దీపికలచే రాజిల్లు ఛాయాళిచే. 129

గీ. సంజచీకట్లు దీపికాస్తంభ పార్శ్వ గత మహోసాంద్రమైన చీకట్లు మేడ
గములు ముద్దలై తోఁచు చీఁకట్లు తోఁచెనిన్ని విధములుగా మోహ మన్నయట్లు.

ఉ. ఆమెయినీడ నీడల మహోవరివేగ విలంఘనక్రియా
శ్రీమహితున్ మరుత్సుతుని చెన్ను నెఱుంగ రహోప్రదోష వే
ళా మధుపానమత్తులు కులాలక చక్రపరిభ్రమద్భ్రులల్
వే మనుజాశనుల్ హనుమవృత్తము సాగెను గుప్తవైఖరిన్. 131

ఉ. తీర్చిన వీథులున్ వెలుఁగు తెచ్చిన దీపము లున్న కంబముల్
కూర్చిన ద్వారబంధముల గ్రుచ్చిన ముత్తెపుఁదోరణంబులున్
బేర్చి పరిభ్రమించు భటవీరకరాసుల ధాళధళ్యముల్
తార్చిన పాలరాతి వెనుదద్దళముల్ విలసద్వితర్దికల్. 132

ఉ. నిస్తుల రత్నదీప రమణీయ గవాక్షము లేను నెన్మిదం
తస్తుల మేడలుం బ్రముదిత ప్రమదావరిగీత గీతి కా
మ స్తవముల్ నవాగురు సుమప్రవికాసి సువాసనార్భురుల్
కస్తురి కుప్పలట్లు కనఁగొందగు వెన్గులలోని మోములున్. 133

చ. మలఁగిన వీథివీథికిని మండపముల్ వెనురచ్చకూటముల్
మలచిన యింటి యింటికిని మండిగముల్ కనకంపు ద్వారముల్
లలితములైన కోర్కులు వలాములు చేసెడి తోరణంబులున్
జెలువములైన కుంకుమపు జేపుఱువట్టెల నిట్టగోడలున్. 134

ఉ. కంటికి వ్రేఁగుగాఁగ భటకాండము లుద్భట ఖడ్గహస్తులిం
టింటికి వప్రముల్ పరిఖ లింటికి నింటికిఁ గోటకొమ్ములున్
గంటలు కల్గుయంత్రములు కల్గిన యాపదవార్త పుచ్చఁగా
గొంటరి యాతుధాను లెలగోలుగఁ బోవుచు వచ్చు చెచ్చటన్.

మ. గురువున్ దైవము లేనిమాటలును నక్షుల్ నర్వధా క్రోధ బం
ధురముల్ తూల్నడకల్ ధరా విదళన ద్యుమ్నంబు లుత్క్రాన్తమౌ
నురముల్ దానవు లొక్కొకండు చనఁగా నుర్వీతలం బూఁగెడున్
గరువంబంతయుమూటగట్టి వినరంగా నైన పోల్కిఁజనన్. 136

చ. తొలిదెసయన్న క్రొంబడుచు దుర్గపుగోడకుఁ బైకిఁ బ్రాకి లో
వలి దెస నెవ్వరో ప్రణయబంధువుకోసము చూచుచున్నటుల్
కలువల సంగడీని వెలికాంతల బింబముతోఁచె నచ్చటన్
వలసకుఁబోయి తాఁదిరిగివచ్చిన జుట్టమువోలెఁ జూచుచున్.

ఉ. నల్లని సాగరాంబు వృతనాతతి తీరశిలాస్థలంబులన్
వెల్లువలై మఱీందిరిగి వెన్కకుఁబోయినయంత స్నిగ్ధ సం
ఫుల్లములైన వెన్నిలలపోలికఁ బశ్చిమ దిక్కునుండి సం
ఫుల్లములయ్యె సౌధచయముల్ బహుమోహ కుహీరచారమై. 138

చ. విపులము లేటవాలుగను వెల్లువలై చనఁగాంతిపిండు తూ
రుపుదెస రాజు మారుతికిఁ ద్రోవను జూపఁగ బట్టెదివ్వె, య

ప్రవకుల రాజధానిఁ గపిరాజునకుం గనిపింపఁ గాకరా
కు వనరురాచి తాఁ జదువుకొన్న విధంబున నెల్లన్పష్టమై. 139

వ. అంత శ్రీ హనుమంతుఁడు తత్పురీ దుష్ప్రవేశ్యతా దుష్ప్రధర్ష్యతలుగాంచి కుము
దాంగదులు సుగ్రీవుఁడు సుషేణుఁడు మైందద్వివిదులు కుశవర్స కేతుమాలులు
దానునుం దక్కఁదక్కొరులకు పాధ్యంబు కాదని యెంచి. 140

ఉ. మానసమందు రాక్షస సమాజము చండవరాక్రమంబులో
నూనిన భావనం గలక నొందెను మారుతి కుల్యలోలనై
యైనను రామలక్ష్మణ మహోద్భుత చాపకళామహత్త్వమున్
లోనందలంచి ధైర్యవిమలుండయి చిన్ని కరళ్ళుగాఁజనన్. 141

మ. నిశయున్ సాగుకొలంది పీథిచయముల్ నీరాక్షసంబైనఁ బా
రశవ ప్రౌఢకరుల్ భటుల్ నడచు నారావంబు నిశ్శబ్దక
ర్కశ యామాంగనకున్ జపేటభరముల్ గానై సురాపాన బా
లిశ భర్తృప్రవిదత్తముల్ చెలఁగెదుర్లీలా విధూతింజనన్. 142

ఉ. పోయిన వస్తువున్ వెదకఁబోయిన తొందర మంథరంబు వ
స్త్రాయతికిన్ గనుంగొనెడునట్టి స్థలీపరిణాహ లబ్ధికిన్
దోయికి నుంతయేనియును దోవదు పొంతన సీతకోసమై
శ్రీయుతమూర్తి చూచుఁగపి చిన్నరిగోడల గూండ్లయందునున్.

క. ప్రథమ ప్రాకారాంతర వృథుల గృహారామములను వెదకి కపియుఁ బ్ర
వ్యథిత మనస్కుఁడు నొకచో నధోముఖుఁడు కూరుచుండె నల్పీయుండై. 144

గీ. ఎవ్వఁడుర నీ వటన్నట్టి యిట్టలంపు లెగచునదలింపు విని తలయెత్తి చూచె
నరఁటి పూ బొమ్మలకు పైని దొరలువోని డివ్వలైనట్టి వగు కనుతెవ్వలార్చి.

మ. కడు గుప్తార్థము మేను కుంచుకొనియున్ గద్దింపుమాటల్ వినం
బడి రెట్టింపుగ నయ్యె మారుతి పురఃపైశాచమూర్తిన్ గనం
బడెఁ దా నొక్కతె చెట్ట రాక్షసి సుధూమ్రంబైన మైచాయతోఁ
గడలంజూచిన బాహువుల్ భ్రుకుటిలగ్న క్లిష్టధూమ్యాకృతిన్.

ఉ. రక్కసి వానరేశ్వరుని ప్రౌఢియు శౌర్యము గుర్తువట్టి యా
తక్కువరూపు గోపన పథంబునఁ జేసిన తెచ్చి కోలుగా
నిక్క మెఱింగి మోము హసనీయుగ సంగ్రసనంబు గాఁగఁదాఁ
గ్రక్కెడు కోప ఖండములుగాఁ బరుషోగ్రవచస్సు లాడుచున్.

ఉ. టక్కరికోఁతి! యూరక హఠాత్తుగ విన్న విరోధిమాటకున్
బొక్కున్నభావమై తెలియఁబోకయ యింతకు నింతయైతి వే
యెక్కడికోఁతి వీ చనుట యెక్కడి కేరియనుజ్ఞచేసి యీ
దిక్కున వచ్చినావు ప్రపృతి ప్రణిమీలన చాతురీచణా! 148

శా. ఏ నాజ్ఞం జుమిదైత్యవట్టణమునందేఁ గామరూపంబునుం
బూనం గల్గుదు నా యెఱుంగక పురంబున్ శత్రులై వే చొరం
గా వెవ్వారికిశక్తి చాలదు వినుం గంచుంటిఁ జంద్రోదయం
బౌ నవ్వేళను దొట్టి నీ వెవఁడురా! యల్పిష్ఠమాయాకృతీ! 149

క. విన్నేమి చేసెదనొ కను మన్నం బావనియు నిట్టులనియెన్ నేనే
మన్నానని కూర్చుంటిని మిన్నక యిటఁ దిరిగి తిరిగి మే నలయుటచే. 150

గీ. మేము శాఖామృగంబుల మేమి మాకు
నిద్ది యూరని యుండునా యిద్ది గృహ మ
టంచు నుండునా! యెచటఁగాయయును గనురు
దొరకు నచ్చోటఁ దిరుగుచుందుము బుభుక్ష.

ఉ. ఇంతటి రాజధాని మఱి యెవ్వరు చూడకయున్న గొప్ప యే
మంతగఁ గట్టుకో ననిన నాసురి హాస వికారరావమై
యెంతటికోఁతి వంచుఁ బడగెత్తిన కాటుగ మోము విచ్చి క
ప్పంతయుఁ గన్పడన్ యమునివాఁకిలి తీసినయట్లు వచ్చినన్. 152

ఉ. ఆఁగు మటంచు నేటి కదియంతటి ధూర్తత నేను వట్టి యూ
రేగెదఁ జూచివత్తు నిట నెవ్వరి నేమియుఁ జేయనం చనన్
వే గురువెట్టి దానవియు బిట్టుగఁ దా నరచేతఁ ద్రవ్వెనే దీ
వ్రాగనురాలు దాని కతఁడై యణఁగారునటంచు నెంచుచున్.

గీ. క్షితితలంబుననుండి లేచిన మహోశనివ్రరోహంబుగాఁ బావనియును లేచి
యసురిమొగమున నఱచేతనప్పళించె నసురిమొగమున విరుచేతనదుముకొనియె.

చ. విలవిలఁ దన్నుకొంచుఁ బృథివింబడె నా దనుజాత గుండెలో
పలఁ జిఱుజాలి కల్గినను బావని దానిని లేవనెత్తి చే
తులఁగొని యల్పనత్పులయి ధూర్తత పోదురు స్త్రీలుకూడ మీ
కులమున దుష్టభావులయి గొంటుదనంబు వెలార్తురం చనన్

మ. కెలనన్ జేరకుఁజేర నెత్తురులు క్రక్కెన్ గ్రక్కి యోయీ! గరా
నుల కీ రక్కసిజాతికిం జివరిరోజుల్ వచ్చె మున్నాకు ధీ
లలితుండై విధి చెప్పె నెప్పటికి గోలాంగూల మొక్కండు నీ
బలమున్ బ్రాణము లాగు సాగు దితిసూభద్రంబు తానంతకున్.

మ. అనుచున్ బ్రహ్మవచించె రావణుని దౌష్ట్యం బంతమౌకాలముం
జనుదెంచెన్ బురిలోన నే నొకతె నాజ్ఞామూర్తి లేకుండినన్
దన యే మాటయు సాగ దింక మఱి యేతాదృ క్ప్రతాపోగ్రదో
ళని నీ వొక్కఁడు చాలు దీ యసుర వంకం బెల్ల నెండింపగన్.

ఆ. తమ్ముఁ డెదురు తిరుగుఁ దనయాలు నిందించునేది చేయఁబోయి యెదురువచ్చు
వట్టిదొలఁగి సీళ్ళవై రాళ్ళు తేలును గ్రహచయంబు చెడ్డగాఁ దిరిగిన. 158

ఆ. అనుచు మరల మరల దనుజాత నెత్తురు క్రక్కి క్రక్కి వాఁ గాలి యూగె
నేలచూడ నొప్పె నెత్తురు వడియతో నాజ్ఞలేని రాజు నాస్యమట్లు. 159

చ. అసురేశవంబు కన్పడిన నచ్చట నెవ్వరొ గూఢ శత్రుసం
వసనము గుర్తు కల్గునని పావని లో ననుకొంచు నుండఁగా
ననురికి మానుషంబయిన యాకృతి తెచ్చిన కామరూపమై
యసురేశవంబు కన్పడదు యంతన యాయన చూచుచుండగా.

శా. సాగెన్ మిన్ననయందుఁ గొంతపయికిన్ జాటిల్లి హల్లీసక
శ్రీగంధంబగు జ్యోత్స్న కృత్స్న వలలాశి ప్రౌఢరత్నాంశుధా
రాగేహంబులకాంతి లోవలి మహాప్రాకారపున్ లోవలన్
సాగెన్ దివ్యయవైని గుగ్గిల మొగిన్ జల్లంగ నైనట్లులై. 161

వ. అంత హనూమంతుం డంతఃప్రాకారమ్ము దూఁకి యనుక్రమణికగా దద్దళంబులు
గవాక్షంబులు దొడ్డు వీథులు చని శృంగాటకంబులు రాజవీథులు చనుచు నలి
కిడి తగిలినచోట నీడలందు నక్కుచు గోడలకత్తమిల్లుచు నిర్జన స్థలంబులకు
లంఘించుచు సహస్రాక్షుండై తిరుగునెడ బహువీథులందు. 162

మ. చెలువొప్పన్ వినిపించు రాక్షస వివంచిన్ దేశిరాగంబులన్
గలగీతంబుల గూఢకామ రతి ప్రేంఖారావ సంతానముల్
ప్రళయోద్యాఢ చపేటవత్తత విదీర్య న్మర్దళధ్వాన వి
హ్వల నృత్యచ్చరణోగ్ర కింకిణి విరావప్రౌఢ కుంక్షుంకుణుల్.

క. పురుషులు చరణము లనఁగా దరుణులు వల్లవి గ్రహించు తానంబులు నం
బర నికషోపలమందున నొఱపిడి కను వైడిచాఅలో యననొప్పన్. 164

ఉ. కన్నులు నిప్పులై వెడమొగంబులు కోఅల లాతముల్ బలెం
జన్న సురారికామినుల సంగత కంఠరవంబు లంతగా
నన్నని తీగవోలిక నెసంగుట చిత్రముగా వెగళ్ళుముం
దున్నటువంటి మేళము లహో! యమలోక సభా ప్రచండముల్.

చ. వినఁబడఁజొచ్చెఁ బుణ్యజన వీథుల మోహన ముగ్ధ రావముల్
తనరఁగ సామగానములు స్థాన సముచ్చరిత స్వరంబులై
మునుకొని దేవతాచయము మూఁగి చరింపఁగ దవ్యశం వరుల్
దనుజగృహంబులన్ బ్రవితత స్ఫురితాంశు సమూహమూర్తులై. 166

శా. ఔరా! వేల్పులు దానవాగ్రజులమంత్రాధీనులైస్వీయతే
జోరూపంబుల సేవచేసెదరు దోక్షణ్ణవ్రతాపుల్ మనీ
షారోపాకృతి శెంకలై చనెద రాహా! దైత్యభావంబు తే
జోరిడం బొనరించు సంధివథ సంక్షోదంబు గావించుచున్. 167

ఆ. దురధికారమన్న నరిగనిచ్చే యుండు నిచటఁ బొగడుచుండు నిట నవకృతి
చేయుచుండు నట్లు చేత శీఘ్రఫలంబు కావలయు నఁటె యధికారలక్ష్మి. 168

గీ. ఉగ్రవదనముల్ కనిపింపకున్న వాఁడిగోళ్ళు కనిపింపకున్న వెల్గులను దైత్య
కామినులపిండు వలివముల్ కట్టిపోవ యీవనము వేయిమూర్తులయట్లు తోఁచు.

ఉ. ఘల్లను కాలియందియల గజ్జెల మ్రోఁతలు వెల్తియత్తరుల్
జిల్లనిపించు కంపులును జేరలఁ ద్రావిన కల్లువాసనల్
తెల్లని వన్నచీరలును దీవ్రపుఁగోఱల నూఁగు ఘుంగరల్
వెల్లన వెన్నెలంజనిరి వీథులలో నసురాభిసారికల్. 170

మ. మలఁగన్ రాకయ నక్కకుండఁ జనియెన్ మైరేయ పానాతి మ
త్తులగేహంబుల నిర్భయాన హనుమంతుండల్ప దేహుండు, కా
వలె నన్నం బయికవ్వ క్రిందికిని దింపంజూచు భావంబుతో
నలుకన్ గేకలువెట్టి యల్లరిని జేయంజూచెనే వెవ్వఁడేన్ 171

ఉ. ఐనమగల్లు మైకమున నద్దిన కన్నులతోడఁ గాంచుచుం
గానదు రాక్షసాలిమఱిఁగాంచిన దాని నొకొండుగాఁగ నొం
డైనది రెండుగాఁగఁ గనుచంతటఁ జూచిన కోతి గోతిగా
నూనిన తోఁకతోఁ జను మతొక్కతెగా వెడనవ్వు నవ్వుచున్.

వ. వీకాక్ష లేకకర్ణులు లంబోదర వయోధరలు విరూపులను బహురూపులను
గాంచుచుఁబోయి పోయి మఱియు నకొ క్క యంతఃప్రాకారంబు పరి
ఖయుఁగాంచి బహు మహోయుధధారులైన రక్షోభటులచే రక్షింపబడుచున్నదాని
లోపల బహుసౌధసితకాంతులచే వెన్నెలను దిరస్కరించుదాని రావణాంతఃపుర
ముగా నిర్ణయించి సీత లోననుండునని నిశ్చయించి. 173

ఉ. కత్తులబోనుఁబోని సురఘన్మరు నంతిపురంబులోపలం
బొత్తునటన్న యూహగని చొచ్చిన నెచ్చట వ్రాలనొనొకో
చిత్తమునం దెఱుంగకయ చిత్రముగాఁగను మింటికేగి యే
చెత్తెడు నేల వ్రాలఁ గనిపింపక రూక్ష భటాభిగుప్తిగా. 174

ఉ.ఆ గతి మింటియం దెగిరి యాడెడు మారుతి వే పతాకలం
దూఁగెడు పచ్చపట్టుపటమో యన నొప్పెను వండువెన్నెలన్
మాఁగిన రత్నతారకల మాదిరి నేత్రము లొప్ప బావుటా
లాగిన సన్నదారపు విలాసమునం గనిపించె దోఁకయున్. 175

చ. ఒక వెనుగాలికిం బడ యుర్విని వ్రాలినయట్లు వ్రాలె స్వా
మి కపి మహోగ్నిగర్భుఁడు సమీప గవాక్షపు గమ్ములందు, లో
నికిఁ బరికించి యవ్వడగ నేర్వఁగనైనది నేర్చి జాతి ధా
త్రికిఁ జిఱుపూలమొక్క లమరించిన చిన్నరితోఁటలోనికిన్. 176

50884

చ. తళతళలాడె వెన్నెలలు తత్కపిధూర్జటి నేత్ర వారిజం
బులఁ బులకాంకురంబులుగఁ బొందెఁ బురాననుభూత సౌఖ్యమం
జులతను వానరేశ్వరుఁడు చూచె మొగంబు మలంచి యండ వా
యల తళుకారు సీళ్ళుల వియత్కమలాకర రాజహంసమున్ 177

గీ. అప్సరోరత్నమును రావణానీత రంభ వెదకంగ నలకూబర వ్రణీధియుఁ
దెగువమై స్పష్టమూర్తియేతెంచెననఁగఁ జెలఁగెనడిమింటఁగలువవూచెలిమికాఁడు.

గీ. దైత్యుఁ డాశ్రితపారిజాతంబు నిలువ గగన శరవణమధ్య లక్ష్యంబుచూచి
పోవవచ్చిననందిమూఁపుర మనంగఁజెలఁగె నడిమింటఁగలువవూ చెలిమికాఁడు.

గీ. ఆ యెచటొ యున్న యైరమ్మదీయనరసిలోని వెన్నెలజలము లీ లోకమందుఁ
బాఱుదలకేర్పఱుచు వెలిపైఁడితూము చెలఁగెనడిమింటఁ గలువవూచెలిమికాఁడు.

గీ. సర్వలోకామయ హరంబు జారలోక కలుషితాను ప్రభూణజాగ్రద్భుజంగ
ఫణము సందీప్తమౌషధివల్లి వూవుచెలఁగె నడిమింటఁ గలువవూ చెలిమికాఁడు.

గీ. శ్రీ వివస్వత్ప్రభా సమాశ్లిష్టమూర్తి పార్వతీ ప్రాణనాథు శోభాశరీర
మమృతకళకును సముపోఢమైనవెలుఁగు చెలఁగెనడిమింటఁ గలువలచెలిమికాఁడు.

ఆ. బహుళ రాజనీతి వరముండు రాముండు తాను హనుమఁ బంపి వానిచర్య
యెట్టులెట్టు లుండు నీక్షించు నన్నట్లు చెలఁగె మింటఁ గలువచెలిమికాఁడు.

ఆ. మున్ను చూడనట్టి భూజాత గుర్తింవఁ బోవఁడేమొ కపివిభుండటంచుఁ
దల్లిమోముపోల్కిఁదాఁజూపుచున్నట్లు చెలఁగెమింటఁ గలువచెలిమికాఁడు.

గీ. ఆంజనేయుఁడు మందరమై వియన్మహోంబునిధి వేఱు త్రచ్చిన నమృతకుంభ
మిదియనూతనముదయించెనేమొయనగఁజెలఁగె నడిమింటగలువవూఁజెలిమికాఁడు.

గీ. ఆంజనేయుఁడు తా బ్రహ్మయై స్వవీర్యభరితము నిరంతరాకాశభవము జల వి
శేషమునగోళమొకడు సృష్టించెననఁగఁజెలఁగెనడిమింట గలువవూఁజెలిమికాఁడు.

గీ. ఆంజనేయుఁడు తాఁబళయాంబుధియయి యామహాకాశ మెల్ల ముంచెత్తి తొలఁగ
మరల బొడమూపుధారుణీమండలమనఁజెలఁగెనడిమింట గలువవూఁజెలిమికాఁడు.

గీ. ఆంజనేయుఁడు తా రుద్రుఁడయిన తాండ వారభటికాల లోకాభయ ప్రదాతృ
హరిణలాంఛనశిరహస్తాబ్జ మనగఁజెలఁగెనడిమింటఁ గలువవూఁజెలిమికాఁడు.

గీ. రామమేఘాభిమాని నర్తనకళా ప్రకాముమతి యాంజనేయ శిఖావళంబు
చంక్రమణచంద్రకీతిమాకనంబు నాఁగఁజెలఁగె నడిమింట గలువవూఁజెలిమికాఁడు.

ఆ. హనుమ సీతవెదక నసురేశువింటిలో వచ్చి యెవరొ దివ్వె తెచ్చిరనఁగఁ
సర్వవస్తు దీప్తసంధాయకంబుగాఁ జెలఁగెమింటఁ గలువచెలిమికాఁడు. 190

ఆ. అచ్చమైన తెలివి యాడదు కదరిక యూహమొదల నిలిచియున్న హనుమ
యుల్లమందు నుబుకునత్సాహగుళికయై చెలఁగె మింటఁ గలువ చెలిమికాఁడు.

ఆ. చల్లచేసి రాత్రి చల్లవైఁ జేసిన వెన్న ముద్దగాఁగ విడిచె ననఁగ
చిన్ని వెన్న నల్ల చిద్రువలు చుక్కలై చెలఁగె మింటఁ గలువ చెలిమికాఁడు.

ఆ. లంకలోనఁ గలదు లావణ్యనిధి సీత ప్రతిఫలించె నామె వదనసీమ
యాకసంపు సరసియం దన్నయట్లుగాఁ జెలఁగె మింటఁ గలువ చెలిమికాఁడు.

ఆ. ఎవ్వఁడో మహోత్ముఁడీ రోదసీ సరస్సున యశోజలంబు వినిచి తానె
చెఱువుమీఁద దెల్లవిరిపోలెఁ బొడిచెనాఁ జెలఁగె మింటఁ గలువచెలిమికాఁడు.

గీ. మచ్చమొగముమీది మహనీయుఁ డెవ్వఁడో యాకసంబునందు దూఁకుచుండె
స్వేదబిందుసమితి శశిరుఁడై యున్నట్లు చెలఁగెమింటఁగలువచెలిమికాఁడు. 195

గీ. ఇదియు రుద్రమూర్తి యెనిమిది తనువులైనట్టి యగ్నులందు నష్టమాగ్ని
చల్లదనమువైని సంధానవఱిచెనాఁ జెలఁగె మింటఁ గలువ చెలిమికాఁడు. 196

గీ. ఆత్మగోపనమ్ము నన్వేషణమ్మును రెండు కలుగ సంచరించుటకును
సంతరింపు వెలుఁగు సమపాళమైనట్లు చెలఁగె మింటఁ గలువ చెలిమికాఁడు.

చ. ఒదిగి చరించు మారుతియు నుజ్జ్వల శీతమయూఖకాంతులం
గుదులుగఁ గన్నులం దదుముకొంచును ఱెప్పల నప్పళించుచున్
పదమలమో మనోభవ విచారపయోనిధినుండి లేచి యొ
ప్పిదముగ మింటి కేగెఁ గనిపించెడు సౌధములం జొరంబడన్.

చ. ప్రిదిలిన వండువెన్నెలల వెల్గుల చెర్వులు పిన్నకాల్వలై
త్రిదివవిరోధి సౌధములఁదీర్చిన బోదెలుగాఁగ సాఁగినన్
గదలిన చెమ్మలొ మడులఁ గొన్గొని యొక్కనిచోట్లు చేతితోఁ
గదలువ వేగు నా పొనుమ కన్నులఁ జూచె సురారి సౌధముల్.

చ. అసురధరాతలేశ్వరుని యాంతర సౌధసమూహమందు న
భ్యసనముగాఁగనై తిరిగి యుంజనసూనుఁడు పానశాలలన్
విసువక నాట్యశాలలను వెచ్చని యూర్పులఁగొలుదు వె
క్కసమయి లోవలం జెమటక్రమ్మఁగఁ గన్నులవెల్గు క్రుమ్మఁగన్.

చ. అరయఁగ మానవాంగనలో యచ్చరలో యొకవేళ వార లా
శరసతులేమొ వారలను జక్కఁదనం బెనలారుచుండుఁ గొం
దఱు, మృదుగీతి సాధునటనంబుల శ్రీనయనంబులన్ నునుం
దర నరసీజవైరి వదనంబుల నందఱు కానిపింపఁగన్. 201

చ. ఒడులను వీణలుంచికొని యూర్పులఁ గమ్మనికల్లుతావిగా
జడలు కుచోపరిస్థలుల సర్పములంబలె వ్రేలఁ గన్నులం
జడనుగఁ జూచుచున్ గదలు సన్నని వ్రేళులఁ దీగ లంటుచుం
బడతులు కన్పడం గనియె బావని కొందఱుఁ గంటిముందఱున్.

చ. రమణియొకర్తు హస్తముల రాక్షసవీణ గ్రహించి మేళనం
బమరఁ జెవుల్ కరాగ్రముల నట్టిటు త్రిప్పచుఁ దీవలాగ ను

గ్రముగను బిఱ్ఱుగాఁ దెగినఁ గంజవిలోచన విప్పులైన నే
త్రములను వేల్పు టంగనవిధంబున నొప్పెఁ బథంబునందునన్.

గీ. నగము త్రావి మివుల నగము భర్త కొసంగె నర్ధమీలితారుణాంశు నేత్ర
మీలితాక్షుఁడైన మెలఁత భర్తగ్రహింపఁ జాచిచేయిగిన్నె జాఱవిడిచె. 204

ఉ. జాఱెడు చీరతో రవ మెసంగెడు మువ్వల వైఁడి కాంచితో
హారము లూగులాడ నొక యంబుజలోచన సీధుపాత్రమున్
గూరిచి వారి వీరి కిదిగో యని చూపుచుఁ దానె త్రావుచున్
వారణయాన తూలుచును బానగృహంబున సంచరింపగా. 205

ఆ. ఒకతె త్రావి త్రావి యుర్విపై సొమ్మసిల్లివడి మరల మరల లేచి త్రావ
చాన మగఁడు దాని స్నానమ్ము చేయించె గిన్నెవంచి యొడ్డిగిలగఁ ద్రోచి. 206

చ. చెలువ యొకర్తు నృత్యమును జేసె శరీరపు వేయివంపులున్
గిలకిలలైన నవ్వులును గృతిమపుం బ్రణయంపుఁ జూపులున్
సొలయుచుఁజుట్టునున్న పురుషుల్ ప్రతివాఁడును గొంగులాగఁగాఁ
బొలసిన సుంత ప్రేలితుద ముద్దులు వెట్టుచుఁ గోర్కులూరఁగా.

చ. వెలినగవుల్ కవుంగిళులు వెచ్చనికల్లును బుక్కిలించు చె
య్యులు నొకదాని వెంట నొకఁ డొవ్వగ రాతిరియెల్ల నిట్లె వి
హ్వల ముఖులౌదురా యనఁగ నంగనయుంబురుషుండు నిర్దయు
జ్జ్వల మధుపాన రాజ్యపరిపాలనభావము మూర్తికొన్నటుల్. 208

సీ. మావి చివుళ్ళు సంవలనమ్ము గావించి శీతలీకృతమైన శీధురసము
వెదవులు జోడించి తుదినాన గదియించి మూచూచి యెగఁబీల్చి మురిసి మురిసి
కుంకుమవూ లేలకులు వచ్చకర్పూరమునఁ బిసాళించిన పాగలు విరియు
కల్లుప్రేల్మించి నాల్కతుదన్ ఘటించి వవ్వో యని ప్రాణములందు సొలసి
గీ. కలసి కొందఱు వడ్డనకత్తెలు సుర నిలువయుంచిన గదులలో నిగిడి త్రావి
తేలియాడి ప్రతీక్షాసుతీవ్రకోపులయిన దొరలను గని మూర్ఛలందుఁ బడిరి. 209

వ. అంత మహానుభావుండయిన యయ్యాంజనేయుండు తనలోఁదాను జూచికొని తన
యాత్మ మహాప్రసన్నతాభావంబు పొందుట యెఱింగి పునర్విచయన వ్యగ్రుండై.

సీ. ఒక మహాసిత భుజంగకము చుట్టలు చుట్టలుగను నిర్మోకంబు తిగిచినట్లు
అంజనాచలము మహాసౌధకాకార సిద్ధి సంఘటిలంగఁ జెక్కినట్లు
శుక్ల పక్షవిధూతి సురిగి తా నిచ్చోటఁ గృష్ణపక్షము కోరగించినట్లు
నిద్రామహాదేవి నీలనీరంధ్ర నిష్కుటముగా నిర్మించుకొన్నయట్లు
గీ. మఱియు వెన్నెల లవి యసమర్థములయి యొత్తిగిలుచుండ నుగ్రమహోన్నతంబు
నొక్కసౌధంబు సూర్యశిష్యుండుచూచె జలజబంధుండు వెరుంగువింజమ్ముఁ బోలె.

గీ. వరమ లఘు లంఘనాగస్త్య భావమునను భవన మది నేల మట్టము వరువఁబడఁగ
సత్పథవిహారి తత్పవేశంబుగాంచె ధరణిజాత సమృద్ధి సంధామనీష. 212

శా. ఆలోవర్దనిమీలితాక్షి లయి నిర్వ్యాపారులై యొక్కని
ద్రాలోకంబున నూఁగుచున్నటుల దైత్యశ్రేణి కవ్వించుచున్
వ్రాలం ద్రావిన కల్లుమత్తు దిగిపోవన్ రాక యవ్యక్త ధూ
ర్తాలావంబుల సొమ్మసిల్లెదరు మూర్తాలస్య భావంబులై. 213

గీ. అంత నిశ్శబ్దమై యంత యలసభావభరితమై యంత నిష్క్రియాభావ పూర్ణ
మయ్యు నామహాసౌధంబు వన్నియెడల నొకమహాదైత్యభావమ్ము నుమ్మలించు.

మ. ఎవియో తిత్తులు పెట్టి యూదినటులా యీ యెల్ల చోట్లన్ మహా
రవ మొక్కండు సముద్భవిల్లెడి నుదార ప్రౌఢ ఘోషార్భటిన్
బ్రవిదూరంబుగఁ దోచుచున్న నెవరుం బట్టించుకొన్నట్లు లే
దవిచారంబుగ నందఱున్ మెలఁగుచుండ్రాయింట స్థాణ్వాకృతుల్

ఉ. ఐనను సర్వదేశముల సాయుధదైత్యభటుల్ చరింతు రా
జ్ఞా నిభృతాననుల్ వినయసక్త దృఢావయవుల్ దురంత దం
ష్ట్రానిరతోగ్రమూర్తులు నుషర్బుధ దీపిత నేత్రగోళకుల్
మౌన నిరంతభావ నియమవ్యతిషక్తముఖాంశు లుగ్రులై. 216

మ. అది యేదో యొక నిద్ర, మేలుకొనఁగానైనన్ జగన్మారణో
న్మద రేఖాజటిలంబుగాఁ గనబడున్ క్ష్మాజాత యెందున్నదో
యది యీ లోపుననే యెఱుంగవలె దైత్యంబైన మాయామహా
స్పద మన్నట్టుల నున్న దీ నిదుర తద్భావం బనిర్వాచ్యమై.

చ. కుతకుతలాడు నిష్పకలకూడలి నిద్దురపోవు నగ్ని వ
ర్షత మన నున్న దీ గృహము భగ్గున నెప్పుడు విచ్చునో మహో
ద్రుతిఁ బడబోసికొం చెగసి దూఁకెడు నిప్పగు సీటికాల్వలో
క్షితి సకలంబు భూదియగు చేటగునట్లుగఁ దోచుచుండఁగన్.

వ. అంత నింతటి యింద్రియజ్ఞానము మాలిన సుషుప్తి భావమునకును నిత్యజా
గ్రదవస్థాభూతమైన జీవకీదేవికిని సంబంధంబు లేదని యక్కపి వరమేశ్వరుం
డచ్చోటు వరిహరించి. 219

ఉ. కంబువశక్ష కాంతి యయి కమ్రసుదర్శనభావమొప్పఁ బీ
తాంబర చంద్రికాధవళితాత్మశిఖా కమనీయశృంగమై
యంబుజపత్ర చారు వివిధాలయ కోణము లొప్పగా నిరా
డంబరమైన శాంతి ప్రకటస్థుట సౌధ మొకండు చూచుచున్.

గీ. హనుమ యాశ్చర్యపడియెఁదా నంత సిరియు
సిరియుఁ గనిపించు వినయంబు నెందియుండు
వేసమందున సిరియుండు వినయముండు
సాధువర్ణంబులోఁ బ్రశస్తముగ నంచు. 221

గీ. మేడలోనుండి సన్నని మేళనముల రాగములతోడి గీతముల్ సాగుదెంచె
జ్ఞప్తికిని వచ్చె హనుమకు జలజబంధునొంటి చక్రంపుటరదంపు మింటియులివు.

ఉ. వంకర కన్బొమల్ విద్రుచు బల్లెములున్ దఱుసంటికోఱలున్
మంకెన చూపులుంగలుగు మానిసిదిండి భటుల్ చరింప రే
వంకను నచ్చ వెన్నెలల వాకలపై జిఱుచల్లగాలులున్
బొంకముగల్గు నా భవనముం గనఁ గన్నులపండువయ్యెడిన్. 223

క. ఒక జీవి యాత్మలక్షణ మకటకటా! వానిమూర్తి యందున మొగమం
దొకతీర్పు వేసమందున నొక కట్టనయింటియందు నొప్పారు నహో. 224

శా. ఈ యిల్లే స్తె వండో సుధాప్రకృతి సాహిత్యంబు దీపించు దై
తేయు శ్రీములు సాధుదర్శనముగా దీపింప వీ యిల్లు కం
దోయిన్ వెన్నెలతీవతోఁటవలె సంతోషింపఁ జేయున్ దిదృ
క్షాయోగ్యంబుగఁ జూచినంత నెదలో శాంతి ప్రచారంబుగన్.

గీ. హనుమ తనలోన నిట్లనుకొనియె నమిత దుష్టమైనట్టి జాతియందునను బుట్టుఁ
జెదురుగా నొక్కఁడతి సాధుశీలి యాత్మ శాలి చిత్ర మీ జీవసంచార మంచు.

వ. ఇచ్ఛోట జానకీదేవి గవేషణ మనవసరమని యా సాధులోకోత్తరుఁడు సాధు
జన నివాసదర్శన పుణ్యబుద్ధియై లోనికేగి. 227

గీ. కొవ్వుతో వెలిగింపని కొడియులేని యాముదపు దివ్వియలవెల్గ లరసెఁజిరు న
లల నిశాదేవి సుమధురాలకములొలసికొనెడు నాదేవిజడపూల తనుకు లనఁగ.

గీ. శాంత హోమమ్ములగు యజ్ఞశాలలందు జూడఁగా నేగి యందందుఁ జూచి చూచి
తిరిగి వచ్చినయట్లుగా దిరిగివచ్చె నా మహాసాధభాగంబులందు హనుమ. 229

శా. అతం డంతటఁ గాంచె వేఱు భవనం బా ప్రాంతభూమీమణీ
భూతం బంచిత చిత్రవర్ణక మహాభోగంబు నానాకృతి
స్ఫీతోత్తాల శిలాభిరామ సుబహిస్సీమంబు నానాతరు
వ్రాతానేక లతానుమాలి సముదార శ్రీక కుంజంబులన్. 230

ఉ. అంబర చుంబి డంబర మహాశిఖరంబులతోడ రాజ చి
హ్నంబులు లేని రాజభవనం బన నున్నది మేరువర్వతా
గ్రంబన హేమగోపుర శిఖా కమనీయ మహాంశురాజిచే
నంబుజవైరికాంతి నివహంబులతో నెకసక్కెమాడుచున్. 231

సీ. ఐరావత గజంబు పారావతంబు నా లీల ముంజే విదలించినట్లు
నుచ్చైశ్శ్రవోశ్వంబు నుచ్చావచంబుగా మింటిలోఁ దెనుత్రోవఁ మీటినట్లు
బారిజాతకుజంబు వారిజాతసుమంబు కెలసంబుగా గోట గిల్లినట్లు
నింద్రుచే వజ్రంబు నింద్రగోపవ్రజం బట్లాకు తొడిమ త్రోపాడినట్లు
గీ. ఒకమహావీరు శౌర్య కార్యోల్బణములుచంద్రకాంత శిలా వరిస్పందములుగఁ
దోఁచె సౌధాంగణపుఁ బూలతోఁటలోనవెన్నెలలోన నందముల్ విరిసి కొంచు.

శా. ఆ సౌధంబున నందఱున్ బ్రకటితాహంకార లీలాతనూ
వ్యాసక్తోజ్జ్వల చిత్రవర్ణ పరిధానావిష్కృతి ప్రౌఢరే
ఖా సామాన్య వినిస్సర త్పటుదృశా గర్వప్రభావోల్బణ
శ్రీ నన్నద్ధ ముఖోద్ధిర త్ప్రభు వచస్సీకార పర్యాప్తులై. 233

మ. సమరం బిమ్ముర! పారిపోకుర! తురాసాహా! నిరీహా! యటం
చమరీకైశికసూనమల్ తునిగెరా! యంచున్ గడించెన్ యశం
బమరేభంబిది కుంభయుగ్మమున వ్రయ్యల్ వాఱి యంచున్ వచో
భ్రములై చావడులందుఁ బంజరశుకీ వారంబులుం బల్కెడున్.

శా. అంతస్సౌధములందు యౌవతము నీహా పారవశ్యాకృతుల్
కాంతాష్టాపద వీణలున్ నళధుతిక్లాంతాగ్ర తంత్రుల్ శ్రవః
ప్రాంతంబందు నురోజమం దిడి మనోభావంబు పుష్పేషు వృ
త్తాంతస్పృష్టముగా నటించెదరహో! తంత్రిస్వనధ్యానముల్. 235

చ. ఎడపక వేల్పుపీటిపయి యెత్తిననాఁటి కథా ప్రవంచముల్
సుడియక వేలుపుం బురము చూఱగఁగైకొన్నవేళ వేలుపుం
బడతుకలం బరాభవము పట్టిన వేయివిధాల రీతు ల
య్యిడువులయందు నెల్ల లిఖియించిరి చిక్కని దేశిరంగులన్. 236

చ. చివురుల తోవు చీరలును జెంపసరాలును ముంతకొప్పులున్
గవుసెనలైన నవ్వులును గమ్మలు కల్గిన దైత్యకామినుల్
సవరన తెల్లసీరలును సన్నని చెక్కిళు లచ్చుపూవులున్
గలిసిన దైన్యభావములు కర్దములం జను వేల్పుటంగనల్. 237

గీ. భూమిలోపల దిగఁబడిపోవుచున్నయట్లు నడచెడి దైత్యకాంతాళి కలరు
భూమి నంటక నడచుచుంబోవుచున్న తలిరుంబోడులు వేల్పుకాంతలునుగలరు.

వ. దైత్యభావంబువలెఁ ధాత్రిలో దిగఁబడిపోక సౌరభావంబువలె వట్టిగాలిలోఁ
దేలిపోక యుత్తమస్థితి ప్రాపకంబై సమపాళంబైన మానవధర్మానురూపగమన
లక్షణంబుగలిగిన స్త్రీవ్యక్తియచ్చోట నెచ్చోటను గనిపింపక యంజనామానుం
డందు వినిరమించి. 239

మ. మఱియుంజూచెను గొన్ని సౌధములు సంపత్కించిదూనంబులా
బిరుదౌ మేడల తమ్ములట్టివి శశి ప్రీతాంబరాలంకృతుల్
సారదిన్ మోహనమోహనంబులుసుధాంశుల్ చంద్రికావాహినీ
స్పురదంభో నిచయంబు నిల్పికొని యచ్చోటన్ బడెల్ కట్టెనాన్.

చ. మెలపునఁ జూచినన్ బిరుదుమేడలలోపల నెన్నిరీతులై
కలుగునొ కించిదూనములుగా నవి యన్నియుఁ గల్గుభోగముల్
వెలయఁగ వావిమించి యొకవెంబడి నాయుధగేహముల్ భటుల్
దళముగ నొప్ప ధ్వక్షణవదంబున వీరులె నిల్తురో యనన్. 241

మ. ఒక సౌధంబును జూచెనచ్చటి సమూహోత్కృష్టమున్ బుష్పసా
యక నారాచములట్టి కాంతలు గవాక్షాయాత మందానిలా
లక సంచాలన మోహనాకృతులు హేలామూర్తు లోలిన్ వివం
చికలన్ మీటుచు సొక్కుచుండగఁ గటాక్షీభూత పుష్పంధయల్.

ఉ. ఆ రుచిరాంగులం దొకతె యాత్మవతిన్ సుమచావదీపితా
కారుఁ గుమారుకోసమయి కన్నులు ద్వారమునందునన్ ప్రతీ
క్షా రచితాక్షికోణ మృదుకాంతులు గంతులువేయు షట్పదీ
వారము బారుగాఁ జనినవైఖరి మౌఖరరీతిగాఁ గనున్. 243

గీ. వరమే వైరాగ్యవంతుడౌ పావనికిని నామెఁ గనినంత జగ దయాధార్య్ర సరణి
యొక్క పెట్టునందోంచె నహో! యిదేమి ప్రేమ యీదృశమౌ రాజ్యవీథిననుచు.

చ. మఱియును గాంచెఁ దక్కగల మాడువు లెచ్చట నెంతచూచినన్
ధరణిజ జూడ కన్పడదు దానవకాంతల టక్కు టిక్కుల
చ్చరలయు బిక్కమోములును జండమహోభట యాత్రలున్ నిరం
తర ఘటికా నినాద కలనా చలితాయితములో హజారములో. 245

ఉ. నెమ్మదిగాఁగ నేఁగు రమణీమణియోర్తుక నన్నకొనుతోఁ
గమ్మని వేణితోడ జనక క్షితినాథుని కూర్మివుత్తి యం
చుమ్మలికంబుతోఁ జని పయోరుహసామ్యముకూడ లేని వ
క్త్రిమ్మును గన్నులుం గని వికంపనభాగ ధరాధరుండగున్. 246

ఉ. సమ్ముఖమందు నేగు నొకచానను గన్గొనె నూదులైన నే
త్రమ్ముల వామె నూపురపదంబున రెండవప్రేలు దీర్ఘమై
బొమ్మయుఁబొట్టి కాల్పొడుగు పొక్కిలిమెట్టయుగాఁగ గన్పొమల్
గ్రమ్మిన వానకాల మనఁగా దుదినాల్కను బంటనొక్కెడున్.

ఉ. కొమ్మయొకర్తు దీనముఖి గోడకు నానుక కూరుచుండె హా
స్తమ్ము కపోలమం దిడి సుధామయమూర్తికఁ జూడనేగె నా
యమ్మయు సీత యేమొయని యామెయు నెంతకు రెప్పవాల్పద
బ్రమ్మగ మేనఁజెమ్మటయుఁ బట్టదు మారుతి కంటికింపుగా. 248

గీ. హనుమ భిక్షకుండమట యెంతైనఁగానితగిమై నెక్కెడుగడవయు దిగెడు గడవ
మఱియుఁదగి వేదియర్థించె మహితమూర్తి యద్దిలభియించ దొక్కగేహాంతరమున.

ఆ. కపిమహేశ్వరునకుఁగానంగ రాదెంత వఱకు సీత యంతవఱకుఁగాంగ
నంతకంత కాఁగ శాంతభావంబును బూనుచుండె హృదయమున నతండు. 250

క. ఇది సత్పురుషుల యెడందల కదలిక కార్యఫల మెంతగా దవ్వగునో
అదియంత శాంతులగుదురు కదలిన కార్యఫలమందు గంధగజేంద్రుల్. 251

ఉ. మున్ను సహస్రసంఖ్యముగ ముద్దియలం గనుచుం బరీక్షగా
నెన్నఁడు చూడఁబోఁడు వనజేక్షణ లెవ్వరి నేఁడు వారివౌ
కన్నుల వెల్లుదీరు నడకల్ నడుముల్ పదవారిజాతపుం
జెన్నులు వేనలుల్ బలుచ చెక్కిళులుం గనెడుం బరీక్షగా. 252

చ. అవినయభావమెల్ల నకటా! గమనంబున గానిపింప దా
రి వనజలోచనం బరిహరించె నొకర్తుక నొక్కతన్ బతిం
దవిలిన కామభావమున దర్పము కన్నుల గానిపించు నం
చు వదలె నంద మెల్లఁ జెఱచున్ మదిలోని యసాధుభావముల్. 253

ఉ. మట్టెలు గిల్కు గిల్కు మన మానిని యొర్తుక గచ్చునేలపై
నట్టిటు పోవఁగా గనియె నంజననూనుఁడు మారు వార్వ మ
న్నట్టులు తత్తనూ విభవ మామెవయో విభవంబు దిక్కులన్
ద్రుట్టెలుకట్టు సూనశరు రూక్షమహాసి నిషంగమోయనన్. 254

చ. మఱియు నొకర్తు కన్తుదల మాఁగిన చిక్కని మందహాస బం
ధురతర సూనకార్ముక వినూతన చేతనతన్ వెలార్చుచున్
గరువపుఁజిక్కనైన నడకన్ గడఁకన్ త్రిజగత్తలంబు బం
ధురముగ సూనబాణు పువుఁదోటగ నాటఁగ బోవునట్లుగన్. 255

ఉ. కాటుక రేక తీర్చి కడకన్నుల చిన్నరిమోవు చెంద దే
శాటన మాచరించునటు లారిచి తీరిచి చేరుచుక్క సీ
మాటన మాచరింపఁ దలయందు సగంబు ముసుంగు వేసి సీ
మాటి యొకర్తు మన్మథుడు మాటిడు కాటుక పిట్టనాఁ జనెన్. 256

చ. ఉలిపిరివయ్యెదన్ నవ వయోధర చిక్కణ దీప్తి యేన్గు ని
మ్మలు తొలికావుపట్టిన సుమాళపుఁ బాళముతోడ నన్నగా
లులకును నూగు కొమ్మ నఖలూన కిసాలయమూర్తి వచ్చె గా
కల కెఱవాగుతిర్గిన యొకర్తుక వెన్నెల పిట్టవోలికన్. 257

చ. ఒనవరి పట్టుసేలువ సితోత్పలపత్ర మనోజ్ఞ కాంతి న
క్రనముదయాంచలంబు మెయిఁగప్పి యొకంగనవచ్చె ముక్కునం
దెసఁగు బులాకితో నొసట నేచిన కస్తురి నిల్పుబొట్టుతో
పసగల వీటితావి తెర బమ్మెరపోవు దృశాంత రోచితో. 258

చ. వరమ విరాగియో జనుఁడు బంధుర లోకపుఁ గామభావ మం
థర నవభావ ధీవిలసనంబులు గాంచి యొకింత యూహయుం
బొరయుఁడు కాని యేదొ పనిపుట్టిన నెచ్చట నానుకూల్యముం
బొరయునొ యెందుఁదాఁబొసఁగఁబోదొ వివేకపుదృష్టిఁ గాంచెడున్. 259

మ. ఒక దుస్స్పృమురీతిఁ జూచు నసుర వ్యూహంబు పాతాలసం
బు కపిశేష్మని నంతలో మఱుచు నంభోజాక్షులున్ గేళి వ
స్తుక మన్నట్టుల చూచి యంత మరలంజూడంగఁ గన్పించన
ట్టికపిం గాంచఁగలేక కన్నెదరె నాఁడీకామతుల్ పొల్చుచున్.

గీ. ప్రొద్దుపోయి నిదురపోవఁగా బురుషులు నతివ లసురరాజు వంతిపురము
పాలిచేఁ గోపియైన భుజగరాజము లోన బుస్సకొట్టుచున్న పుట్టపోలె. 261

వ. అంత నెచటఁ జూచినను మనసులోని కామభావముల యొయ్యారముల వెలిమ
క్కలింపులే కాని యాత్మలోని వినయసౌశీల్యాదుల మొగముల యందరి యక్క
లింపులు లేని పయోజగంధుల వరుసలు చూచి చూచి విసివి విసివి జానకీదేవి
ప్రతీక్షాభావం బొక్కటే తన యాత్మలో నాఱని దివ్వెగా వెలుఁగుచున్న
యక్కపిరాజు. 262

చ. తనకను లిట్టి దం చవగతం బొనరించుకొనంగలేని దా
నినిఁ గనె బ్రహ్మమానస వినిర్మితమైన పసిండి మేడయో
తనుకుల పాలవెల్లి మెయితాల్చిన యూహ మెలంగు బొమ్మయో
కనుకని యాదిశేషువు స్వకాయము మెల్చిన వెండికొండయో.

ఉ. ఒక్క విచిత్రమైన మధురోహలు కల్గిన భోగి, సొక్కులొ
మక్కువ నెంచెనొ భువనమంజులరూపము బొమ్మకట్టి తా
నిక్కడ వచ్చి యూడిపడె నేమొ యనంగను నిట్టకన్నులుం
బిక్కటిలంగ నిట్టె కనిపించినదంచనిపించినట్లుగా. 264

చ. అరయఁగ దేవతల్ మనుజులందఱు తీవ్రతపంబుచేత మం
థరతమ మాత్మనామక పదార్థము రూపముకట్టుదారి న
బ్బురముగ మూహసేయుచును బోదురు రక్కను లైహలౌకిక
స్ఫురణలయందు జిత్రములు పుట్టఁగఁ జేయుదు రంచు నెంచఁగన్.

గీ. వెడనఱికి తెచ్చియుండు నే విబుధలోక ఖండమో కోర్కిమై రాక్షసుండు దీని
గాకఁ దత్తపంబున సత్యలోకశకల మిది విరించి వీని కనుగ్రహించెనేమొ. 266

ఉ. దీనత రాక్షసేంద్రుఁడు విధిన్ గికురించి తదీయ వాహనం
బైన మరాళరాజమును హోస్యపు జూదమునన్ జయించి యా
స్థానికిఁ దెచ్చి యిచ్చటికి దానివయిన్ విహరించుచుండెనో
యీ నిభృతావదాత సుషమేందిర మందిరభావ మొప్పఁగన్. 267

చ. తరుణ మరాళ షక్షక పతాకములన్ గమనీయ హేమ సుం
దరతర శృంగజాలముల నవ్యమనోహర పారిజాత బం
ధురిత లతాంతసంవలిత తోరణమాలల వేల్పు వీటి సుం
దరి యొక కోడెగాని భవనంబును భావన చేసినట్టులన్. 268

ఉ. ప్రోవుల సీళ్ళ మానససరోవర మిచ్చటఁ జెట్టుగట్టెనో
తీవల దేవతా వనుమతీరు హమిచ్చట జెర్వుగట్టెనో
భూవిలసత్పరీమళసమూహము త్రవ్వుక నేల గాలు లా
శావధిఁ గూడఁగట్టికొని యందము రూపము తాల్చి యున్నదో. 269

చ. తవిలి విరించి తొల్మొయిలు దారిని బోవుచు దేవతార్చనం
బవర దిశన్ గనుంగొనినదౌ నమనస్కృత పేర్మివేళ జా
ఆ విడువఁగా మహోజలభరంబున వ్రాలిన లంకయైన నో
లి విరిసి తేజరిచ్చు శివలింగము మిన్నులఁ దాఁకబోవునో. 270

చ. చికిలిహోరంగు వుప్పాడుల సింహళనామక వారిజాత క
ర్ణికయొకొ సౌధభావకమనీయ మనోంతర సాధుగీతి చూ
ర్ణికయొకొ రాక్షసేశ్వర పురీ కదళీవన మధ్య నవ్రవ
ర్ణికయొకొ వర్ణముద్గము ధ్వనిప్రకటుంబు తృషాపహంబునై. 271

ఉ. శారదవారిదాళి తెలిజాదుల సెజ్జ నమర్చి పచ్చక
ర్పూరము చల్లి మల్లియల పూవుల జాలరు లెత్తిసాధుభో
గారభమాణముల్ సితనవాంశుకముల్ మెయినిండఁ గప్పి వాఁ
పూరమయాకృతుల్ భువనమోహనమూర్తులు వొల్తురో యనన్. 272

చ. ముసు దితిజుండు విష్ణు జగమున్ గెలువం దలపోసి యెత్తిపో
యినతఱి కాలమూర్తిఁ బ్రభునెందును గానక యొక్కమూల వ్రా
లిన తొలిపాఁ పజేనిఁ బెకలించి గృహమ్మునఁ దెచ్చి యుంచెనో
పొనపొన పండు వెన్నెలలఁ బుక్కిటఁ బూనుచు నూందుచుండెడిన్. 273

వ. అంత సృష్ట్యాది సర్వ దేవ దానవ మానవ కథాకోవిదుం డయిన యాంజ
నేయుండది రావణాపహృతకుబేర పుష్పకంబుగా నెఱింగె. ఇది యొక్కండు
మిగిలినదని తద్దిదృక్షా సమాయాతుం డయి. 274

ఆ. తనకుఁ జోటులేక దానిలో నెక్కినచోటు దొరికినట్టి చొప్పు తోఁచి
యుర్విజాతఁగాంచు యోగ్యభావము ప్రసన్నతకు నొదిగినట్లు మతిఁదలంచి. 275

చ. తనకును సీత కన్పడెడుదానికి నియ్యది యాభిముఖ్యమం
చని తలపోసి తా నెచట నంజనిసూనుఁడు కాలుపెట్టుఁ బా
యనివగు కాలుసేతుల సహస్రములై చను కామినుల్ శయిం
చినయెడఁ దాను నిల్చుటకుఁ జెందినచోటు లభింపగల్గుటన్. 276

క. తా నెవరి మీఁదఁ బడినన్ తా నెవ్వరి కాలుసేయి తాఁకిన వారిం
తైన గ్రహింపఁగరామికిఁ బూనె నణీమ లఘిమ వాయువ్రుతుఁ డలఘుఁడై.

చ. అలయక యప్పుడున్న తన యల్పపుమూర్తినిబట్టి నాలుగం
గుళములమేర చాలుఁ దనకున్ నిలువంగను గాని నాలు గం
గుళములమేర లేదు కనుగో నటఁబుష్పకమందు నెట్లు వ
క్కెలఁకుల నేఁగఁగా నగునొ లిప్తవిచారణమగ్నుఁడై చనెన్.

గీ. అంతలో నవ్యుచుఁ గపిమహేశ్వరుండు మఱి యథేచ్ఛావిహార సంపన్నుఁడయ్యెఁ
బుష్పకంబును బ్రియురాలిపోల్కి సతని యుద్ధతాక్రమణంబుల కొదిగి రాఁగ.

ఆ. నిదురపోవుచున్న నెలఁతల నీరేజముకుళ ముగ్ధషట్క్రముఖులఁ జూచి
ఈసుపొందె మనసులో సూర్యశిష్యుండు మలఁగు వెన్నెలలకు మచ్చరించి. 280

ఉ. ఒప్పగ నేత్రమున్ తెఱచి యుండిన నాత్మ వెలుంగు తోఁచెడున్
తెప్పలుమూసికొన్నఁ బ్రసరింపవు లోని వెలుంగు లే గతిం
జొప్పడు నింద ఱంగనల సోలువులందున వేలుపున్ సతుల్
చొప్పడియుండ భూమిసుత శుద్ధమహాత్మ వెలుం గెఱుంగఁగన్.

చ. మఱియును నీళ్ళు చల్లినను మానవకాంతల పంచభూత మం
థర తను చర్మముల్ తడియు నాకపురీ వనితాంగ చర్మముల్
విరవిరపోవు నీదృశ వివేకముచేఁ దగు భేదభావమి
ద్దరి తనుచర్మపుంబొరల తన్కినఁబోల్పగవచ్చుఁగొంతగా. 282

చ. తొలుతను రాక్షసేశ్వరుఁడు దొంగిలితెచ్చిన మానవాంగనా
వలి యతిలోక సుందరులు వారల మధ్య నయోనిజాత యు
జ్జ్వలతప ఊర్జితచ్ఛవి దృశావివృతత్వము లేనివేళ నే
వలనునఁ జూడగాఁదగును వల్లభమౌ నతిలోకతేజమున్. 283

చ. అనితలపోసి పుష్పకమునం దొకచోటను నీల్చియుండి యి
ట్లని మది నెంచె భూమిసుత యాకృతి యంజనసూనుఁ డామె వ
చ్చిని వసనిమ్మవండు మెయిచాయగ నుండును బొట్టికాదు కా
దని పొడుగైనఁగా దుచితమైన ప్రమాణము బొమ్మ యుండెడిన్. 284

ఉ. ఆమెవదంబులం గనినయంతన పాదములందు వ్రాల్తలం
పామెయి గల్గునం చెడఁద నంకురితం బయి నిద్రపోవు కాం
తామణిలోక మంజుల వదంబులు చూచుచుఁ బోవ నెంచి యా
ధీ, మహనీయులై చనుపతివ్రతలన్ సమమంచు మానుచున్. 285

చ. జనకనృపాల కన్యకకు జానువులందున మందరాద్రి తా
ల్చిన దొరవీవుడిప్పలవలెం గనవచ్చు నటంచు నెంచియున్

ఘనవినయాంబురాశి యగు కామిని నిద్దురపోవువేళ చీ
రను తొడఁకగా నెఱుఁగరాదను మాహను ద్రోసిపుచ్చుచున్. 286

చ. కడుకొని విల్లుపూనుటను గాయలుకాచిన చేతితోడ రా
ముఁడు గ్రహియించె నామెకరము, గరముంగని తల్లిచేయి గు
ర్తిడ నగు నంచు మైథిలకులేశ్వరి విచ్చలు నేత్రబాష్పముల్
తుడుచుకొనంగ గుర్తులవితోఁచునొతోఁచవొయంచునెంచుచున్. 287

క. వెదవుల పొందిక చిఱు నవ్వుదయింపఁగఁబోవునట్టులుండు నటించున్
మది నెంచి విరహమగు నియ్యదనున నది కలిమి సంశయాస్పద మంచున్. 288

గీ. ఎఱిఁగియున్నవారి నెఱుఁగంగనగుఁదాని యెఱుఁగనట్టివారి నెఱుఁగు టెట్లు
అవనిజాత నెఱుఁగనను టెట్లుపొసఁగునో యింత రామచంద్రునెఱిఁగి యెఱిఁగి.

ఉ. ఒక్కరిఁ బూర్వమందు వినియుందుము వారి గుణంబులందునన్
మక్కువకర్గి యుందుమును మానుషమై చను వారిమూర్తిము
న్నెక్కడ జూడలే దయిన నేమగుఁ జూచినయట్లె యుండు వా
రిక్కరణిన్ రహింతు రని యేదియొ గుండియలో మెలంగెడున్. 290

క. గుణములకున్ దొలఁగక యనుగుణమగు రూపంబుపొల్చు కొందఱు దివ్య
ద్గుణులకు నటజీవునకును గుణరాశికి నాకృతికిని గూటమి పొలుచున్. 291

ఉ. వారినిగాంచినప్పటికి వారిని జూచినయట్లె యొప్పెడిన్
వారిని మున్ను జూడకయ వల్లభమూర్తిని భూమిజాత న
వ్వారిగఁ జూచినంతటన వల్లభమైన మనోంతరాంతర
స్థార మనోహరాకృతియు వచ్చి నిలంబడుఁ గంటిముందరన్. 292

ఉ. కొందఱు మృణ్మయాకృతులు కొందఱు భావమయాకృతుల్ వరి
స్పందిత జీవలక్షణమె వచ్చిశరీరము తాల్చి పొల్చెడున్
గొందఱ వారిఁ జూచుటయె గుర్తును పట్టుట వారి సద్గుణా
లిం దనివొందు భావ విమలీకృత చిత్తముతోడఁ బోల్చినన్. 293

గీ. గుణవిభావనాత్మాకృతి క్షోణిజాత మనసులో నవ్యక్తమై మలయుచుండె
నట్టి యవ్యక్తరూపంబు వ్యక్తరూపముగను జేయఁగ బటురూక్షముగఁ దలంచి.

అ. కనులుమూసి యెడమకంటిముందర రామభద్రు నిలిపి యతని వ్రక్కదేవి
రూపమెంచుచుండ రూక్ష రూక్షంబుగ నొక్క మెఱుపు మెఱపె మూర్ఛితముగ.

ఉ. తామరపూవుపై సిత సితచ్ఛవు లూరుచు నున్నయట్లు పొ
దామని నిల్చియున్నటులఁ దామరసేక్షణ కోమలార్ద్రభా
వామృత మందహాసరుచిరానన చేతను దెల్ల తెల్లనౌ
తామరపూవు విచ్చినది తాలిచి తేనియ వచ్చిరేకులన్. 296

ఆ. అంతలోన దేవి యంతర్హితంబైన నిలిచె రామమూర్తి నీరజాక్షుఁ
డంత హనుమ యెఱిఁగె నాత్మలోపలి తన రామమూర్తికాఁడు రామమూర్తి.

చ. ఇదివఱకే యెఱింగినదె యీ మహనీయతరార్ద్ర మైహికా
స్పదమగు కార్యమందునఁ బొసంగదు దైవికమైన యత్న మీ
పదమున నద్దిగాక తన భావము మానసికంబు కాక మో
క్షదము నుపాసనా విషయి గావున భేదముకల్గె మూర్తిలో. 298

క. ఆ లెక్కను జూచినచోఁ గాలాకృతి రామునకును గావలె నటవే
గోలాంగూల సహాయము మేలని కపి వెదకఁబోయె మేదిని తనయన్. 299

వ. వైదూర్యశిలాన్యాస మాధుర్య రేఖాకంబు మణిద్వారంబు గాంగేయ భృంగారు
స్తంభంబు నావేశన ప్రపాగంజా విశాల శాలంబు రమణీయ మణితోరణ కమ
నీయమాలాదర్శనీయంబు విశాలచత్వరంబు పుష్పకవిమానంబు నిద్రించుచున్న
స్త్రీలచేత ప్రసుప్తకమల కమలాకరంబువోలెఁ గాంచి. 300

ఉ. సాధు సితాంబరంబులును సన్నని జాదులు హొన్ను వేణులన్
సీధువు చేతవే నెఱువుచెందని గేదఁగి రేకుచెక్కులున్
మాధురి సుంతయున్ జెడని మాదిరి మేనులు నందగింప వి
ద్యాధర కాంతల న్నిదురయన్నది నిద్దురకాని యట్టులన్. 301

ఆ. తమయొడళ్ళు సుంత తా మెఱుంగరు హోర సమితి వెన్నులందు సందడింపఁ
గైశికములు ఱొమ్ముకడఁ దాండవించెడు యక్షసతులు నిద్రనందువేళ. 302

చ. పతులను బోలెఁ గిన్నెరలఁ బట్టిన చిక్కని కొంగిలింతలన్
శతమృదుగీతిచేఁ బరవశత్వము తాల్చినయట్టు లున్న య
క్షితతులచేత నోర్తెఱచి గీతము పాడుచు నున్నయట్లు మా
నితలగు కిన్నరీ వితతి నిద్దురపోదురు సాధుమూర్తులై. 303

చ. వదులగు నాచుతో ముకుళభావము పొందిన తమ్మిపూలతోఁ
గదలెడు సన్ననీటితరఁగల్ గుమితోఁ జిఱుతెల్గులున్ గుదుల్
గుదులగు తారకాంతులను గ్రుమ్మెడు రోచులతోడనచ్చరల్
సదమలమూర్తులొప్పిరి నిశాకమలాకర మూర్తులోయనన్. 304

ఉ. పార్వణచంద్రబింబములఁ బట్టి మహోదితిజుండు తెచ్చెనో
గర్వము తూల తెక్కలను గట్టి మఱిం జనకుండ నంచితా
ఖర్వమునోజ్జగానకళ కాంచిన రూపము లొప్పుచుండ గం
ధర్వ సతుల్ సుతూల శయనంబులు తెక్కలు సంతరింపఁగన్. 305

చ. ప్రకటిత భూషణావలులు బాహులఁ బాదములందుఁ గంఠ దే
శకముల ముక్కులం జెవుల సన్నని కౌసల ప్రేళ్ళులం దనం
తకములు తాల్చి యొత్తిగిలినన్ గలుగల్లున మ్రోయుచుండ గు
హ్యాకతరుణుల్ కుబేర నిధులట్లుగ మూల్గుచునుండ్రునిద్రలో.

చ. తనుకు విభూతిరేకలను దాలిచి కన్నుదలన్ నొసంట తె
ల్లని రుదురాక పేరులు గళంబులఁ గంబుల నాచువోలికం
గనఁబడ లేఁతక్రొవ్వడుముగంటల నిద్దురవోవు నందులో
యనఁగను పొల్చి సిద్ధజలజాయతనేత్రలు కానిపించుచున్. 307

ఉ. ప్రాంశుసితాంబుదావళిన భాసుర మూర్తులు నీలమేఘ వ
క్ష్మాంశులు రాగిదండ కడియాలు లతావలయంబు లొప్పఁ బీ
తాంశుక సంజ్వలన్మరకతాంచిత హారలు వంశనాసలున్
సంశయ మధ్యలుం గనుల సాగెద రచ్చటి సాధ్యకామినుల్. 308

చ. కరచరణాది సంపుటికిఁ గమ్మని కూరుపు లింతకంటె సుం
దరతరముల్ ఘటింప వనినన్ గనివ న్నిజ మన్నయట్టి సుం
దరతమ మూర్తి సంపదలు దారములౌ మనుజాంగనల్ సుషు
ప్తి రుచిరదేహ లాశర వతి ప్రణయావనతల్ రహింతురున్. 309

చ. చెమటలుపోసి యంగముల సీరలు జుత్తులు కాలుసేతు లే
క్రమమున నున్నవో యెఱుఁగరాని ప్రగాఢ సుషుప్తిలోనఁ బే
రిమి నఱి రావణుం గలవరించుచు రాక్షసకాంత లుగ్ర రూ
పములను గానిపించిరి త్రపారహితాకృతు లప్పుడిప్పుడున్. 310

చ. ఎఱుఁగని నిద్ర మాంద్యమున నిద్దఱుకాంతలు బాహులం బర
స్పరమును గౌఁగిలించి పతిభావనఁ జుంబనముంబొనర్తు రొ
క్క రొకరి రాక్ష సేంద్రు వయిఁ గర్గిన మక్కువ వెల్లడించుచుం
డిరి వదనాశములో వదరి నిల్వని యూరుపులన్ ఘటించుచున్. 311

చ. ఒక యెలనాగ చెక్కిటను నొప్పుగఁ గస్తురిచేత దైత్య నా
యకు వదిమోము లొక్కవరి యాడెడు ముద్దులవోలె సాధు చి
త్రకమును వ్రాసి నిద్దురను దానిని రక్షణచేసికొంచుఁ గొం
కక యొరుగంగఁబోదు చిబుకంబును వ్రేళ్ళకొసల్ ఘటించుచున్. 312

చ. కలగని యొక్క చాన దశకంధరుఁ డిర్వది చేతులొప్పఁ గా
గిలి గొనినట్లు ముడ్చుకొని కేవలమున్ శయనించె వాఁడు ము
ద్దులు కొనుచున్నయట్లు ముఖతోయజ మున్నమితంబుగాఁగ సం
జల యెరువూను క్రీఁబెదవి సన్నని వెన్నెలలైన నవ్వులన్. 313

చ. ముదిరినయట్టిదౌ నిదురముంపున మేను లెఱుంగ రాక వ
య్యెద నునుజీరలుం దొలఁగనింతులు కొందఱి యూరుపక్షముల్
విదితములయ్యెఁ జుక్కపొడిపించిన దైత్యరతి వ్రగల్చ సం
వదుదీత సాధుచిత్రక సమాజము మైజనియించినట్లుగన్ 314

చ. తనయెదలోన దైత్యపతి దాచుచు నెత్తుకపోవకుండఁగా
గను మఱి యెవ్వరుం జెలియ కైజతమొడ్చుచు ఱొమ్ముపైనఁ జి

క్కన మఱియెవ్వరో యతనికైచనుదేరఁగ గుండెలోనఁ గ్రు
వ్విన పతి పంటనొక్కి పెదవిన్ మఱియీయనుపో యటన్నటుల్. 315

ఉ. కోపన పండుకొన్నటులఁ గోమలియోర్తుక పండుకొన్న దు
ద్దీపనఁ గంటిబొమ్మముడి దీమిడినట్లుగ విక్షవల్లికా
చాపున కాత్మనాయకుని సంగత కంచుకముక్త ఖడ్గికా
శ్లేషముపోని కీలుజడచే స్మరు రెండుగఁ జీల్తు నన్నటుల్. 316

చ. పతి తనయొద్ద కెవ్వడును వచ్చిన పావమునందుఁబోఁడు పా
పతిమిరభాస్కరుండు మెడపట్టిన శ్రీశివలింగమూర్తియే
పతివలెఁ గూరుచుండె నొక పార్వతివోలికఁదాను మౌళివై
పతి యదికించుకొన్నయది పన్నని జాదులదండ చందిరున్. 317

ఉ. ఒక్కకిపాలయాధర పితోత్పలలోచన విద్రవోవుఁదా
నొక్కవనంబునున్ సరసియుంబలెఁ గూయు పికంబు లేక తా
తొక్కలు సాఁ నోటఁ బ్రపరించెడు హంసయులేక నిద్రలో
నొక్కికొనున్ నవాధరము నుల్మికొనున్ గనుఱెప్పలంచులన్. 318

చ. గరువముమై నొకానొక జగాతెఱగంటుల మచ్చికంటి య
చ్చరల కోలంబు పిక్కయది జన్నములంబొనరించినట్టి భూ
సురులకు రోసి దైత్యకుల శూరుని రావణుఁ జేరెఁ బుష్పక
స్మరదురువీథుల న్నిదురపోవుట యొక్కటి యొక్కభోగమై. 319

వ. అంత నొక పట్టెమంచంబు వయస్సముద్రమ్మువోనిది మెలికలుగా జుట్టలు చుట్టకొని వరున్న యాది శేషువువలె నుత్తాలమైన మెత్తని వరుపులు గలది, వైదూర్యమయములైన పట్టెలును మారకతము లైనకోళ్లనుగలది, పందిరికం బములు బళ్ళెములు లతలు నాములు పుష్పబోదిగలు గుబ్బలు బహారత్న ఖచితములుగా, వితానము శారదాంభోద వితానముగా, నాల్గుకోళ్ళ యొద్ద నానావర్ణ శిలానిర్మిత పాంచాలికలు యంత్రనిర్మితలు వింజామరలు వీవ, నడ పంబులు వూని నిలువ మూఁడులోకంబులను బురువులఁ బట్టుటకు దారమ్ములు తీయుట మాని నిదురించు నొకవిచిత్రమైన సాలీడు వోలె నున్న రావణుని నిరంతభూషణచ్ఛవి సంతానంబును నతని తేజ స్సంతానమును గాంచి కనులు మిఱుమిట్లయ. 320

ఉ. వింశతి వానుకి వ్రముఖ విశ్వభయంకరభోగినాయకుల్
ప్రాంశు ఫణామణిచ్ఛవులు బంధుర పీన మనోజ్ఞదేహ లు
గ్రాంశులు శ్రావణాంబుధర కాంతివితాన లతా నతాకృతుల్
వంశసుదీర్ఘ మూర్తులన బాహువు లుగ్ర మనోజ్ఞముల్ తగన్. 321

చ. తలతల లాడ నింద్రుని శతారము గీఱుకపోయినట్టి చా
రల మెయిగందవూఁతలును రాలని గీఁ... వాని తేజ మే

రలును పరాక్రమంబులును వ్రాసిన గ్రంథవిభాగరీతిగా
వొలసిన కాకరాకు వసరో యనఁ గస్తురివ్రాఁత యొప్పగన్. 322

ఉ. చారు పితచ్ఛటా కిరణసాంద్ర సుధా శశిఖండమౌళి వ్రా
జారతి యన్న మఱ్ఱికిని పాగిన యిర్వది యూడలో యనన్
జేరి జగత్రయీ వినయ శీలము రూపముగొన్న యట్టిదౌ
పీరదమందునన్ దిగిన నీల నవాంశులు వానకాళ్ళనన్. 323

ఉ. వంచిత నాగలోకుడగు వాఁడితఁడే యొక నాకుమూర్తియై
పంచ శిరస్కులౌ భుజగవల్లభు లిర్వదిమంది దానిలో
నుంచి వినిర్గమించి వివిధోజ్జ్వల మౌళిమణి వ్రదీపితా
శాంచలులై చరింతు రనునంత భయంకరభావ మేర్పడన్.

ఉ. క్రమ్మిన నందకాసి పిడిఘాతము లాడినవేళ హస్తహ
స్తమ్మున రాయు రాపిడులఁ దాల్చిన కాయలు చావ మౌర్వి వ
క్షమ్మునయందునన్ భుజ భుజమ్మునఁ జేసిన బొడ్డులున్ మహో
గ్రమ్ముగఁ దత్పరాక్రమ ధురా కథనోగ్రచోగ్రవందులై.

చ. కని నిఖిలేశుఁడౌ తుహినకాంతి కిరీటుని యింటికొండ ను
ర్విని బిగియించి వట్టుకొను వేళ్ళాకవేళను దున్నిపోవుచో
మొనకొని వీనిఁ దీసికొని మూలములం బొనరింపవచ్చు నం
చును ననిపించు శక్తి పొడమూవెడు వింశతి బాహుదండముల్.

ఉ. వేటులు రేఁగు రాపిడులు వెట్టఁగఁ గవ్వపుఁగొండచుట్టు ము
ప్పేటఁగఁ జుట్టి రక్కసులు వేల్పులు చిల్కఁగ నైనయట్టి వే
గాటులు భూతిరేఖ లివిగాఁ గనిపించెడుఁ గొండయేఱు వ
క్రాటన మాచరించుగతి నందిన వానికి వీనిబాహులై. 327

ఉ. నిద్దురవేళ నైనఁ గమనీయత పాయవు సర్వశౌర్య సం
వర్ద్ధన దాభమౌ గుణభవంబగు దీప్తిని మానఁబోవహో
ముద్దియలం గవుంగిటికిఁ బూనఁగబోవు వ్రయత్నమందునం
దద్దయు సంచలించు వనితాగత భావనవేళనైననున్. 328

ఉ. దిమ్ముగుటిల్లునట్లు వదిదిక్కులఁ గొంగిట వేసికొంచుఁ జూ
ర్ణమ్ముగఁ జేయఁగల్గునొ యనం జను బాహవ పాటవంబుతో
నిమ్ముగ నిద్రపోవునపుడేనియు వీఁడు భయంకరుండు వ
బ్రమ్ముగ సుందరుండును బ్రబంధ సమాహిత దేహయష్టియై.

ఆ. వానిఁగన్న పారవశ్యంబు పడలిన యంత హనుమ కనియెఁ బ్రాంతశయ్య
శయ్యయందు సర్వసౌందర్యమును బ్రోవు చేసిబొమ్మగాఁగఁ జేసి రనఁగ. 330

ఆ. అతని యూహలోన నందమన్నను జూచినంతలోన శీల మవగుణించు
వినయ మొప్పఁ నంగవిన్యాసనైఖరి తల్లిభావ మెచటఁ దాండవించు. 331

చ. జలజములున్ విశాకరుండు నంపెగవూవు కిసాలయంబు దొం
డలు నవశంఖమున్ గమలనాళము లీదృశవర్ణమైన పా
ల్పులు సరిపోవఁగా శిఖరభూత మచంచల భావమూచి మం
జులమగు నొక్కరేఖ పొడమూవవలెన్ దరుణీ తనూలతన్. 332

చ. అది సతిజన్మకున్ మొదలిప్రాణము నాల్గగు వర్ణధర్మ సం
వద కుదు రాత్మధర్మ వరిపాలక మద్ది సనాతనంబు న
య్యది కృతమైన కాలమున కాదివిదానము నచ్చమైన యా
మొదలిఁటి తల్లిలక్షణము పొల్చు జగజ్జనసీ స్వరూపమై. 333

ఉ. తల్లినిబట్టి చూచికొనుఁదాను సమీరసుతుండు లోకమం
దెల్లెడ నందమన్నయది యేగతి నుండు నటంచు సీతమూ
పొల్లకగంధి యిప్పటికి నాగిన దాతని యీ పరీక్షకుం
జెల్లరె యీమె కావలయు సీత యటం చనుకొన్న యంతలో. 334

గీ. ఎంత యాలోచనావరుం డేని సుంత తొందరంవడు శ్రమవడి తోనతోన
కనఁగరామున కాంజనేయునకు నిద్ది భేద మీ సుంతతొందర లేదు వతికి. 335

శా. సీతంగాంచితి నంచు నెంచుచుఁ గపిశ్రేష్ఠుండు లాంగూలముం
జేతంగైకొని ముద్దుగొంచు హనన శ్రీ గండభాగుండునై
దూతత్వంబు ఫలించెనం చెగిరి గంతున్ వేసెనేకాని తాఁ
జేతో నిర్వృతిగాంచఁ డింతయు బహిశ్చిత్తంబు మత్తంబుగా. 336

చ. మనసు ద్విధాకృతంబయిన మాదిరి తోన గ్రహించి లోవలం
దనియదు చిత్తమున్ నయనతామరసంబుల నంటి యున్న దౌ
మన పొకఁడే సుఖంవడిన మాదిరి స్పష్టముగాఁగ నంజనా
తనయుఁడు నిట్టు లౌటకు నిదాన మదేమని చిత్తంగించుచున్. 337

చ. మఱియు విశాలమైనది విమానము నాల్గువ్రదేశముల్ పొరిం
బొరిఁగని యంతటన్ విదురపోయెడు కాంతల తృప్తిలక్షణం
బరయుచుఁ దాదృశంబయినయట్టిది తృప్తియు నీమెదౌ ముఖాం
బురుహములందు నంగముల పొందికలోవలనవ్లె కాంచుచున్. 338

ఉ. మానవరాజు లార్యులు క్షమావ్రథముల్ మనునర్వధర్మ వి
జ్ఞానులు చాన యన్యజన సంగతి పొందుట వారియిండ్లలో
లేనిది భర్తపోయినను లేమ సహోదరుఁ బొందఁబోవ దం
చైన సుమానుషంబున కుదాహరణంబులు వారిపొందులున్ 339

ఉ. ఎవ్వరు వంవరాని ధను వీ దనుజేశ్వరుఁ డేగి వంవఁగా
నొవ్వినయట్టిదాని నవనూతనబాలుఁడు వంచె రాముఁడా
యెవ్వఁడు భార్గవుండు వరమేశ్వర శిష్యుఁడు మున్ను విల్వ లే
దెవ్వరు వానిముందుఁ బరమేశ్వరుఁడా రఘుమూర్తి తక్కఁగన్.

చ. జనకజ చూడగా వితనిశౌర్యము లోకువ కార్తవీర్యు డ
ర్జునుని పరాక్రమంబునకు శూరుఁడు రాముఁడు వేయిచేతులం
దునఁ దనగొడ్డట న్నఱికె నూతన బాలుఁడు రాము నింక నే
మనవలె సప్తతాళదళ నాద్భుతముల్ మలినాఁటి ముచ్చటల్.

ఉ. ఈయమ యెవ్వరో దితికులేశ్వరు నమ్మినచాన నిద్దురం
బోయెడు వేళలో మొగలిపొట్టవలెన్ శయనించియున్న ద
బ్జాయత ముగ్ధముగ్ధ మధురాకృతి కాదని సీతయైన నీ
తోయజనేత్ర కాఁదగును దూరవుభావన చేయకున్నచో. 342

మ. అరరే కన్నుల వ్రేలు చున్నయది దుఃఖాంభోధి నిర్మగ్నయై
తరుణీరత్నము సీత భ్రాంతియుగ నిద్రాశూన్య రక్తాక్షియై
సరగన్ వాక్కున రాము రామయనుచున్ శబ్దించుచున్ మన్మనో
తర జీవంబువలెన్ నిరంతర దురంత క్రౌఢ చింతామతిన్. 343

ఉ. ఈ దొరసాని రాక్షసకులేశ్వరు పట్టపురాణి యౌను మం
డోదరి యీ పతివ్రతఁ గనుంగొను నా సుకృతంబుచేత రా
మోదయ హేతుభూతయగు నుర్వితనూజను జూతునన్నఁ గ
ట్టా! దితిజేంద్రు పట్టణమునందున నింకెటఁ జూడఁగావలెన్. 344

ఉ. వంచని మేనఁ బట్టణము పట్టణమెల్లను గాగడాల గా
లించితి నందునందులఁ జరించితిఁ గ్రంతలు రచ్చ లెల్ల జ
ల్లించితి రాముభార్యఁ గనలే నిటఁ బుష్పకమందు రావణుం
డుంచున యేని తా నెచటనుంచు నొయచ్చటఁగూడ లేదహో. 345

మ. అరయం గంటను గాంచుచున్నటులనే యన్నాఁడు సంపాతి సా
గర మీ దవ్వున నెట్లు కన్పడు ననంగాఁ గాదు చూడంగ దు
ర్ధర మీ సాగర మేను దూఁకితినిగాదా! భూమిసంజాత నా
దురదృష్టంబునఁ గానిపింపదు సుధాంధోలోక పుష్పంబుగా. 346

చ. మిగిలిన బెత్తెఁడైన యొక మేరయుఁ గల్గెనయేని గాంచెదన్
తెగఁబడి సాహసం బనుమతించెద నెంతటిదైనగాని తా
నగువడుదేవి యిందు నను నట్టిది గట్టిగఁ దోఁచెనేని తా
నగువడకుండ సీత యకటా! రఘునాథునిఁ బోయి చూతునా.

శా. కాదీ దైత్యుని మేలుకొల్పి మెడపై గాల్వాఁది తాఁ గ్రిందునై
మీఁదై యుక్కిరిబిక్కిరింజనఁగ నేమీ! భూమి సంజాత నెం
దో దాఁచంగనునయ్యెఁ గన్గొనుదునా! యోహో! యెవండో కలి
ప్రాదుర్భావమువేళఁ జేయుపని నిద్రావేళఁ గాఱించుటల్. 348

చ. మజియును వాని భార్యల సమాజము గొల్లమటంచు లేచి వే
యఱతురు తోన రాక్షసచయంబును మూఁగెడు రాముదేవి యీ

తెఱగున నెందునున్నదియొ తెల్లముకాదు పరేగదా వృథా
పఱచినవాఁడ నౌదు రఘుబంధుని కార్య మధైర్యశాలినై. 349

ఉ. దైత్యుడు నిద్రమేలుకొనుదాఁకను వేతునొ యింతలోన నా
దిత్యుడు ప్రొద్దిశా గగనదీధితులన్ విరఁజిమ్ము మైథిలా
పత్యము నక్కటా! వెదకుబాటలు బీటులువిచ్చు నాదు నా
గత్యనురుద్ధమానసముగాఁ గపిలోకము వేచునచ్చటన్. 350

శా. తుంగ ప్రోత్థ తరంగ సంక్షుభిత పాథోరాశివార్పల్లిపై
నంగల్ వేయుచు దాటివచ్చితిని గర్వాధీనత న్నేను కా
నంగాఁజాలక జానకీసతి ననంతంబౌ నిరాశామహో
త్తుంగ ప్రోత్థ తరంగ సంక్షుభిత పాథోరాశిలో మున్గెదన్. 351

చ. వనధి జలాలపై విహగవైఖరి దూఁకుటవేఱు, ధారుణీ
తనయను దైత్యనాయకుఁడు దాఁచినచోటు నెఱుంగు ఱెన్న వే
ఱును, నిది యాత్మలోపల నెఱుంగక వచ్చితివీవు నంజనా
తనయుఁడ! జంతులక్షణము తగ్గునె! మొగ్గను బుద్ధిమాంద్యమై.

వ. అంత హనూమంతుండు చింతాక్రాంతుండు పుష్పకంబునుండి వెడలివచ్చి ముదిరి సుంత తెలుపుతిరిగిన వెన్నెలకడలి సొచ్చి సముద్రంబు సొచ్చి సర్వతోభద్రంబైన లంకాపురీ ప్రాకారంబు సూక్ష్మాకారంబున నధిరోహించి.

చ. గగనము తారకాతతియుఁ గంజవిరోధియుఁ బండువెన్నెలల్
తెగఁబడి మ్రోయువారినిధి దిమ్మనుహోరు మహోజలాకృతి
స్థగిత విభిన్న కాంతులను శైశిరవాయుతరంగ సంహతుల్
తగఁ దుది లంకగోడవయి తానిలుచుండి కనంగ నొక్కఁడున్. 354

మ. అది వృత్రాహి విజృంభణంబనఁగ దూరాకాశమం దావిరుల్
గుదురై నీలిమెయిళ్ళ యుల్బణములై కుంభీనసీ పూత్కృతి
చ్ఛద ధూతాంబుసమీరపుంజమయి దోషాస్పిన్న దేహేందిరా
స్పదమై సాగరరాజ కంకణమణిచ్ఛాయన్ విడంబించెడున్. 355

మ. ఇది బీభత్సకథాప్రబంధము జగత్తి దూరపాథోధ్యుప
ర్యుదితోగ్రారుణ నీలపీత సితకాంత్యుద్భాంతిచక్రంబు ని
ట్టిదిగా నెవ్వఁడెఱుంగునేరఁ దొలిపాఠీనంబు నంబూకృతిన్
గదలంబారిన వేదవార్నవపృషత్కాదంబినుల్ పొల్చెడున్. 356

క. ఆ వెనుక నేమి యున్నవి యా వెనుకను విచ్చి యున్న దగవడు నెట్లో
యే వెనుక లే దనంతత్వావిర్భావమునఁ గ్రమ్మినట్టి పొగల్గాన్. 357

చ. వెలసిన తీరువేఱు కనిపించెడు తీ రొక వేఱు, సృష్టి తా
వెలసిన చోటునందుఁ గనిపించు యథాతథమైన రీతి, నా

వెలసినరీతి దవ్వునకు వింగడమైకనిపించు, భీతియుం
గలిగెడు, భీతి యన్న నెఱుంగంగను నేరమియై యథార్థమున్. 358

శా. నే నచ్చోటికి నేగఁగల్గుదునుగానీ పోయి యేమున్న ద
చ్చోనిచ్చోబలెఁ బంచభూతములె యిచ్చో భూమి యచ్చోటనం
భోవృత్యంబు సమానమే గగన మీమోహం బి దేలా వడన్
నేనై నేనుగ నాదులోన నగుదున్ నింగిన్ ధరన్ నీరమున్. 359

చ. ఎడఁదను గల్గుకోర్కి మొద లీ పెనుపృష్టికిఁ, గోర్కులెల్ల జీ
వుఁడు తొలి కర్మచేతఁ దనవూనినమేనికి యోగ్యమైనటుల్
తడవెడు, మానవుల్ సురలు దైత్యులు సౌఖ్యములున్ ధనంబులున్
బడతులు వీనికై బడలుపాటును బొందుచు నుందు రెందునున్. 360

గీ. ఒకనికేమియుఁ బట్టదు నొక్కనికిని నన్నియును బట్టుఁ, బట్టించుకొన్నవాని
కొఱకునేమియుఁ బట్టించుకోనివాఁడు కూడ నన్నియుఁ బట్టించుకోనువలయు.

గీ. లోకమున్నది యన్నచో లోకధర్మరక్ష చేయంగవలయును రక్షకుండు
లోకమే లేదటన్నచో లోకమునకుఁ దనకు సంబంధ మేమి యుత్తమునకెందు.

ఉ. లోక మనన్ మఱిన్ సుఖములున్, మఱిదుఃఖములున్ ధరిత్రి క
న్యాకమనీయ రూపము కనంబడినన్ సుఖ, మామెమూర్తి యెం
దో కనిపించకుండినను దుఃఖము, చూచిన సౌఖ్య దుఃఖముల్
తూఁకము పెచ్చు తగ్గులుగఁ దోఁచదు రెండు సమానకక్ష్యలై. 363

ఉ. తొయ్యలులున్ సుతుల్ సుఖముత్రోవమెలంగుచు నుందు, రాదిలో
తొయ్యలి లేనిచో సుఖపు ద్రోవ కవాటము మూసినట్లె, యా
తొయ్యలి లేకయున్ సుఖముత్రోవకుఁ బ్రక్కఁగ నేగికాంచుచున్
కయ్యలు కోసికొందు రొక కందనకాయను మందబుద్ధులై. 364

చ. తపమును జేసి యీ సుఖము తద్గత దుఃఖము పొల్లువోవఁగాఁ
గృపణత మాలి వే మనికి గేవలభావము నిట్లునేఁత యే
నిపుణత పండితావలికి నీరవ నీరధివోని మన్కి య
చ్చపుఁ దొలిరూపు తా నెఱుగఁజాలుట నర్హజనుష్ఠలంబుగా.

వ. ఇట్లు పుంజికస్థలాసంజాతుండు అంజలినిబద్ధ కరకంజాతుండు లోచనద్వయీ
శబలిత త్రయీమహోర్ధ వరిణతార్థచతుష్టయీ వరమార్థవరమేశ్వరుండు జానకీ
స్వరూపదిదృక్షానమానస్న యాథాతథ్య మహోంభోరాశి తితీర్షా సమధిగతభావుండు
తపఃవరమార్థభూత మనోంబుజుండును తపఃఫలాకారకాత్మలక్షణుండునునై
లంకాప్రాకారంబు వెలువల వలవలిదెనఁగాంచినంతన. 366

మ. తనకై కేళికిఁ బంపు మంచడుగఁగా దైత్యుండు పాథోధి రా
ట్తనుసంజాతను మేఘకన్యక నొకర్తన్, వార్ధి భీతుండు వం

చిన, వే యిష్టములేక యాయమ పృషత్ప్న్యాన్యసీలావకుం
ఠనయై కోట్టబహిఃప్రదేశమున నున్నట్లయ్యె నావైపునన్. 367

మ. మఱియుంజూచినఁ బెద్దతోఁటయది కొమ్మల్ రెమ్మలున్ లేఁజివు
ళ్ళరయన్ వెన్నెలలోఁ దలత్తలలుగా శ్యామావదాతాంశు ని
ర్భర ముద్గాకృతి వాయువీచి చలనప్రారంభ వల్గుచ్ఛటో
పరిభాగంబుగఁ గోటగోడకు నధోభాగంబుగా నొప్పినన్. 368

చ. అరయఁగఁ గూర్పునందరి రహస్యము చిత్రము, లోకమందు న
త్పురుషులభావ మెవ్వగిదిఁ బొల్పునొ యన్నియు నట్లుగాఁగఁ జే
కురుఁ, గపినేతకుం దపముకోరిక గల్గినయంతలో వనం
బిరవుగఁ గానిపించె, నిదియే పరమస్థితి ధర్మవీథిలో. 369

శా. సీతాన్వేషణమాని యిందుతపమున్ జేయన్ మఱిన్యాయమే
నా! తాత్పర్యమునందు రెండు నొకటే యన్నట్లు భాసించెఁ ద
చ్చేతంబందున సీత కన్పడదు దాసేరుండు తా నేగి మీ
సీతం గాంచగ లేకపోతి ననుచుం జెప్పన్ వలెన్ రాజుతో. 370

శా. ఆసుగ్రీవుఁడు చండశాసనుఁడు కంఠానీత రజ్జుక్రియా
భ్యాసంబొప్పఁగఁ జెట్టుకొమ్మవయి వ్రేలాడింపఁగావచ్చుఁ గా
నీ సీతం గనలేదటన్న రఘువంశేశుండు తా నేమి యౌ
నో! సౌమిత్రియు నేమియౌనొ సుమహాయోధ్యాజనం బేమియౌ.

శా. తానెట్లైనఁ దపంబు చేయుటయె సిద్ధాంతంబు, భూమీ సుతం
గానం జాలక యే మొగంబున మహాకాశంబు వారాన్నిధిన్
దానై కాళ్ళుల నీదిపోవు మరలన్, దత్కాలవీథిన్ బ్రతి
క్లానిత్యుల్ కపిరాజి నిల్చెదరు ప్రశ్నప్రౌఢ చండాననుల్. 372

ఉ. తాను సమస్తకార్యమున దక్షుఁడటంచును వారలాడఁగా
నే నది యైనయట్లభినయించితిఁ బెంచినమేనుగా మహిం
భోనిధి దాఁటి విభ్రమముపుట్టగ నిప్పుడు చిక్కమోముతో
నే నవనీసుతం గననునేరకపోయితి నంచుఁ జెప్పఁటా! 373

ఉ. సిగ్గునుమాలి పోయి యదిచెప్పఁటకంటెను నిందె యెచ్చటో
యగ్గినిఁ జొచ్చు టేమొ పదియంతలు మేలు తపంబుసేత యా
యగ్గినిజొచ్చు టట్టిదియె యచ్చటి కెట్లును బోవు టేమొ లే
దగ్గలమైన రాఘవుల యావద చూడనుబోయి యచ్చటన్. 374

ఆ. ఆకసంపు సరసియందున విహరించు హంసవోలె నొప్పె నమృతరోచి
హంసతెక్కచివరి యష్టావదచ్ఛవుల్ చెంగలించెఁ దోఁట చివురులందు. 375

ఆ. నలినవైరి పొలిచె నడిమింట నిశ్చల ధ్యానగతుఁడు పరమహంసవోలె
జిద్విశిష్టమైన చేతనత్వమువోలె జవుకు మనియెఁ దరు కిసాలయములు. 376

ఆ. అల్ల మిన్నులందు హాల్లీసకం బాడె శైవ మధురతనువు చందమామ
యలరె నతని పాదవిలసిత మాణిక్య కింకిణులుగఁ దోఁట కిసలయములు. 377

ఆ. ముత్తెములగొడుగు వియత్తు తారకల, జాబిల్లి నడుమ వెండిబిళ్ళ యొప్ప
తోఁటవైని గాలి తూగిన జాలరుల్ చివరఁ గెంపు లొలయు జిలుగువెలుఁగు.

ఆ. యోగిహృదయసీమ నొప్పారు సచ్చిదానందరేఖ యొప్పఁ జందిరుండు
అతఁడు వదలిపెట్టినట్టి రాగాది కషాయరేఖ తరు కిసాలయములు. 379

ఆ. ప్రకృతిదేవి సన్నపాటి మధ్యంబుగా గగనజఘనభాగ కలితుఁడు శశి
తెల్లగాఁగరా గతి న్వెన్నెలలు సాగఁ దుదిమణు ల్వెలుంగు తోఁటతలలు. 380

గీ. కుముదభర్త యితఁడు గురుగేహినీ ద్రోహి యీ వనేందిరా సుశ్లేష్ఠుఁ జేసి
ముసుఁగులోనదుఃఖమున మున్గియున్నట్టి యీమెవెట్లొ యనునయింపఁ జూచు.

గీ. అమెయనుకూలపడలే దటంచునితఁడు తనకరాంతంబులం దెఱ్ఱాదనము నెఱపు
నావనేందిరముసుఁగులో నక్కటకట! యెంతదుఃఖంబు గలదొతానే యెఱుంగు.

క. ఇది యడవివోలె నున్నది యిది తవమున కర్హమైనయెడగాఁ దోఁచున్
గదిసి వనేందిర నోదార్చెద శశి యస్మత్తపోగ్ని నంది వఱపఁగా. 383

వ. వైరాగ్యవంతుండు తన విషాదభావంబు చిత్రవిచిత్రంబులయిన యూహలతో
నవనయించుకొనుంగావున నమ్మహావానరుండు కవిశిల్పి ఋషిభావభావనా వర
మేశ్వరుండు విషాదభావంబుమరలించుకొని ప్రయత్నైశ్వర్యం బంగీకరింపక.

శా. క్షోణీకన్యకఁ దెచ్చి యెందయిన దాఁచున్ రక్కసుం డందు ని
ద్రాణంబై చనుయౌవతంబు నడుమన్ ధాత్రీజ లేదంచుఁ బా
రీణంబైనదె యామె నే వెదకుతీరే యొక్కఁడున్ దైత్యుమా
గాణం బెల్లను జొచ్చిచూచి వెదకంగా నే గతిం జూలునో. 385

క. పెట్టిన గడువైపోయిన దిట్టులనే వెదకు చుందు నిందుండినచోఁ
బట్టినయోపిక దశరథుపట్టి నిలంబెట్టుకొనుట బహుకష్టంబౌ. 386

చ. పరశివుఁ బానవట్టముగఁ బట్టిన శేషునిబోలె లంక చు
ట్టిరవుగఁ జుట్టితోఁక యొకయేపున నూపునఁ బెల్లగించి ని
ర్భరగతిఁ బోయి రాఘవుని పాదనమీపమునందుఁ బెట్టెదన్
ధరణిజ నాయనే వెదకు దైత్యపురీ వినిగూఢ దేశముల్. 387

శా. ఆకాశంబున దాఁటిపోవఁగ బురీస్థానేక రక్షోజనుల్
మూఁకల్ గొంచును గాకుల టర్రచుచున్ ముట్టిడ్డుగా వారిలో

దూఁకన్ గొందఱు ధన్వులున్ మఱి సమర్దుల్‌చేయగా నేమియున్
లే కట్టిట్టులు చూడస్వామిపద వాళీకాతికేశాంతులై. 388

క. కాదట సౌమిత్రి కలం డాదటఁ దన వింటిచివర నన్నయు వెదకున్
వే దైతేయులు హాహారోదనములతోడ నెల్ల రోదసి నిండన్. 389

గీ. తెల్లవారినతరువాత నెల్లలంకఁబెల్లగించెద మిగులు రేయెల్ల నీ య
శోకవనిఁ దపోయోగ్యమౌ చోటు చూచి కొందు నని వుండికన్దలానందనుండు.

క. ముదురులుగాఁ జదురులుగాఁ గదురుల దారములుగాఁగ గంజాహితు న
మ్ముదిత జ్యోత్స్నావేణులు గుదులు గుదులుగాఁగ మేనఁ గ్రుమ్మికొనంగా.

గీ. కడలిపైనుండి గాలులు కదలివచ్చి గాలులందున శైత్యంబు కందళించి
యిందురోచిస్తరంగము లివతళించి కపియుఁదన యుత్తరీయంబుఁ గప్పికొనియె.

గీ. చిక్కనగుతోఁక వైకెత్తి చివర మడచి శిరసువైనిఁ బతాకగా జెంగలింప
నావదుద్ధారకుం డయినట్టి స్వామి పంచభూత మనోహరప్రతిభుఁ డగుచు.

ఉ. సన్ననితోఁక మై బరవసంబుగఁ జుట్టలు చుట్టికొంచు స
ర్వోన్నత భూషణంబులుగ నుగ్రుఁడు పొల్చె త్రివంచనేత్రుఁడై
సన్నుతమూర్తి వేల్పు వరిష్ఠులు లోయెదలో బ్రసన్నతా
సన్న మనోజ్ఞదీధితు లెసంగగఁ జెంగటికల్పకంబునాన్. 394

ఉ. మంగళమూర్తి! సర్వహరిమర్కట మర్కటమూర్తి! హేమ శృ
ట్వాంగ మహోసి ఖేటకుధరామృత కుంభ సృణిప్రదీపితో
త్తుంగ కరాంబుజాతుఁ డయి తోఁచె సితాంబుదమండ లాంతరో
త్తుంగ పథంబులం జనుచుఁ దొంగి కనుంగొను దేవతాళికిన్. 395

మ. తనగర్భంబున మన్న యగ్ని సముదాత్తంబై శిఖాసంతతిన్
వినువీథిన్ బరవంగఁ జంద్రుని సుధావిర్భూతి యూరెన్ మహా
వనధిప్రోద్గత శైశిరత్వ ముడఁగెన్ వాయ్వర్భ మార్ద్రీసుధా
వనిలోఁ జాలులు వచ్చి పెచ్చగఁ జలింపన్ నన్న వీట్లిచ్చుచున్. 396

చ. వరము మనోవిశ్చలత పాయని తీవ్రతతో శచీపురం
దరబుషి యంజనాసుత పదంబు లశోకవనీప్రవేశ మం
ధర చలనప్రకామముగ ధ్యానముసేయుచునుండె భావ ను
స్థిర సుకృతక్రియా గమయిత్రు ప్రగుణాధ్వము సక్కచేయుచున్. 397

చ. మఱియు నశోకాననము మౌళినిబద్ధ కిసాలయాంజలి
స్మరణముగాఁగ నిల్చె రిపునూదనుఁడా కపిరాజు కూడ వి
స్ఫురరుచిరంబుగాఁ గనుల క్రేవలఁ గ్రోవులుతీర్చు శార క
ర్బుర సుషమాసమార్ద్రముగఁ బూలవనిం గనెంగోర్కి మీఱఁగన్. 398

వ. అంత నక్కపిరాజు కోటగోడపైఁ జెంగనాలుగా నగ్నిజ్వాలలవలె నెగురుచు నిలం
బడి చంద్రాభిముఖంబుగాఁ జూచుచు మహోర్ధి కల్లోల మాలాహల్లీ సకంబుల
ననుకరించుచుఁ బనిలేనివానివలెఁ గృతకార్యునివలె లఘువుగా సంచరించుచుఁ
గెలని తోఁట మీఁదికి లంఘించె. 399

ఖం డాం త ము

క. ఇది పూర్వరాత్ర ఖండము మదనారి! నీదు వంశమహిమము ముక్తీ
లధరేశాదిక శ్రోతలఁ బదిలపరచుఁగాక వేల్పువల్లి సుఖములన్. 400

ఉ. అవ్యుడ నజ్ఞుఁడన్ నిను సమాశ్రయమందితి నిన్నెఱుంగ వృ
ద్ధ వ్యవహారసంగత వదార్థము చెప్పఁగరానిదిన్ ద్రయీ
భావ్యము ధర్మసంగతము వాక్యమహోర్థము నేరరానిదిన్
దివ్య మటంచుఁ జెప్పినను దేలని దేమి మహస్సవో శివా! 401

కిరీటము.

రాజిత పర్వత కందరగేహవిరాజిత కైతవమౌని మయాకృతి
భ్రాజిత యుష్మదుదార మనోగత భక్తజనావలి మోహనిరాకృతి
హ్రీజనయిత్రభివర్ణనకాలిక హృజ్జలజాగ్ర మరంద లవాకృతి
రాజిత తత్వనిరూప విచార ధురావరితః పరిదీప్తనిరాకృతి. 402

❋ ❋ ❋

పరరాత్ర ఖండము

క. శ్రీ లలితభుక్తి భాజనమూల కరతలాంచ దన్నపూర్ణాదేవీ
పాలిత గృహ సంభారక! వేలానవగత నిరంతభిక్షూ! యభవా! 1

మ. మునిభావంబునఁ జేరినట్టి కపికిన్ బుష్పాభిషేకంబు చే
సెను సామీరికిఁ బూవుందోఁట వవన శ్రీ భూత శాఖాంచల
స్వనమై స్వాగతి నిచ్చె మంజుతర గుంజత్రౌఢ పుష్పంధయ
స్వన సంగీతముతో వినోదపఱిచెన్ సాధుత్తమున్ వానరున్. 2

ఉ. తోఁట సమస్తమున్ వనగతుండయి వచ్చిన సాధుదర్శనం
బేటికిఁ గాదు సౌఖ్యకర మింతని మేల్కని చూడసాగెఁ దా
టోటుగఁ లేమిగాంచుచు గడుం గనుమూసెను వాయుసూతి పు
ష్పాటవి సంచరించెను వవాతిథియోగ్య వినోద మొప్పగన్. 3

గీ. ఎంతకోట కలదొ యంత యున్నది తోఁట కోటయంతపొడుగు తోఁట గలదు
తోఁట యడ్డముగను గోటయంత వెడల్పు చిత్రచిత్రమైన చెట్లతోడ. 4

చ. సకలతరుప్రమాత కపిజాతి మఱిం బవమానసూతి తా
నకలుష వృక్షశాస్త్రక రహస్యము లన్నియు నేర్చుఁ గోల తిం
దుక శితిసారక క్రముక తూలక పాటలి వీరవృక్ష కిం
శుక చిరి బిల్వ రోచనక చూతముఖంబుల నెన్ని చూచుచున్. 5

మ. తరులుం దీవలు నల్లిబిల్లిగను గాంతారంబు కాకుండ న
బ్బురమై తీవలు వెల్లగించి తరువుల్ పొందించి మిన్నంటఁగా
ధరణీభాగము నిత్యముం దుడిచి వార్ధారాప్రసేకంబుగా
విరులున్ రాలిన శోభతోఁ గనులకున్ విందై విడంబింపఁగన్. 6

చ. పతి కనరామిచే విరహభావ విషణ్ణతఁ జేసి భూషణ
వ్రతతులు రాల్చినట్లు తరురాజి లతాంతము లెల్ల రాల్చెడున్
వితత మనోహరోక్తితతి విన్కలి మాలిన మేన భావసం
గతి కనినట్లు సుంతయుఁ బికస్వరమాధురి లేక నిల్చుచున్. 7

చ. అతిశయమైనయట్టి విరహవ్యధ మూల్గుచు నున్నటుల్ సదా
స్రుతి శ్రుతిపోసినట్టు లనిరుద్ధ మధువ్రత కూజితంబులన్
వ్రతను తనూవహా ద్విధుర వల్కముంబలె సూర్యరశ్మి మా
రుతహతి బెండువాఱిన తరుత్వచముల్ కనులన్ మెలంగఁగన్. 8

చ. పతివిరహంబు చాలక ప్రభంజనుఁ డుగ్ర తరంగహస్త దు
ర్మతి ప్రముఖంబు కాఁగఁ బతిమాలినయట్లుగఁజూపి తర్జనో
గ్రత వచరింపఁగాంచి తరురాజి విషణ్ణత హస్తశాఖికా
వ్రతత విధూతి రాల్చెడుఁ బరాభవజాత హిమార్ద్రిబాష్పముల్. 9

ఉ. వెన్నెల లేనిచోట విలపించెడునట్లు మహాంధకారమై
వెన్నెల సన్నగాఁబడిన వీథుల నూరుపుగొన్నయట్లులై
తెన్నున మిణ్గురుంబురువు తెచ్చెలు రక్కసిమూఁక గ్రుడ్లులై
యెన్నగ దుఃఖమందెడు వనేందిర రక్కసిసీటిలోపలన్. 10

చ. మఱియు వెదన్ దవస్సు నెడ మన్నన పొంది చరించుచుండగా
ధరణిసుతా గవేషణము దారివితీయు మనస్సు రావణుం
డరయఁగ రాముభార్య గొని యంతిపురంబునఁగాక యీ వనాం
తరమున నుంచియుండవగునా యెట నైనను భద్రమం చొగిన్

గీ. ఒక తపోలక్షణంబుండు నుజ్జ్వలాత్మ లందభివ్యాప్తమై పొల్చునద్ది బహుళ
పరిసరంబులందు సమతపఃప్రభావ లక్షణము గల్గు మృదుదీపులన్ స్పృశించు.

ఉ. ఈ దిశనుండి వచ్చితిని నే దిగినప్పు డొకింతయేనియిన్
లే దిది యీముఖంబుగఁ జలించినదాదిఁ దదీయ భావ ము
త్పాదితపృద్ధిపొందుఁ బ్రభుభార్య కనంబడు నిశ్చయంబుగా
నీ దెసవట్టిపోయిన మతేటికిఁగల్గునొ యిట్టి స్పందముల్. 13

గీ. ఈ తపోభావమును నిట్టులే ఘటిల్లెఁ గోటగోడవై నీదెస గూరుచుండఁ
దొలుత నీ దిక్కుగానె లోపలకుఁ జనుట చెలఁగియుండినఁ గలసివచ్చెడిది రాత్రి.

గీ. తోఁట విరహిణీ యన్నచ్చె తోఁచుచుండె నిప్పటికిఁ గూడ నాదైన యెడఁదయందు
తల్లి కనిపింపవలయుఁగదా! యనంతరమున నీ యూహమీఁద బరాక్రమింతు.

వ. అంతఁ బరమయోగ్యుండయిన యక్కపి యేపి లేకు లొద్దుగు మద్ది చంద్ర
మొదలయిన యారణ్యక వృక్షములును వేప చింత కానుగు దిరిసెన రావి
జువ్విమఱ్ఱి మొదలయిన గ్రామ్యతరువులును నసిరిక గన్నేరు దానిమ్మ ములగ
మొదలయిన గృహభూజంబులును నానా పుష్ప కుంజంబులును గాంచుచు 16

మ. వరఁగన్ మాఘవతాశ్మ మారకత సోపానంబులన్ దీర వృ
థ్వీరుహంబుల్ ప్రతిబింబితతంబులుగ వాపీ దీర్ఘికాశ్రేణి య
బ్బురమై పొల్చెడుఁ జంద్రకాంతరుచిరంబుల్ సర్వతోభద్రముల్
హరువై దానవరాజకేళి రచితోద్యానంబుగా నొప్పఁగన్. 17

చ. ఒకదెస గుట్టలున్నయని యూటలుగా నెలయేళ్ళు సాగి వా
రి కమల కోమలంబులు నరీస్పృవ యానముగా స్రవించెడున్
బ్రకటిత నైకతంబు లిరువంకల తెక్కలు సాఁచియున్న నా
ట్యకలిత కిన్నరీచయ విడంబన రమ్యములై చెలంగుచున్. 18

చ. ఎడనెడ మండపంబులు రహించెడు నెత్తయినట్టి కంబముల్
పొడవునఁ బ్రాఁకఁజేసిన విముగ్ధలతా రమణీయ రేఖగా
విడిలిన ప్రాఁతఱాయొగువు పిన్నని జువ్వులు రావులున్ వచిం
చెడు మఱి వాని నిర్మితి విశేష పురాతన కాలికలంబుగా. 19

చ. జలముల నున్నతం బయిన స్థానమునందున నిల్పఁజేసి న
ల్కొలఁకుల వాలుగా జనెడు లీల వనంబునయందుఁ బూలమొ
క్కలకును నీటిపాఱుదలగా జలనాళము లొప్పనెందుఁ బ
క్షులకును త్రావయోగ్యముఁగ గూర్చినచిన్నరితొట్టి లొప్పగన్.

చ. సలలితముల్ విహారములు సల్పుచు నెచ్చటఁ బ్రొద్దుక్రుంకువే
ళలను శ్రమంబుతోఁచిన విలాసము గాంగను గూరుచుండ మం
జుల పవమానముల్ మలయుచోటులఁ జిక్కని జెట్టుక్రిందఁ బె
క్కులు నునువన్నె రాతియరుగుల్ చిఱుఁబెక్కమునొప్పనొప్పెడిన్

శా. చెట్టుంజెట్టును జూచు చేగిన గతించెన్ రాత్రి యర్ధాధికం
బెట్టుల్ సర్వము చూడఁగా నగునటం చిట్టట్టులంజూచి యే
చెట్టైనన్ మఱియెక్కి నల్దెసల వీక్షింపంగ నూహించుచున్
నిట్టన్నింగిని దూఁటు చెట్టుకొఱకై నిశ్చిన్ బరీక్షించుచున్. 23

చ. ఇరుగుడు మ్రానొకండు గనె నెత్తున కెత్తుగ మింటితో బరా
బరియగుదానిఁ బత్రములు స్వల్పము కొమ్మలు తక్కువై వనాం
తరమున దవ్వులంగనుగొనందగుదానిని దానిపైఁ గపీ
శ్వరుఁడును నెక్కిచూచె నలువంకల వంకల వెంటఁగాంచుచున్.

మ. కనియెన్ వానరలోకధూర్జటి తటాకం బొండు దూరంబునం
దున వృక్షంబుననుండి పే యురుకుచుం దో నర్ధ చంద్రప్రతిం
జని కాంచెన్ సరసిన్ మసార నుషమాచ్ఛాయానోజ్జాంబురా
శిని జ్యోత్స్నులహారి చకచ్చకదతిస్నేహ ప్రకాశాకృతిన్. 24

ఉ. అంగద దూరతీరమునయందలి వృక్షచయంబు వచ్చి సా
ష్టాంగపడున్ దదంబునిచయాశ్రయమై హరితాంశు రేఖయై
యంగదసాధుజీవము తటాకము నాశ్రితరక్షణత్వ మె
న్నం గుఱు తొప్పఁగా గడుపునన్ మఱివెట్టుకొనుం గుజావలిన్.

ఉ. ప్రక్కన క్షారవార్ధి వరివంధి యనం జనె నీ తటాకమున్
జిక్కనిపాలవెల్లి దయచేసినదో తనకూఁతు రెవ్వడో
యిక్కడ నుండు నంచు మది నెంచి బలాత్కృతిలక్ష్మిఁ దెచ్చి తా
రక్కసుఁడుంచు నంచును గరాసువు పృష్టిగతోహ బీజయై. 26

క. అటు సంపాదనచేయుదు రిటు వ్యయముంబెట్టెదరు మహీయఃప్రతిభో
త్కటులైనవారు కొండ ల్ఘటియించిన జలము కుల్యలం బంపించున్. 27

మ. ధరణీజాతయు వచ్చు నచ్చటికినిం దానంచు నూహించె వా
నరలోకేశుఁ డనేక హేతువుల, సంధ్యాశీల రావచ్చు ని
ర్భర సౌందర్య దిదృక్షచేతనయినన్ రావచ్చు, వేఁడో మహే
శ్వరుఁడౌ రాముని దూత వచ్చు నని రావచ్చుం బ్రతీక్షార్థియై.

ఉ. వచ్చునుగాని జానకియు వచ్చునటంచుఁ బ్రతీక్ష సేయుచున్
జిచ్చుమబోని వేగిరము చెందిన గుండియ నీళ్ళు చల్లుకొం
చెచ్చట నాఁగగాఁగలుగు నెవ్వఁడు గార్యఫలోన్ముఖత్వ మీ
వ్రోచ్చలవంబు గల్గు నెద నుద్విగతాఖిల జీవకోటిలో. 29

చ. ధరణిసుతాతనూజయును దానుఁదటాక సమీపదేశ మం
దిరువుగ నుండు నాయిరువు నెచ్చటనో గనుగొంద మంచుఁ దా
నురవడి నెక్కి వాయుసుతుఁ డూర్జితుఁడౌచు గడింది శింశుపా
తరువున కేగుచున్ మరలఁ దద్గతమౌ నభిమాన మూనుచున్. 30

గీ. ఈతటాకము దానివై నెక్కికంటి క్షోణిసుత దానివై నెక్కి చూడఁ గందు
నని తలంచెను గపి యేరికైన నది ఫలించుచోటనె మరల ఫలించునుగద. 31

గీ. ఒగి ఫలించినయట్లుగా నూహసేసెఁ గడుసమీపాన నొక యశోకవని గంచుఁ
బంట తిరిగిన వరివైరు పగిదిఁ జంద్రికా వలక్షీకృత కిసాలకములదాని. 32

సీ. శింశుపా వృక్షంబు శేఖరంబుననుండి యొక యేపిమ్రానికొమ్మకును దూఁకి
యా యేపిమ్రాని శాఖాగ్రంబునందుండి యొకచేకు నగ్రశాఖికకు నెగిరి
యా చేకువైభాగమందుండి యొక్క యారగ్వధావనిరుహాగ్రమ్ము నేగి
యా చెట్టు చివురులయం దొప్పి తెలిపాల వెల్లిలో విష్ణుని వగిది మెఱసి
గీ. యచటనుండి యశోకవనాంచలమునఁజెలఁగెడురసాలకుజము కొమ్మలనఱచ్చి
చేరెఁ జివరకును నశోకశేఖరంబు చిత్ర చిత్రలంఘన విధాశ్రీలు నెఱపి. 33

చ. పదివిహగంబు లా కపియు వచ్చినయంతన చెట్టు చెట్టునన్
నిదురను మేలుకొంచు భయనిస్వనముల్ పొనరించి మింటికిం
జెదరి కపిం గనుంగొనుచుఁ జేరి మతొక్కకుజంబు సుప్తికై
యొదిగెడు సాధుజీవముల కుల్కవు పక్షులు కాననంబులన్. 34

చ. చందిరుఁ డెంత దవ్వుగను పాగెనొ మిన్ననఁ గాంచి యంజనా
నందనుఁడున్ త్రియామయుఁగనంగఁ త్రియామములున్ గతించెనం
చుం దలపోసి పోవుచు నశోకవనిం జరియించెఁ గంటికిన్
విందొనరింపఁగా ముదురు వెన్నెలలన్ సుధ వూసినట్లుగన్. 35

అ. కోరిలక్ష్మి నడుమఁ గూర్చున్నయట్లుగా శోభ తాల్చి నట నశోకవనము
లలితలలితమైన లావణ్యశోభచే నొప్పుచున్న ప్రౌఢయువతిపోలె. 36

ఉ. ఆ వని చిత్రమై యెసఁగు నచ్చపు వెన్నెలయుం గడింది వ్యూఁ
దావులు గ్రుచ్చియెత్తిన విధంబున నున్నవి తావులున్ ముకుం
గ్రోవులఁ బీల్చి వెన్నెలలు క్రోలు విధంబున నొప్పుచుండె భూ
దేవియు చంద్రసోదరియుఁ దెచ్చిన యేయభిమానమొప్పునో. 37

ఉ. ముమ్మరమై మఱిన్ విఱుగబూచినతోఁట మనోజ్ఞచంద్రికా
ధ్వమ్ములయందుఁ బాల్కడలి వైఖరి నొప్పిన మధ్యమందు సౌ

ధమ్మిక్కఁ డున్నచో నది సుధామయమౌ తెలిదీవివోలె న
బ్రమ్మనుగొల్పు స్వామిగృహభావము దీపితమై చెలంగఁగన్. 38

చ. కువకువలాడు పక్షు లొకకోనఁ గుజాగ్రమునందునేదియో
యవు భయమువ్వతిల్లి మఱియంతట శారితవహించు నంతలోఁ
గువ కువలున్ మనోజ్ఞమునకున్ దెలవారిన దన్న భ్రాంతిదం
బవుమఱి, యైకకాలికములై చను భ్రాంతియుఁ దెల్విచిత్రమై. 39

గీ. నయనచారులేడాకులనంటి తరుల పత్రములు వెన్నెలలోనఁ బారులాడెఁ
దలతల చంద్రికాదేవతలు ప్రియాన నాఱుఁగా వేసికొన్నట్టి చీరలట్లు. 40

చ. ఇవియు స్మరింపఁజేసెడు మహీసుత తొల్చిన యేకవస్త్ర సం
భవ దురవస్థ యాభువనమాత తదాకృతి యేమి దీన జ్యో
త్స్న వెలయు టేమి మిన్నిడిలి జాబిలి రాలఁడటంచు దూరభూ
మి వెలయుచుంట చూచెఁ గపి మేదిని రాలిన చంద్రబింబమున్. 41

గీ. పాలరాతితో నిర్మింపఁబడుటచేత నిలువు ప్రాకారమునఁ దనునీడ చూచి
నిజము చంద్రుఁడే యని యుంజనీసుతుండు నాకసంబును దాఁకినయట్లు ధూఁకె.

సీ. మూఁడుమూఁడుగగంబములు నాల్గుమూలల మూఁడుమూఁడుగఁ గంబములును [లోన
నడుమఁ గంటిం, బిట్టి నాల్గుచత్వరములు చత్వరంబులువది సంతరించి
చుట్టును లోన భాసుర మారకతశిలా బద్ధాలవాల నిబద్ధతరువు
లవి యశోకంబులు నాలవాలములకు నాళాగతాంబు సంతానములును
గీ. కంబములును వైదూర్య సంకలితములుగ చత్వరావని మాణిక్య సంగతముగ
వజ్రములుగాఁగ నడిమికంబములును గపి మణీ కనెన్ సహస్రస్తంభమండపంబు.

గీ. పైని నాపైనిఁ బెరిగినపైన చేట్ల క్రాలు చిఱునీడలేకాని కప్పలేదు
కంబములమీఁద నున్న చెక్కడపుఁబనులు శివమహోలీల లొప్పెడు శిల్పఖనులు.

చ. మరకతధాత్రిమీఁదఁ గపిమండనుఁ డంతఁ జరించుచుండఁగా
మరకత నిర్మితంబయిన మంజుల జంగమ పుత్రికన్ బలెన్
సరసిజవైరికాంతి తరుశాఖల నాడిన వెల్గునీడలన్
మఱియుఁ జలించుచున్న సుషమావిషమప్రతిగాఁగఁ దోఁచుచున్.

ఉ. ఆ రమణీయమండపము లారసి తద్గత శిల్పశోభ చే
కూఱిచినట్టి యార్ద్రితయొకో కపిరాజు హృదంతరంబుచే
కూఱుచుకొన్న దొక్క పొదిగొన్న హతాత్ముపాత్తశాంతి చ
క్షూరుచిరాకృతింబొలుచు క్షోణితనూజ మఱుండె యుండవో. 46

సీ. ఉండ నౌ నని యేమి యుండనే యున్నది వద్మాక్షి సీతకావలయు నీమె
ప్రౌఢదంష్ట్రాకాళరాత్రులౌ రాక్షసీ గణము కత్తులువూని కాయుచుండ

పద్మాక్షి సీత కావలయు నీయమ బాష్పధారాఝరి భూమిధర దృశాంత
పద్మాక్షి సీత కావలయు నీయమ యేక వస్త్రమాలిన్య సంభారమూర్తి
గీ. యీమె జానకి కావలె నిందువదన బిట్టు మరగాళ్ళ కూర్చుండి చుట్టుచేరి
యీసురీతతి బెదరింప నగ్గికనుల నీమె జానకి కావలె నేకవేణి.

సీ. ఈ పిశాచీగణం బాపీత సృకపాల కలితరక్తము చుట్టు కాచియుండ
నమ్మ కావలయు సీతమ్మ కృశోదరి కృశదేహ భృశశోక నిశితదృష్టి
శీర్యదాశావృంత శిథిలాశిథిలభావ దరలగ్న లోచనాంతర లతాంత
ఈ రాక్షసీగణం బారూఢ దంష్ట్రాంత మాంసఖండము చుట్టు మలసియాడఁ
గీ. బడతి భూదేవితనయ కావలయు నీమె జఘనభాగవరిష్వక్తసాధుధాత్రి
రాఘవుల యింటికోడ కీ రమణి కావలయున సూర్యాగ్ని తేజో విలాసదేహ.48

క. ఈయమ తనువల్లి జగన్నాయక సాయక యశస్సనాథ జ్యోత్స్నా
ప్రాయముగఁ గానిపించెడు నీయమ రఘురాము భార్యయే యగు టొప్పన్. 49

క. ఈయమ ముఖాబ్జమున నేవో యాధ్యాత్మికమహస్సు లుదిత జ్యోత్స్నా
ప్రాయముగ మబికివచ్చెడు నీయమ జానకియె సంశయేతర ఫణితిన్. 50

క. ఈయమ మలినతనూశ్రీ మోయని పరిమళము లొలపి మొగి నుద్యాన
ప్రాయముగ గోచరించెడు నీయమ ధాత్రీజ సంశయేతర ఫణితిన్. 51

క. పై పొరగ దుఃఖమున్నను లోపారగా నీమె కనులలో ధైర్యశ్రీ
దీపించెడు నీయమ ధాత్రిపాలక వంశజాత తెల్లముగాఁగన్. 52

గీ. భూమిలో మందసంబున లేమ దాచియుంచఁబడి కానిపించిన దువిదమేని
పసిమి పాతరవేసిన పడ్డపగిది శాంతరమణీయకాంతి ప్రసన్నముగను. 53

గీ. లేడికన్నులపోలిక లేమలకును సుందరులకు నేత్రము లొప్పనందఱకును
మిగిలియున్నది యేదియో తగిలి హరిణ జాలములమీఁది కోర్కి కాఁబోలు నిచట.

వ. ఉల్ల నామె కెదురుగా నున్న జీడిమామిడి పాదలోనుండి కపిరాజా యీ విశే
షంబులు చూచి యటనుండి యామె యే చెట్టు క్రిందఁ గూర్చున్నదో
యా యశోకంబు నెక్కి గుమ్ముగా నున్న కొమ్మలలోనుండి యుదుతలు
తొండలు వక్షులు కాని సవ్వడిలేని యా తోఁటలోఁ బానమత్తలైన రాక్షసీ
గణంబు కానరాని యల్పసంచారంబున.

ఉ. ఏ నగ లవ్వి చూచితివొ యీమెశరీరమునందు భూషణ
స్థానము లవ్వి శూన్యమగు దానికిదోడు ప్రమాణలక్షణం
బైనను మూహలోని కొలతైసరిపోయెడునట్లు తోఁచెడున్
జానకి యీమెయే యగును సంశయభావ విదారకంబుగా. 56

ఉ. ఈమెయు నస్పృహం దలపయిన్ ధృజియింపక తాల్చునట్టి చూ
డామణిసేంత చూచినయెడన్ స్ఫురియించెడు మైథిలావనీ

భూములు తాల్చుచుండు రిటువంటివి పుణ్యసతుల్ ధరింతు రా
భూముల వెల్లవేళలను భూషణమిద్ది శుభాగమన్పుహా. 57

ఉ. కేవల మబ్బురంబు కలిగించు కృతివ్రజ నిత్య దర్శనం
బై విలసిల్లు నొక్క కనులందలి విప్పను సాజమై ధ్రువా
భావమునందు నొక్క యలవాటయిపోవున యట్టి భవ్యతా
నీ వనజాక్షి యేల వహియించు రఘూద్వహ భార్యకానిచో. 58

ఆ. చీర చించి నగలుచేరిచి మూటంగా గట్టినాఁడు విడిచెఁ గమలనేత్ర
నాఁడు క్రొత్తచీర నేఁడు ప్రావడ్డది యదియ యిది యటన్నయట్లుతోఁచు. 59

ఉ. నీరజపత్రనేత్రమెయి నిర్భయవృత్తిఁ జరించుచుండెఁ గాం
తార గతాల్పజంతువు లనారత ప్రశ్రయభావ మేర్పడన్
నీరజపత్రనేత్ర కమనీయ తవస్సముదార భావనా
వారిధి వారిసంభవ ప్రభావ రఘూద్వహభార్యయే యగున్. 60

గీ. ఈమె వైదేహియే యగు నీమె దేహమున్నయట్లుగ లేనట్లు నుజ్వలించు
సరససౌదామనీ సుభాసమని కాదు ధృత విరాగితాకృత నిరాదృతి జెలంగు 61

వ. విలోచనసమున్మీలన చారితార్థ్యభూత తనూయష్టి యక్కపివరమేష్ఠి వివశ్చిద్దోష్ఠి యోగ్యభావనా వరమేశ్వరుండై యామె జనకరాజ తనూజయని నిశ్చయించి శంపానమదేహం డశోకంపు గుమ్మయినకొమ్మలలోఁ దలిరుజొంపమ్ముహోలె నిలి చియుండి కనులుమూసి ధ్యాననిశ్చలుండై యంగారకగ్రహపీడితమైన రోహిణిం బోలె దుష్టజనహస్తగతమైన స్మృతింబోలె విహతమైన శ్రద్ధంబోలె సోపవర్గమైన సిద్ధింబలె నవవాదలగ్నమైన కీర్తివలె వ్రతివిదియైన విద్యవలె సంస్కారహీనమై యర్థాంతరగతయైన వాణినిబోలె స్వరవిహీనమై నిష్ఫలయైన వేదవిద్యవలె నన త్పురుషదత్తయైనజనావకారిణియైన యధికార రేఖయుంబోలె నీచభాషా క్లిశ్య మానావస్థయై జగన్మాత్రైకమార్గోపదేశరహితయైన దేవభాషయుంబోలెఁ బరలోక భావనావరిత్యక్తయయిన సంఘవ్యవస్థవోలె గలిసమాశ్రితమైన ధర్మదేవతంబోలె నామెను దర్శించి యామె సీతయే యనిదృఢంబఱిచి. 62

శా. తన్నున్ వెంబడిఁగొంచుబొమ్మనఁగ గాంతారంబు తానేయెటో
తిన్నన్ వే తిను లేనిచోఁ దినఁడ యింతింగొంచు రా నొప్పికో
న న్నీరేరుహనేత్రపైని వలపింతం చెట్లు చెప్పందగున్
గన్నంజానకి వర్తమో నఖిలముం గాంతాజగద్రత్నమున్. 63

చ. యెఱిఁగి యెఱింగి లేడిగొని యిమ్మన వచ్చినవాఁడు దొంగయం
చెఱిఁగి గ్రహించి తెత్తునని యెవ్వఁడు కోర్కిఁ గుటించు నా-వదన్
మొఱుఁగి వనీప్రదేశమునఁ బోవు నాకో వసివాండ్ర కోరికల్
చెఱువఁగ నెంచనట్లుగను సీతను గాంచిన వర్తమయ్యెడిన్. 64

గీ. కర్మసిద్ధాంత వాద్యహంకారములను నంత నెఱపిన సీతయునైన వాలి
వధమునందున నేదో లోప మనిపించు సీత రూపంబు సంశయచ్ఛేదియయ్యె.65

క. ఈ యమకై యీయన మఱిచేయని దే మంచు నుండు సృష్టి సమస్తం
బీయమ కావద కలిగిన మాయించును దీవ్రచావమంత్రాహితులన్. 66

ఆ. దనుజరాజు తనకె పానరించుకొన్నాఁడు సర్వమైన నికృతి సాధుశీలి
జనకజాతఁ గాని నమయింప లేదింత జగములెల్ల నేఁడు సమయుటకును. 67

ఉ. చేతమునందుఁ బూర్వమున శ్రీరఘురాము నెఱింగినట్లుగా
నే తలపోసినాఁడ నివు డీయమఁ గాంచినయంత సర్వ మ
జ్ఞాతముగాఁగనుండె ననుసంగతి నా కెఱుఁగంగనయ్యెడున్
సీత నెఱుంగకుండ రఘుశేఖరుఁ డర్థముకాఁడు పూర్తిగా. 68

క. ఈ యిద్దరి నయ్యో విడఁదీయఁగ యత్నించునట్టి తెలివి తెలివియా
కాయమ్మును జీవముతోఁ బాయగఁ జేసికొను వ్యర్థభావన కాకన్. 69

ఉ. ఆయన వీడిలేదు జలజాయతలోచన భూమిజాత తా
సీయమ వీడిలేఁడు జలజేక్షణుఁడా రఘురామమూర్తి యీ
తోయధియే యభావమయి తోఁచెడు మత్పరిలంఘితంబు దై
తేయ వినిర్మితంబు వరిధీకృ దవైదిక భావమూర్తియై. 70

క. ఈ యమతో విహరించుటకై యంగీకృతిని నెఱవె నటవిమనికికిన్
దోయదదేహుఁడు రాముం డీయమతో విద్యుదవఘనేందిరతోడన్. 71

వ. సంసారమూలకందంబయిన సీతాతత్త్వంబులో లీనభావంబంది బ్రహ్మనిష్ఠుండయిన యాజగత్ప్రాణనందనుండధ్యాసాచిత్తవృత్తియై శ్రీరామచంద్రసమైక్యంబుభావించి.

ఉ. ఛంచదు రామచంద్రునకు మృష్టతమాన్నము నక్కటా! యన
హ్యించుకొనుం బురీ నివననేచ్ఛయు వ్యాజకృతావనీసుతో
దంచిత భావనాక్రియుఁ డహంకృతి మాలి యహంకృతిం జనున్
గాంచక ధారుణీతనయ కోసము రోసమునందు వీరుఁడై. 73

వ. అంత ననంతమహస్కుం డహస్కరశిష్యుండు భావనోపస్కర వరిస్కన్నమనో నిగ్రహుండు బాష్పపతిప్లుతనేత్రుండయి యశోకశాఖాంతర్లీనుండయి రసభావ రేఖాంతర్లీనుండయియుండ. 74

ఉ. తక్కిన వేయికంబములతావులు చీకటిలో మునింగి యీ
యొక్కఁడు ధారుణీతనయ యుండిన కంబమొకండుమాత్రమే
చిక్కని తెల్లనౌ బురదచెందినయట్లుగ వెన్నెలల్ స్పృహో
స్పృక్కులు ధారణీతనయ చెక్కిలిబాష్పములన్ స్పృశించుచున్.

చ. నలుదెసలం దశోకము లనంతము లావుటచేత వేయి నీ
డలు నవదీర్ఘమంజుల విడంబన చేయవు మేడకంబముల్
మలసిన పాటులో విరళమంజులమౌ తరువత్రవీథి వె
న్నెల లొకసందుంగా బరచి నీరజలోచన మోమునం బడున్. 76

వ. అది చూడంగా నవ్వువచ్చి యట్టిస్థితిలో నవ్వు వచ్చినందులకు నొవ్వుపొంది మిన్నుగొంచి కన్నుమూయంబోవునట్లున్న చంద్రుని గొంచి చెట్టుజొంపములయందున్న తన్నుం దద్గతహరిణమునకై పొంచియున్న వేటకానివలె నూహించికొని.

క. నరసిన కిరణంబులతో నరసీజవిరోధి చివరిసగమున సగమం
దొఱగెడు మిన్నున హంసయు నొఱగించిన వ్రాలుకాడ నొప్పు జలజమై. 78

క. కరములఁ గొమ్మలఁ దాఁకెడు నిరుదెసఁ గ్రొం గొత్తతనుకు లింతయు లేకన్
గరణములు నస్తమించెడు వఱకున్ బరితృప్తి నుంత పడయనిరీతిన్. 79

ఆ. చేదుబింబ మిద్ది జేజేలకూరకుఁ బనికిరాక దోరవాగు తిరిగెఁ
బండి జలధిలోనఁ బడఁబోవుచున్నది వెచ్చు వెరింగిపోయి విచ్చిపోయి. 80

ఆ. ఎఱువు విఱిగి తెలుపు తిరుగుట యుదయ లక్షణము సద్విహార సరణి యద్ది
తెలుపుపోయి యెఱువు తిరుగుట యస్తలక్షణ మసద్విహార సరణి యిద్ది. 81

వ. అంతఁ బునర్విలోకితావని యంధకారచ్ఛాయా పీతాకృతియైన సీతాకృతి విలోకించి యామె వ్రతి చిన్ని కదలికయుఁ గనులతో ననుగమించుచు నిడుదకోఁలు నెమ్మెలుగా జింతనివ్వలవంటి కన్నులు దివ్వెలుగా సమీపదేశంబునందలి యంధకారమునఁ జీకటివలన కనరామి లేకుండఁజేయుచు సౌందర్యాకృతి తొలఁగబెట్టి పుళులవలెఁ గర్దనాభీల భయంకరాకారలై తిర్యగూర్ధ్వదీర్ఘ హ్రస్వనాసికలైన రాక్ష సీగణంబు దెస జూపకేదేవి. 82

సీ. కనఁగ నత్తలు పీతలును మహాప్రియములు జుఱ్ఱుకోఁదగిన నాజూకుతిండి
దంతధావనము నిత్యస్నానమును మొదలలవాట్లు నిత్యవర్జ్యములుగాఁగ
వా మాంస మీ మాంస మని లేక క్షుద్వారకమ్ముగా నర్వభక్షణము నేంత
తెగతిండిచేఁ గల్లు తెగత్రాగుటను నహంకార మేచుట పరాక్రమము గాఁగ
గీ. నెలవులందున బగిలి యీఁగలును మూఁగ నేదువాసన గొట్టుచు నెంచరాని
భీతి యా వాసన తొలంగఁ బెట్టుచుండ నలిగిపోయెడు చంపకనాస సీత. 83

వ. బిడాల శ్వావదోలూకనేత్రమ్ములువోనివి వేఁడిమియు వెలుంగును లేని నివ్వకణములు వోనివి చీఁకటిలోఁ గనిపించు మాంసఖండంబులు వోనివి జరఠారుణిమముచేత నంధకారము నిబ్బడింపఁజేయునవియు వునఃపున రుగ్మిలన నిమీలనములచేతఁ జెవ్వరాని యొక యావదలోని కాకర్షించుచున్నట్లున్నవియు నైన కన్నులతో ఫాలపార్శ్వగతైక త్రినేత్రలయిన పిశాచిగణంబుదెస మైథిలీదేవి. 84

క. సకలప్రాణుల కింద్రియ నికరంబుల శక్తి కొంత నేల గడచినన్
వికలంబగుచు భయోత్పాదకమగు నజ్ఞాత తద్గత యథాస్థితిచే. 85

చ. ఎపుడు వికారరూపములనే కనుచుండుటగల్గినన్ దృశా
నివుణత సన్నగిల్లు రమణీయములం గని మేలుకాంచు నే
రువు నడలున్ దృశాంతరము రూపము మిక్కిలి మొద్దుపాఱు నీ
నివుణత మిక్కిలిన్ గలుగు నీరజలోచన సీత స్రుక్కెడున్. 86

వ. ఏకకర్ణలు, నభాగధేయసూచకదీర్ఘశ్రవసలు, దూరపు సవ్వడి విను కలియు దగ్గ
రిసవ్వడి వినరామియుంగల చెవులు కలవారు, మనసులోని యూహల గుర్తిడు
శ్రవణశక్తికలవారు, కన్నులవినంగల పాఁపజాతివంటివారు, కమఠ మత్స్యపర్వా
కృతి కల చెవితమ్మలవారునైన యాసురీగణంబుదెస వైదేహి. 87

చ. మధుర మనోహరోహలను మానస వారిజమందు నెంచఁగా
వ్యధగను స్నానవేళలఁ దటాకపుదీరములందు లోకసా
రథి మతిచేయ నెంచుచు భరంపడు శష్కులికాశ్రవో యుగీ
మధుర కపోలభాగ యగుమైథిలి సాధురిరంప త్యాజ్యమై. 88

ఉ. కోకిల గుఱ్ఱమున్ నెమలి గోతతి యేన్గు బకం బజావికం
బే కమనీయకంఠరవ మేచెడు జానకిచుట్టు రక్షకై
యాకడ నుంపఁగాఁబడిన యాసురకాంతలు శ్వాపదోగ్రభ
ల్లూక లులాయ కంఠరవలున్ ఘనభేకసఖీగళస్వనల్. 89

గీ. సౌకుమార్యంబు చెవియందునమసి రామచంద్రసాన్నిధ్యముం జేరుసమయమందు
బధిరమైనట్టి గృహిణిగాఁబరిణమింతునో యని భయంబడున్ లోన సుర్వికన్య.

వ. ద్విజిహ్వాలు దీర్ఘీకృతములై జంతువుల నాకర్షించి విషజల లాలాస్పిన్న మాత్రమున
వారిమేనులు క్లిన్నములై తూలివడునట్లు సేయఁగల జిహ్వోభయంకరలు వలయా
కారముగఁ బరివర్తించి యెంతటి జంతువునేని సులభముగఁ బంటిక్రిందికిలాగి
నమలించు రసనాదుష్టలు మహోభుజంగ పుచ్ఛ ఫణా సదృశజిహ్వించలలయిన
నిశాచరీ వ్రజంబుదెస రాఘవధర్మపత్ని.

ఉ. ఏ నిమునంబునందునను నే పెనురక్కసి తొండనోటిలోఁ
దాను పిపీలికాకణ విధంబునఁగైకొను నవ్వడంబుగా
నై నెగిరించి కంఠబిలమందునఁ జేర్చిన యుండనౌదునో
యీనిరయంబు తప్పికొన నే తెరువో భయమందు సీతయున్. 92

ఉ. జుఱ్ఱున జూఱుకొంచు రుచి చూచుచు మింట నధఃప్రదేశమం
దఱ్ఱునకున్ సమానమయినట్టి తలంబునఁ జేరి నంతలోఁ
దుఱ్ఱున లేచిపోదలంచి తూలినలోపలఁ బక్షిసంతతిన్
బిఱ్ఱునలాగి నాల్కలను బీల్చెడు రక్కసిపిండు నెంచుచున్. 93

గీ. ఆకనము పొట్టచీలిచి యాంత్రవితతి యల్లలాడించినట్టుల నాసురీ వి
తాన రసనాసమాన విధూవనముల చిత్రవధ యొండుజరిగిన సీమయయ్యె. 94

ఉ. కోరలు కత్తిపిళ్ళు మరి కోసలనాళ్కాలు రక్తఖడ్గముల్
కాఱియవెట్టఁగా నకటు కత్తులబోనుగఁ జుట్టు పెట్టిన
ట్లూరటలేక యుమ్మగిల నుర్విజ వర్వి జగా నొగుల్ జిగుల్
దూఱుమదిన్ విధిన్ హరిణలోచన సేచనకృద్ధ్ర శాంబులన్. 95

వ. కరోరోర్ధ్వాధరోవరిహ్రాపిష్ఠ సితశ్మశ్రుమతులు లంబోదర లంబమానవయోధరలు జఘనభాగమాత్రపరివ్యాప్తమలిన వరిధానలు కంఠగత కీకసకృత వికారభూషణలు కరవాల కఠినాయస బాహు దండలు మాలిన్యభూయిష్ఠ దేహయష్టలు నైన రాత్రించర వనితాసమూహాంబు నడుమ యజనసంభవ. 96

చ. చలువయు వేండిమిం బవన సంగత పీథుల సూక్ష్మసూక్ష్మ రే
ఖలుగను దీవ్రతీవ్రములుగానయినట్టి విభాగ లక్షణం
బులు నిశితంబుగా నెఱుఁగఁ బోల్చిన స్పర్శగుణాధికత్వ మం
జుల సుకుమారదేహ యగు క్షోణిసుతామణి స్రుక్కు చెంతయున్.

చ. ఎలమి సమానలక్షణములే కరణంబులునైన మోటువా
రల యనుభూతి స్థూలమయి ప్రాణులలో సుకుమారులైన జీ
వుల యనుభూతి సూక్ష్మమయి పొల్చెడుదానను సౌకుమార్యము
జ్జ్వల మొక జాతిజీవులను సంవదగర్గినమాత్రఁ గల్గదున్. 98

చ. అకలుషసృష్టిమూలక రహస్య వయోనిధి గర్భభూతులై
సుకృతవుఁ బాలవెల్లులగు సుందరజీవులయందు నింద్రియా
ధిక మనుభూతిపొల్పు నతిధీకము భూమత నాశరాంగనా
నికరహ్లాదంతరాఘములు నిక్కి స్పృశించెడు ప్రాణమూలమున్.

చ. తనరంగ నెల్లయప్పు సుకృతంబులు సంగహమ్ము బొనర్చు దా
రిని నది యందుకే వరిహరింతు రసత్పురుషాళి సంగమం
బును సుజనాళి యద్ది యనుభూతిఫలంబుగ మేనఁదేళ్ళు ప్రాఁ
కినగతి నుండి నిక్కముగఁ గేవల మానసికంబు కాకయే. 100

గీ. సకల సుకృత వయోరాశి జనకతనయ ప్రౌఢదుష్కృత క్షారవార్నిధులు న
సురనతుల్ ప్రవాహములుగాఁజొచ్చుచుండ వెలికిక్షారాంబులన్ గూడవేసికొంచు.

వ. ఇట్లు వంచాగ్నిమధ్యమ్మునం దుండి తపించుచున్న మహోయోగీశ్వరివోని దుఃఖ భాగేశ్వరియైన జనకరాజదుహితను రాఘవుల స్నుషను విలోకించి విలోకించి సమాధిగతుండయిన యోగిరాజు వలె నక్కపిరా జశోకవృక్ష శాఖాంతర్లీనుం డయి ప్రాచీ తిరస్కృతిం గాంచఁబోవు కల్హారబంధుం గాంచిన. 102

క. విఱిగిన మజ్జిగవోలిక విర విరలయి నిలువయున్న వెన్న విధముగా
నరుణకిరణ ప్రసార స్ఫురణంబున దెలువు విఱుగబోవుచు నుండెన్. 103

ఉ. అంత నుషశ్శ్రవుల్ మధువునంతిపురంబగు ప్రాగ్దిశాసతీ
కాంత మనోజ్ఞమౌళివయి కల్కితురాయి విధాన నొప్పఁగా
చింతనచేయ శాస్త్రములు క్షిత్యమరాసుర కంతరావముల్
సంతలు చెప్ప వేదములు పాగె గభీరమనోజ్ఞ ఘోషముల్. 104

గీ. తోఁటయన్న సంగీతవుఁ బాటకుండు లేచి యభ్యాసమున్ జేయులీల యయ్యెఁ
గలకలారావ మధుపక్షికుల విలాస లలిత లలితాభినవ మంజులస్వరములు. 105

ఉ. ప్రాచి ప్రభాతకాంతి దిగివచ్చుచు నుండిన యట్లు దవ్వునం
దోఁచి క్రమక్రమంబుగను దూరమునందున వెల్గుకాగడా
లై చెలువల్ మహోపురుషు డంబుజనేత్రలమధ్య నొక్కఁడై
రోచిరుదారవుంజమయ రూపితచిత్రముగాఁగ వ్యక్తమై. 106

చ. నికటధరిత్రి చేర రమణీయమణీవిచలద్ఫణీ నిరూ
పకముఖవద్మమున్ మకుట భానురఫాలము చంచరీక నా
యక గరుదాభముగ్ధ చికురాంచలసంచయ గుప్తికర్ణ దే
శకము విశాలవారిజ దృశా ప్రభుభావ నిరూఢ తేజమున్. 107

మ. జలజశ్వేత మనోహరాభనలున్ సందేహకృ న్మధ్యలున్
కలశీముగ్ధపయోధరల్ కణిశజంఘల్ బాలచంద్రాంశు ఫా
లలు నేత్రాంచలసంభవ న్మదనహేలల్ రత్నమాణిక్య కుం
డలలున్ వెంబడివచ్చుచుం గొలియుండం జూమరగ్రాహిణుల్. 108

చ. నిడివిగఁ జుట్టచుట్టి నడినెత్తిన బిళ్లలుగాఁగ జొళ్లెముల్
మడచిన గూడకట్లు కుచమండలనీత నవాంశు వట్టముల్
కడకనులందు దీర్ఘముగఁ గజ్జలరేఖలు నిల్పుబొట్లుగాఁ
బడఁతులు వానివెంట నడవంబులు గైకొని వచ్చుచుండగా. 109

చ. సరసిజనేత్ర పానకలశంబు నొకర్తుక వూని వచ్చెడున్
సరసిజనేత్ర చంచల విశాల మహోయత కేశపాశయై
సరసిజనేత్ర వూను కలశంబును నేకమణీ వినిర్మితి
స్ఫురితమునై మహోభుజగసుందరి తూలుచు వచ్చునట్టులన్. 110

చ. కమలసమూహకంబు వెనుకన్ మును బంగరుటంచు తోప బి
భ్రమడతగా బిగించి నవలామణి యోర్తుక చీర, యాతప
త్రము నవమౌక్తి కాంచలము తాల్చుచు వాని కిరీట మూర్ధ దే
శమునన దృష్టినిల్పుచును సాగు నిరస్త సమస్తభూషయై. 111

ఉ. తో నరుదేరఁగా సజలతోయద చిక్కణ కేశపాశ ల
బ్జానన లల్పవాయుశకలావధుతావయవల్ తదంగనల్
మై నలరారు భూషలును మంజులవస్త్రచయంబు సర్దికో
నైననులేక తూలుచు దృశాంచల తద్గత కామ భావలై. 112

క. ఒకవంద కాగడా లవి ప్రకటిత పరిమళితతైల పరిపుష్టములై
సకియలు కైకొని వత్తురు చకచ్చకిత కాంతి చక్ర చక్రమ్ములుగా. 113

ఉ. అస్తగిరీంద్రశేఖరశయానుఁడు చంద్రుని పాదజాల మ
భ్యస్తములైన తళ్కులను బాసి వనాంతరమందు రావు ప్రా
తస్తరుణారుణచ్ఛవియు ధారుణిరేఖను దాఁటలేదు సం
గ్రస్తము సర్వకాననము గాఢ మహోధ్వసమూహరాశిచే. 114

ఉ. క్రమ్మి వనీకుజాకృతులు కానఁగరాని మహోధకార పుం
జమ్మునఁ గాగడా ల్వెలుఁగుచక్రము పోయినయంతమేర దీ
వ్తమ్ముగఁ జేయుచున్ మణిశతమ్ములచే సితవస్త్ర శోభచేఁ
జిమ్మెడు రాజవైభవముచేఁ గనులన్ మిఱుమిట్లు గొల్పుచున్. 115

క. సరసిజనయనా వదనాపూర రశనా కింకిణీరవ ముగ్ధవనీ ని
ర్ఝరముల మురుమ్మరములు ముమ్మరముగఁ గలరావమధురిమం గలిపించెన్. 116

సీ. తరుణ సీలాంజన ధరణీధరమ్ము సావయవమ్ము గమన శోభావయోధి
చూడా ప్రదేశ భాసుర రమ్యసౌదామనీ సితాంభోద సందీప్తమూర్తి
రమణీయ సానుచిరత్న రత్నచ్ఛటా నవఘటా జటిల సౌందర్యరాశి
లవలీలతా సముల్లస దుదారోపత్యకా సుషమా సమాక్రాంతదిశము

గీ. సంగత విచిత్రితౌషధీ సముదయప్రభా వితాన దగద్దగ త్ప్రౌఢగగన
మనఁగ నాతఁడు మకుటాగ్రమణివిభూషణసితపరిధానదీప్త సుందరుఁడు తోఁచె.

గీ. అఖిలరత్నాకరుండు వయఃపయోధి సాధుశైవాలినీ సమాసన్న మూర్తి
ప్రతిఫలిత తారకాచ్ఛవిస్పందనముల వెడలివచ్చెడునట్లు కన్పించె నతఁడు. 118

క. చల దక్షికోణ నిద్రాకుల కులకాంతామృదూవగూహనముల నం
గుళితుదలఁ బరిహరించుచుఁ దొలఁగని తన నన్నవలపు తోఁచెడునట్టుల్. 119

క. ఫాలస్థలిన్ విభూతి జ్వాల లుమియుచున్న శైవసంక్రాంత మహా
శ్మాలా జంగమవ్యక్తహ సీలమణిస్తంభ మనఁగ నిర్భరవణితిన్. 120

చ. తిగ కనువానిఁ గన్గొనిన తీరుగ నున్నది కొద్దిలోన నె
న్నఁగ నితఁడాత్మ వ్రేఁగగుననా ననుభావ వయఃపయోధి చెం
దొగ పువుదారముల్ పొడియునుం దగ రేకలు సాఁచినట్లు క
న్నుఁగవ నెలంగు నీతని మనోహరరూపము భావజంబుగా. 121

చ. హనుమయు గుర్తుపట్టె నవుడాతఁడు రావణుఁ డంచు విద్రహో
యినతఱి బుష్కలంబున మఱీతనినే కనెఁగాని చిత్రమై
కనువడె నవ్వ డీయనయుఁ గన్పడినట్టి తెఱంగు వేఱు వే
ఱును మఱి యివ్వ కన్పడెడు రూపము సామ్యమున్పష్టమైనటుల్. 122

చ. అతఁడును నిద్రగాంచుతఱి నద్భుతమై కనిపించె బాహ్యం
తతి జగదేకనిర్మధన దారుణ శౌర్యనిధానముల్ సము
న్నతభుజముల్ సరోజవదనాతతిఁ గౌఁగిటఁ బూను మార్దవో
ద్ధతిఁ గనుచివ్వభిన్నములుగాఁ గనభిన్నములై పొరిం బొరిన్. 123

ఉ. విద్దురవేళ దానవులు నిర్భరమో సహజత్వమై చనన్
విద్దుర లేనివేళఁ గమనీయ మనోభవరూప మేర్పడం
దద్దయుఁ గానిపింతురు తదా ప్రళయాకృతియైన యీతఁ డీ
ముద్దియలందుఁ గోర్కి మెయి మోహనరూపమునుం జరించెడిన్.

వ. అంత నతనియనుభావ విశేషంబు చూచి సముద్రవుటొడ్డున నిలుచుండి కెర టములకు వెనుకకుఁ దగ్గినట్లు హఠాత్తుగా దర్శించిన దిశలు క్రమ్మికొని వచ్చు చుండిన మహాగంగా ప్రవాహంబు వఱదలు గాంచి మేనిలోని నెత్తురువాకలు వెన్నాడినట్లు మహోద్భుతవిద్యా ప్రదర్శనంబుఁగని యొదవిన ప్రథమాశ్చర్య రేఖ యట్లు. 125

ఆ. దాగికొనియె వెంటఁ దరిరుజొంపములందుఁ గానిపింపక పవమానసుతుండు
నిద్ది యేమటంచు హృదయంబులోపల వెదకి తెలిసికొనియె భీతి యనుచు.126

క. ఇది యననుభూతపూర్వము మదిభయమొదవె ననుమాట మారుతికిదియే
మొదలు తుదికూడ నిదియే యది కోపము తెచ్చె హృదయమందునఁ గపికిన్.

వ. పుట్టిన నిమిషమునఁగూడ మార్తాండదేవునిగాంచి వెనుదీయలేదు. బ్రహ్మో దులఁ గాంచి యాశ్చర్యపడలేదు. శ్రీరామచంద్రునిఁగాంచి నివ్వెఱపోలేదు. మాయాప్రథమ స్వరూపమయిన యీ భయము పరమమోగిమైనతనయందు స్ఫురింపఁజేసినవానియందు మారుతి జుగుప్స వహించి. 128

మ. లలితంబై చనుకాల మం దననుకూలస్పందనంబేచు వే
ళ లవిజ్ఞాతములైచనున్ ఫలముపేళంగూడఁ దత్కారణం
బు లవిజ్ఞాతములౌ ననేకదురితంబుల్ గూఢమైయున్న జీ
వులకున్ హేతు వెఱుంగు నల్పపుసుఖంబున్ గూడఁగల్పింపకన్.

క. పురుషుం డా కారణము పొనరించునక్కఱయె లేదు నానాజన్మాం
తర సృష్టిమూలబిందులఁ బురాకృతము కారణత్వముం గలిగించున్. 130

సీ. అయ్యశోక మహీరుహోగ్రశాఖామహోకిసలయగుచ్ఛ సంకీర్ణమూర్తి
పీతారుణచ్ఛవి స్ఫీతావఘనయష్టి బహువర్ణ సంవ్యాప్త విభ్రాజివపువు
లీనాహిరాజహోలిక వ్రేలకుండంగఁ గ్రూరపుచ్ఛంబును గుత్తవఱచి
యా శాఖపై వ్రాలి యత్తమిల్లి కిసాలముల సందునందుఁ గన్నులను జొనిపి
గీ. యచట జరిగెడు వార్తల నరయుటకును మానసము వ్యగ్రముగ సమాధానపరిచి
జనకరాట్సుతాభావ నిశ్చలము రామ చంద్రుహృదయంబువోలె నచ్చటను నిలిచె.

వ. మఱియు నతండు సమీపింపఁగా జానకీపరిరక్ష చేయు రాక్షసీ చయంబు లేచి చేతులు కట్టికొని నిలువఁ బరివారంబు వెనుకనొదిగి యుండ దివ్యాలీలవారు ముందుకు వచ్చి సీత యున్న ప్రదేశంబు వెలిగింపఁ బరిచారికాసమానీతాసనము పరిగ్రహింపక యతండు నిలిచి సీతవంకనె చూచుచుండనామె. 132

గీ. ప్రళయవారాశిలోపల బాడబాగ్ని వృక్షమూలాన యాదోతిభీకరప్ర
దేశమున సోమకుం డరుదేరఁ గాంచి కళవళంపడునత్రయీ కాంతలోలె 133

గీ. చావగాఁజుట్టి విట్టబుజానఁ బెట్టి యల హిరణ్యాక్షుఁ డేగెడునపుడు వాని
వల్లకోఅ గీసుకపోయి పాలిపోయి క్రిందు మీఁదగు ధారుణీసుందరివలె. 134

గీ. పరమదురహంక్రియాశిఖాభాసురుండు తానె సర్వేశ్వరుండనని తర్జనంబు
సలిపెడి హిరణ్యకశిపుని సభను సర్వ ప్రళయ భీతిని గను విష్ణుభక్తివోలె. 135

గీ. ఆత్మ విజ్ఞాన విరహితమై వితరణ మాది లౌకిక సాధుగుణాళిమోక్ష
మన్న బలిరాజ్యమున స్థితి యవసి కేవలము కృశిభూత యగు స్వర్గలక్ష్మివోలె.

గీ. తిన్నయింటి వాసంబుల నెన్నునట్టి కార్తవీర్యార్జునుని వరాక్రమమువలన
నావుపోలె నంభాయని యఱచి యల్లె దిగులువడిపోవు నాతిథ్యదేవతవలె. 137

ఉ. ఱివ్వునవచ్చుచున్న వివరీతపుగాలికి నాల్గుమూలలన్
ద్రవ్వినయట్లుగా జలచరంబును మట్టమునుండి లేచుచున్
దెవ్వచు వారిబంధములు ద్రీలఁగ బిందుసమూహభావమున్
విప్పిన దైన్యమూర్తియయి ప్రేలెడునట్టి తటాకమోయనన్.

ఉ. ఆకృతి రామచంద్ర విరహాకృతి కన్భామతీరు స్వామి చా
పాకృతి కన్నులన్ ప్రభుకృపాకృతి శైశికమందు రామదే
హాకృతి సర్వదేహమునయందున రాఘవ వంశమౌళి ధ
ర్మాకృతి కూరుచున్న విధమంతయుస్వామి ప్రతిజ్ఞామూర్తియై.

ఉ. ఆశలు సన్నగిల్లి యసితాంబుదసంతతి క్రమ్మి శారదా
కాశము నూడివడ్డ దనగా వినిగాహిత దైన్యవార్ధియై
యాశర లక్ష్మిచేతఁ బిహితాకృతియైన సురేంద్రకీర్తినాన్
ధీ శితదృష్టి లే కనువదింపఁగఁబడ్డ మహోగమోక్తినాన్. 140

చ. విరతము రామరామ యను వీరవ శారదమూర్తి భావముం
బెరసినయట్లు రాము శరనిద్యయు వ్యాజముపూని వచ్చెనాన్
సరసిజబంధువంశ శశి సాగిన కోపము కూరుచుండెనాన్
ధరణి విసిగ్గమించి సతిధర్మము మర్మపురూపు తాల్చెనాన్. 141

ఉ. క్రమ్మిన కావలోఁ బలల ఖండమతిన్ గడుఁ గ్రూరమైన వ్యా
ఘ్ర మ్మొకఁ డద్దివా కఱచి కైకొని స్వీయగుహన్ ఘటింప ర
త్నమ్ములను నద్ది సర్వనరనాథ శిరోమకుటాగ్ర భాగభో
గమ్ములు తూలఁగా నడవిఁ గాచిన వెన్నెలయై చెలంగునాన్. 142

ఉ. భ్రాజితమైన సత్ప్రపరిపాలనసేయ జగంబు నెల్లెడన్
రాజకులైక భూషణుఁడు రాముడు కానలయందునం బరి
వ్రాజక వేషధారి యయి వచ్చి చరించెడు వేళలన్ బతా
కా జరతారుణచ్ఛవి శిఖాళిచయావృత పాధుయష్టినాన్. 143

ఆ. మండుచున్న దాని మందసంబున దాచ నొక్క మూర్ఖు, వేఁడి యొక్కి యొక్కి
యుల్ల మందసంబె యంటుకోఁ బోయెడు తీరుగాఁగ నున్న దివ్వెపోలె. 144

ఆ. నిత్య రామనామ నిభృత గీతిమతల్లి తాన శిఖరభావలీన యగుచు
నిద్ది తంత్రి యనుచు నిది యష్టి యంచు నేర్పుఱపరాని దగు వివంచి పోలె

వ. ఊరు బాహువులచేత సంగుప్తశరీరయై మలమండన చిత్రాంగియై నిర్దయునిచేత
ఛిన్నయై ధాత్రిఁబడిన కొమ్మవలెఁ ద్రాళ్ళతోఁగట్టివేయఁబడిన పన్నగేంద్ర వధు
వువలె విధ్వస్తయైన యాయతింబోలె విస్రావితయైన నదివలె నువవాసశోకధ్యా
నభయములచేతఁ బరిక్షీణను దపోధనను దశకంధరసర్వనాశన పిశునాకృతిగాంచి
రావణుం డామెను జంపుదమని తలంచి మరల మధురవాక్యములతోఁ బరీక్షింప
యోజించి విలాసముగా నిలుచుండి లాలన యంతయుఁ దన యుచ్చారణ
యందును ముఖాంచలములందు దీపింప నిట్లనియె. 146

క. గూఢాన మొనరించెద వువగూఢాన యోగ్యంబు తనువుకొని యూర్ధ్వ పరీ
వాహయుగ మ్మనఁగా సం వాహనయోగ్యంబు చరణవారిజ యుగమున్. 147

శా. నన్నుంజూచి భయంవడన్ వలవదే నవ్యామృతాస్యచ్ఛవీ!
యన్నుల్ చూడుము సుందరాంగులుగదే యంభోజపత్రేక్షణల్
నిన్నుంగోరిన నన్నుఁ గోరెదరు తన్వీ ప్రొద్దు మిన్నెక్కెడిన్
కన్నుల్ విప్పుము చీకఁటుల్ వదలెనే కాశ్మీరవేత్రచ్ఛవీ. 148

ఉ. సుందరి! నీవు నందవము చూచితివో మఱి లేదొ యూవయిన్
బొందుగ నేగి చైత్రరథముం గనియుండవు వానిఁగాని క
న్నం దెలియంగ నౌనె యమునా జలముగ్ధ శిరోజసంతతీ
యిందలి యీ యశోకవని యెట్టిదొ! పెట్టిన పేరు మేల్మికిన్. 149

చ. దిగఁదుడు వన్నియున్ ద్రిజగతీమనుకాననపాళి దీని ముం
దగురుమనోజ్ఞ చంచదలకా! యిట నుంచితి నిన్నుఁ దెచ్చి వే
నఁగీఁ బదినాళ్ళు లేనియును జాలును మమ్మట నుంచుమంచు దే
వగణికలెంతమంది ననుఁ బ్రార్థనసేయుదురో! యెఱుంగుదే! 150

ఉ. వంచితసర్వదైవమగు వాఁడు దశాస్యుఁడు రావణుండు ప్రే
మించు టనంగ నెద్దియొ యమిత్రశిరస్స్థిత పాదవద్ముఁడో
చంచలలోచనా! యెఱుఁగఁజాలవుచూడవె వీరు నా కటా
క్షించలవాంఛ లీ సతులఁగాంచి యెఱుంగఁగవచ్చునే సఖీ. 151

శా. నన్నున్ మించినవాఁడు వండితుఁ డనంతన్ లేఁడు వేదార్థముల్
నన్నున్ నుంతయు మించిలే వవి నెలంతా! నేను వేదోక్తు లి
వ్వి న్నివ్వెన్ని యటుంచు లెక్కయిడితిన్ వేదార్థమేమందువా
యన్నా! కామము చూడ సృష్టి ప్రథమాహంకారమేజానకీ. 152

ఉ. ప్రేమయె సృష్టికంతకును బెద్ద, సరోజభవాది దేవతల్
ప్రేమకు లోకు వద్ది ప్రభవిష్ణువు విష్ణువు ప్రేమ సీవయిన్
బ్రేమ యఖండమైనది విభీతమృగాయతనేత్ర! నాకు నీ
ప్రేమను గాదటంచుఁ బలవించుట దుఃఖనిదాన మంగనా. 153

మ. ననుఁబ్రేమించుట ప్రేమభావమున కెన్నన్ శేఖరీభూత మం
చనియే నిశ్చయ మింక వేఱొకని నేలా! నీవు ప్రేమింపరా
దని యూహింతువొ నిశ్చయించెదను బాలా! యోసిబేలా! చిరం
తన హేలా మధురాభిరాముఁడను నేనా వేఱయింకొక్కఁడా!

శా. ఈ యాథార్థ్యము నీకుఁజెప్పెదను దన్వీ! చూడు మెవ్వాఁడుప్రే
మాయత్తుండగు వానికీ ధర నసాధ్యం బంచుఁ గల్పింపరా
దే యబ్జాయత ముగ్ధలోచనను వాఁడెవ్వాఁడు ప్రేమించునో
యా యబ్జేక్షణ కోర్కి తీర్చుటకుఁ దానై వాఁడు చాలన్‌వలెన్.

ఉ. తెచ్చెఢ లేడినంచుఁ జని తెచ్చెనె తెచ్చుట యంత సాధ్యమా
తెచ్చెనొ యేమొ ని న్నిటకుఁ దెచ్చితి నీ వట లేని వేళలోఁ
దెచ్చెన యంద మే నిటకుఁ దెచ్చితి నిన్నని నేర్వఁడేమి యా
తెచ్చుట ఏది యేమగునొ తెల్వియొకింతయు లేని తెచ్చుటా.

ఉ. అజ్ఞత చిత్రచిత్ర వివరాగతమైన దతండు కాండు స
ర్వజ్ఞుఁడు ప్రేమయంచు నెఱవన్‌వలె నెప్పుడు వానియందు స
ర్వజ్ఞుఁడు వేఁడొ దుఃఖములు వచ్చెడు త్రోవలెఱుంగువాని యం
దజ్ఞత యిట్టి దోసి యతివా! మతి వాయని వానియందునన్. 157

ఉ. తెచ్చెనొలేక యా యడవి తెమ్మలదారి నెఱుంగనేరకన్
జచ్చెనొ నేను పంపితిని జారుల వాని నెఱింగి రండటం
చెచ్చట గానరాఁడఁట మఱెచ్చటనో శవ మొక్కఁడుండ వై
యచ్చర రామబంధు లవి యాడెడు నంట వయోజలోచనా.

శా. ఔదార్యంబునకై సజీవుఁడనియే యందున్ మహాసాగరం
బీదండజాలునొ మింటిపై నెగురునో యీ మాత్రమైనట్టి మ
ర్యాదాలక్షణమైన శక్తి కలవాఁడా ప్రేమకున్ స్థానమో
హో దాక్షిణ్యవయోధి! వీ వొకతె వోహో లోకయాత్రాతరీ!

చ. అకట! యతండు వూరుషుఁడటంచు వృథా భ్రమనీకు వాఁడునీ
కొకజత యే మనన్‌వలె నహో తొలివంకర చందిరుండు మ
స్తకతటిఁ గల్గుదయ్యములసామి యెఱుంగవలెన్ మఱొంక నీ
కొకిదికియూహలేమిటికిఁ గోమలి నన్ను ననుగ్రహింపవే. 160

వ. అని దశకంధరుండు వదనగుహాకందరుండు, ప్రేమభావ వారాశి మథన మంద
రుండు ప్రాతఃకాలసమాయాత పవనచలిత చేలాంచల సుందరుండు మఱియు

నిట్లనియె. 161

సీ. ప్రాతస్తుషారసంభారవాహులచేత మేల్కొల్పఁబడి స్పర్శమృదులచేత
శైశిర పవమానసార్థవాహులచేతఁ బుష్పకంబున నిద్రపోవుచుండి
యా నిమేషమునన యౌగవద్యముగాఁగ స్మృతిపథంబున సమర్పింపబడితి
సాభిలాషా కరాంచలలైన యీ సతీ కరములు మెల్లన పరిహరించి
గీ. యొఱిగి నా యెదలోనఁ గూర్చున్న నిన్ను భావనేత్రపథంబున బదిలపఱిచి
పరి యశోకవనాంత నిషణ్ణవైన నిన్నుఁ గనుగొంటకై వచ్చి యున్నవాఁడ. 162

గీ. వదినెలలనుండి సీకుఁ జెప్పెదను రాజ్య రక్షణార్థంబుగ శరీర రక్షణంబు
చేయుచున్నాడఁ జువ్వె దాక్షిణ్య మూని యీ తమువునందు నేత్రకల్లఁ్తేంద్రనీల!

శా. ఓసీ! వార్షుక నీలమేఘ చికురా! యుల్లోల కల్లోల వీ
చీ సంపన్నుఁడు వార్ధియెంతటి యదాక్షిణ్యుండొ నాయందుఁ, దో
డై సన్నంబుగ వాయు వొక్కరుఁడు నీ యందైన ప్రేమంబుచే
నోసీ! లోఁకువయైతి వారికిని సీకో! యంతకంటెన్ మఱిన్. 164

మ. మఱిగోత్రస్థలనంబులైనను సహింపంగల్గు నీ వేల్పు సుం
దరులున్ రక్కసియందకత్తెలును సంతానావనీజాకృతీ!
భరమై నాదెస నాకుఁ దెచ్చెదరు విశ్వాసంబు నిశ్వాసముల్
బరఁగన్ బుచ్చుటెకాక నీ దగు కృపాపారంబు కన్పింపకన్.

ఉ. ఏ నొక మాట చెప్పెదన యిందుముఖీ! మఱికొన్ని మానముల్
మౌనముతాల్చి నా వలపుమాటను గీటునఁబుచ్చె దేనియున్
నేను నిజంబుగా బ్రదుకనే యిది నమ్ముము సీకు బ్రహ్మ హా
త్యా నికటాఘదోషమును దవ్వదు నిచ్చలు వెంటనంటెడున్.

వ. ఆత్మ నంటని వగు మనోదేహ దుష్టవాంఛలయందుఁ దత్కాలా వేశమున రవీ
ధీనిమగ్న ప్రమాణముగ భాషించి వ్రతారించుట కొందఱు జీవుల లక్షణంబుగాన
నతఁడిట్లు భాషించి మరల నిట్లనియె. 167

ఉ. గారవమొప్ప నీ చెలిమికైకొని సీదగు తండ్రియిల్లు బం
గారము చేయువాఁడఁ గలకంఠి! సమస్తధరిత్రి రాజులన్
జేరిక పార్శ్వభౌమునిగఁ జేసెదఁ గైకొని యేగి యచ్చటన్
సారస సంభవాగ్ర పరిషత్పృథముం బొనరింతునే చెలీ! 168

శా. ఉక్తిస్పాదురసావతార వరిణా మోల్లాసరూపా! స్వభా
వోక్తుల్ నా దెస ధాత్రియందున సమస్తోత్పేక్షలున్ గాని నా
శక్తిన్ నేనుగఁజెప్పికొంట యొకదోసంబట్లు గన్పించునే
దిక్తారా గగనాబ్జబంధు శశులే దీనిం బ్రశంసింపఁగన్. 169

ఉ. కంఠముదాఁక బెన్విసముగా నవురా! యురచేతిలోన వై
కుంఠము చూపి తుట్టతుదకున్ మొగమైనను జూపకుండవే
శుంఠ యెవండొ నున్నకును నున్నయు హళ్ళికి హళ్ళిగాఁ బికీ
కంఠి! పొనర్చు నేను కనఁగా ద్విగుణంబుగనున్నదావికిన్. 170

ఉ. భ్రాజితమైన యీ సకల వైభవముం దృజియించి యొక్క నీ
తోఁ జనుదెంతు నేరికిని దోఁచని సీమల పీవు దేవతా
భ్రాజితమూర్తి వేను పదవారిజ సేవకుఁడన్ భవత్కృటా
క్షాజిర రంగవల్లులకు నద్దినదొ మృగనాభికల్పుఁడన్. 171

గీ. సీత యడిగెను దైత్యుఁడు సేయలేదయన్న వల్కృదృవిల్లిన నబల! నిరయ
భాజనుఁడ నౌదు నీ పదవారిజముల మీఁద శపథంబు చేసెదనే దయాబ్ధి! 172

శా. ఈ నన్నున్ వలపించినట్టి నతులం దే చాన యే కోరికన్
దానై కోరిన నేను చేయుననునో దానిన్ విచారింపు మీ
వో నిర్వ్యాజ మనోహరాంగ లతికా వ్యూహాంతరానంద ర
థ్యానీరంధ్ర తమోపహప్రకట చంద్రజ్యోత్స్నికా మూర్తివై. 173

క. నీ వఖిలభవాంభోనిధి నావవు నే నువ్వపీళ్ళు నాసా కంఠ
వ్యావల్గువులుగ నుంటిఁ గృ పావేత్రము నిచ్చి యొడ్డు పట్టింపఁగదే. 174

వ. తలయెత్తిచూడని జానకీదేవి కీమాటలలో యాథార్థ్య మెంతవఱకు గోచరిం
చెనో కాని ప్రక్కనిలుచున్న యతని భార్యలకు నతని వదనసీమయందు
దృష్టినిలిపి చూచుచున్న యతనిభార్యల కవి యన్నియు వట్టి చాటువులుగా
భాసించుచున్న రావణుండు మఱియు నిట్లనియె. 175

మ. శివమూర్తీ! విహరింవవే! జలధి వీచీవాత్యలన్ ముంగురుల్
జవుకాడన్ గనుచెంతలందుఁ బునుఁగుం జవ్వాది గంబూర వె
ల్లివతాళింపఁగ పన్నవుట్టవు జరీయించైనయంచుల్ చల
చ్చవులై పన్నని యాలగా మలియఁగాఁజంద్రాస్య! నాతోవెనన్. 176

గీ. చీర లెగఁబట్టికొని సెలయేఱులందు సీలమండలలోఁతునఁ జిన్ని చిన్ని
గులకరా లంగుళులతోడ గిలకరించి చెట్టపట్టాలుగాఁ జరించెదమె యబల! 177

ఉ. కోకిల కూసినం జిఱుతగొంతుక నీయది పోల్చిచూచుచున్
గేకియుఁ బించమార్చినను గేశనిబంధము నీది విప్పచున్
బ్రాకట కేళిశైలములపై జిఱుతీగలవ్రక్క నిల్చు చ
స్తోకముగాఁ జరించెదవు సుందరి! చందిరు వెక్కిరించుచున్. 178

చ. ఒక సెలయేఱువంటిది సితోత్పలలోచన యౌవనంబు బో
రుకలుగవచ్చి పోసికొను రూక్షతరంగ తురంగవంక్తి యా

గకయును సామ్ము చేసికొనంగావలె మన్మథరాజ్యలక్ష్మి యెం
తకుఁ తెగకుండ నోములు వ్రతంబులు పట్టిన వట్టిపోయెడున్. 179

వ. అనిన జానకీదేవి మౌనభావాశ్రితయై తలవంచికూరుచుండి సంతత ధారగా
బాష్పములు కురియుచుఁ గంపమాన దేహయష్టియైయున్నఁ బ్రక్కనున్న రాక్ష
సాంగనలు మహారాజునకు సమాధానము చెప్పవేమని తర్జించిన నామె యొక
తృణమ్ము నడ్డముగాఁ జేసి యిట్లనియె. 180

ఉ. ఓసి తృణంబ! నీ కయిన నున్నది బుద్ధి రఘుప్రవీరు నా
జ్ఞా సరసంబుగాఁ గదలు పాధువ నీవు దురాగ్రహాగ్రహో
ద్యాసములేదు నీకు నిరయంబును గాంచవు సర్వజంతుక
గ్రాసమవై వరోపకృతి కాంతువు దుష్టత లేదు నీ దెసన్. 181

గీ. సాధుబోధ మన్నట్టి వర్తంబు లేక చటుల దౌరాత్మ్య మన్నవేసంగి కెండి
నూదివలెఁ గాలియందు గ్రుచ్చుకొనకమ్ము శిశిర మృదువశోకచ్ఛాయఁ జెందినావు. 182

ఉ. ఔర! మనోజ్ఞమైన హరితాకృతి యున్నది నాకు నైగని
గ్యారభమాణ మంజుల నవాక్కృతి యున్నది నాకు ఖడ్గ ధా
రా రుచిరాకృతిం జను వరాక్రమ మున్నది నా కటం చహం
కారము నీవు గాంచనవుగా యవివేకము నేమి చెప్పనౌ. 183

గీ. నీవు నొక్క సిద్ధాంతము నిలువవచ్చు నీవ జీవాళిప్రథమంబ వీవె సర్వ
వశునమజ పోషకంబవు వచ్చనైన చెలువు నీయది యిందిరా చిహ్నమంచు. 184

ఉ. వీ హరిణంబొ వచ్చి తిను నెంతకొ యంతకు నీ వహంకృతి
వ్యాహృతు లాడవచ్చు నిట నాసురు లుండిరి లేళ్ళు రావు నీ
వా హరిణాళి కంతకు భయం బని చెప్పము నీవటన్న నీ
సాహసమున్ మరుత్తతి ప్రశంస పొనర్చెడు నంచు నాడుమీ. 185

ఉ. నీవును జెప్పవచ్చుఁ జుమి నేలకొమారిత దెచ్చినా నటం
చా విలయాకృతిన్ రఘుకులాధివు మోసము చేసినా నటం
చావల రామచంద్రుఁ డసహుర్ధుండటుంచును నీకు వే నిటం
గైవసమైతి నంచు నిటఁ గాదనువా రెవరమ్మ ఘాసమా. 186

వ. అనినంత రావణుండు రక్షశ్శృంగారంబు చెంగలింప మొగమ్ముంగైవారంబుగా
వికృతహాసం బంగీకరించి ధరిత్రిపాదఘట్టనంబుగా నిట్లనియె. 187

గీ. నేను తృణమ నైన నీవు సీతాకోకచిలుక వౌదు నెగురు మలకహరిత!
యేటవాలుగాఁగ నెగురవే మద్భుజా వంజరంబునందు వంజరశుకి! 188

వ. అని విజృంభించుచున్న మైథిలి బిట్టులికి విస్తారితనేత్రయై నివ్వెరవోయి ప్రాణంబు
కడబట్టునట్టులున్న నతని వెనుకను బార్శ్వములన్న యతని భార్యలు కన్గిలిపి
భయములేదని యోదార్పంగా నామె నేద దేఱి యిట్లనియె. 189

ఉ. రక్కసి! మీఁది మీఁదికిని లంకము కాకుము బూదిపోవుగా
నెక్కడి కట్లు వచ్చెదవు నేనెవరన్ రఘురాజకోడలన్
చిక్కమొగంబుతోడఁ గనిపించిన నైవను దిక్కులేని యీ
ట్లొక్క పతివ్రతామహిమ యున్నది శాపసమర్థ మిచ్చటన్. 190

ఉ. ఆ రఘురామచంద్రుఁ డిటనై చనుదెంచు విదీర్ణ కార్ముక
క్రూర శిలీముఖంబులను గుండెయ వ్రచ్చును నిన్ను రక్త ధా
రారమణీయమై చను ధరారమ సంజలవన్నెగాఁగ నే
నోరిమి తాల్చెదన్ రఘుకులోద్భహకీర్తివతాక యానగా. 191

వ. అనిన దశాస్యుండు వెనుకకుఁ దగ్గి వంటిదిగువు దీపింపఁగా వెకిలిగా వెక్కిరింత నవ్వులను నవ్వుచు. 192

క. నినుఁ జంపియుండు నీవఱకును గొంతకుఁ గాకయున్న గొంతకునేమై
నను లొంగివత్తు వేమోయని యూరకయుంటిఁ గాని యవరతమ మతీ. 193

మ. పవితీక్ష్ణాభ్రు! మఱల్లనీదుమగఁడే బైరాగి, బైరాగి దా
నవు నీవంతకు మించి నీ మనసులోనం గోర్కిపుట్టించు దా
నవు నన్నుం గయికోక తప్పదునుమీ నాకంఱెఁ దానంజసా
పవిఘాతంబుల నోర్వఁగల్గ నతఁడెవ్వాఁడే! కడారేక్షణా! 194

ఉ. ఈ బిగు వెన్నినాళ్ళు వహియింతువో చూతును నీకుఁ దప్పదే
నా బసలోన నెజ్జపయినన్ మృదుమన్మథవోలోరువున్
లేబరువున్ వహించెదవు లేమరొ! తియ్యని నీటివాఁగుగా
లేఁబరువంబు పాగర ధుళీ పరిపాకము నేసికోకువే. 195

వ. అనెడు నతని పరిహాసవైధుర్యంబునకు ధైర్యంబుసెదరి జానకీదేవి శ్రీరామచంద్రదర్శన నిరాశాజనిత వైక్లబ్యంబుగాంచి యిట్లనియె

క. అయ్యా! నే నొపయికిని దొయ్యలిఁ గామగద నీకుఁ దోయజహితుఁడౌ
నయ్యతని వంగసంబునఁ దొయ్యలి ననోల నీవు దుయ్యంబట్టన్. 197

క. ఆ యవధిభూతమైనది చేయంగనువచ్చు నేను సిద్ధము ఖడ్గం
బో యున్నది నీ చేతను నా యీ మెడ సాచెదను తృణాయిత ఫణితిన్. 198

ఉ. వ్రూని ఘటింప నెంచెదవుపో! యెది చేయ నసంభవం బగున్
దానిని, జంద్రచంద్రికలు తా మొకదానిని వీడి యొక్కఁ డెం
దైనను గల్గువే త్రిజగదద్భుతదివ్యవరాక్రమాబ్ధి వీ
వైనను జేయఁగల్గుదువె! యాగతి నేనును రామచంద్రుండున్. 199

గీ. తాను రాముండు పాలంబు నేను లతను తాను రాముండు వీణియ నేను తీఁగ
తానువతివార్షుకాభ్రంబు నేనుమెఱవు తానువతి సూర్యదేవుండు నేనువెలుఁగు.

క. అతఁడు కులాలుఁడు మెత్తని క్షితిమృత్తును నే నతండు చివురాకు నమీ
హిత నైగనిగ్యమును నే నతండు దైవంబు భక్తురాలను నేనున్. 201

చ. పతియు జలంబు నేనును బ్రవాహము, రాఘవుఁ డాకసంబు నే
నతమృదుగీతి, సింధ్రుండగునాయన నేను హవిస్సు, వేదసం
తతియతఁడే స్వరంబు, వసుధావతి తా రసమూర్తి స్థాయి నే
నతనికి నాకు నైన యవినాస్థితి దుస్థితి పొందదెప్పఁడున్. 202

వ.అంత రావణుఁడు దిగ్భిత్తికలుఁడివడ మూల స్తంభమ్ములూలంగా నాకాశ
సౌధం బద్రువ వికటాట్టహాసంబు చేసిన నయ్యశోకవనంబు వదినోళ్ళతో నఱుచు
శోకవనంబయినఁ గలకలారావంబులుసేయు షక్షికులంబు దిగ్భ్రాంతమై మూకం
బుకాంగా సమాధిగతుండయిన యాంజనేయుండు చెదరిన మనఃప్రవృత్తికలవాఁడె
వరాక్రమాభిముఖమైనబుద్ధితో మహాశనిపాతంబువోలె వానిశిరంబుపై లంఘింపనెం
చుచుండఁ దద్దేశ కాలాణు నిర్భరమూర్తియై శచీపురందరబుషి యమ్మహాదేవ
తేజఃపుంజంబు నిట్లని స్తుతియించె. 203

ఉ.మంగళరూప! యయ్య! హరిమర్కట మర్కట! వంచవక్త్ర! ఖ
ట్వాంగమహోసిఖేట కుధరామృతకుంభ సృణిప్రదీపితో
త్తుంగ కరాంబుజాత! నవతోదయమూర్తి! త్రివంచనేత్ర! స
ర్వాంగద కంఠహార యమరావలిమర్దనబాహు! మారుతీ 204

శా.ప్రాసంగ్యోత్త ఖకుద్భుజావనత! సర్వజ్ఞా! నమీచీన బా
హోసంపాదిత రామకార్య! దితిసూహో! నిత్యతృప్తా! స్వతం
త్రా! సింహాసన! క్రోడవక్త్ర! తురగాస్యా! అగ్నిగర్భా! మహా
త్మా! సర్వగ్రహ భీనివారణ సముద్రాంభో మహోపత్తరీ! 205

వ.అంత స్వస్వరూపసంధానంబుఁగాంచిన హనుమ తాను రామ కార్యవ్యగ్రుండై
రావణుం డేమి చేయునని ప్రతీక్షించుచుండ నయ్యసుర జానకీదేవికి ముందు
నిలిచి నేనా చంద్రునిఁబొడిచేసెదను, సాలంబు నఱకెదను, మేఘంబు చెల్లా
చెదరు చేసెదను, జలం బింకించి యాకసంబు సంకోచవుత్తును, ఇదివరకే
యింద్రుని గడ్డికఱపించితిని, ఆ దైవంబ నేను, ఆ వేద సంతతి నేను, ఆ
రసంబు నేను.

చ.ఇరువది బాహులన్ దిశల నెల్ల గ్రహించి మహోయసోగ్ర వం
జరమున నిన్నుఁ బట్టెదనె చాన వృథా పరిజల్పితార్థ ని
ర్భరకవితా ప్రకల్పన భరంబుగ మ్రోసెదు లోకమందుఁ గొం
దఱు తృణమున్ గ్రహించి మమతాకృతి భూమిధరీకరింతురే.

ఉ. ఆదటఁ జూడు మోసి యతివా! తన చెప్పినయట్టి పాల భూ
జాదికమైన యాతఁడు వనాంతరసీమల వ్యాళ్రు సర్వ సిం

పోదులచేత సీవఱకె ప్రాణచయంబును బాసియుండు వ
ల్లూదికమైన నీవు సహో! కనిపించెదు కంటిముందరన్. 208

క.రాముఁడు దేవుఁడు దైవము నీ మాటల కేమిగాని యింతీ! తనువు
ద్దాము నవ కామవైభవ ధామ మ్మిది పాడుసేయందలవకువె వృథా. 209

సీ.అంత గ్రామ్యోక్తుల నాగుబ్బికొనెడు నక్తంచరాధము నసహ్యించుకొనుచు
వరమనాగరకతాభరణాయమాన చిత్తాంభోజవీథీ విహార సాధు
వవసీ తనూజ నేత్రాంచలావిర్భూత సంధ్యారుణిమ హయాస్కందనములఁ
జలద ధరాధర స్పందన పిశున కంఠబిలోత్తరాద్గద్య నిబిడవదన
గీ. యిట్టులనె నోయి నీనోట నిట్ట వొడుచు నీ మనోధాశధశ్యము నీదు నాత్మ
లోని సుకుమారభావంబు లోకములను గెలిచిన భవత్ప్రతాపాగ్ని కీలికలును.

చ.సరస రసాలసాలక కిసాలకనాలక సౌకుమార్య భా
సురమతి రామచంద్రునకు నూడువహించెదు నీకుఁదోడు నీ
దురితపునోట నెప్పగిదిఁదోయజసంభవు కోటలోపలం
దిరిగెదవో వచోవిభవ దేవత తీసిన కాలిగోరునా. 211

చ. వరమ హితంబు నక్కఱకు వచ్చును సంస్కృతిరూపమై వరం
వరయగు జన్మలం దెపుడొ మంచిదినంబులు వచ్చినవ్వ డా
వరముఁడు రాఘవుండు పరిపంథిదవానలమూర్తి కాల ది
గ్ధరల నతిక్రమించి చనుఁ దత్పటువిక్రమ ధీప్రభావముల్. 212

చ. అమృతరస స్వరూపులు మహర్షులు వల్కినవల్కలం బరా
క్రమనిధి సంహరించి రఘురాముఁడు రాక్షసజాతివారి ను
త్తమగతికేగుడం చనిన తత్ప్రభు శాసనవక్కియందు నా
కమరగ నర్హమైనయది యాతఁడు నువ్వె పరాత్పరుం డిలన్. 213

ఉ. ప్రేష్యుఁడువోలె నీవు రఘువీరుని సన్నిధి కేగి జానకీ
శిష్యుఁడ నంచుఁ జెప్పి యిదె సీత ధరాసుత లోకమాత నీ
శిష్యుఁడ నంచుఁ బాద సరసీరుహ యుగ్మమునందు వ్రాలుమీ
ప్రేష్యుఁడుగా గ్రహించు రఘువీరుఁడు సద్గతి నీకుఁ గల్గెడున్. 214

చ. తగ నొక పూరుషుండునుబ్రతావముపేర్మిని బాంచభౌతికం
బగు తను వున్ననాళ్ళు ప్రతిభామతి నెంతయు నూర్ధ్వలోకముల్
తెగ నడఁచున్ మతెవ్వఁడొ మృతింగని జీవుఁడుమాత్రమొచునుం
దెగ నడవంగఁబడ్డ జగతిం గుగతిం గను యాతనాతతిన్. 215

చ. మఱి గడునందనానఁ బదిమస్తకముల్ వెనుకత్తివాదరం
దరిగి యుమాసతీపతిపదంబుల నుంచితి భక్తిచేత నీ

శరములు మొల్చె నేటికిని శ్రీరఘురాముఁడు మొల్వకుండఁగా
దరుగును నీ శిరంబులను దద్గతతావక పైరభావనన్. 216

గీ. వరునిభార్యను దల్లిని పావబుద్ధి కలిమి నాయందు నది మంటికంటె మన్ను
మిగిలినవి రెండు షక్షముల్ మేల్మిషక్ష మీ ననుంగొనిపోయి నీ విచ్చి వేయు.

చ. ఇదివఱ కెన్నిసార్లు వచియించితి రామశరాళి లక్షణం
బది కయికోవునీ కొక రహస్యము చెప్పెద నాలకింపుమీ
నదయత రామచంద్రుఁడొకసాయక మంపఁడు నిమ్ముఁ జంపగా
నదయత నేమిచేయ నకటా! నిను నెంచెనొ తోప దింతయున్.

ఉ. నీ యఘ మెంతపండినదొ నీ పానరించినయట్టిపాప మెం
తో యినవంశవార్ధిశశి యొక్కని ని న్వధియింపఁ బంపఁ డో
హో యొకబాణ మన్న నొకఁ డూర్జితుఁడావతి యేమియెంచెనో
నీ యఖిలాన్వయంబునను నిప్పలు పోసెడునట్లు తోఁచెడిన్. 219

ఆ. ఈ రహస్య మింతయేఁ జెప్పివేసితి దాచకుండ నాది తప్పలేదు
సీత యొక్కసారి చెప్పలేదంచును జీవకోటి నన్ముఁ జెప్పకుండ. 220

వ. అనిన రావణుండు రక్షస్సహాజరక్తాక్షంబులు ఘూర్ణిల్ల వికారాట్టహాసంబు చేసి నీ మగఁడంతగొప్పవాఁడేమి? ఇంద్రునికంటె నధికుండు, బ్రహ్మనువుట్టించి నవాఁడు, శివునిందలఁదన్నినవాఁడు,వానిని జేతిలోని కీలుబొమ్మగా నాడించు నీ వంతకంటె గొప్పదానవు...అడవిలో నెవఁడైనఁ దనభార్య నెత్తికొనిపోఁగా నీమ గండుకాక మఱెవ్వండును గొంతసే వేడ్చి యూరకుండును, వీఁడు మాత్రము నిన్ను వెదకికొంచు వచ్చును, నీవు వాని నంతవలలో వేసికొంటివి... అని రావణుండు సాక్షేపముగ మరల నిట్లనియెను— నేను నిన్నాశ్రయించితినిగదా! నీవు వానిని నామీఁదికిరాకుండఁ జేసెట్టుము.

గీ. నన్ను వరియింపవే యోసి యన్నమిన్న! వాఁడు నామీఁద కప్పఁడు రాఁడుకాదె!
నన్ను వరియింపకుంటె నీవు నన్నుమిన్న నాపయికి వచ్చియాతఁడు నన్ను జంపు.

ఉ. నీవతనిన్ గుఱించి మఱి నేలయు నింగియుఁ బట్టఁడంచు వా
పోవఁగ నేల భీతి నిమఁ బొమ్మని చెప్పవె యోసి వానిని
ర్జీవుని జేసితిన్ నిను హరించి వరించి నినుం బొనర్చితిం
జూవె యపూరుషున్ బరవశున్ గుణశూన్యుని నంబుజాననా! 223

వ. వాఁడు బ్రదికియే లేఁడు. ఉన్నచో వాఁడొక యంబ్రహ్మ. వాఁడేమి చేయఁగలడో చూతమని పండ్లు పటపటఁ గొరికి ముందు నిన్ను నాశనము చేసెదను జూడు మని యేకాక్షియు నేకకర్ణయుఁ గర్ణప్రావరణయు గోకర్ణయు హస్తికర్ణయు లంబ కర్ణయు నకర్ణికయు హస్తిపాదియు నశ్వపాదియు గోపాదియుఁ బాదచూళికయుఁ బృథుపాదియు నపాదికయు నతిమాత్రశిరోగ్రీవయు నతిమాత్రకుచోదరియు నతి మాత్రాన్యనేత్రయు దీర్ఘజిహ్వాయు నజిహ్వాకయు ననాసికయు సింహముఖియు

గోముఖియు మాకరీముఖియునైన ఘోరదర్శనలను రక్షఃస్త్రీలను గాంచి. 224

క. ఇంక దీని బ్రదుకు రెన్నెల లొకదారికి వచ్చెనేని యొప్పగ వచ్చున్
మొకరి యయి రాద యేనిన్ గ్రకచంబుల గోపి ఖండఖండమ్ములుగా. 225

వ. మిరియపుంబొడ్డిలవంగములు, దాల్చినిచెక్క, కఱివేపాకు, చల్లమిరియాలు, జాపత్రి జాజికాయపొడి, యుప్పకారములు నూఱే దీని మాంసము వేయించి యాము క్కలమీఁద జల్లినా కారగింపు సేయుండవి. 226

క. ప్రళయాగ్నివోలె మండెడు నలఘుని రావణునిఁ జూచి యవనీసుత యు
జ్జ్వలవహ్ని పజ్జనున్న కదళీతరువునాఁ బ్రకంపితత్వము పొందెన్. 227

క. మదవతి యోర్తుక మదన హ్రదగండావర్త సువదనాంచల హేలా
పదనాంచిత యా రావణుఁ గదిసి చిదిసి మధురహేల గలగల లాడన్. 228

గీ. దాని ముద్దుపేరు ధాన్యమాలిని పతికేలు కేలంగొని యుయేల లూపి
చీరకొంగు గాలి నారంబెట్టినయట్లు గూడ లొలయఁ జిన్ని యోడవోలె. 229

గీ. "ఆమెతో నేల మానవురాలితోడ, నామె నీ కోర్కి బరువున కాగలేదు
చచ్చిపోయిన నైననుజావవచ్చు నిద్దిచాలక యా పాప మేల మనకు." 230

క. అనినంత గువ్వకోలుగ వనితలు నవ్వుచును హాస్యభావము దీపిం
చినయట్లు దైత్యపతి చుట్టును జేరి కికాకికలఁ గడున్ గేరడమై. 231

చ. కమకని చేరి జందెముల కాళ్లిడి పంకములోన బండి లా
గినగతి వార లందఱును గేకలు బొబ్బలు గాఁగ రావణుం
డును దన బాహాలిర్వదియుమన్ మఱి యిర్వదిమంది మూపులం
దున నిడి యేగెనా నడక నూతనమాంద్యము వడ్డికీయగా. 232

వ. అంత నాదినుండియు నిరంతస్రవద్బాష్పధారా సంతతి యయ్యుఁ గంపమాన దేహ యయ్యు నుపవాసకృశీభూతశరీర యష్టియయ్యు ననవరత త్రాస విహ్వా లనేత్ర యయ్యు జానకియందెదో యవ్రధృష్యత్వరేఖ తోఁచి యామెను లఘు వుగాఁ జూచుటకుఁ గొంకుచుండిన రాక్షసీగణం బీప్రొద్దున నామెరావణునితో మాటలాడిన తరువాత నామెయన్న భయమై రాజాజ్ఞ చేయవలయుంగావున ధైర్యంబు నిలువఁద్రొక్కికొని యందొకర్తుక యట్లనియె. 233

క. ఏమే! నీ మగఁడే నీ వా మాదిరి పాపసించునంతటి మగఁడా!
స్వామి దశకంధరునితో నీమాటాడినవిధంబు నీకే తగునా! 234

ఉ. తోయజనూతియున్ బ్రభువు తోడను గౌరవ మిచ్చివల్కు నం
టాయనతోడ పిగ్గయిన నక్కట! యుండవలెన్ నిజంబు దై
తేయ కులంబు మేమును బతింగని భీతి త్రవన్ వహింతుమే
యాయన వేఁడు నీ వెవతె వా వచియించుట యేమి ఱాగవై. 235

క. ఆయన మంచితనానకు నీ యాడినమాటలకును నిల్పున నిమ్నుం
గోయుని యార్చుచుఁ జీల్చని దేయగు సాక్ష్యంబు వాని వెగచితి నుడులన్.

సీ. స్త్రీ యన్న తరువాత పిగ్గుండవలె నరే మా కున్నదిగదమ్మ మంజువాణి!
రక్కసిమగువల కక్కటా! యెదిరించి మాటాడ మెప్పుడు మగలతోడ
హార్దు వద్దును లేద యను నీకు నింతకుఁ దరుణిరో ని న్నన్న తప్పులేదు
కోసుకుతిననైన కూరను గామించు నంతటి మా స్వామి ననునువలెను
ఆ. సర్వలోక జేత స్వామి నీకింతగా బనికిరాకపోయె ననినమాట
యతనివంశ మేమి యతనిశౌర్యం బేమి యతనిమంచి యేమి యధమురాల.237

వ. అన్నంతఁ దక్కినయందఱకు ధైర్యంబుకలిగి యేకజటయన్న రక్కసి యిట్లనియె. అబ్బో! ఈమెకు మనస్వామియెక్కడ వనికి వచ్చునే. ఈమె యిచటం బనికిరానిగడ్డికఱచుచున్న జగన్మిథ్యావాది కూఁతురు! ఓసి! జానకీ! ప్రజాపతులారుగురే. అందులో నాల్గవవాఁడు మానసబ్రహ్మ. ఆయనకుమారుఁడు పులస్త్యుఁడు. ఆ పులస్త్యబ్రహ్మ కుమారుఁడు విశ్రవసుఁడు. మా ప్రభువాయన కుమారుఁడు. బ్రహ్మకడనుండి నాల్గవ తరమువాఁడు. 238

క. ఆయన నీ కను దూరుఁడు మీ యాయన యొకబికారి మెలతా! చిత్రం
బీ యధమసృష్టి గుణమున్ దోయిలికొన లేద యాత్మతోఁ జిత్తముతో. 239

గీ. నేనుకొంచెము చదువుకొన్నానులెమ్ము సత్త్వగుణమునఁ గొంతరాజసము కలిసి
క్షత్రియులుకల్గినా రచ్చసత్త్వగుణము బ్రాహ్మ్య మది యేలనచ్చనే పడంతి నీకు.

గీ. చెలువ! మీ కుగ్గుతోడఁ బోసినదినువ్వె రాజసము తలతిక్క మీ ప్రకృతి, రాజ
సమ్ము మాలోన నుండిన జలజసూతి సలిపినది మాకు నది సహజమ్ము కాదు.

గీ. కమకఁ జెప్పెద నిప్పడైనను మనస్సు రేక మరలించుకొనుము వరింపు మతని
లేము! పోయెడు మర్యాద లేదు నీకు నరుగుదెంచెడు లక్ష్మమర్యాద కలదు.242

వ. అంత మార్జార సదృశేక్షణయైన హరిజటయన్న రాక్షసియిట్లనియె. మాకు మర్యాదయెందులకే, మాకుఁ బట్టుదలకావలయును. దానికే బాతివ్రత్యమని పేరు పెట్టితిమి. మే మాపాతివ్రత్య మహిమచేత రావణుని శపింతుమే! ఎట్టి రావణుని శపింతుము. 243

గీ. ఎట్టి రావణు శపియింతు మెఱుఁగఁగలవె అట్టి రావణబ్రహ్మను నెట్టివాఁడు
గట్టిగా లోకములు మూటగట్టినాఁడొ నెట్టనన్ సర్వతవములు నెట్టినాఁడొ.

గీ. బోఁటి యిది వట్టినట్టి కుందేటికాళ్లు మూఁడె మరల లెక్కనుబెట్టుము వదిపార్లు
లెక్కయిడు మంతెకాదటే లేమ! నీకుఁదెలిసినంత మాకాలెక్క తెలియదామె.

ఉ. ఆ దనుజేశ్వరుండు తనయందునఁ బ్రేమ గలాఁడు దానిచే
నేదయినన్ వచించు నిది యెవ్వటి కేనియుఁ బ్రేమపుట్టునే

మో దయనీయురా లనుచు నూరక యుండును స్వామి యద్ది చం
ద్రోదయమయ్యె నీయమకు నోటికివచ్చినయట్లు వల్కఁగా. 246

వ. అంత వికటయన్న దీర్ఘ జిహ్వాక కఠోరనేత్ర శూలముచేతఁగైకొని తాండవించి యిట్లనియె. 247

క. పది నెలలు రాని యీ మగఁ డిదిగో రెన్నెలలలోన నేతెంచును దా
నదె యోడమీఁద వచ్చెడుఁ గదలెడు తెరచాప మీకుఁ గన్పడలేదా! 248

వ. అని తన నాలుక చూపించఁగా నందఱును బకాలున నవ్వి యందులో నొక్క ర్తుక యోసీ! యబద్ధము లాడెద వెందులకే! యముని వదనము నావయై నీ నాలుక తెరచాప యెట్లగును? నిర్దయుఁడైన స్వామివలన నీకా యదృష్టము వట్టలేదనినఁ బ్రఘసయన్న రక్కసి. 259

చ. బ్రతికినయవ్వ స్వామికివి భామినివై సుఖపెట్టినట్లులే
దతివ గతించినప్పటికి నక్కట! యెండిన నీదుమాంసమున్
గతికిన మఁమ్ముబెట్టిన సుఖంబును లేదిది యేమిజన్మమే
బ్రతికితి విన్నినాళ్ళు సుఖపడ్డది నీవును లేదు దుర్మతీ. 250

సీ. శివమహోకార్ముకచ్ఛేత్త యెవ్వాఁడని కన్నతండ్రికిని దుఃఖంబు తొలుత
శివమహోకార్ముకచ్ఛేత్త వీఁ డంచు భార్గవరామునకును దుఃఖంబువైని
తగ మహోటవిఁ జంకతాళివి మఱితాళి కట్టినవాని దుఃఖంబు మఱియు
నీవన్నఁ దల మున్కలౌ వలవైన రాక్షసరాజునకు దుఃఖంబు వెచ్చు
గీ. ఇంక మామూట చెప్పగానేల రేవు వరుగుతినిపించెదవు మమ్ము వరమ దుఃఖ
మయ విచిత్రలోకేశ్వరీ! మాయవై సుఖంబు చూపించెదవును దుఃఖంబు నెఱపి

చ. ఎవతెవొగాని మా జనని! యిచ్చటికిం జనుదెంచినావు ల
క్ష్మివి జగదంబ వీ వెచటఁ జేరిన నచ్చట దిబ్బవేసి పో
దువు నినఁ గోరు నెవ్వఁడు విధూతమనస్కుఁడు వాని కక్కటా!
యవరమతీ! నిజంబుగను బ్రాణముమీఁదికిఁదెచ్చి పెట్టెదే. 252

గీ. ఓసిసీతా! పయోజాస్య! యుత్పలాక్షి! సింహమధ్యా! కణిశజంఘ! స్త్రీమయప్ర
చండ కాలకూటాకృతీ! స్వామి కొక నిమేషసుఖమైనఁ జేయవే దోషరాశి.

వ. అంత దుర్ముఖి యన్నరక్కసి చింతనిప్పులవంటి కన్నులును గ్రక్కచంబులవంటి కోఱలును మొండి చేతులవంటి చేతులును గర్దభముఖోదర భల్లూకమువోని రోమరాశి కలది చేతిలోని ఖడ్గమును ద్రిప్పుచు. 254

చ. మఱియును పిగ్గులేక బతిమాలిన యట్టుల దీనిఁ బల్కఁజొ
త్తురు దొరశౌర్యమున్ మఱియుధూర్వహభావము దివ్యతేజమున్

బురువగు దీనికిన్ దెలియఁబోవవుఁ దర్కము లేలదీనితో
నఱకెద దీనిఁ బైనసురనాథుఁడు చంపిన నన్నుఁ జంపెడున్. 255

క. ఆ యెఱఁడో వచ్చునలే యీ యధమాధముఁడు నిటకు నరుదేరక ము
న్నే యీ తులువను జంపెద నా యధమాధముఁడు నేడ్చు చరిగెడుగాకన్.

క. తనమేలు తా నెఱుంగఁడు దనుజేశ్వరుఁ డుండరాదు తరుణి యిది నిజం
బునకు మనలంకలోపలఁ దనకు మనకు దీనియేడ్పు తగిలియతీఱున్. 257

శా. నీ చావున్ మఱినీవుచావు మనుచు న్నిక్కంబుగా వార్ధి వెన్
వీఁపీ సంతతి కావలన్ విసరి వే వేయన్ వలెన్ వేసినన్
సైఁచన్‌రా దిది చంపినన్ మఱియు వే చంపన్‌వలెన్ జూచుచుం
జీచీ! యేడుపుగొట్టుదానిని గృహచ్ఛిద్రంబు నిందుంచుటా. 258

వ. అని కత్తియెత్తి వరవళ్ళ త్రొక్కుచు జానకిని ఖండింపబోవు చున్నట్టు నటిం
చుచున్న యామెను దక్కిన రక్షఃస్త్రీలు బలవంత ముగ నావఁగా నామె
సీతను బ్రిందఁగబోవుచున్నట్లు చూచుచు రొప్పుచు నెట్టకేల కాగఁగా వారా
మెను శాంతింపఁజేసి యామెను వదలి జానకితో నిట్లనిరి. 259

ఆ. అంతకోపమామె కరుదెంచె ననుటలోఁ దప్పలేదు కాదె తరుణి చూడు
చెలువ! నీకు మేము చిలుకకుఁ జెప్పిన యట్లు చెప్ప వినుట యనుచు లేదు.

ఉ. తానొక నోమువట్టి యరుదారఁగ నీవును గాని చచ్చి స్వ
ర్గానకుఁ బోవ నెంచెదవుకాదటవే యెలనాఁగ! రావణున్
మానిని! పొందె దేనియును మానవజాతివిధానఁ గాదు స్వ
ర్గానకుఁబోవవచ్చుఁగదె కాయము కాయముగాఁగ నుండఁగాన్.

వ. అనిన జానకీదేవి యిట్లనియె. 262

శా. నన్నున్ మీరిపుడైన రెన్నెలలకైనం జంపినం జంపుఁడీ
నన్నున్ గోయుఁడు ఖడ్గజాలములఁ దిన్నం దిందు నే భీతిచే
మన్నన్ మిమ్మును జూచి కాదు రఘువంశస్వామి కీ యార్తి యా
సన్నంబైనది నాకతాన హృదయాబ్జంబందు శోషిల్లెదన్. 263

సీ. తన శీతకిరణంబులను దిక్కులందుఁ బంపింపఁగాలేని జాబిల్లి వోలెఁ
దన పయోధారల ధాత్రీమహాదేవిఁ దనియింపలేని యబ్దంబువోలె
తన యాన సౌందర్యమున సరోమధురిమ యవఘళింపని రాజహంసలోలె
నా స్వామి స్రుక్కుచున్నాఁడు కాననములఁ గాననంబుల చిట్టుగాఁ దిరుగుచు
ఆ. అతని వదలలేక యరుగుదెంచితి నేను వనములందు నన్ను వదలలేక
యతఁడు తెచ్చె వనములందున నన్నును నివుడు వనములంద యిద్దఱమును.

ఎ. అని నిట్టూర్చిన జానకీదేవిం గాంచి యసురస్త్రీ లీమె యెన్నటికివి రావణుం
బొంద దని మరల నిశ్చయించుకొనిరి. అంత జానకి మరల నిట్లనియె. 265

సీ. నేను నువర్చల నానతవైరి రాముండు మార్తాండదేవుండు తాను
నేను మహాభాగనైన శచీదేవి నతఁడు తురాసాహ్వ డమరరాజు
నే నరుంధతి ధరాజాని వశిష్ఠుండు నే నాయనయు రోహిణీ శశులము
వతి తాను గుంభసంభవుఁడు లోపాముద్ర మహిళాజగచ్చిరోమణిని నేను
గీ. అతఁడుచ్యవనుండును సుకన్యనగుదునేను దేహ దేహాంతరంబులఁదిరుగుచుందు
మంతరిక్ష మహాజ్యోతి రాకృతులుగ నవనిభాగ మహాజ్యోతి రాకృతులుగ. 269

క. మీ రల్పజీవు లిదియుం గారణముగ మీకుఁ దెలియఁగా జెప్పెద నూ
క్ష్మారంభమైన విషయము నేరిచికొను శ్రద్ధ యున్న నేర్చుకొనుండీ. 270

వ. నేను తొల్లి సావిత్రినై యమునకు ధర్మసూక్ష్మం బుపదేశించితిని. శ్రీమతినై కపిలునకు నాతత్త్వంబు కరతలామలకంబు గావించితిని. దమయంతినై శివభక్తి ఫలంబు నలున కొనగూర్చితిని నేనివుడు సీతనై యనుస్యూతముగా వచ్చు పాతివ్రత్యంబునకుఁ బరమ ప్రమాణంబు కల్పించుచుంటి ననిన నసురాంగన లామె యున్మత్తురా లనుకొని. 271

ఉ. ఓ దయనీయురాల! మఱి యొక్కటి చెప్పఁట విస్మరించి తో
హో! దయమాలి మాదెస మహోజ్జ్వల దానవరాజ్యరాజ్ఞి మం
డోదరి వీవు రావణుండునుం బతి నీకును బ్రేమరాజ్య చం
ద్రోదయముం బొనర్చుటకు నుర్విని నీ వుదయించితే. సఖీ. 272

వ. అనిన సీత సంస్కృతహీనలకు మహార్థం బుపదేశించుటలోని యౌదికత్వంబు స్మరించి యల్పమత ప్రాచుర్యంబునకు సృష్టి యాభిముఖ్యంబుఁ భావించుచుఁ గన్నీరు కార్చుచు శింశుపా వృక్షంబుబోదచేరి యం దానుకొని నిలుచుండ రక్క సివనిత లామె చుట్టుచేరి యిట్లనిరి. 270

సీ. నీవు మండోదరీదేవిని జూడలేదామె నీయంతటి యందకత్తె
మృగరాజమధ్యంబు నగరాజవక్షంబు ఖగరాజనానంబు కలదియామె
యీయెల్లయసుర రాజ్యేంది రావతికిని నింపుఘటించు వట్టంపురాణి
నెలంత! నీవును యామినీ రాజ రాజమా నానానాంచల మందహాసచంద్రి
గీ. కాభిరామవు మిముఁచూచి యబ్జభవుండు దానవేంద్రునికోసముగాని సృష్టి
చేసియుండఁగఁబోలు రాజీవనేత్ర యామెసైతము నీ నిల్చినట్లె నిలుచు. 271

ఉ. నీకు హితంబు చెప్పెదనె నీరజనేత్ర! యభుక్తినిద్రలన్
స్వీకృతిచేసి నీ విటు కృశించిన నీ మగఁ డేగుదెంచి నీ
యాకృతి కేవగించుకొని యక్కట నిన్ దృజియింపవచ్చు భో
గాకృతివౌచునుండు మపుడందము మాయ రతండు మెచ్చెడున్.

చ. పురుషుఁడు భోగి స్త్రీవిమలభోగధరిత్రి ధరిత్రి వానినీ
ర్కురిసినైనమన్ నరసికూలము తూముననుండి వచ్చు నీ

ర్పించినన్నైనం బచ్చవడుం బృథ్వియు నెండలు కాసినంతం బం
క రహితయౌ ధరిత్రియును గాంతయు నొక్కటియే లతాతనూ!

ఉ. ఏ రమణీయశీలునకు నీవు వ్రతంబును బూనినావొ యో
సీ! రుచిరాంగి నీ వొకట సేగినిబొందిన నేదియేని బం
గారముఁ దెచ్చికట్టుకొనుగాని భవద్వ్రత మూనుటుండదే
యా రమణీయశీలునకు నైన మృషావ్రతమేల నీకిటన్. 274

చ. వనితరో! నీవచూడు మగవాఁడు యధేచ్ఛముగాఁగ నుండ వ
చ్చును మడికట్టుకోవలయు నుందరులంద ఱిదేమి న్యాయమే
వనితలు ధాత్రియందు నినువంటి మృషావ్రత లిట్లు సాగని
చ్చిన నిది సాగుచున్నయది స్త్రీలయి స్త్రీలకు నెగ్గు సేయుచున్.

చ. వదినెల లుంటి విచ్చటను భామిని యింకను గొన్నినాళ్ళు లుం
డెద వికకేగుదెంచెడిని నీ వతి యంచనుకొంద మిందు నీ
పదమలవృత్తమీ యెవరు సాక్ష్యము చెప్పెద రక్క! నే వచిం
చెద వ్రతపాలనం బిదియుఁ జేసియుంజేయక యొక్కఁడేసుమీ.

వ. అనినం బాతివ్రత్యభావ వరమేశ్వరి యిట్లనియె. 277

శా. ఆ మండోదరి నేను గాదుగదవే యస్మత్పదారాధన
ప్రేమోద్దీపిత లెందతో కలరు దేవీలోకమం దంగనల్
దా మండోదరి వారిలో నొకతె మత్పాదాబ్జ సంసేవన
వ్యామిశ్రంబగు సుంత దోసమున నిశ్లేషుల్చెనే దానవీ. 278

ఉ. చిక్కిన నావయిన్ గరుణ చెందఁడు నావతియంచుఁ జెప్పె దీ
వక్కట! నీవు వింటివఁట యత్రిమహాముని భార్య యామె నా
కొక్కవరం బొసంగినది యుజ్జ్వలమోహనరూపమొప్ప నిం
పెక్కఁగ గంటియందుఁ గనిపింతును నేరమురూర్తి కెప్పుడున్.

ఉ. తక్కినమాట లన్నియును ధర్మపథంబులు సూక్ష్మసూక్ష్మముల్
జిక్కని రక్తమున్ గుణముచెందుట భిన్నగుణాశ్రయన్నవా
సృక్కులు వైదికంబయిన చిత్తములేమియు నందుచే ధరన్
నెక్కొను విప్లవంబులును నిర్భరశాంతియు లేకపోవుటన్. 280

వ. తాత్పర్య యాధార్ద్యంబు లెఱుంగలేక తన్నేదో యన్నారనుకొని యొక రక్కసి
గేడెది యుష్టనిన గారికి నెగిరిపోవునది యూర్ధ్వదంష్ట్రనారలుసాగునది నాసికాధ
శ్మశ్రువు వ్యర్థాసిపత్రికా పరాక్రమురాలు తృతీయావ్రకృతి తన వికారాకారముచేత
వినోద హేతువై యంతఃపురమునందుఁ జనవుగలది కోపించి యిట్లనియె.

ఆ మండోదరి సర్వదైత్యకులరాజ్యశ్రీఢ సామ్రాజ్ఞి నీ
వే మన్నావు మఱొక్కఁ డారి యనుమీ యీ ఖడ్గతీవ్రాగ్ర ధా

రా మాంజిష్ఠముగాగ నీదు రసనన్ ప్రయ్యంగఁ జేతున్ మఱో
నే ముల్లోకముదాల్చు బాహుబలసాహిత్యంబు దీపించెదన్. 282

వ. అనినఁ దక్కిన రాక్షసాంగనలు నవ్వు లదిమికొని యందొకర్తుక యూతృతీయా ప్రకృతిని దూరముగాఁగొనిపోయి పదినెలలు నిద్రాహారములు లేని యామె మసి వాడదు. ఆమె యొడలిలో నెంత బలమున్నదో మనకుఁ దెలియదు. ఒకవేళ నామె నీ చేతిలోని కత్తిలాగికొని చంపినచో రాజాజ్ఞవలన మే మామె నేమియుఁ జేయుటకు వీలులేదు. నిన్నామె చంపిన చనఁగా వలవున మునిఁగియున్న స్వామి నామె నగ్గించునుగాని నీకై విచారింపఁడు. నిన్నామె వినోదము నకై యిందుంచెనుగాని వేఱుకాదు. అని చెప్పగా నది నిజము నిజమని యెదిగిపోవ వినత యన్నరక్కసి ఘోరదర్శన సీతతో నిట్లనియె. 283

గీ. వానిమీఁద నింతవఱకు విశ్వాసంబు నుంచి తనఁగ నోసి యువిద యిదియ
చాలగొవ్వ నేను సంతపించితిఁ జూలుఁ జేయుమింక నేను చెప్పినట్లు. 284

గీ. నా ప్రకృతి యెట్టి దనఁగను దీప్రకోపసంతతిని దిగ్రమింగెదఁ జూలదవ్వు
చక్కనగు త్రోవ కొదిగిన సరియె వైని నాయొడలు నాకె తెలియదే నలినపత్ర.

శా. ఈ యందంబును గొంచుఁబోయి యెవఁడో యేబ్రాపిపాల్సేయఁగా
నాయెంజూడఁగఁ గాకిముక్కునకు నాహా! దొండవండన్నటుల్
శ్రేయోమూర్తిని దైత్యనాయకుని వాంఛింపంగదే సౌఖ్యముల్
రాయన్ జన్మము నెత్తినందులకు సార్థక్యంబు దీపింగన్. 286

ఉ. ఇవ్వటి కింతమంది వచియించిరి నే నొకమాట చెప్పలే
దివ్వదు చెప్పఁచుంటి వినవేవలె నీ విది మైత్రి నీ పయం
బొప్పదు నాకు నవ్వ డరిసూదమఁడొ వతిఁజెందఁ జేదటే
యిప్పలుకాదరింపవు మఱీవుగఁ జూతువు నాదుకోవమున్. 287

గీ. అంత వికట యున్న యాశరి మాతరిశ్వోగ్రగమన శాత్రవోగ్రదమన
యిట్టు లవియె మున్న వట్టు వీడక యుంట నిశ్చలంబులయిన నేత్రములను.

వ. ఓసి యమ్మి వినత చెప్పినమాట సీకుఁబథ్యమైనది. అది యెవ్వరి తోడను ఖండితముగాఁ జెప్పనే చెప్పదు. చెప్పవదా యాతలి వారు చేయవలయును. చేయవిచోవారికి మూడినదన్నమాటయే ఇంతకు నీ కివ్వరు చెప్పఁచున్నాను. స్వామి నిన్నుఁ దర్జనభర్జనలతో లొంగదీయుమన్నాఁడుగాని లేనిచో నీవు విమట యేమి? సీతలలో జేజెమ్మ వినుము. 289

సీ. గోళ్ళలో నూదులు గ్రుచ్చినఁ దిక్కనపాఱంబువకు నెక్కు జలజగంధి
ముండ్లపై వరచేయి మోపి వైనెక్కిన బ్రహ్మాలోకంబు కన్పడునె నాతి
కత్తితోఁ గోసి యక్కడ నవ్వఁ గార మంటించిన దివము కన్పించు వెలది
వలువ యూడిచి చింతబరికెల మోదిన వలుకు నర్థము తేటవడునె వడంతి

ఆ. కళ్ళు కాల్చి మేన నల్లున వాఁతలు నిడిన వాతరోగ ముడుగునె సతి
ముగుద! తలయుఁదిరిగి ముద్ద నోటికి రాక యెవరు విందు రమ్మ యేదికాని.

చ. చిలుకకుఁ జెప్పినట్లు వది చెప్పి శతంబు వచించి వేయి యా
డి లలన! సుంత లాభముగడింపము చూడఁగ నీ కొకర్తకే
కలఁడుమగండు లక్షలగు కామిను లొక్కని వీడి యొక్కనిం
గలసెద రేమిసేసెదరు కానివరిస్థితు లేగుదెంచినన్. 291

వ. అంతఁ జండోదరి యన్న రాక్షసాంగన పింగాక్షి పింగలోమ భృంగారునాన నిత్యశుష్కమత్స్యచర్వణాభ్యాస నిత్యస్రవల్లాలా జల పరిమార్జన క్రియానిరాదర దరనిమీలితలోచనాంతకాలిమ యిట్లనియె. 292

ఆ. త్రాగలేని పిల్లితా బోర్లద్రోసికొన్నదఁట యట్లుపాల్చినది త్వదీయ
మనుచుఁ జెప్పఁదగిన వ్యవహారమంతయు నంబుజాతనేత్ర హైమగాత్ర 293

గీ. నీవు మామాట వినకున్న నిక్కువముగ నీకు నా వ్రాత వ్రాసెనే నెలతమిన్న
బాబు! ఇదిశత్రులకుఁ గూడ వలదటన్న యట్టి బాధ లనుభవించునట్టి వ్రాత.

క. హింసించుట తెలియఁబడక హింసింతురు కొంద అనురు లింతి వారిన్
హింసలు వెట్టుకొఱకె జి ఘాంసువులం బెంచు దానవాధీశ్వరుఁడున్. 295

క. అమరారి వారి కెల్లన్ యమలోకములోని హింసలవి నేర్పించెన్
యమభటులు శిక్షచేసిరి యముఁడును దైత్యేంద్రభీతి ననుమతి యీయన్. 296

వ. అనిన నడాముఖి యన్న రాక్షసి యర్ధనిమీలిత నేత్రములతో వికటముగా దంత ములు బిగించి కుడివైపునకు వంగి చేతితో నభినయించుచు "వారు కీళ్ళకీళ్ళ నందునఁగ్రుమ్మెదరు. అయువువట్ల యందు, మర్మప్రదేశములందు విచిత్రముగా హింసింతురు. మెదడులో మేకులుకొట్టుదురు. పాదములకు హస్తములకుఁ ద్రాళ్ళు బిగించి కీళ్ళు తొలఁగునట్లటు నిటు లాగుదురు. కంటక చక్రంబు నకు విఱిచి కట్టి అంకులరాట మాడింతురు." అనిన శూర్పణఖయన్న రక్కసి యిట్లనియె. 297

చ. అఱకడనున్న స్వర్గమన నాశరరాజ్య సమస్తభోగముల్
తఱుముక యేగుదెంచి వనితా! నినుఁ బొందెద మన్న వెంతొ యు
క్కఱయగు ధాత్రిలో నెవరు కాదనువారు బుజాలుపొంగ నే
తెఱవయు గంతువేసి యువతీ నవతీవ్రతఁ గొంగిలింపదో. 298

క. మఱి నీవు వల దనంగానరుణాంబుజపత్రలోచనా! నీ వన నా
నరుఁడు వడిపోవునో సుందరాతిసుందరుఁడు నిజము తా నయి యుండున్.

ఉ. నాకును జాలికల్గెడిని నాతుక! యైననుగాని దైవ మ
స్తోక ప్రతీపకార్యకృతి ధూర్తము నార్తిమటిల్లె నీకుఁ జిం

తాకృతి నిట్లు నీవునికి న్యాయము మించినయున్కివానికిన్
నీకును దీఱిపోయినది నేతు మె కర్మవటంబు నేయఁగావ్. 300

ఉ. చచ్చినవారితో మనము చత్తుమె చచ్చిన నైనవారలున్
వచ్చెడి వారఁటే ధరణిపైఁ దిన గింజలు నేరి కుందునో
యిచ్చట వార లుండెద రవెన్ని దినాలుగ వ్రాసియుండెనో
చచ్చినయట్టు లుండవలెఁ సర్వముగావలె మత్తకాశినీ. 301

క. బ్రతుకగఁ దవ్వనియవ్వడు బ్రతుకుటలోవలను జచ్చుబ్రతుకేలా! ది
క్పతిమౌళి మకుటమణీ రంజిత వదపీఠముగ బ్రదుకఁ జెల్లదె యువతీ! 302

ఉ. క్రొన్నెలవంటి బొమ్మముడికోమలి! యింతగఁ జెప్పటయ్యె పీ
లున్నదికాన వీల్కలుగునో ధర స్త్రీలకుఁ గోటిమందిలో
న న్నెలఁతా! యొకర్తకయినన్ మఱి యేమన నీయదృష్టమా
నన్ననురేంద్రమౌళి మణిసంగత చారువదాంబుజాతవై. 303

ఉ. అంగనలెల్ల భోగవరమార్థ మెఱుంగరు భోగ మన్నచో
నంగజ కర్మయొక్కఁడది యంచుఁ దలంతురు భూమిజాత! ని
న్నుంగన నీదు వాలికకనుల్ కనఁ దారకలం గనుంగొనన్
ముంగల నున్నయట్టి రసమూర్తివి భోగసమస్తభూమివిన్. 304

సీ. ఎలమి మధ్యాహ్నవు వెండలో జలధి వీచీ సంహతులు కాళ్ళంజిమ్ముకొంచు
శారదికా వ్యూర్ణచంద్రికావీథిలో నిష్కంచుకముగాఁగ విక్కికొంచు
వార్షుక దైనాంధ్యవలనామణీసౌధ నవ్యవర్యంకాన వక్కికొంచు
మధుసుమంబులు రాల మగ్గుతోఁటలలోన నించుమేన్ స్నాన మాడించుకొంచు

గీ. భోగములు పొందవలెనన్న భూమియందు చాన! యింతటిభోగదేశంబు లేదు
వృథివియెల్ల దైత్యేంద్రుఁడు వెదకి వెదకి కోట యిచ్చటఁ గట్టెనే కోమలాంగి.

వ. అనిన జానకీదేవి వారందఱంగాంచి యిట్లనియె. 306

గీ. జలధు లేడును వింకిన జలజబంధుఁ డొక్కమసిబొగ్గుగా నైన నుర్వియెల్ల
చిల్ల వెంకులుగా నగు స్థితియు నైన నతఁడు వతి నేను భార్యనే యనురులార!

గీ. వాయువున స్పర్శగుణమును బాసియున్న నగ్నియందునఁ దేజమ్ము నమరకున్న
జలమునందున శైత్యమ్మునమసియున్న నతఁడువతి నేనుభార్యనే యనురులార!

గీ. అనిలము చలించుగుణమున నధమమైన నగ్నియు జ్వలించుగుణమున నధమమైన
నంబులునమార్ద్రతాగుణమవసియున్న నతఁడువతి నేనుభార్యనే యనురులార!

గీ. ఆత్మ నిత్యమ్ముగాఁగ నున్నన్ని నాళ్ళు నాత్మ చైతన్యవంత మైనన్ని నాళ్ళు
నాత్మ నకలాన దీపించినన్ని నాళ్ళు నతఁడు వతి నేను భార్యనే యనురులార!

వ. అనిన వార లొకరిమొగంబు నొకరు చూచుకొని వారిలో వారు కొంతసేపు గుసగుసలాడుకొని తరువాత వారిలోఁ గొంద ఱామె సంగతి రాక్షసరాజుతోఁ బోయి చెప్పరుమని బయలుదేరి పోఁగాఁ గొంతసేపటికి నందులో నొకర్తుక తిరిగివచ్చి స్వామితోఁ జెప్పితిమి. క్రోధోద్రిక్తుఁడై రెన్నెలలగడువు లేదు మీరీ పూఁటనే యామెను సంహరించి మత్ప్రాతరశనార్థంబు తన్మాంసంబు తెండని చెప్పెనని నందఱును లేచి నృత్యంబుచేసి కత్తులు నూఱుచు బల్లెముల కొన లకుఁ బదును వెట్టుచుండ వారిలో వినతయన్న యామె సీతను సమీపించి యిట్లనియె. 311

ఉ. అంగన! నేఁటితోడ మఱి యాయువుచెల్లెను నీకు స్వామి ని
న్నుంగృపమాలి చంపుమనె నో రిది యూరుచునుండె మాకునై
నంగడు నింతగాఁ గలసినాము చరించితి మందుచేత మా
కుం గృపకల్గె నుంత తమకుం గృపయైనది యాచరింపఁగన్. 312

గీ. అంత వారందఱును గూడి యవనిజాత చుట్టునుం జేరి చంపెడునట్టి లున్న
వినత వారిని వారించి మనుజనాథ తరుణితో నిట్టులనియె సంతాప మదర.313

క. నీ విప్పుడైన సరియే రావణు నంగీకరింపు రామా! రామున్
ధీవెడల నడవు మవ్వాడు చావవు మనమైత్రికూడ సఫలం బగుతన్. 314

వ. అనిన జానకీదేవి యున్నారని యీ శరీరంబు నిత్యంబుగా దనిత్యంబయిన దానికొఱ కవివేకులు నిత్యవస్తువుం బరిత్యజింతురు. నా యీ శరీరము నశించినను నేను రఘూద్వహునియం దనపాయినిని. నా శరీరమ్ము మీరు ఖండింపకమున్ను మీకుంగొన్ని మాటలు చెప్పవలయు నని యిట్లనియె. 315

చ. ప్రశమితవైరియైన రఘురామునిగూర్చి మీకు నిష్టమౌ
నశుభములాడి సంతసమునందెద రింతట నద్ది తేలిపో
దశివము దానవాంగణములందునఁ గాచుకకూరుచున్న దు
గ్రశమన దంష్ట్రికామయ ఘరట్టము పిండిగఁజేయ నెంచుచున్. 316

ఉ. వారిధి యడ్డమున్నదని వట్టినధైర్యము నాత్మవంచనం
బా రఘురాముబాణముల కబ్బులు శైలము లడ్డురావు దు
ర్వార తదీయదివ్యతమ బాణమహోగ్నికి నింకిపోవునో
యూరకయే కరింగి చనునో యది నేన యెఱుంగఁగల్గుదున్. 317

ఉ. చాలులు లేని మింటి రథచక్రము దారిని నేర్పరించడం
చూఱట వట్టివ్యర్థము ఖగోత్తముఁడైన జటాయు వాడు నీ
యూరును దీని యేలిక గుణోత్కర మీతనిసేఁత రాఘవుం
డౌర! యధర్మ శిక్షకయి యార్చిన చాప ముఖంబు గల్గెడున్.

శా. అన్నాదమ్ములు నిర్దయున్ బుజములం దారోపితుల్ గా వనిం
జన్నన్ మున్ను విరాధరాక్షసుఁ డుదం చత్తడ్గధారం బరి

చ్ఛిన్నంబై చన బాహమూలములు రక్షించెన్ యదాకారమా
సన్నం బెగ్గు తగుం బ్రతిక్రియను వే సల్పుం దదాకారమున్. 319

శా. దైతేయాళి మొదళ్ళలో విదిచి కుద్దాలించు యంటించు గం
గాతీర్థంబులు వార్చి విత్తుట యెసంగం బంటపండించు బీ
భేతాదృక్కృషిం బంటచే లెసఁగఁగా హేలాశరప్రౌఢ రే
ఖా తీవ్రుండగు సేద్యగాండతఁడు లంకాగ్రామముం ద్రవ్వెడున్.

శా. ఇంటింటం బతిపుత్రకాదిమృతులై యేడ్వంగనై పొల్చు నే
వెంటం గార్ముకలస్తకాగ్ర విదళద్బిస్తార బాణాగ్నులై
యంటించుం దలసీర లంటుకొన దేహవ్రాత చర్మంబులన్
గంటుల్ పొక్కులుగా మశూచిక మనంగా రాక్షసస్త్రీలకున్.

ఉ. విస్మయహేతువై నెగడ విశ్వవివేకము కర్గి సర్వదే
శస్థితి కూడియున్నటుల సాగున యాతనిశిక్ష యేకదే
శస్థితికల్గు మానవుల జ్ఞానము చాలదు తత్పరీక్షకై
భస్మము సేయు నీ పురము పాపము తాదృశ మే నెఱుంగుదున్.

చ. అమరఁగ బాష్పబిందులు మదంచిత లోచన వారిజాత ని
ర్గమములు నెన్ని రాఘవుని కార్ముకలస్తకనిర్గమ త్ప్రుష
త్కము లవి యన్ని వేలు వడిగా విడిగాఁ బలుచోట్ల వ్రాలి పే
రెముకల ప్రోవు చేయు మఱి యెక్కడి కక్కడ మండబెట్టుచున్.

చ. ఒక విషయంబు మీకు మఱియున్ వచియింపఁగ లేద నేనునిం
తకు రఘురాముఁగూర్చియె యనారతమున్ వచియించితిన్ మఱిం
కొకఁడు కలాఁడు నామఱుఁది యుర్వియు నాకము భోగిలోకమున్
ద్రికమును వాని కన్ను చెమరించినచో గమలించుఁ దీవ్రుఁడై.

ఉ. వంచనమూర్తి దానవుఁడు వచ్చినయప్పుడు వాని నేను వం
పించితి నన్నకోసమయి, వీరుఁడతం డట నుండ నీతఁ డే
తెంచినఁ గాఁడు రాఘవుఁడు తీవ్రుఁడు నింతకు లేఁడ యప్ప డా
వంచిత వైరి యీ నెలలు వైరికి మంచివి వానిఁ బంచితిన్. 325

శా. ఆ సౌమిత్రి యొకండు నా. మఱుఁది మర్యాదాస్వరూపంబు నే
నా సౌమిత్రికి దేవతాకృతిని నాహో స్వామికిన్ భార్యనై
యీ సౌమిత్రికి వానికిన్ వదినగాఁ జన్మసార్థక్యమై
నా సంపత్తియు మీ కెఱుంగుటకు నైనం జూల దింతేనియున్. 326

ఉ. ఒండొకఁ డేల జ్ఞాపకము మంచుకొనుం డొకదీని నప్డు నే
నుండనుగాని యన్నయును నుగ్రుఁడు తమ్ముఁడువత్తు రా మహో
ద్దండ మహోపవంబునను దమ్మునిదైన యఖండశక్తి యె
వ్వండును జేయరానివియు వాఁడు పొనర్చును మీరు చూడుఁడీ.

వ. అని తామ స్వామితో మాటాడినదానికి మనసా నిష్కృతిచేసి యిట్లనియె.

క. నను మీర లిన్ని వాళ్లను దనుజాంగనలార! చంవఁదలవరు నే ది
నిన కోరి యెదురు చూచెద వనజాక్షుఁడు లేని బ్రతుకు బ్రతకఁగలేకన్. 329

వ. మఱియు నే నున్నచో శ్రీరామచంద్రుండొక్క దనుజసంహారమే చేయును. నేను లేనిచో నతండు త్రిజగత్సంహారంబు చేయునని భయముగా నున్నది. అయ్యో! యతండు ప్రాజ్ఞుఁడు కృతజ్ఞుఁడు సానుక్రోశుఁడు సద్వ్రత్తుఁడు నిత్య స్వాధ్యాయరతుఁడు సత్యవ్రతుఁడు. మే మయోధ్యనుండి వెడలివచ్చుచుండగా వాజపేయయాజులు పొండరీకాంతమేధులు వానిని వదలలేక మా బండికడ్డము రాగా రాముండు వారిని బతిమాలి వంపించెను. అంతటి సాధుమూర్తి చేత నీ దుష్టదానవజాతి హింసాకాండ చేయించుచుండెనని జానకీదేవి భళ్లుమనిన రాక్షసస్త్రీల గుండెలలో తాయిడి తెప్పిరి భయసంజనిత క్రోధాతిరేకంబున నిట్లనిరి. 330

ఉ. మండితబుద్ధి! యిట్లనిన మాత్రన నీవు భయంబుపుట్టి మా
గుండెలు జూఱి యోసి! యిదిగో పదిగోవులు చేసియిత్తు మే
దండిమగండు నీ పతియుఁ దమ్ముఁడు వచ్చినయవ్వ నీవు మా
యండను నిల్చిమమ్ము నెటులైనను కావవెయంచు నందుమా. 331

ఉ. ఓ లలనా! యదెంత తెలి వున్నను నీకునుగాని మేమునుం
గోలలమయ్యు మా చెవులుకూడ నిజంబుగ నోసియోసి! కం
సాలియె కుట్టె నీదయిన మాంసములోపల నీదు తెల్వియున్
లీలగఁ దోఁచు నేమొ లవలీతన! చూతుమె యింతలోపలన్. 332

ఉ. తిమ్మిరివాయఁ గోసికొని తిందుమె నిన్నివు డోసి యోసి! నీ
యమ్మమగండొ నీ మగఁడొ యడ్డమువచ్చెదువాఁడు చూతుమా
తిమ్మఁడువచ్చి నిన్ను యువతీ! యిటపాంత్వనముం బొనర్చు మాం
సమ్మును మేమునిన్నవయి మాంసము చీకినయట్టియస్థులన్. 333

గీ. నిన్నఁ బావము తలఁవరా దెన్ని యెన్ని మాటలాడితి నీకంఠమాంస మింత
లుండలుగ జేసి కారము నువ్వ మెదిపి చీకులుగ సురాపానము చేయవలయు.

ఉ. నీ కనుదొమ్మ లేమొరమణీ! కొడవళ్ళను నీదు కన్తుదల్
కాఁకలు పెంది యున్న చురకత్తులు నీదగు నారు వేనలుల్
వే కరవాలయుగ్మము పవీకృతవాక్కయ! నీవు తీవ్ర ఖ
డ్గాకృతివౌట ఖడ్గవధ మద్దియ యోగ్యము నీకు నిచ్చటన్. 335

వ. అని కత్తులు నూఱు ఝళంఝళలుగా దండలమువ్వలఝలంఝలలుగా వక్షుల కలకలకలారావముతోఁ గలసిన తత్కంఠ హలహలారావమ్ముల నందడి దందడిగా నిదురపోవుచున్న వృద్ధురాలు త్రిజటయన్న రాక్షస స్త్రీ యులికిపడి లేచి. 336

గీ. ఏమిపేయంగా బోయెదరే! యయయ్యో జానకిని జంపఁబోకుఁడు చంపుఁడంత
కావలయునేని నన్ను మీ కంఠములకుఁ గోరి యిరిపోసికొనకుఁడు మీరు మీర!

గీ. ఏమి దుస్స్వప్న మరుదెంచెనే! యయయ్యో జానకిని జంపబోకుఁడు చంపుఁడంత
కావలయునేని నన్ను మీ కంఠములకుఁ గోరి యిరిపోసికొనకుఁడు మీరు మీర.

గీ. కనులకుం గట్టినట్లుండెఁ గలయు, దానవాళి కింకను మంచిదినాలు లేవు,
అవనిసుతఁ, జంపివచ్చెదు నట్టి కీడు వందరెట్లుగఁ జేసికోవలన దెందు. 339

వ. అంత వినతా వికటా ప్రఘసా చండోదరీశూర్పణఖాజముఖీ హరిజటైకజటలు
త్రిజట చుట్టునఁజేరి నీకు వచ్చిన కల యెట్టిదో చెప్పమనిన నామె యిట్లనియె.

ఉ. శ్రీవిలసత్ప్రభా నవ ద్యురీ నిబిరీసము భద్రజాతి దం
తావళదంతకాంతి రచితంబగు తెల్లని చవ్వరంబుపైఁ
గ్రేవను లక్ష్మణుం డనుసరింపఁగ రాఘవుఁడేగుదెంచె పో
రావళి విద్యుదంచిత నవాంబుదనీల మనోజ్ఞ దేహుఁడై. 341

ఆ. వెలఁదులార! నడుమ శ్వేతవర్వత మొప్పెఁ జుట్టుగడలి కడలిగట్టుమీఁద
సీత నిలిచియుండెఁ బీతాంబరంబు చెంగులు చలన్మరుత్ప్రచలితములుగ. 342

ఉ. నాలుగు దంతముల్ కలుగు నాగముపైనను డిగ్గి రాఘవుం
డా లలితాంగి యున్న యెడ కక్షిచలన్మృదుమందహాస రే
ఖా లసదచ్ఛ గండఫలకం బెసలారఁగ వచ్చె వార్ధి హే
లాలితేంద్రనీల శకలాయితవీచి సుధాచ్ఛవిచ్ఛటన్. 343

చ. తెలిమల హొన్నుకొమ్మవయి తెల్లని చల్లని పాలవెల్లి వె
ల్గులు పులకింపఁజేయు కనుఁగోనల నిల్చిన సీత నన్నతే
నెల నును నైగనిగ్యముల నీటులు చిమ్మెడుబాహు వారిజం
బుల నవనాళయుగ్మమును మోహనమూర్తియుఁ జూచెనవ్వచున్.

చ. కలయని పేరు గాని కల కాంచినయవ్వడుగూడ గుండెలో
పలిదగు సన్ననౌ ననుభవం బది యొక్కటియే ధరాత్మజా
సలలిత బాహుయుగ్మమును స్వామికరంబులు కూడు వేళఁ గ
న్నులువులకించె శ్యామల మణుల్ తెలిముత్తెములార్చినట్టులన్.

చ. మరు నిమిసంబునందు సుకుమార మనోజ్ఞ తమాలవల్ల వాం
తర లవలీకిసాలయ నితాంత గుళుచ్ఛములీల మోహనాం
బురుహ విలోచనుండు రఘువుంగవు కౌఁగిటఁబొల్చె సీత మం
థర పవమాన యాన కలనావలనా చలనాలకాంతయై. 346

చ. జనకసుతన్ గరద్వయిని జక్కఁగఁ గైకొని రాఘవుండునుం
బనిత నితాంత ఘర్మచయ బాహుఁడు సామజకుంభపీఠ మం

దున నునిచెన్ లతాతనువు తోయజలోచన భూమిజాత, మో
హనకర సీత చేతఁగొని యంకుశమున్ ద్విపమున్ వెలార్చఁగన్.

క. సౌమిత్రి .కెలనఁ గైకొని చామర మమరోపవన ప్రశాంతానిల వీ
చీ మధురమధుర చలన వ్యామిశ్రముగాఁగ భోగ మలవడ వీచెన్. 348

సీ. ఒకసారి దంతినాయక కుంభపీఠికా చిత్రాసనమున నాసీన యగుచు
నొకసారి ప్రాణనాయకు వంకపీఠికా స్వీన్నదేశమున నాసీన యగుచు
నొకసారి లోకపాలక సమాజ్ఞాచక్ర నిభృతపాలన కళానేత్ర యగుచు
నొకసారి సతి కదంబక సర్వధర్మ రక్షక సాధు మంజులోచనయు నగుచు

గీ. నుడుగణంబులు చంక్రమణోరు మధుర మధుర సంరావములతోడ మనుజ నాథు
ముగుదమొలనూలు బంగరుమువ్వలట్లు రాముగేహిని యొక విహారమ్ము సలిపె.

గీ. ఇంతలోన సీతారాము లింతలోన రోహిణీశ ఛాయాభాస్కరులును జూడ
నింతలో దంతి యాకార మింతలోన నింత జీరలు తెలిమబ్బు లింతలోన.350

శా. అంతంజూచిన రామచంద్రుఁడును లేఁడా వ్రక్కసౌమిత్రియున్
దంతీంద్రుడును లేడు తా నొకతయే తారుణ్య రత్నాకరం
బంతారూప చకచ్చక న్మదన నేత్రాంభోజ కాంతిచ్ఛటా
సంతానాకృతి మింటిలోఁ దిరుగు భాస్వచ్చంద్రులే కన్నులై. 351

ఉ. ఆమె నఖాంతకాంతు లవి యాడెను తారకలట్లు నామె దృ
క్ప్రీ మృదుకజ్జలంబులు చరించెడు నాకనమట్లు నామె చే
లామృత కాంతిసంతతి సితాంబుదముల్ పరిణామమందు భూ
మీ మహిళా సుతాతనువె మిన్నళిలంబుగఁ గానిపింపగన్. 352

మ. కలలోఁ గన్పడునట్టి కొన్ని మఱి లోకంబందు సంధింపవం
చుల నాకాశమహీనిలంబు లనిపించున్ జూడఁగా జామరం
బులుగాఁ దోఁచెడు రూపమంది పొలపంబుంబొంది దిక్కాంత లా
తల సేవింతురు క్షీరవార్ధి నవనీతన్ భూమిజాతన్ వెనన్. 353

ఉ. అన్నిటికన్న మిక్కిలియు నద్భుతమైనది యేమనంగ నా
క్రొన్నెలవంటి బొమ్మముడి కోమలి క్రీఁబెదవిన్ వెలారి తా
మిన్నున లేతవెన్నెలలు మేదినయట్టి ప్రదేశమయ్యె నా
నన్న పయఃపయోనిధి పృషత్సముదాయము కాంతిమంతమై. 354

ఉ. అమ్మధురావలోకనము లద్భుతమయ్యెన యామె లోచనాం
తమ్ములు పాగినంతన శతభ్రమితుల్ మధురేక్షుచాప ఖం
డమ్ములవారు రత్నమకుటమ్ములవారు జగద్విలోభనా
స్యమ్ములవారునుం బ్రభవమందెద రంబుదనీల రోచిషుల్. 355

గీ. అష్టసిత సైంధవ రథోవవిష్ట సీత ఆర్తలంకా వియత్సమాయాత సీత
శ్రితవళక్ష చేలాంచలస్థిత సీత శారదిక శారదామూర్తి సొరుదాల్చె. 356

ఉ. అంత సమస్తదీపిత వియత్తున లంకను వెక్కగాం జతు
ర్దంత మనోజ్ఞదంతిపయి రాముఁడు సీతయు లక్ష్మణుండు సం
క్రాంత శరత్పయోధరభరచ్ఛవిమంతులు బొల్చి రంబుదో
పాంత సమీరసంవలితబాలక సంచలితాలకాంతులై. 357

చ. మఱియును వారు పుష్పకవిమాన సమాన ఘనానుయాన సుం
దర గగనాభిమాన మధుదైవతమూర్తులు పోవసాగి రు
త్తర దిశగా గుణోత్తరు లుదారులు పుష్పకమున్ దదీయ సుం
దర చరణారవింద సముదార సరస్సమధఃప్రదేశమై. 358

ఉ. అచ్చెరువయ్యెం జూడ సచరాచరమైన సమస్తధాత్రియున్
విచ్చిననోట రాముఁడరవిందదళేక్షణుఁ డూర్జితోగ్ర వై
యచ్చరమూర్తి సర్వజగదాలయభూత మహోస్యగహ్వరుం
డచ్చుపడంగ త్రింగె సమహోచల శైవలినీ భరంబుగన్. 359

ఉ. ఆతని యాస్యగహ్వరమునందుఁ బ్రవేశమునందుచుండఁగా
నాతని యాస్యగహ్వరమునందున నిర్గమనంబు పొందఁగా
భూతచయంబు సర్వమనుభూత జగత్సుఖదుఃఖమూర్తి వ్ర
స్థీతుఁడు రాఘవుండు వినువీధి భరింపగ రాక తోఁవఁగా. 360

వ. మఱియు రావణుండు. 361

క. క్షితిఁ దైలసముక్షితుఁడై ధృత కరవీరప్రసూనుఁడు తేజోహీనుం
డతి పానవివశుఁ డున్మదమతి రక్తకుసిచయుఁడై నమన్నస్తకుఁడై. 362

గీ. మరలగనిపించె నతఁడువిమానమందునుండి త్రోయంగఁబడి వడియుర్వియందు
ముండితశిరుండు కృష్ణాంబరుండు ధాత్రి గర్వణముచేయఁబడుచొక్కకాంతచేత. 364

గీ. నూనెత్రావుచునాట్యంబునూలుకొనుచు భ్రాంతచిత్తాకులేంద్రియుఁడంతఁదోఁచె
రక్తమాల్యాను లేపనోద్రిక్తమూర్తి వరగ గాడిదల్ కట్టిన బండిమీద. 364

గీ. రాక్ష సేశ్వరుఁ డగుపించె రావణుండు దక్కినముదిక్కుగా గాడిదవయి నెక్కి
పోవుచున్ మేనబూడిదవూసికొంచు వెకలినవ్వులునవ్వుచు మొకరి యగుచు.

గీ. అంతఁ దలక్రిందులుగఁ బడెనవనిమీఁద నల్లగాడిదపైనుండి డిల్లపోయి
చెప్పరాని యేదో భయంబుచేతఁ జేతనత్వమున్నది లేదని నాఁ జెలంగి. 366

క. పుండైన యొడల సిగ్గఱి మొండిమొలన్ దిరుగజొచ్చె మొగమునఁదీవ్రో
చ్చండాసభ్యప్రవన శౌండుఁడు బహువికృతహాస శైలూషుండై. 367

గీ. వీగు చేగుచు నల రాక్ష సేశ్వరుండు ఘోర దుర్గంధ దుస్సహాక్రూర నరక
సమ తిమిరభూతముల వంకమమరఁజొచ్చె నూబిలోపలదిగఁబడి యుదిలకొనుచు.

ఆ. మెడకుఁ ద్రాడువోసి మెలఁత యొకర్తుక యూబిలోనమండి యూడ్చి లాగె
నిఖిలదైత్యవతినెత్తురులోముంచినట్టి చీరతాల్చినట్టి యూపె. 369

గీ. అంతలోఁ గుంభకర్ణుండు నచటదోఁచె నతఁడు గనిపించె జూడగా నన్నవలెనె
కాళి కర్దమలిప్తాంగి యోలి నన్నదమ్ములను లాగికొనిపోయె దక్షిణముగ. 370

క. ఓలి దశకంధరపుత్రులు తైలసముక్షితులు ఖరయుత రథస్థుల్ స
భ్యాలపనేతరముఖులయి వ్రాలిరి దక్షిణదిశన్ దివాకీర్తిముఖుల్. 371

గీ. వందిపై నెక్కియేగె రావణుఁడుమొసలిమీఁద నెక్కియింద్రజి లొబ్బిమీఁదనెక్కి
కుంభకర్ణుండు పోయిరి కుతిలపడుచు దక్షిణాశాముఖుల్ విరుదన్మఖులును. 372

ఉ. ఒక్కవిభీషణుండు ధవళోజ్జ్వల చారు నవాతపత్రమున్
మిక్కిలి తెల్లచీరలును మేన నలంకిన గంధపూఁతలున్.
బొక్కపు రాజభోగములు చొప్పడ నొప్పెనలారఁ గన్పడెన్
దక్కిన యెల్ల రాక్షసులు దక్షిణదిక్కున కట్లుపోవఁగన్. 373

శా. ఈ లంకాపురియెల్ల నిట్టవిడిపై యెత్తైన కుడ్యంబు నా
వీలాగోపురతోరణావలులు నోలిన్ భగ్నమై వెళ్ళలై
వ్రాలెన్ బిట్టుగఁ జూచుట్టగ మహావారాన్నిధిన్ ద్రద్రవా
భీలాశా వ్రతిరావసంతతి శ్రవోభేదంబు గావింపఁగన్. 374

శా. క న్నిప్పంగను మూయఁగా నెడములేకన్ లంకయెల్లం బొలా
ల న్వారాన్నిధి ఘూర్ణితోర్జితజలాలన్ భోగవీథిస్థలా
ల న్వాల్లభ్యము తీవియే చెడుతలాలన్ దీవ్రడోలల్ బలెన్
వి స్వీథిన్ స్పృశియించుచుం దబకలై విధ్వస్తమైమున్గినన్. 375

శా. మిన్నున్ రాచెడు మేనివాఁడు కనులన్ మిర్మిట్లు కల్పించు మై
చెన్నుంజక్కఁదనాలవాఁడు మొగ క్షక్షీణోగ్ర దావానలా
సన్నజ్వాలలవంటివాఁడు బహుదోషాకల్పితాంధ్యచ్ఛటా
చ్ఛన్న భ్రూయుగముంగలాఁడు పటుదోశ్చండాగ్ని యుద్దండుఁడున్. 376

మ. కొలదుల్ మీఱిన నారసింహ ఖగరాట్కోడాశ్వశాఖామృగం
బుల యుద్విగ్న కఠోరకంఠనినదంబుల్ కూడి నానాస్వరం
బుల యాభీల దశా విమిశ్రణముగాఁ బొల్చారుఁ దత్కంఠ పి
చ్ఛిల సింహారవ మద్ది వించునె శ్రవశ్శీర్ణత్వముం గల్గెడున్. 377

ఉ. అతఁడొక వానరుండు విలయాద్భుతరూపుడు లంకలోపలన్
గుతకుతలాడిపోయెఁ బదికోనలయందునఁ దోఁకచిచ్చుతోఁ
బ్లుతి ధ్వజసంతతిన్ విద్రిచె ప్లోషణమంది సమస్తలంకని
ర్దుత యువతీ శిశువ్రతతితో వికృతాక్షులుగా మెలంగెఁబో. 378

వ. అప్పుడు వినత యిట్లనియె. 379

ఆ. కలలు నిజముకావు, కలయన్న మాటయే కల్లనుండి పుట్టెంగాంతలార!
కలలు నంత నిజము కలలోనఁ బుట్టిన బిడ్డలెల్ల ధాత్రిఁ బెరిగినంత. 380

వ. మఱియు వికట యిట్లనియె. 381

గీ. కాని తిండిని జీర్ణించుకోనులేక తలయుఁ దోఁకయులేనట్టి కలలు వచ్చుఁ
ద్రిజట మిక్కిలి వృద్ధయుఁ దిండిపోతు దీనికిని స్వప్నములు మఱి రానిదెవుడు? 382

వ. అంత బ్రహ్మన యిట్లనియె. 383

గీ. ఎవ్వరిం గూర్చి వచ్చునో యిట్టికలలు వారికిం జేటుకలుగ దెవ్వారికైన
నితరులకుంగల్గు విందుమా యెవుడొయెవరొ చచ్చిపోయిరటన్న యసాధువార్త. 384

వ. మఱి చండోదరి యిట్లనియె. 385

క. అవియన్ని యట్టులుంచుమ యెవరికిఁగలలోన గోఁతి యెవ్వఁ గనబడున్
దవిలి యశుభంబు లన్నియు నవువారికి త్రిజటకే మహాశుభమిదియున్. 386

వ. మఱియును. 387

క. తెలవాఱువేళ వచ్చిన కలలఫలము తోన గలుగుఁగద రే వెల్లం
డులలోవలనే యంత తగులఁబడిపోయినను జూచికొందములేవే! 388

ఆ. అంత కోఁతియొకఁడె యవనిలో నాతఁడు వాలి రావణునకు వాఁడు సఖుఁడు!
అంత కోఁతి మరల నగుపింపవలెనన్న, శివుడు కోఁతి రూపు చెందవలయు.

క. అల నిప్పమంట కలలోవలఁగన్పించినది ధనము వచ్చు త్రిజటకున్
గలసి మఱి పంచికొనునొ ముసలిది ధనంబు తన దంచు నణుగునొ పిసినై.

గీ. అన్ని యుడిగినత్రిజట కయ్యయ్యొ యింతమంచికల యేలవచ్చునే మరలదీని
నరలునలుపొనొమరలదంతములుమొలచునేమొ పెండ్లిచేసికొనునొ యెవఁడుకాని.

వ. అని శూర్పణఖయు నజాముఖియు హరిజట్యయు నేకజటయు గుండెలోని భయంబు
పైకిఁబొక్కనీకయు మొగంబులయందు నవ్వగాదిపింపగా వాఙ్మాత్ర వరిహాసంబు
చేసినఁ ద్రిజట యిట్లనియె.

ఆ. వడుచుఁదనముచేతఁ బగిలిపోకుండు మీరు, తోడు చెప్పినట్టి రెండు వెలలు
క్ష్మాతనయయొక్క డోలికిఁ బోకుఁ డా వేళఁ ద్రాడొ వేడొ తేలిపోవు. 393

చ. తినియెడివస్తువున్ బ్రభువు తెచ్చి మఱిం బరి రక్ష్మసేయుఁడీ
దనుజలతాంగు లంచనినదానికి నే మనుదున్ లతాంగి ముం
దునికికి మీకు నోర్తొలచుచున్నది నోటికి వచ్చి నట్లనన్
దినుటకు నూరుచున్నది సతీ జగదాభరణంబు జానకిన్. 394

ఆ. ఒక్కవేళ యుద్ధ మొదవిన, లంకలో భద్రమైన చోటు పడంతి సీత
యున్న యొక్కచోటె, యుర్విజ చంపుఁ డీసుంతమేర కూడ సురిసిపోవు. 395

వ. అనిన రాక్షసాంగనలు నూల్కొనిన భయంబులుగా నూరక యున్న నిది యంతయువిన్న జానకీదేవి మఱియు భయంపడె.

చ. అమరిన స్వప్నదుష్టఫలమై మన మెట్లును జావఁబోవు వా
రమె మఱి యీమెయున్ బ్రదుకరా దనునంతటి మొండిసాహసం
బమరిక గల్గి రాక్షసకులాంగన లేమిపొనర్తురో యటం
చు మఱియు భీతిచెందినది క్షోణిసుతామణి యాత్మలోపలన్. 397

చ. నను వధియింతుమంచు నటనంబొనరింతురు గాని చంపరే
దనుజులు రెండుమాసములు దాఁటిన రావణుఁడేమి సేయునో
తన ప్రియురాండ్రతోఁ గలసి తా నరుదెంచెను గాని వారిలో
వనిత యొకర్తు కడ్డమయి వచ్చిన దిప్పఁడె చంపకుండఁగన్. 398

మ. గడు వేఁడాది ఘటించె నేమిటికొ యీ కాలాన నా భావమున్
జడతంగాంచు నటించునేమొ పదియు న్నాఁగెన్ నెలల్ రామచం
ద్రుఁడు నేతెంచెడుజాడ కన్పడద యెందున్ స్వామినన్ సంత్యజిం
చెడి వైరాగ్యముపొంతఁ బోవఁడుగదా శ్రీరాఘవుం డింతలో.

క. నను విస్మరింపకుండం బొనరింపఁగ ఋషులు వేలువులునున్ ధర్మం
బును వానియెడఁద విల్చుత మనిశము దైతేయనాశనార్థము గాఁగన్. 400

శా. తానున్ దైవము తెచ్చియిట్టి నడిసంద్రంబందున న్నుంచె ని
ద్రా నీరంబులు తిండి లేని బ్రదుకై తాస్వామి పోసోదయం
బైనన్ వెన్నెల చూడలేని బ్రదుకై యామోము జూబిల్లి పా
డైనం బొంగులు లేనియట్టి బ్రదుకై యానందహీనంబుగా. 401

క. కఱదలు నేర్చిన తెలివై మఱఁదిని వా వచ్చినన్ని మాటల నంటిన్
తఱుసంటి ప్రకృతి దైవము నిఱుపైపులఁబడను బెట్టునేకద యిట్టుల్. 402

సీ. మైకాంతిచే ముఖమండలకాంతిచే వర్షాశరమ్మార్తిస్వామిసుఖము
ధీశక్తిచేత సేవాశక్తిచేత గ్రీష్మవసంతమూర్తి లక్ష్మణునిసేవ
శిశిర హేమంతలక్ష్మీ మూర్తులయినట్టి ఋషులచేతను సమర్పింపఁబడెడు
కోర్కులన్నెట్టు నాకులురొలుటయు బోధమనుమంచు రాలుటయునుగ నకట
గీ. మాసిపోయెను నాకు సంవత్సరములు ఈ యనార్తవమైనది హేయతమము
నైన కాలమ్ముగాని కాలానఁ బడితి నిదియ తుదిగ వశించిపోవుదువొ నేను.

మ. ఇఁక నీజన్మకు నత్తమామలకుఁగానీ తల్లికిం గాని తం
డ్రికిఁగానీ కన నోఁచలే దనినమాఁటే! రెండుమాసాలలో
నకటా! యే మని నమ్మకంబు రఘువంశాధీశుఁ డేతెంచునం
చొక యాశావరివంచితాత్మనయి నే యూఁగాడుచే నుంటినో.

ఉ. అంతగ రామచంద్రునకు నక్కటికం బుదయింపకున్నచో
నంతటి భక్తియౌమఱఁది యైనమఁదైత్యుఁడు కొంచువచ్చు వృ
త్తాంత మెఱింగి యిచ్చటకిఁ దానయినం జనుదేరఁగాదఁటే
వంతుకు నాఁడు నే ననిన వల్కల కింకను గోప మూనునో? 405

క. దనుజేంద్రు చేతిలోవలఁ జనిపోవకమున్న యొక్కసారైనన్ నే
వనజనయను శ్రీరాముని నొనరఁగ గనుగొనుట యున్నదో మఱి లేదో? 406

వ. అని యనుకొంచు జానకీదేవి దక్షిణపార్శ్వం బశోకంబుబోద కానించి యర్ధనా
రీశ్వరివోలెఁ బరమ శివాకారయై వెలుచున్న.

సీ. లోని నాళము చిన్నిమీను కదల్చిన కొలఁకుపై తమ్మివూవిలననంబు
తమ్మివూవును గరాంతము సాఁచి లాగెడు మహనీయ కరికుంభ మధురిమమ్ము
కరికలభంబుచే గదలింపఁబడిన యందంపుటనంటిలోద చెలువమ్ము
లేయనంటులతోటఁపై యోగ్యముగ వీచు వలువైన గాలిపిల్లల బెడంగు
గీ. చెలఁగువామనేత్రకుచోరుచేలములయు నొలయున్పందనమొప్పఁగా నుర్విసుతకు
నంతఁ బడమటికొండపైనస్తమయము కన్నఱాలిల్లి యూమెమొగానఁ బొడిచె!

ఖం ఢాం త ము

గీ. శ్రద్ధి వరరాత్రఖండ మహీన భూష నీవు సాక్షిగాఁ జేసిన నిర్మితి యిది
నరస ముక్తీల వతియగు చంద్రమౌళి మొదలుశ్రోతలు స్వర్గము పొందవలయు.

ఉ. ఎవ్వరు వల్కరింపకుఁడి యీ నను గుండియలోనఁ దెల్లనౌ
మవ్వపు రాతిలింగమగు మంజిటిభావములో ద్రవిఁచుచున్
గవ్వముచేతఁ జిల్కఁబడుకైవడి మంజిడి వన్నె సంజలో
నివ్వ టిలున్ శిరస్థ రజనీవతి వెల్గులు కందళించెడున్. 410

స్రగ్విణి.

ఆమరాంభస్తరంగానట ద్ధూర్జటీ! సోమకాంతిచ్ఛటాశుభ్రల ద్ధూర్జటీ!
వ్యోమనైర్భర్యభావోన్నమ ద్ధూర్జటీ! సామనేదాంతరాంశచ్ఛటా ద్ధూర్జటీ! 411

* * *

ఉషఃఖండము

క. శ్రీకంఠ! వియన్నికషా పాకాధిముఖ ప్రశస్తఫల మంజులతా
ళీ కుజమోహనరూపా! నాకతరుప్రతిమ! మోహన జటాభారా! 1

చ. అరయంగ నొక్కవిత్తనమునందు మహోతరు వొప్పరీతిన
త్తరువున విత్తనమ్ములవెఁ దాఁ బవమానసుతుండు పొల్చె మం
థర రఘురామకార్య వసుధారుహ మాతనియం దెసంగియం
కురమును నెత్తఁబోయెడునొకోయన నాతఁడిటుల్ తలంచుచున్. 2

ఉ. నేను తపంబుచేయుటకు నిశ్చయముం బొనరించితిన్ యదృ
చ్ఛానతమై కనంబడియెఁ జయ్యన నీవని, దీనిలోపలన్
జానకిదేవి లోఁచినది సర్వము దైవము,కాని పౌరుషం
బైనటులం గనంబడు నిరంతర భావ పరంపరా మిషన్. 3

చ. అది యొకభాగ్యరేఖయె ధరాత్మజ నాకును గానిపించె మ
ద్విదిత విచిత్రశక్తియగ విస్ఫుటభావము గాంచుఁ జిత్ర మి
య్యది దనుజేంద్రుఁ డప్పుడు ధరాత్మజఁ జంపనులేదు రక్కసుల్
ముదితలు చంపలేదు, మఱి భూసుతఁ జంపగఁబోరు రేనియున్. 4

గీ. ఎత్తబడినట్టి కత్తులే యెగిరిపోయి యుదధిలోన వెచ్చోబడియుండు, నెఱుఁగ
నన్నియునుజూడ నాదుదౌత్యము ఫలించుకొఱకుగా నొకొక్కఁడు సమకూడినట్లు.

చ. పొరయఁగనీను నా కనులముందర దేవికి నొక్కకీడు నే
నఱిమినయట్టి సాహసము నప్పటి కయ్యది యేవిధంబుగా
జరుగునొ చెప్పలేము మఱి పాగిన యేవనిగాని పాధువో
తెరువున సాగెనన్నది యదృష్టము సర్వవిశేష మెమ్మెయిన్. 6

ఉ. ఇంత ప్రసన్నమైనయది యీ రఘుకార్యము దైవహేతువై
యింతటఁ బౌరుషంబు వెలయించి ప్రసన్నతరంబు చేయ నా
వంతగు, వానరుం డిటకు వచ్చెను వెళ్ళె నటన్న మాటయే
వింతగు, దేవితోడ రఘువీరుని మాటలు చెప్పిపోవలెన్. 7

ఉ. క్షోణిజ యిట్టికష్టములు చూచుచు నోరిమిపొంది యుంటినాన్
క్షోణిజయొక్క యోరిమిని జూచిఘటిల్లిన శక్తియయ్యెడున్
క్షోణిజ కాక వేఱొకతె క్షోణిని దా నిటు నిల్వఁగల్గునే
క్షీణతపొంద ధైర్యము నశించియ యుండెడుగాక యింతకున్. 8

ఉ. ఈమె వియోగభారము సహించుట రామునకే భరంబు, తా
నీమెయుఁ దద్వియోగము సహించుట తేలిక యయ్యె, నెవ్వడున్
దామసమూర్ములై చనిన దానవ భూమల తర్జనాదికం
బీమెకుఁ దద్వియోగభర మెంచుటకైనను సందు నీయమిన్. 9

క. నీ వెవ్వండవో తెలియదు నీ వియ్యది చూపు తెలియ నీరజదృశయం
చా విభుఁ డాడినమాటల భావము నే నీమె తోడఁ బలుకఁగవలయున్. 10

ఉ. ఈ స్థితియందు నీమె మఱి యెవ్వరి నమ్మదు, నేను పోయినా
దౌ స్థితి చెప్పినన్ దితిజుఁ డాడెడు నాటక మంచునెంచు, న్నా
సుస్థిరమూర్తి రాఘవునిఁ జూచిన నమ్మును, రాముఁడైన వృ
క్షస్థితుఁ డౌచుఁ గ్రిందికి వెనన్ డిగివచ్చిన నమ్మదింతయున్. 11

ఉ. ఆరఘురాముఁడైనను శరాసన తీవ్రుఁడు సర్వదైత్య సం
హారముచేసి లంక దితిజాఖిల రోదనపూర్ణమైన వే
ళారభసంబునన్ మఱి సలక్ష్మణుఁడై చనుదెంచె నేనియున్
దేరుచు వచ్చుచుండిన మతిన్ సతి నమ్మునుగాక యక్కటా. 12

ఉ. అంచిత రాఘవప్రణిధి నంచును జెప్పఁచు నిప్పు డీమె న
మ్మించుటకన్న వేఱు యొకమేర వయోనిధి తేలి కొను లం
ఘించఁగ, నింత వచ్చి తిలకించి రఘూద్వహుదేవితోఁ బ్రసం
గించకపోయి యేమి యొలికించితి నేమి సమాహరించితిన్. 13

గీ. ఇందులో నొక్కఁడున్నది,యెవఁడొ రామసేవకుఁడువచ్చునని ప్రతీక్షించుచుండు
భర్తశౌర్యంబునందలి ప్రశ్రయమున కవధిభూతాత్మురాలైన యవనిజాత. 14

ఉ. ఆవల రామచంద్ర విరహం బను వేసంగికిన్ బయోద మా
లా విభవోదయంబయిన లాగునఁ బొల్పుచుమున్నయట్టి మ
గ్గీవువితోడి సంగతి యొఱింగిన సంగతి లేదు దేవికిన్
నా వచియించునట్టి కథనమ్మది తొల్తగనైన విన్కిలిన్. 15

మ. కల యేనేల నెఱుంగనట్టిదియు ముక్కాలంబు, శాఖామృగం
బులునున్ రాజ్యము దానికిం బ్రభు వసంభూతంబ యీవార్త, యీ
వల శ్రీరామునివంటివాఁ డిచట విశ్వాసంబు దండింప నీ
వల దైత్యుండు త్రిలోకరావణుఁడు విశ్వాన్యత్వ మాకాశమై. 16

ఉ. కారణభావనావశతఁగార్యములోని సమంజసత్వమున్
గారణమున్ గ్రహించుటయుఁ గార్యము భావనచేసి, యిద్ది సా
ధారణ చిత్తవృత్తులకు దవ్వయినట్టి దవిద్యమానమై,
కారణ కారణత్వమును గార్యముఁ బట్టి ప్రపన్న మయ్యెడున్. 17

మ. మఱియున్ సీతయు రామచంద్రుని కుటుంబం బల్లకాంతార బం
ధుర యాత్రాసమయంబునందు బహుజంతుల్ రామసేవాకృతా
దరముల్‌గాఁ గనుగొన్న యామె మఱి చైతన్యస్వరూపజ్ఞతా
భరమో యుగ్గునబెట్టినట్టిగుణ మా వైదేహికిన్ దేవికిన్. 18

ఆ. ఇంత తోఁటలోన నెక్కడ నొకకోఁతి కానిపింప దేను కానిపింతు
వనధి దాఁటి రానువలయున వచ్చిన కోఁతి యరయ వట్టికోఁతి కాదు. 19

ఉ. దానవరాజు వేలువుల దారులుకొట్టినవాఁడు, వాని గ
ర్వానకువాఁడుగాని యొక వానరరూపము తాల్చివచ్చునా
తా నయి వచ్చు వచ్చి నవతామరసేక్షణ కాశపోయునా
వాని దురాగ్రహోద్ధతికి వాఁడు రఘూద్వహు సంస్తుతించునా! 20

మ. ఒకవేళన్ బరిహాసమాడుటకునై యూహించి శ్రీరాము నా
తికిఁ జెప్పించును గోతిచేత నని చింతింపంగ హాస్యంబు వా
నికినిన్ జన్మకు వేయిజన్మలకు నేనీ లేమి నాకర్థమై
యొక యూహార్థములోనఁదా నెఱుఁగలేదో సీతమాసాలపై! 21

ఆ. ఎట్లు మొదలువెట్టు టే భాషలోపల నెచట మొదఁవెట్టు టెచటనుండి
వీరి కన్ను మొఱఁగి వినిపింపవలయును వేగుజొక్క పొడిచె విన్ననందు. 22

శా. ఎన్నన్ వేఁడొగ్గహంబునందుఁగలఁడోయేమో కనుంగొంచు ర
మ్మన్నం, బోయి గృహాన లేఁడనినఁ, దానై యెచ్చటంబోయెనో
యన్నన్ గన్గొన లేదటన్నఁ బతియేలా సేవకున్ మెచ్చునో
యెన్నన్ దూతయుఁ దాదృశుం డధముఁడై యేపారు నెందైననున్.

ఉ. ఉత్తముఁడైన దూతపతియున్ వచియించినదానఁ దూకమం
దెత్తున కెత్తుగాఁగ రచియించినఁ దృప్తి ఘటించు, మొగ్గలే
కెత్తరి వేనికైన రుచియింపదు పెచ్చుగఁ జూచి స్వామికిం
జిత్తపదంబు రంజిలగఁజేయుట మంచిది దూత కెందునన్. 24

ఉ. దండిమగండు రావణుఁడు తన్ముఖ తేజము కొట్టవచ్చిన
ట్లుండెను వానిదో బిగువు నొక్కవిచిత్రము వానితో ఖరా
ఖండిగ మాటలాడినది క్ష్మామత తర్క్యమనోజ్ఞ వాణియై
వండుగు గాదె యెవ్వనికి వచ్చి ప్రసంగముసేంత యామెతో! 25

గీ. ఎంతవఱకుఁ గావలయునో యంతవఱకె మాటలాడును శ్రీరఘుమండనుండు
సేగిలో నుండియును కాదు సీత యట్ల సుప్రసన్న వాగ్దేవత క్షోణిజాత. 26

ఉ. రాముని వాక్కులోని మధురంబగు కంఠరవంబు కానరా
దీ మహిమండలాన నని యెంచితి, నిచ్చట జానకీమనో
జ్ఞామృత కంఠ నిస్వనమునందునఁ జిందులు త్రొక్కుఁ గచ్ఛపీ
శ్రీమధుతంత్రులందుఁ బచరించిన సాధు మరుత్తరంగముల్. 27

ఉ. రామునిసేవ నేనయి తిరంబుగ నొప్పిననాఁటనుండి నే
వారతి ధర్మసంచరణభావ నిదానము కాక స్వామిగం
భీరిమయందుఁ జొక్కుచు రమింతును నెంతయు వీరిరూప రే
ఖా రుచిరాక్షిసంచలన కంఠ రవంబులయందు మక్కువై. 28

ఉ. సద్విషయంబులన్ వినఁగ సాధుజనాళికిఁ బ్రీతి పెచ్చగున్
సద్విషయంబు రాఘవుల సచ్చరితం బది దాని విన్నెదన్
హృద్విమలత్వముంగలుగుఁ బృథ్వితనూజకు, నిన్నినాళ్లు లా
పద్విషయంబుగా హృదయభావ మసద్విషయస్పృశంబుగా. 29

గీ. తనర సంస్కృతమున వినిపింతు వన్నను పృథ్వితనయ సంశయింపవచ్చు
భాష సంస్కృతంబు బ్రాహ్మణభాష యీ రాక్ష సేశ్వరుండు బ్రాహ్మణుండు.

ఉ. చేకొని నేను చెప్పనది చెప్పఁగ యోగ్యతమంబు మైథిలీ
ప్రాకృత మద్ది మానవులభాష యయోధ్యకుఁ బుట్టువట్ల నీ
ప్రాకృతభాషయే మివుల వాడుక నున్నది దాని విన్నచో
శ్రీ కమలాయతాక్షియగు సీత మనస్సు ప్రసన్నమయ్యెడున్.

గీ. లంకలో నున్నదగు ననలంబు నన్నెఱుంగకయ నిద్రపోవుదురు దితిజాంగ
నలు మహోదేవి దుఃఖమగ్న మఱి చెట్టుక్రిందనిలుచున్న యదియు నిద్రింపలేక.

వ. అని యంజనాసూనుండు రసవిహీనప్రకృతులకు నిద్రామాంద్యంబు సంఘటిం
చునదియు రసారామ విహరణశీలురకు నధిక జాగ్రదవస్థా సంధాయకంబును
నగు కంఠస్వరంబునుగూడ జోడించి వృక్షశాఖాంతర్లీనుండై సవ్వడి యేదో
దూరమునుండి మరుత్తరంగములపైఁ బయనించు చున్నట్లుగా నిట్లువచించె.33

మత్తకోకిలలు

తమ్మిచుట్టవు వంగసంబున ధారుణీశుల శీలముల్
పమ్మి ధర్మపుబొడ్డు లందరు భావవేదులు సంయముల్
నెమ్మి ధర్మము నేలయందున విల్వఁబెట్టిన కంబముల్
సమ్ముఖంబున వచ్చి నిల్చిన సర్వపుణ్య మయాకృతుల్. 34

సేవయొక్క స్వరూప మిట్లని చెప్పిచూపె దిలీప రా
జీవియొక్క స్వరూప మిట్లని యేర్పరించె రఘుండు తాఁ
బూవు తావియుఁబోలె స్త్రీయును బూరుషుం డని తానజుం
డీ విధంబున వారు లక్ష్యము లేర్పరించిరి ధాత్రిలో. 35

వ. అని యాంజనేయుండు కోకిలాకంఠంబున రాఘవవృత్తంబు ద్విరావృత్తంబుగాఁ
బాడిన జానకీదేవి దుఃఖంబులోఁతులనుండి న్మృతిజలంబు త్రవ్వికొని యా
నీరు కన్నులం దుబుకగా నలుదెసలు పరికించి సవ్వడి మింటిదెసనుండి వచ్చు
చుండెనని తెలిసికొని గంధర్వగానం బనుచు రావణుని మొఱంగి యెవ్వరో
తనయందు దయచూపుచున్నారని యనుకొని సత్పురుష కథాశ్రవణసంజాత
రోమహర్షణంబుగా నున్న నాసవ్వడి మరల వినిపింప నారంభించె.

మత్తకోకిల

సత్యవాక్పరిపాలనంబున సాధులక్ష్యము కూర్చినా
సత్యకల్పుఁడు సాధువార్జవశాలి వంక్తిరథుండు తా

నిత్యవస్తుహృదంతరాళుఁడు నీరజాతవిలోచనా
పత్యుఁడూర్జితపుణ్యుఁ డాధ్యుఁడు ప్రౌఢధర్మమయుండునై.

సీ. వాజిమంతుఁడు నిత్యయాజి వారణఘటావంతుఁ డుద్భటయోధవంతుఁ డతఁడు
బుద్ధిమంతుఁడు ధర్మబుద్ధి శాంతదయాదిమంతుఁ డాగూఁకళావంతుఁ డతఁడు
అతని భార్యలు ముప్పురందులోఁ గౌసల్య బాలరాఘవుతల్లి పట్టమహిషి
మఱి నీలకల్హారమాలికాధృత కాంతి డోలికాకృతి మేనిడాలువాఁడు
గీ. కౌసలేయుఁడుచినవాఁడె గాధికొడుకు తెల్వినివ్వరిముల్లగొఁ దేలినాఁగు
పారధనుశ్చేత్తయైనాఁడు వరశురామ కలుషిత భ్రూచ్ఛటాగ్నికి నిలచినాఁడు. 38

శా. నాయన్నా! యిది యేమి న్యాయమని యన్నాఁడల్ల తా వచ్చికై
కేయీ సూనుఁడు తమ్మునిం గరుణసాకెన్ స్వామి బంగారుపా
దాయుగ్మంబు నొసంగి యాయనకు సైదో డన్నచోఁగానఁదో
డై యేతెంచు సుమిత్ర పెద్దకొడుకేయా యెంతయో చూపెడున్.

గీ. ,,వఁడుకిష్కింధలో రామునెఱిఁగినాఁడొ ఎవఁడు జానకి లంకలో నెఱిఁగినాఁడొ
వారి యిర్వురి ప్రేమను వాఁడె యెఱుఁగు వాని కీరితి సర్వకాలాన వెలసి. 40

ఉ. బంధుర పావభావనుఁడు పాలసుఁడాశరరాజు మైథిలిన్
సింధురయానఁ దొంగిలినఁ జేరిరి రాముఁడు లక్ష్మణుండు కి
ష్కింధకుఁ దత్ప్రరాధిపతిఁ గీశజగత్ప్రభు వాలి నొక్కబా
ణాంధువునందు ముంచి ప్రభువై మఱి తేల్చుచు వావితమ్మునిన్.

గీ. వాలి జగదేక జయభుజశాలి శీల వంతుఁ దమ్ముని సుగ్రీవుఁ బాఱఁద్రోలె
వానిఁ జేపట్టి రాముఁడు వాలి నొక్క కోల జగదద్భుతంబుగాఁ గూలనేసె.

ఉ. గ్రీవయు శీర్షమెల్ల నిఱికించిన కుక్షిగలాఁడు దానవుం
డావల రామలక్ష్మణుల హస్తగ ఖడ్గ నికృత్తదేహాఁడై
ధీ విభవాబ్ధితో మఱియుఁ దెల్పెను జండతరాజ్ఞతోడ సు
గ్రీవునితోడ మైత్రిపొనరింపు మటంచు నిలింపమూర్తియై. 43

మ. రుమ సుగ్రీవునిభార్య వాలి యతిధీరుం డాత్మలోఁ దూలి యు
క్రమమార్గంబున నామెఁ గైవసముగా గైకొన్న రూక్షోగ్ర వి
క్రమ వారాన్నిధి రామచంద్రుఁడు సమారంభించె నిప్పించె రా
జ్యము సుగ్రీవునకున్ దయామధుర సాహార్దాంబువారాశికిన్. 44

ఉ. ఆవల నాకపృష్ఠమునయం దొఆవుల్ మెఱవుల్ కృతజ్ఞతా
భావ నిదాన లోకములు ప్రౌఢ సుఖాలయముల్ వెలంగినన్
శ్రీ విలసత్ప్రభా వరవశీకృత చిత్తుఁడు పొల్చు నందు సు
గ్రీవుఁడు రామకార్యకృతి కేవల భావవరాత్పరుం డొగిన్. 45

ఉ. శ్రీజాగ్రత్పటు సర్వకార్యరచనా చిత్తుండు సంభోధి లం
ఘా జంఘాలుఁడు సర్వదానవజగ త్కంఠ వ్రతాపాహి బా

పోజిష్ణు ప్రథమానమూర్తి రఘురామాబద్ధ మైత్రీమతి
శ్రీ జీర్ణత్సకలాంగుఁడై పొలుచు సుగ్రీవుం డహోరాత్రముల్.

క. అది నాల్గు నెలలు జొగై నది రాఘవబాణవహ్ని వలువెక్కిన యం
బుద సంతానవ్యాజాస్పద మయి దమ్ముకొని ధూమపటలియుఁ దఱుచై. 47

మ. ఒకసుగ్రీవుండె తా నెఱుంగును కపివ్యూహావమాణంబు శై
ల కదంబంబులు సాగరవ్రతతి మాలాద్వీపముల్ దేవి దే
నికి నే యే కపిజాతి యుండునొకొ వచ్చెన్ వార్త మూర్తాగ్నులై
న కపిశ్రేష్ఠ లనంతసంఖ్యలు ననంతన్ నిండి యేతేరఁగాన్. 48

ఉ. ఆ కపిరా జెఱుంగు సకలావని దేశము లంగుళాంగుళం
బే కడ నెట్టి పట్టణము నేకడ నెట్టి గిరీంద్రసంచయం
బే కడ నెట్టి వాహినులు నెల్లనుజెప్పి కపీంద్రసంతతిన్
వే కడలందు నార్గిటను వెక్కసమై కపిరాజిఁ బంచినన్. 49

ఉ. చేరి త్రివిక్రమాకృతిని చెందినయప్పుడు స్వామి స్వామి ము
మ్మారు ప్రదక్షిణించిన ఘుమంఘుమ దుర్జ్వలశౌర్యశాలు లం
బోరుహమిత్రమండలము ముట్టెడువార్ధరిలంఘనంబులన్
వారిని దక్షిణాదిశకుఁ బంపెను రా జవనీసుతం గనన్.

ఉ. మాదృశమైనయట్టి కపిమండలి మండల బద్ధకోటి మా
లాదృతి వైభవం బెసఁగు లాంగలి శాత్రవధాత్రి కర్షకుం
డాదటఁ బంపఁగా నిటకు నంబుధి దాఁటితి నూఱుయోజనా
లీదితి నాకసంబు విరియించిన చేతులఁ గుంచు మారులన్. 51

సీ. మాతృదేవీ నమాజ్ఞాతీర్థ సుస్నాత వితతానుజుండు వేల్పుబువ్వ
కనుగొన్న యట్లుగా గనుగొంటి జానకీదేవి గవేషణాతీర్థఫలము
పరమయాజ్ఞికులు నిర్భరమహోచ్ఛందోవ తారంబు గాయత్రిఁ దత్ప్రమూర్తిఁ
గనుఁగొన్నయట్లుగాఁ గనుగొంటి జానకీదేవి శ్రీరఘురాము ధీవదంబు
గీ. కవి మహర్షి తపోగ్ని చేఁ క్రాఁగి క్రాఁగి సర్వతేజఃఫలంబు రసంబు తుదకు
జూచినట్లుగఁ జూతిచి క్షోణిజాతఁజారితార్థ్యంబు జన్మకు సంఘటింప. 52

మ. కృతసంకల్పుండు సాధుసత్తముఁడు సుగ్రీవుండు నానాదిశా
గత శాఖామృగరాజరాజి సుతపఃకళ్యాణవారాశి యూ
ర్జిత మార్తాండ మహోన్నవాయ సుమహాశ్మిదీపితాకాశ రం
జిత తీవ్రాంశువితానకల్పిత జగత్ క్షేమంబు నయ్యెన్ మఱిన్. 53

వ. అనినంతఁ బులకితతమూలత బాష్పపరిప్లుత జనకరాజదుహిత సర్వంబును విని
నంత శింశుపావృక్షాంతర్గతునిఁ దలయెత్తి యంజనాసూనునిగనినంత.

గీ. క్రూరదంష్ట్రాకరాళంబు ఘోరపింగ వర్ణలోచన భయదంబు పవివిఘాత
దీర్ణగాఢ గల్లాధఃప్రదేశగర్తమైన యొక భీకరాస్యంబు కానిపించె. 55

గీ. ఆవతిత ఘోరపుచ్ఛసర్పాళి వాల ముజ్జ్వల శ్యామలాంగము నుగ్రమూర్త్
బాధనఖఖడ్గ కుంతాభ బాహుయుగమునైన యొక భీకరాకృతి కానిపించె. 56

ఆ. వరమబుద్ధిమంతు బహుభీకరాకారుఁ బరమసత్త్వమూర్తిఁ బరమశూరుఁ
బరమ వాగ్మి మఱియుఁ బరమ మౌనాకారుఁ జూచెఁ జెట్టుమీఁద క్షోణిజాత.

ఆ. తెల్లనారచీర ధృతిఁ దాల్చునాతని వెల్లజన్నిదంబు వెలయువాని
బ్రహ్మచారివేష భాసురు వానరుఁ జూచెఁ జెట్టుమీఁద క్షోణిజాత. 58

గీ. శింశుపాశాఖ దగ్ధంబుసేయనట్టి వహ్నివన మెల్లయును భగ్నవఱుపనట్టి
ప్రళయ పవమాను విలయభావమఱు రుద్రుఁ జూచె శాఖాంతరంబున క్షోణిజాత.

ఉ. ఈ వినిపించినట్టిది మఱెవ్వరొ యీవయి మింటినుండి గీ
తావళి విన్పినారు తరువందున సీతనియున్కి వేళ కే
మో వినుదానితోడ పరిపోయిన దింతటి చిన్నకోఁతి వే
గావధిగాఁగ సాగరము నంబులు దూఁకునొ లేనిఱెక్కలై. 60

ఉ. కొమ్మను గానిపించెడిని ఘోరముఖంబగు కోఁతి కన్నులన్
నమ్మునొ కాక వీనులను నమ్మునొ సాగెడు దుష్టకాలమున్
నమ్మునొ గుండెలోనఁ జలనమ్మునటొండెడు నాపవెంబడిన్
నమ్మునొ ధారుణీసుతమనస్సు మన్ననున లేకయుండగా. 61

వ. తనకు నుంతదూరాన నిదురపోవుచున్న రాక్షసీచయంబును లెక్క పెట్టి వా
రెంతమందియో యంతమంది యుండగాఁ జూచి రావణుని మాయయేమో
యనియా భావంబు సప్రతిపత్తికంబుగాఁ బరిహరించి కనులు మూసి తెఱచి.

మ. కలలోఁగోఁతి గనంగ రాదనుచు వక్కాణింతు రార్యుల్ మహో
జ్జ్వల తేజోనిధి యీ ప్లవంగ మిదియున్ వాక్రుచ్చెఁ దానెట్టు ల
ట్టుల యైనన్ మఱి యిట్టి కోఁతియును గీడో కానిపింపం గలన్
గలకాదియ్యది కన్నులందెఱచి మేల్కొన్నాను నిక్కంబుగా. 62

చ. ఇది కలయే నిజంబుగనె యిచ్చట నెచ్చటనుండి వచ్చెడున్
బదినెలలే నెఱుంగుదును వానరవాసనలేదు తోఁటలో
నది వచియించెనేకద మహోంబుధి దాఁటితి వచ్చినానటం
చది మఱి యింక నేమి యని యాడును నమ్మఁగరానియప్పుడున్.

వ. ఇంక నా కోఁతి యచటనే యున్నదో వెడలిపోయినదో చూత మనుకొని మరలఁ
గనిపించునేమో యన్నభయంబున జానకి తలయెత్తి చూచుట మానుకొని
యిట్లు తలంచె. 65

గీ. అన్నిటికి సిద్ధమై యున్నయట్టి నాకున్నప్పు మిట్టిది రానవనరములేదు
రామభద్రుండు లంకకు రావలెనను నాదుకోర్కికల్పించుకొన్నదియు దీని. 66

క. నే నివుడు మేలుకొంటినొ లేవో నరియైన తెల్వి లేదో కలదో
మానస మొక్కం డదినిద్రాణముగాకుండ నున్నదశ యిట్టిదియే. 67

క. ఇది యొకస్థితి యీ స్థితిలో మదియును గన్నులును జెవులు మలసియ యుండున్
మది యెయ్యది యూహించునొ యది వినఁబడుఁ గానిపించు నఖిలము మదియై.

ఉ. వచ్చును రామచంద్రుఁ డని వాంఛయు నూహపానర్చి లోనినా
వచ్చుట కోఁతి కావలసివచ్చెను జెప్పఁగఁ గోఁతికోసమై
వచ్చెను కోఁతిరాజ్యమును వాలియు నాతని తమ్ముఁడక్కటా
యెచ్చటి కచ్చటే యదుకు లిన్నియు గొంతెమ కోరికల్ బడిన్.

శా. ఆశావ్యూహము మానసంబునకు నేనై యేమి కల్పించున
య్యో శాఖామృగముల్ ఘటిల్లు నటవీవ్యూహంబునం దందుచేఁ
గీశాధీశులు నాదిగాఁ జనెఁ గథా కేళివినోదంబునా
యాశాభావమె యీ కథాకృతిగ నేనై వింటిగంటిన్ మఱిన్.

క. ఒక లిప్తలో సహస్రపు శకలంబగు వేళనైనఁ జలియింపఁగ మా
నకయున్న దీ మనను తీరికగా నొక వేయికవుల సృష్టించుకొనున్. 71

క. కాదిది కలయే యైనన్ లేదిచ్చట నాకుఁ గీడు లేశంబయినన్
శ్రీదయితుఁడు రాఘవునకు నేదయిన ఘటించు నేమొ యెట్లోర్వఁగనౌ. 72

చ. ఎదురుగవచ్చి యీ దనుజుఁ డేమియుఁ జేయనులేక యేవియో
వదకములెత్తు నెన్నియని ప్రౌఢమనస్కుఁడు లక్ష్మణుండు తా
నిది యిది యిద్ది యిద్ది యని యేరువడన్ విడఁబర్చుకోఁగలం
డు దురితవేళ నెందునఁ బడున్ దెలియంగనురాదయేరికిన్. 73

ఉ. అన్నకుఁ దమ్ముఁడున్ మఱియు నన్నయె తమ్మున కిన్నివాళ్లు లే
యున్నది యున్కియో తెలియకున్నది నన్నునుబాసి వంతలో
నున్న మహామభావునకు నూర్మిళభర్త యొకండె వండివె
ట్ట న్నిలుపోవఁజేయను గడంక దిశాపరిరక్ష సేయఁగన్. 74

చ. అవగత సర్వసౌఖ్యుఁడయి యక్కట! కానలసంచరింపఁ గా
ళ్ళు వగిలి బీట్లు విచ్చినను లోపల నిందువనూనె పోయుదున్
గృపఁగలయట్టి లక్ష్మణున కీవనిసైతము వట్టె నక్కటా!
యపశకునంబు స్వామి చరణాగ్రపు వాపులు మోపుచేయునో. 75

చ. పతిచరణంబులే మృదుప్రవాళనిభంబులు సర్వభక్త సం
తతికృత తీవ్రచింతనపథంబున మిక్కిలి వేఁడి యెక్క సం
చితగతి నూనె రాచుచును జేలము చెంగున నేను వీతు నా
గతి యిటులయ్యె స్వామిపదకంజము లే దురవస్థఁ జిక్కెనో. 77

క. అయ్యో! స్వామి వదంబులె మయ్యేటి కృపీట శీతములు మునితవముల్
కయ్యలు కోసిన నాదగు వయ్యెదయొక్కటియె పాదవరిచర్య కగున్. 78

ఉ. అక్కడ స్వామి నే నిచట నంబుధి ఘోరతరంగసంతతుల్
నిక్కము గాఁగ మా నడుమ, నేను మనస్సున సృష్టిచేసికొం
చిక్కడ దెచ్చికొన్న కపి, యీ వివరీతవుటూహ వచ్చిన
న్నక్కడఁ జేర్చునా ప్రభువు నక్కటయిక్కడఁ దెచ్చి చేర్చునా!

గీ. ఇంక నీ రెండు నెలలలో యేము తిరిగి వత్తుమని యెంచుచుండును భరతమౌని
యిచట నొక్క ఛాయాగ్రాహి యినకులేశు నుక్కళించుచున్నాఁడన్న యూహాలేక.

శా. ఐపోవచ్చిన దేము వత్తుమని తా మా యూరి యాగ్నీధ్రులున్
వే పాణుల్ నవముండితమ్ములు శిరోవీథుల్బయిం జూరులై
యేపారంగనజూచుచుందురుగదా యెండన్‌కనుల్ మిర్రుగా
నై పైనందడియంగవస్త్రములు శీర్షాగ్రమ్ములం దొత్తుచున్. 80

ఉ. అత్తలు మువ్వురుం గనులయందున వత్తులు వేసికొం చహో
వత్తు మటంచు జూచెదరు వచ్చుట మాయది యిట్టులుండె నా
చిత్తము కోఁతియూహలను జేయుచు నున్నది యింటియొద్ద మా
యత్తల కేమియైనదియొ యూ మఱుఁదుల్ మఱి యెట్టులుండిరో.

క. అక్కా నెల్లెండ్రము మే మొక్కెడ నుందుమని తండ్రి యూహించెను మా
యక్కకలదన్న ధైర్యము తక్కిన మువ్వురికి నిట్టిదశ పొందె నయో! 82

ఆ. మఱుఁది యయ్యె రాజు మాండవి రాణియో ననిన సంతసంబు నపుడె యుడిగె
నాదు చిన్ని చెల్లి నాకంటె సవ్వాసి యింతి యయ్యె వీరియిల్లువట్టి. 83

ఉ. ఆతల నెంతమందికిని నైనను వంత సహింపనయ్యెడున్
దాత సుమంత్రుఁ డొక్కరుఁడు ధారుణిజాత యిటయ్యెనం చనం
జేతమునందు నేమగునొ చెప్పఁగరానిది మామపోవఁగాఁ
దాత సుమంత్రుఁడా వదవి తాల్చెన యాతఁ డికెంతవందురున్.

వ. అని జాపకీదేవి యీ దుస్స్వప్నాగత సుఖభావనాలేశంబు కూడ నిదురపోవు
చున్న రాక్షసస్త్రీలు మేల్కొనుట చేత లోపించునేమో యన్న భయంబున
వారి వంకఁగాంచి వారు ప్రాతశ్శిశిర వాయు సంచారమున నాద మఱచి
నిద్రపోవుటలుగాంచి యాశ్వస్తయై యుండ శిరస్సువైని శింశుపావృక్షంబునఁ
గదలిన కదలికగానెఱింగి యిది స్వప్నంబుకాదు కాఁబోలు వానరం బెచటికో
లేచిపోవుచున్న దనుకొని. 85

ఆ. జంతులక్షణంబు జనములు తనవంకఁ జూచుచున్న వెఱ్ఱియేచు దాని
కందుచేతఁ జూడనట్లుగాఁ బోవలె నంచు సీత యతని నరయలేదు. 86

ఉ. కాని మనస్సులో మెదలఁగాదొడఁగెన్ గపి రామదూత యే
మో నిజమాడెనేమొ యతఁ డూర్జితకంధిని దాఁటగల్గు తే
జోనిధితాల్ది యౌటయును జొప్పడు నేమొ కపుల్ గళద్రిపుల్
గా నిజ మెప్పుడో వినినకైవడి మన్నది భూమిజాతకున్. 87

మ. విపులంబై వినిపించె నంతకథ కల్పింపంగ నెట్లోనొ యీ
కపి యాథార్థ్యమె చెప్పె నింతకును శాఖాదేశమందుండి యీ
విపులాదేశము చేరునొక్కొ పెఱ యుర్వీజంబునం దేగునో
యిపుడే తేలునుగాదె వాఁడయినఁ దానేతెంచు నా ముందటన్.

గీ. కడలిపైనుండి చల్లనిగాలి వచ్చెఁ జెట్లబోదల నడుము దూసికొను వేగి
చెట్లకొమ్మలయందు రాచికొనురాగి చిన్నపూవుల తావి వాసించు భోగి. 89

చ. పదినెలలయ్యె నీ శిశిరవాయు వయోమయ గాఢకోట్ట కు
ద్యదశన సాహసక్రియకు నంజిలిఁజొచ్చిన జాడలేద యొ
ప్పిదముగ వచ్చుచే ప్రళయపీరుఁడు నా జనుదెంచె భూజ నం
వద నొగి నుద్ధరించు సహమాన గుణేతర తీవ్రవేగుఁడై. 90

వ. అంత చెట్టెట్లు దిగెనో యెట్లు వచ్చెనో తెలియక యా గాలిలో నుండి
పుట్టికొనివచ్చినట్లు సీతముందట నంజనాసూనుండు నిలిచి యుండుట నామె
చూచె. 91

గీ. వడములు మూటకట్టినవగిది నుండె మొగమునను దైన్యభావంబు ముమ్మరింప
నేలఁజూగిలఁబడి యవనీతనూజ కల్ల దూరాన నిలిచి యిట్లనియె నతఁడు. 92

ఉ. నే నొక స్త్రీజగన్నవమణిన్ వెదకంగను సంచరించు చు
న్నా నిది దక్షిణాశ లలనాజనమౌళిమణీ! మఱందుచే
నూనినకోర్కి ని న్నడుగుచుంటిని దవ్వయినన్ క్షమింపవే
దీనతరాన్యవారిజవతీ! యువతీజనమౌళి మండనా! 93

చ. తతమధురాకృతీ! శతవిధాల వశిష్ఠనివీడు నా యరుం
ధతి వనుకొందుఁ గానియెడ నాకజగత్పతిఁ గోపగించి వ
చ్చితి వనుకొందు నీవల శచీసతి వద్దియుఁ గాద యేనియున్
జ్యాతవగు రోహిణీసతి వొకో శశిఁబాసిన వాడునూ వెడున్. 94

శా. స్వాహాదేవివొ యగ్నిదేవుని శిఖాసామ్రాజ్యముంబాసి యీ
దేహం బూని చరింపవచ్చితివి భూదేవీనవీనాకృతీ!
మాహాత్మ్యంబును జూడ ఖేచరసతీమంజు ప్రథాదీప్తి సం
దేహంబయ్యెడి మింటనుండి దిగివత్తే! తృప్తచిత్తాకృతీ! 95

క. సావిత్రి వన్న నా పతి దైవత మేనాఁడొ పాసె ధాత్రిన్ దల్లీ!
నీ వెవరవమ్మ, త్వత్పద సేవా పర్యాప్తిఁ గాంచెఁ జిత్తము నాకున్. 96

చ. ఆదియును గాక నా సుకృతమంతయుఁ బండినయట్టి సీతవో
నదమలవక్రచాపభుజశాలి మఱిన్ రఘురాము భార్యవో
విదిశలయందు దిక్కులఁ గపిప్రభుడే పరిపూతమూర్తికై
వెదకఁగఁ బంచె సర్వకపివీరుల నాయమవైనఁ జెప్పవే. 97

వ. అని పింగాక్ష ప్రతీక్షాభావ పరిణమిత శ్వేతవర్ణుండు మూర్తిమద్దైన్య భావుండు సర్వాంగవిన్యాస వైఖరీవ్యంజిత వినయభావుండునై యున్న యతనింగాంచి సీత నిశితతరదృక్కాంతి ప్రసార యిట్లనియె.

క. నీవు నిజంబుగఁ గపి వేనా! వంచనఁగొలఁది వచ్చినావా కపివై
నీవు భయంకరమూర్తివి నీ వాక్కున మెత్తఁదనము నెగడును గాకన్. 99

ఆ. అనిన పొనుము కనుల నంబులు జొటజొట కార్చి యనియె తెప్పలార్చకుండ
జనని! నమ్ము నిట్లు శంకించుటకును దానవుల మాయ నెంత నవసినావొ.

ఉ. నేను నిజంబుగాఁ గపినె నిర్భరదుఃఖ పయోధిమగ్న! నా
యానన మింతభీకరము వొటకు నాకపిజాతి లక్షణం
బైనను వాగ్వినీతి మెఱయంగను బెద్దల సేవచేసి వి
జ్ఞానము కంటినో వినయసంగతి కంటినొ నే నెఱుంగకన్. 101

ఉ. ఆ యొకమాట చెప్పఁగద వమ్మ మఱిన్ రఘురాముభార్యవే
నా! యజనార్థలాంగల ముఖాగ్రధరా వివృతి ప్రసూతివే
నా! యల శైవచాపదళనాద్భుతకార్య ఫలాయితోర్మివే
నా! యవునన్న జన్మ చరితార్థముగాఁ దలపోసికొందునే.

వ. అనిన హృదయగతాధిక ప్రశ్రయయు ముఖప్రకటితాల్ప విశ్వాసయునై కించి దధరవక్రభావద్యోతకంబుగా సూచీదృశాకాంతిప్రసారం బతని కన్నులలోఁ బొడు చుచున్నట్లతని యాత్మ లోఁతులను త్రవ్వుచున్నట్లుగా నిట్లనియె. 103

క. అవు నేను రాము భార్యనె యవు రాఘవధర్మపత్ని నవుదున యా చా
పి వనిత నా వనవాసి కులవధువు నాధర్మ వీరు లలవనువించే. 104

క. మఱి యేమి కావలయునని తరుణీమణి కొంత కొంత దయ గలయట్లం
బురుషోనన సుంత వెడవి విఱుపును దగ్గించి మఱియు వినిపించెఁదగన్. 105

చ. కుశలి దయాపయోధి రథకుంజర రాజితవాజిమంతుఁ డా
ర్తశితశరణ్యుఁ డుజ్జ్వలధురా ఋజుభారతి వాజిమేధి యా
దశరథరాజుకోడలను దన్నయనాంబుజ పేళికాంతి నా
ప్రశమితవైరిబిడ్డ రఘురాముఁడు కోమలచావ విద్యుఁడై. 106

చ. జనకుని యింటినుండి శివచావగుణధ్వనివెంట సాగి వ
చ్చిన ననుఁజూచి మామ కనుచెందిన తమ్మితనంబుతోన సా
గిన నవకేసరాళిఁ దులకించిన చూపులలోన నేను సా
గిన మఱి యొక్కతండ్రిదగు గేహము చేరుట యయ్యె మక్కువై.

ఉ. చెల్లుట లేద పట్టమహిషీత్వము నత్తకు నంతమంచి దా
తల్లి మఱేన యీ యువనిధంబులఁ గోడలు పెద్ద నాదెనం
జెల్లిన దల్ల పట్టమహిషీత్వము నత్తకుఁ గొవ్వలోని లే
మల్లెను ద్వాదశంబులు సమల్ చనె నాగతి నాకు నచ్చటన్. 108

ఉ. నావతి యిట్టివాఁడ యనినన్ వినీ వనె దట్టివాఁ డటం
చా వెద బిడ్డయందలి దయన్ యువరాజును జేయనెంచె ధా
త్రీవతి మామ, యంతటను రేగినదాగక కుమ్మలోని దే
దో పొగరాఁజిరాఁజి పయి నువ్వని యూఁదిన దగ్గిమంటలై. 109

ఉ. ఆయమ పిన్నయత్తయనఁ బ్రాణములోవలి ప్రాణమల్ల కై
కేయి యనంగ మామకును గేరడమై యెవుడో వరద్వయం
బాయన యిత్తునం చనెనఁటవ్వడు వట్టెను బ్రహ్మవట్టు నో
హో యువరాజుగా భరతుఁ డూర్విడిపోవలె రామచంద్రుఁడున్.

క. కను మూయద యన్నంబును
తినద తలము దువ్వుకోదు తెలిమోసిన చీ
రను దాల్చి కోపగృహమున
ననబోఁడియు ముసుగుదన్నినది పట్టదలన్. 111

శా. నేఁగానీ మఱి రామచంద్రుఁడునుగానీ యన్న నాయత్తకున్
మా గారాములు జీవగఱ్ఱలయినన్ మా భాగ్యమాలాటిదో
తాఁగాలం బటువంటిదో జరిగెఁ జెంతన్ లేఁడు గ్రామంబులో
వ్రేఁగై చిన్నమఱుంది యింతకు నమర్చెన్ దైవమారీతిగా. 112

ఉ. ఆవయి సాగినట్టి కథయంతయు బంగరువంటచేను ధా
త్రీవతి పుత్రజీవనుఁ డధిష్ఠిత నిర్మలసత్యవాచుఁడున్
వే పితృవాక్య సర్వవదవీ వరిపాలనమూర్తి పెద్ద బి
డ్డై పినబిడ్డయౌ భరతుఁడన్నయె యాతని కంటిపావయై. 113

శా. నన్నుం దాఁ దను నేను వీడి మనుటన్నం జూడ నీలాగు తో
డ నే వత్తునటన్నఁగా దనుచుఁ గోట్వారంబు గావించె మా
కన్నన్ ముందుగ సిద్ధమయ్యెను జడల్ కట్టించుకో మఱ్ఱివెన్
జున్నుంబాల సుమిత్రబిడ్డ వెనఁగొంచున్ స్వామివచ్చెన్ మమున్. 114

క. పదుమూడేండ్లు విహారాస్పదమై గడపితిమి యటవి సంతతియందున్
ముది తబిసిముగుద లుబుసులఁ బొదలిన రేల్పొద్దు నాకుఁ బోవదు సుమ్మీ.

ఉ. రాజత శాతకుంభ మణిరాజిత దేహముతోడి లేడి రూ
పై జయమందె నా కనులపై ననురేంద్రుఁడు దొంగయై వరి
వ్రాజక రూపధారియయి వచ్చి ననుం గొనితెచ్చెఁ బర్ణశా
లాజిర మల్లవాని వికటాంక వదంబుల గొడ్లత్రొక్కిడై. 116

వ. నేను శ్రీరామచంద్రుని భార్యనే యనిన. 117

ఆ. హనుమ సంతసించె నవనీతనూఁకు నమరినట్టి ప్రశయమ్మువలనఁ
జివరికథను దాను చెప్పినయట్లుగా భూమిజాత చెప్పె మొదటి కథను. 118

గీ. హనుమనంతోషముంజెందెనాత్మయందు నధికమైన యాయమప్రశయం బెఱింగి
సాగి యింకఁ దక్కిన కథాసాగరంబు కలసి యొందుట యన్నట్లు కానిపించి.

వ. అంత హనూమంతుండు తిరిగి సాష్టాంగ నమస్కృతి చేసి. 120

క. తల్లీ! నినుఁ గనుగొంటిని తల్లీ! కనుఁగొంటి నిన్నుఁ దరుణాంభో భృ
ద్వల్లీ దేహుఁడు రాముఁడు తల్లీ! సుఖియై చరించుఁ దాఁ జెప్పఁమనెన్. 121

ఆ. అట్లు తిరిగివచ్చి యన్నయుఁదమ్ముఁడు నీవు లేక బోసిపోవుచున్న
వర్ణశాల చూచి వదిదిక్కులందునఁ బిలిచి పిలిచి గొంతు లెలుఁగురాయ. 122

గీ. తల్లి నినుఁ జూచినప్పుడు తనసుఖంబు తోడి యున్కినిఁ జెప్పఁమన్నాఁడు మఱుఁది
కడఁగిమెవ్వాఁడు మఱుఁదిమీకన్నముందు జడలుకట్టించుకొనెనొ శీర్షక మతండు.

ఉ. పక్షులునున్ మృగంబులును భాషను నేర్వని వోట ముట్టియల్
దక్షిణదిక్కుగా నిలిచి దానవుపోయిన యాశ చెప్పఁగా
నక్షయశౌర్యు లిద్దఱును నా దెసగాఁ జని కొంతమేరలోఁ
బక్షివతిన్ జటాయువును బ్రాణము నిల్పుకొనంగఁ జూచుచున్.

క. నీ కోమలి వైదేహిని రాకాసుల తోఁడువాడు రావణుఁడు మఱిం
గైకొని చన్నాఁడంచును నా కొంచెము చెవిని వేసి ప్రాణముపాసెన్. 125

వ. అని వినినంత జానకీదేవి చిన్ని యెలుంగునఁ దాతాయని యురక స్రవించుచున్న
బాష్పంబులు మాసినచీరఁ దుడుచుకో సుంత వంగినవేళ నాంజనేయుండు మఱి
కొంత దగ్గఱకు రాగా దుఃఖం బంతలో నంతర్హితంబై యామె యిట్లనియె. 126

ఉ. వీక ననేకముల్ కృతకవేషములున్ ధరియింతు వీవు న
జ్ఞాకలు వెట్టెదీవు విధురంబును ధూర్తము నీదు వర్తనం
బాక యెఱుంగకుండఁ జెఱలాడెదు నాడెదు నీకుఁ గాని నా
వాకిట నేమియుం గఁ వచ్చెడి దింతయులేదు దానవా! 127

క. అని సీత చదికిలంబడి కనుఁగొలకుల నీరు తారకల చుట్టును గెం
పునుగాఁ బునుగార్చిన చిక్కని గంబుర బిళ్ళవోలెఁ గందళితముగా. 128

ఉ. ఈయమ భూమిసంభవ మహీగతసర్వవరీమళంబు నీ
తోయజలోచనావమన తూర్ణచరాణువితాననంభృతం
బై యెసలారు నీమె కనులందునఁ బార్థివవృత్తి మాని యం
భోయుతవృత్తికా విరియఁబూచిన మల్లియతావి యొప్పెడిన్. 129

వ. అని యంజనాసూనుఁ డనుకొంచు మఱుల నామె తన్ను రావణునిగా భావిం
చుటకు నిశ్చయించుచున్న జానకి మఱుల నిట్లనియె.

గీ. అవుడు నన్యాసివేషంబు నివుడు బ్రహ్మచారివేషంబు నేటికి సాధువేష
మూనెద వసాధువై నీదునూహలోన సాధువులు ప్రశయార్హులౌ చదురుకాదె.

ఉ. ఏటికి సాధుభావము వహింవవు ప్రశయభావసాధువున్
మాటికిఁ గైతవంబయిన మార్గము వేరికిఁ గిట్టుబాటు కా
దేటికిఁ దీయఁగోటికిని నీడ్కును లాగెడు మంకుదున్న ము
మ్మాటికి దానవత్వ మిది మంచిని తేదు సుమీ నిజంబుగా. 132

ఉ. శ్రీత్రముగాద యీ కుటిలశేముషి దీనిని బూనివేలినన్
గోత్ర సమూల నాశకము కుంఠెన కత్తియ నారకాగ్నికిన్
బాత్రముకాద యీ మనను బ్రహ్మకులానకు దీనిలో నిహో
ముత్రఫలంబు లన్న ద్వయముం గనిపింవద యెంతచూచినన్. 133

గీ. ఓయి! రావణ! విడువుమీయీయతనము నన్నుందాఁకితివేనియు నలువదులుగ
వ్రయ్యలగునుమ్ము నీదుశిరమ్ము లచటుకదలియడుగును వేయకుముదితిజేంద్ర!

క. కోయించుకొనుము తిను మీ కాయము ఏల దనను జలదకాంతి శరీరుం
డాయన రాకయు కూరగ వేయించుము నీవు మంచివేసంగిలోనన్. 135

శా. నా యాజ్ఞంబడి నాభిలగ్నవవమానం బాఁగి పోవుంజుమీ
నీ యింకొక్కఁడు నంగవేసితివయేనిన్ మద్వచఃపాటిమై
యాయుర్దాయము చెల్లిపోవుఁజుమి యభ్యస్తంబుగా గొంతులో
వా యూచ్ఛ్వాసము సాగనిష్టవడుమీ వల్లద్దురాశాభ్రమీ! 136

వ. కొండమీఁద వానకురిసి వెలసిన తరువాత జాతివగుళ్ళలో నిలచిన నీరు వర్షా
ధిక్యముం జెప్పనట్లు సామీరి ముఖగత వవిఘాతంవు వల్లంబున నిలచిన యతని
బాష్పంబులు సీతకుఁ దనకోపావేశంబు నిరూపింవఁ బరిచితరావణస్వభావమై
తార్ధ్యేళాకృత వికటాట్టహాస సమకాలప్రరోహ ద్దశకంధరంబులులేమియతఁడు
దానవుఁడు కామి భావించి యిట్లనియె. 137

శా. ఓయీ! నిక్కము రామదూత వవుదో యున్నట్లుగా నుండి కం
దోయి స్నీరము జార్చు చుంటివసురద్రోహంబుచే నా మన
స్సే యేదో యయినట్టు లున్నయది నాచేతంబు నిన్నమ్మెడున్
నీ యాకారము నీదు సంచలనమున్ విక్కం బవిశ్వాస్యముల్. 138

ఉ. ఇంకను నాకునిద్ది కలయేయను భ్రాంతియు మాఱిపోద దుఃఖాంకము స్వప్నదృష్టమయినట్టి ప్లవంగము కాదు స్వప్నమున్
గింకరుఁడొదు రామునకు గేవలమున్ హృదయంబు నమ్మెడున్
జంకెడి మానసంబునకుఁ జాలదు నమ్మక మేమిసేయుదున్. 139

గీ. శఁవు రామదూతవేని నాకును నమ్మకంబు కలుగునట్లు కంజనేత్రు
మంజువక్తు ధర్మమంజూషికా గాత్రు నతని జెప్పమందు నరిసికొందు. 140

వ. అనిన నంజనానూనుండు పునఃపునఃప్రణామంబులుచేసి ప్రాంజలించి కోకనద గర్భకేసర సహోదరంబులయిన తన కేసరంబు లిరుచేతుల నెగడ్రువ్వి చేతు లల్లి యుంచి యిట్లనియె. 141

గీ. తొలుత నాదునెడఁదఁ దోఁచిన దానిని చెప్పఁచుంటి నమ్మ చిత్తగింపు
అతఁడు నీకుఁ దగున యతనికిఁ దగు దీవు నింత తగుట సృష్టినెందులేక.

క. ఆయనతోడ న్నిన్నెడఁ బాయించినవానియొక్క ప్రాణము దేహం
బీయెడ నొక్కటి యొక్కటి యాయెడఁబడి యుండునే సితాసితనేత్రా. 143

క. ఆతనిఁ జెప్పిన నింకొక రీతివి నినుఁ జెప్పఁటౌ సరీసృపమూర్తీ
నీ యాశీవిషరూపము నీ యిప్పటికోపమందు నే గనుగొంటిన్. 144

ఆ. పడతి సీత పాము పడగ శ్రీరాముండు తోఁక త్రొక్కినాఁడు దుష్టఁడసుర ఫణముమీఁది రత్నపటలికాంతులు కోటి చంద్రమండలమున సంచరించు. 145

సీ. హృదయకర్షణ నవాకృతి నల్లకలువ పూ వింటివానికిఁ బొరుగింటివాఁడు
చావవిద్యా మహోచతురత సురనదీ మృదుచూడునకుఁ దలమీఁదివాఁడు
ధర్మనిర్ణయ లసత్తాత్పర్యమునఁ ద్రయీ కోటి మంజులతులాకోటివాఁడు
పితృవాక్య పాలనాంచిత ధర్మమునకు నొక్కఁడు నవస్మృతికర్త కంజనేత్రు

ఆ. మంజుపక్షు ధర్మమంజూషికాగాత్రు నిట్టివాఁ డటుంచు నెట్లు చెప్ప
నీదుగుండె కతని నీడచేఁ దెలియునే యాతఁడెట్టివాఁడొ యద్దమునకు. 146

ఉ. ఆడినయట్టు లాడకయ యీ రఘురాముని పద్మనాభులో
మూఁడయినట్టి కాలములఁ బుట్టినయట్టి మహోకవీశ్వరుల్
పాడిననైనఁ జాలవు ప్రపా మధురాకృతి తర్షితాళికిన్
గోడి సుదర్శనంబు రిపుకుంజర కుంభవిపాటనక్రియన్. 147

చ. అతని స్వరూపముందెలియ నా వెదతమ్ముని స్వామి చూచు వ
ద్ధతి గనుగొన్నచోఁ దెలియుఁ దమ్ముఁడు తాఁదనయంతవాఁడు ని
శ్చితముగఁ జెప్పనైనఁ బయిచేయి యటన్నను నొప్పె తమ్మునిం
బతి వసివాఁడటన్న యతి వత్సలభావముతోడ గాంచెడున్. 148

ఉ. అన్నిటికంటెఁ బుత్రమయినట్టిది స్వామి మొగంబు చూచు చు
న్న న్నయనంబు వేఱువలనన్ మలయించుకొనంగ లేమ యా
చెన్నుననే రమించెదమ చిత్తములోఁ దిరుగుళ్ళుపొందు చా
యున్నది యున్నిగాఁ దెలియకుండఁగ నెవ్వరో చెప్పనంతకున్. 149

చ. నిజముగ నెప్డు మోమునను నృత్యముసేయును మందహాస మ
క్కజముగ స్వామి కోపపుముఖంబున నైతము చిన్న నవ్వు చి
న్నె జిలుఁగు మాసిపోదు కననే యగుఁ జెక్కిలియున్ నవాధరం
బుఁ జిబుకముం బొసంగికొని పొందిన కూరువు పోసరమ్మయై. 150

చ. మఱియు నొకండు చెప్పెదను మావనాథుని బాహాయుగ్మ మ
బ్బురముగ జానుయుగ్మమును ముట్టును చాచినవ్రేళ్ళయంచులన్
గరమునఁ జూపదండమును గైకొని వ్రేల్తుదలన్ గుణంబు భా
స్వరముగ మ్రోయఁజేయఁగ వివంచిక మీఁదెడునట్లు కన్పడున్. 151

చ. కినుకయు దుఃఖమున్ వదలి కేవలమున్ దయతోడఁ జూడు మె
వ్వని తలమీఁద గాలునిచి వచ్చితినో యిట కట్టి నేను నా
దనుజుడఁ నౌదు నమ్మ వనితాజనతామణి! నేను రామ దూ
తను జనుదెంచితిం బతియుఁ ద్వత్స్థితి యెట్టిదొచూచిరమ్మనన్. 152

చ. మనసున శంకదక్కి రఘుమండనుదూతగ నమ్ముమమ్మన
న్నును శతయోజనంబులును నూల్కొని వార్ధిని దాఁటివచ్చితిన్
నినుఁగన రాముడున్నిభృత నీరజ ముక్త దళాభిరామలో
చనుడును దప్తదేహుఁడు నిశాసమయంబు లెఱుంగకుండెడున్.

చ. నను రఘురాముదూత నని నమ్ముము దానవలోకహింత న
న్నును రఘురాముదూతనుగ నూల్కొను మా యతిలోకశీలుఁడై
చనియెడునట్టి నీ చరణసారసభక్తుఁడు లక్ష్మణుండు నీ
కనిచె నమస్కృతుల్ విరచితాంజలి బద్ధుఁడు స్వీకరింపవే. 154

చ. దొరయగు రామచంద్రునకు దూతగ వచ్చితి నన్ను నమ్ము ని
ర్భరగతిఁ జూచిపోవుటకు వచ్చితి నిన్నును సర్వలోక వా
నరపతి సూర్యసూతి చరణంబుల సాఁగిలి మ్రొక్కి నమ్ము ని
ర్భర కరుణారసాభినవ వారినిధీ! దయతో గ్రహింపవే. 155

ఉ. ఈ రఘురాముదూత రచియించు శిరస్సులి ధాత్రిమోపి యం
భోరుహసంభవుండు తన మోమును భీకరముం బొనర్చు ని
ష్కారణ వైరభావమును గర్మముగాఁ దలపోసికొంచు నం
భోరుహపత్రనేత్ర! దయఁబూనవె శ్రీ రఘురామగేహినీ! 156

గీ. నన్ను నమ్మె స్వామి నమ్మవే నీవును జలధి దాఁటు టింత సఫలముగను
నీ శిరస్సుతోడ నెఱుగితినో స్వామి కా శిరస్సె నేల వాన్చి యుంటి. 157

శా. నీ విశ్వాసముగల్గె స్వామికిని నే యీ యస్మదాస్యంబునం
దా విశ్వాస మదేలకల్గదె మదంబా! నీకు, మార్గంబునన్
నే వంచించిన నాగమాత కరుణాహీనంబుగాఁ జూచెనా
దేవీ! నిక్కము రామదూతను జుమీ దిక్కాలసర్వంబునన్. 158

ఉ. రామునివార్తవిన్నపుడు రాజనిభానన! యొక్కదీని కే
యీ మృదువృత్తి మీ దెన వహించుటకే మఱి జన్మయెత్తి నా
నేమొ యటంచు నెంచితిన యివ్వు సహంకృతి యద్దియేమమీ
రామునిదూత నేను రఘురాముని గేహినికిన్ నమస్కృతుల్. 159

క. రాముండు కుశలం బడిగెను రాముని తమ్ముండు మఱఁది వ్రణమిల్లెను శ్రీ
రామసఖుఁడు సుగ్రీవుఁడు కైమోడ్పులు చెల్పె నీకుఁ గళ్యాణాబ్ధీ! 160

క. నా యిటుల నేగి చెప్పఁగ నే యాలస్యంబు లంక యెల్ల రఘువతి
వ్యాయత బాహానిర్గత సాయకముల నంటుకొనెడు జానకి! కంటే. 161

సీ. చివురాకుతోడ నల్లవిపె వూరేకుతోఁ గెలసమ్ములాడు చెక్కిళులతోడి
స్మరువింటితోడఁ జందిరుపొడ్పుమింటితో మూదలకించు కన్నెమలతోడి
ఫణివేణతోడ ముమ్మొనవాలు డీలుతో మాల్కొన్నయట్టి వెన్నెనలితోడి
తొలిమీనతోడఁ జెంగలువ క్రొండాలుతో బీరమ్ము వెఱవు కన్పెడఁగుతోడి
గీ. శ్రీరఘూత్తము వదనవారిజము నీవు కొలదిదినములలోఁ జూడఁగలవు దేవి
దైత్యరాజపురీ మహాదహన శిఖలు కల్పనముచేయు సాంధ్యరాగంబులోన. 162

వ. అనిన జానకీదేవి యతనిమాట కూర్పునేర్పు నర్థసంగ్రహణంబు రమ్యభావ
సంధానశక్తియుఁ గ్రహించి తృప్తివడియుఁ బడక మెత్తని మాటలతో నోదార్చు
చున్నట్లు. 163

గీ. రాము నెచ్చటఁ గలిసితి రాము తమ్ము నెల్లిఱొంగితి వారికి నెట్లుజరిగెఁ
గపులతోడిదియగు సమాగమము నరుల వానరుల పొత్తు నెట్టిది వలుకుమీవు.

వ. శ్రీరామచంద్రుని శరీర సంస్థానంబెట్టిది యతని రూపమెట్టిది? లక్ష్మణునివె
ట్టివి ఊరు బాహులవైలక్షణ్యమెట్టిది వారి చిహ్నము లెట్టివి? 165

క. ఇది చెప్పమోయి నాయెద నొదిగిన సందియము లెల్ల నొడ్డిగిలంగా
నది యెంతవాగ్మివైనను మొదలి వెలుఁగుతెలియకున్న మోసముగాదే.

వ. అనిన హనుమ కనులుమూసికొని ధ్యానించి యంజలిబద్ధుండయి.

ఉ. ఇంకను నమ్మలేదు తనయెల్ల శరీరముచేత వారికిం
గింకరు సౌరవారియు భగీరథు నెట్టిలొ తొల్తనత్కృపా
కింకరు లౌ రసాకృతులు కేవలమూర్తులు తొల్తవెంతగా
శంకవహింతురో తుదిఁ బ్రసన్నతాల్తురు పేర్మినంతగా. 168

క. అనియొక్కింజను వేసెను జనకజలో శంకలేమి సంతనమందెన్
హనుమ రఘురామచంద్రుని బ్రణుతమహిమఁగూర్చి యిట్లు ప్రారంభించెన్. 170

ఉ. నాలుగువేదముల్ చదివినాఁడల యంగములాఱు నేర్చినాఁ
డోలి నధర్వవేదమున నుజ్జ్వలతం గడియించుచున్ ధనుఃం
కేలిఁ బరాక్రమంబు తలగీసి యెసంగుఁ బినాకికైన జం
ఘాలుఁడు ధర్మకార్యకృతి గల్పతరుప్రతిమాన మూర్తియున్.

చ. అతని మహస్సుచేత సకలావని రక్షిత యౌచు నక్కటా
యతనిని గాంచలేదు తనయక్షిగతంబగు శక్తిహీని పో

నతఁడొకఁడే నిశాపగమమంచు నెఱుంగని సూర్యదేవుఁడా
యతనిది తేజ మాడుటకు నల్పులు చాలరు సువ్వె జానకీ. 171

సీ. సుందరుఁ డతఁడు వెడందలొకన్నులు నతనిఁ జూచిన గుండెయందునుండి
త్రవ్వుక వచ్చునే తారుణ్య భావ వయఃపయోధి నవసీతాకృతీ! యె
దో గాలివంటిది దుఃఖతరంగమ్ము వికృతమౌ నానంద విధురవీచి
బహాయుగమ్ముల పుణ్యపరిపాక మాకార మూనివచ్చినవాఁడె తాను స్వామి
గీ. రూప దాక్షిణ్య సంపన్నుఁ డోపికమెయిఁ బృథ్వీసముండు బృహస్పతి విమలబుద్ధి
నలిఁ దురాసాహాఁడును సమజ్ఞావిశేష మందు నేమందు గుండెకామందు సామి.

ఆ. సర్వజీవలోక సంరక్షకుండును గాని స్వధర్మ రక్షకుండు వైని
లోకరక్షకుండు వీఁకఁ జాతుర్వర్ణ్య రక్షకుండు వృత్తరక్షకుండు.

ఉ. సువ్రతిలోక సువ్రత విశుద్ధి పరామృశబుద్ధి బ్రహ్మచ
ర్య వ్రతనిష్ఠ డార్జవ ధురామధురాకృతి బ్రాహ్మణార్చనా
తీవ్రమనస్కుఁ డచ్చనృపతి ప్రజనీతి వినీతుఁ డుగ్రశ
త్రుప్రజ కాలకూటము మరుత్తతి పోజనభావశుద్ధుఁడున్. 174

ఉ. త్రాత వినీతుఁడున్ మఱి వరంతపుఁడున్ యజురధ్వనీనుఁడున్
శ్రౌతియు సత్యనిర్మలవచస్కుఁడునున్ సువరీక్షితార్థ వా
చా తరణి ప్రధామతి రనన్ శ్రుతవంతుఁడు మంజుఘోషుఁ డ
స్వీతసమస్తశాస్త్రమతి వీరతగుప్తిగఁ గల్గుబుద్ధియున్. 175

సీ. వినతాతనూజుండు వెన యెక్కలు దిశాంత మవఘళించి వసించె నంసవీథి
పావఱేఁడును దోఁకపై నిల్చుచును ద్విరావృత్తిగాఁ జను బాహావృత్తియందు
నద్య ఉద్భవ పాంచజన్యంబు వఱులు కన్పింపగాఁ గంధరార్పితముగాఁగఁ
దనవదనంబు సుదర్శనంబుగ గూఢ జత్రువు రక్తలోచనము లొప్ప
గీ. దుందుభిన్వన సిత్ఫోషుఁ డిందువదనుఁడును నమవిభక్త సర్వాంగుఁడు నసితంపు
మేని వన్నియవాఁడు గంభీరమూర్తి రామచంద్రుఁడు విత్యవరాక్రముండు 176

వ. త్రిస్థిరుఁడు త్రివ్రలంబుఁడు త్ర్యున్నతుఁడు త్రితామ్రుఁడు త్రిస్నిగ్ధుఁడు నిత్యత్రిగం
భీరుఁడు త్రివలి త్ర్యవనతుఁడు చతుర్వ్యంగ్యుఁడు త్రిశీర్షవంతుఁడు చతుష్కలుఁడు
చతుర్లేఖుఁడు చతుష్కృవు చతుస్సముఁడు చతుర్దశ నమద్వంద్వుఁడు చతు
ర్దంష్ట్రుఁడు చతుర్గతి మహోష్మపానునాసుఁడు పంచస్నిగ్ధోష్మవంశవంతుఁడు దశ
వద్ముఁడు దశబృహత్కుఁడు త్రివ్యాప్తుఁడు ద్విశుక్లవంతుఁడు షడున్నతుఁడు
త్రిణత తనువు. 177

మ. హృదయాహ్లాదియు సత్యధర్మవరుఁడున్ శ్రీమంతుఁడున్ దేశకా
ల దశాభేద వివేకి భూవనయశీలన్ సంగ్రహోనుగ్రహో
ద్ధవవృత్తుండును మందహాస సముదంచన్మూర్తి లోకప్రియం
వదుఁడున్ రాముఁడు తాదృశుండు మఱియున్ ద్వైమాత్రుఁ డన్నింటనున్.

మ. అకలంకంబులు రెండు నిత్యములె బ్రహ్మజ్ఞానసంప్రాప్త ము
క్తికి, గాఢంబు నుపాసనా కలిత సిద్ధిప్రాప్తతన్నిత్య ము
క్తికిఁ, దానెంతటి దవ్వో యిద్దఱకు సందీపించు నా దవ్వు మ
స్తక కంపార్ధ్ర! శరద్వశక్షతరపక్షస్పాదు చంద్రాననా! 179

క. రాముఁడు సూర్యుండయినన్ సౌమిత్రియుఁ జంద్రమసుఁడునకదుహిత!యా
రాముఁడు గగనం బయినన్ సౌమిత్రియు వాయు వమ్మ జలజాప్తవధూ! 180

చ. మృడుఁడును నందియుం బటు సమిత్తతపోమయ మూర్తులౌచు న
య్యడవుల సంచరించుగతి నాయతకార్ముక కోటి దృష్టుల
య్యడవిని దూరదేశమున కంచిక! త్వద్విరహాతిలోక దీ
నుఁడు రఘురాముఁ డగ్రజునిమాల్కొని వచ్చెడి లక్ష్మణుండునున్.

గీ. అవిసె మొక్క నొకటి యాలంబనము చేసికొన్న తములపాకు చిన్ని తీవ
వోని రామచంద్రు భూమీసుతా! నేను చూచినాఁడనమ్మ సుందరాంగు. 182

చ. అరయఁగ సూర్యసూతి తనయాగ్రజుచేతను వారిచేత ని
ర్భరగతిఁ గోలుపోయినది భార్యను చాలక యీ సమస్తమౌ
ధరణిని నంగుళంబు తలదాచుకొనంగను మేర లేక యీ
దరువుగ నుండె నచ్చట మతంగమహామును కొండకొమ్ముపై.

క. ఆ వాలి వాని యనుచరులా వసుధాధరముచేర నశ్మాకృతులై
పోవుదు రను ముని తిట్టున వో విమలితవృత్త! యచట నున్కికివీలై. 184

చ. తొలుత నెవో భుజంగములు దూఁకుచు నున్నవి వెద్దచెట్ల కొ
మ్మల నని యెంచినార మనుమానము తీఱకపోయి చెట్ల సం
దులఁబడిఁ దొంగి చూచితిమి నూతన వార్షుక శారదాంబుదం
బులు జతగాఁ జరించెడిని మోహనకార్ముక యుగ్మకోటులన్. 185

శా. ఇం కేమున్నది వాలి వంచెనని తా నెంచెం దనుం జంప మీ
నాంకాకారుల మోములం గనిన ధైర్యం బన్నఁజింతించినన్
శంకాశంకువు పోయి రమ్మనిమె భాస్వత్ప్రాతి వన్నేను రా
మాంకక్ష్మాస్థలిఁజేరి సూర్యజ కథావ్యాహారముల్ చెప్పితిన్. 186

ఉ. ఇద్దఱు నా బుజాలపయి నెక్కఁగ నొక్క నిమేషమందునన్
దద్దయుఁ దెచ్చినాఁడను మతంగుని గుట్టకు సూర్యసూతితోఁ
బెద్దయు మైత్రిచేయు మవి వేఁడొకబంధుఁడు దైత్యరూపవున్
మొద్దు వచించెస్వామికినిమున్నది యెంతయు సౌనుకూలమై. 187

ఉ. మైత్రి యటన్నచో ధరణిమండలి నందఱు నేయలేరు స
త్పాత్రులు దేవతాకృతులు బంధురధర్మ వథానురక్తిలో
కత్రయ మందు నెందుఁ బొసకంగనురాని ప్రగాఢశేముషీ
చిత్రిత చిత్తవృత్తులయి చేయుదు రద్దియు శాశ్వతంబుగా. 188

ఉ. శ్రీవివృతుల్ మతంగగిరిశేఖరమందునఁ జోఁచె రాము ను
గ్రీవ నిబద్ధహోర్డ నిబిరీస మనోహర భావ శంసి మం
త్రావృతమైన వహ్నులు తదాగతమై విహరించు జ్వాలలన్
దేవి! యొకండు దాఁటె జలధిన్ ధరణీసుత నిన్నెఱుంగఁగన్. 189

ఉ. ఈ దెస జ్వాల యియ్యది మహీమహిళామహనీయగర్భమా!
ఆ దెసయొక్క జ్వాలఁవడి యాహుతియయ్యెను వాలి రాజ్యముం
జేదుకొనెన్ నరోజహితు చిన్నరిబిడ్డ రుమాసమేతుఁడై
యీ దెసజ్వాల యింక రచియించును రాము రమాసమేతునిన్.

చ. తొలువ దశాననుండు నినుఁ దోకొనివచ్చెడు వేళ మింటిలో
వల నగలెల్ల మూడ్చితివి వయ్యెద చింపితి మూఁటకట్టి యా
మలవయి జార్చి తీవు రఘుమండన గేహిని! మేము నవ్వ డా
మలవయి నుంటిమా నగలు మాదెస భద్రముగాఁగ నుండఁగా.

ఉ. మెల్లగ మాటలం గదిపి మీ సతివో యనుచున్ భవన్మహో
యల్లక భుగ్నచిత్తునకు నందు మతంగుని కొండమీఁద దూ
పిల్లెడు స్వామి కేన కనిపించితి వానిని దుఃఖచిత్తము
త్తుల్లముపొందె స్వామికిని మూసిన వానలఁ గల్వపూవునాన్. 192

క. నిను నేను గుర్తు పట్టితి ననఁగా శ్రీరామచంద్రు నాయల్లకభా
గనితరయోగ్యాకృతి మూర్తిని నిన్ గట్టించుకొంటిఁ దృప్తినిదానా! 193

గీ. ఇన్ని కోఁతులు లోకమందున్న వంచునన్న నమ్మగా వీలులేనన్ని కోఁతు
లొక్కటొకటి రాకాసుల నుక్కఱించు నొక్కటొక్కటి యీ ధాత్రి నువ్వలించు.

ఉ. కొండొక కోఁతిజాతి యిదిగో ధర యీనెను సైన్యమంచును
ద్దండ నఖోగ్ర ఖడ్గ వినిదారణ చండము దంతపీడనా
ఖండిత శౌర్యమంచు మఱి కాలు పురంబున కేగఁ గొందఱున్
గుండెలు బాదుకోవలయుఁ గొందఱురక్కసు లుక్కు వెక్కువన్. 195

వ. అంత సుగ్రీవుండు వాల్గదిక్కులకు యూథవతులతో ఁ గపిసైన్యంబులు వంపిం
చుచు భవదన్వేషణార్థంబు వదునార్వురు యూథవతుల దక్షిణదిశకు నిరూపించి
మాతో నిట్లనియె. 197

ఉ. మీ రతివేగవిక్రములు మీ రతిలోకమహత్త్వ సంయుతుల్
మీరు సమస్తదానవ సమీక సముత్త భుజాబలైక వి
స్తార వరాక్రమాంబుధులు సాధుశిరోమణులీర దక్షిణా
స్తార దిశాగవేషణకుఁ జాలుదు రుగ్రమతిప్రగల్భులై. 198

వ. మాకు వాలికుమారుం డంగదుండు కపిరాజ్యయువరాజు మహాసేనాధిపతి, అత
నికి శ్రీరామచంద్రునియందలి భక్తి యెట్టిదనగా మేము దక్షిణదిశాసర్వవిచ
యంబు చేసి యొక చీఁకటి గుహలోఁ దగుల్కొని యొక మహాయోగినిచేత

విముక్తులమై భవద్దర్శన నిరాశులమై తిరిగిపోవుటకంటె ప్రాయోపవేశంబునఁ
బ్రాణంబులు వాయుదు మనుకొనుచుండ నాతఁడు. 198

ఉ. ప్రాణము లెట్లు పోవువె ప్రాణము లేగకమున్ను రామభూ
జాని మనోహరాంగ మొకపారి కనుంగొనిపోవ బాధ లే
దే నిజ మంచు నాడెను మహేశ్వరి మా చమువందు సర్వసే
నానులు రామభక్తులయి నాశ మొనర్తురు లంకసర్వమున్. 200

వ. తల్లీ! వారల భక్తి యెట్టి దనగాఁ దత్కాలమందు మావిలాపంబులు విని జటా
యువువధ వివి యాయన యన్నగారయిన సంపాతి యను వృద్ధపక్షి నిన్ను
రావణుఁడు తెచ్చిన యీ ప్రోవ మాకుఁ జెప్పుటగా వెంటనేపలించె. సముద్రతీ
రంబున వందయోజనములు లంఘించుటకుఁ గొంతకొంత తక్కువైన శక్తులు
గల తక్కిన యూధపతుల వారించి. 200

శా. నే లంఘించితి వార్ధి బాహువులతో నింగిన్ విదారించుచున్
గాలన్ మిన్నును గత్తిరించుచు ముహోకంధ్వద్గతానేక భూ
తాళిన్ గ్రూరనభోగ్రగూతములఁ బాతాళంబునం దూల్చుచున్
వీలాంభోదముపాపి చన్న మెఱుపున్ నిన్గంటి నీ లంకలో. 201

ఉ. చూడని చోటు లేక నిశిఁ జూచితి లంక నమస్తమున్ వినుం
జూడఁగగంటి విందు రిపుసూదనుఁడౌ రఘుమూర్తి వచ్చెడున్
నేఁడగు రేవగున్ రనధునీమహితాకృతి! యిన్నినాళ్ళు నీ
జాడ మెఱుంగ జాలమికి జాగుఘటిల్లిన దమ్మ యెంతయున్. 202

ఉ. వానరులందు నా తిరిగి వచ్చుటకోసము చూచుచుందు రే
నైనను బోయి చెప్పిన మహోమహిమాన్వితులై విహోయన
స్థానములందు దూఁకెదరు క్ష్మానుత! యిప్పటికిన్ మఱిం గ్రుధా
స్థానము నిశ్చితంబయినఁ జావము వంచెడు రామచంద్రుఁడున్. 203

ఉ. తీరిక నీకు నమ్మకము తెచ్చితి నం చనుకొందు నిప్పుడం
భోరుహలోచనుండు రఘుమూర్తికి బంటను నేనుగాని త
ల్లీ! రమణీయ చారు లవలీలవ లీన విలాస హాస వ
ల్లీ! రఘుమూర్తి కేమివచియించెదవే వచియింపవే దయన్. 204

ఉ. నేఁ జనుదెంచునప్పు డఘునేత రహస్యముగాఁగ బిల్చి యు
న్నా! జనకాత్మజాత నిను నమ్మును నమ్మదు నమ్మదేని యు
ర్వీజకు దీనిఁగాని కనిపింపు మటంచు నొసంగె నంచు నం
భోజదృశం గనుంగొనక బొడ్డున నున్న ముడిన్ విదుర్చుచున్. 205

వ. ఇది చూడుమని రామనామాంకితం బయిన యంగుళీయకంబు సీతచేతిలో
నుంచిన వాఁడె దానిఁగొంచుచు శ్రీరామచంద్రుఁడే కనిపించినట్లు తలక్రిందు
లైపోయి కన్గొలంకుల కెలంకుల శీకరంబులు రాలఁ జాలనేపు ధ్యాన నిమగ్నుఁడై

చివర కిట్లనియె. 206

ఆ. ఓయి! స్వామి బ్రదికి యున్నాఁడ యుండినఁ జండవారి ముఖర జలధిరశన
ధరణిమండలంబు తగులంగఁజెట్టఁడా ప్రళయకాలవహ్ని పగిదిలేచి. 207

గీ. అనిన హనుమ భీతుఁడౌచు వినీతుఁడై కనులయందు జాలి కందళింప
స్మ్రితనూజఁ జేరి కైజోడుమైజోడు గాఁగ నిట్టులనియెఁ గరుణతోడ. 208

క. ఉవనంహరింపు మింతటి కృవమాలినయట్టి కోప మెవఁడొ తులువ తా
నవమార్గగామి యయినను విపులను సర్వమున నిప్పవెట్టెద రటవే. 209

క. నెల తిరుగకుండ వచ్చెడు జలజాయతనేత్రుఁడయిన స్వామి దితిజరా
ట్కులమందు నిప్పవెట్టెడు నిల యంతయు బ్రదుకనీ వెక్కవగలతల్లీ. 210

శా. ఆ యాయల్లక మీవుగాని జగదంబా! చూచినన్ లోఁతుగా
నీ యాయల్లక మల్ల స్వామియును గానీ పొందుచున్నట్లుగా
నే యింతైనను నాకుఁ దోఁపదుగదే యీ మాట మన్నింపవే
మీ యాంతర్యములందు మీరు స్థిరమై మేలే జగన్మాశముల్. 211

ఆ. వరగ మీరు మీరు భద్రమ్ముగా నుంటి రొకరియాత్మలందు నొక్క రొకరు
వట్టి పిచ్చి జగము వట్టి పాలార్చకుఁ డంబ! కొంటి మీ పదాంబుజములు.

వ. అనిన జానకీదేవి జగత్తుపై నింత మక్కువ గల యితఁడెవ్వఁడో సృష్టికర్త
యనుకొని ప్రవన్నురాలై యోయీ! నీ జన్మ వృత్తాంతము వినవలతు ననిన
హనుమ యిట్లనియె. 213

సీ. మాల్యవంతుం డన్న మర్యాదగలవాఁడు వర్వతరాజు శోభావయోధి
అచ్చోట నివసించు నతిభాహబలశాలి కేసరియన్నట్టి కీశరాజు
గోకర్ణ మన్నట్టి క్షోణీధరంబున కతఁడెదో పనిమీఁద నరుగుచుండి
దారిలో శంబసాదనుఁ డన్న దైత్యుని మడియించె ఫెళ్ళున మడమత్రొక్కి
గీ. అంజనాదేవి నా తల్లి యతఁడు తండ్రి యనిలదేవుని వరమునన్నతి నేను
వాయుదేవుఁడు నా తండ్రి వాయుదేవుఁ డెంతవాఁడొ నిజంబు నేనంతవాఁడ.

మ. అనినం జానకి నిక్కమిద్ది కపిరాజా! యంతవాఁడీవు వా
రినిధిం దూఁకితి నూఱుయోజనము లా శ్రీరాముఁడున్ దూఁకఁజా
లునొ యాతీరమునంద యుండి మఱి చాలుం బంపఁగా దైత్యనా
థుని సంహారముకోసమై శరములెందున్ వహ్నిగర్భంబులన్. 215

ఆ. ఓయి! బుద్ధిమంతుఁడా! యాంజనేయుఁడా! నీవుగాని దొరికినావు మాకు
తిరిగిపోయి స్వామిఁ దీసుకరావోయి వేగనిచట నగ్గి పెట్టవలయు. 216

చ. తొలుతటినుండి రాఘవుని దూత వటంచును నేనెఱుంగుదున్
కలయొక చిన్ని సందియము కా దనిపించుకొనంగఁ జేసితిన్

వెలయగ వట్టి బాహాబల వీర్యమొ వేగమొ బంటు కింత కా
వలసినయట్టి యబ్బురము వట్టగు శేముషిగూడ నున్నదో. 217

చ. అనుచుఁ బరీక్షచేసితినయా వినయాభి నవాభిరామ! రా
మునకును నచ్చినా వనిన బుద్ధియు శౌర్యము లేనివాఁడ వై
ననుఁ మఱి యెట్లు నచ్చెదవు నాదుమఱంది యతండు గాని ని
న్ననిటకుబంప నొప్పికొనునో! యతఁడంత పరీక్షకుం డగున్. 218

ఉ. ఒక్కడు రాముఁ డుండ మఱియొక్కనిగూరిచి యబ్బురంబు లే
దొక్కని నిన్నుఁగూర్చి మఱియొందుచునుంటిన యబ్బురంబు నీ
వక్కడ రామభక్తుఁడ వటన్నది యించుకలేద యబ్బురం
బొక్కెడ నీవు నామఱంది యుండిరి రాముఁడు గెల్చురావణున్. 219

మ. అతిబాహాబలవేగ మొండె తరవణ్యంబై చనన్ గోష్పదీ
కృత వారాశివి రామచంద్రునకు నీవే దూత మెందున్ సదా
గతి పుత్రుండవు కాలిగోటికిని రక్షఃకోటి రాదయ్య! నీ
కతి ధీశాలివి వాగ్విదాంవరుఁడ వాహోకృన్మనీషానిధీ. 220

గీ. ఓయి నాయన యిన్ని నా శ్లోకఁడుగాని నాకుఁ గన్పింపలేదాయె నలిననేత్రు
నడుగఁగారామచంద్రుని నతఁడు సుఖియె నావిరహదూయమాన మానసుఁడుకాక.

చ. అతితరమైన ప్రేమకు నవాంకముగా రఘురామమూర్తికిన్
బ్రతిదియు నేను చేయవలెఁ బైఁగల వల్కల ముత్తరీయ మా
యతముగఁ జేతితో మడతలన్నియు నర్దుటవడ్డనుండి యా
పతి ననువీడి యెట్టి దురవస్థను గాంచెడినో మహోకపీ! 222

ఉ. ఓయి కపిప్రవీర! పురుహూత లసన్మణికాంతిమేని మా
యాయన విప్రయోగకలితాగ్నికి వన్నియమాయకుండ మా
నాయన లక్ష్మణుండు కనునా! యనగారనినట్లి చేయునా
యాయన చెప్పినట్టి వని కా దనకుండఁ బోవర్చు చుండునా. 223

గీ. వడ్లతోఁ దట్ట యెండెడుపగిది నతఁడు వచ్చియిచ్చటమాతోడ బాట్లు వడెడు
నన్న కేమియుఁబట్టద యనుజునీవు కొంచెముగఁ జూచుచుండుము కోవిదమణి!

శా. నాకున్ రామునకున్ భయం బనుచునన్నా! లేద యేకొంచెమున్
మాకెవ్వారికి నేమి చేయుటకు సామర్థ్యంబు లే దింతయున్
జేకో బిడ్డ సుమిత్రబిడ్డ కిది వచ్చెన్ గష్టకాలంబు తా
నై కోరెన్ మఱి చేతులాఁరగను తానై చేసికొన్నాఁడులే. 225

ఆ. అందగాఁడు రాముఁడతఁడు మద్వీరహోగ్నిఁ జిక్కిపోయి యుండుఁ జెక్కులందుఁ
జిక్కిపోయినపుడు చెలువు పెచ్చుగ నుండు మీ రదృష్టవంతులౌర! కపులు.226

శా. నన్నున్ బాసిన విప్రయోగశిఖలన్ నా స్వామి వేగ్రుక్కుచున్
నిన్నుంగాని కపిప్రజేశ్వరునిగానీ యేదియే నన్నచో
నన్నా! మీ రమకోకుఁడేదియును దా నా స్వామిచిత్తం బనన్
చెన్నోమీఁగడయో జగంబునను రాచే! కష్టముల్ వేరికిన్. 227

ఆ. ఉభయసంధ్య లగ్నిహోత్రములు చేయునా స్వామి నన్నుఁ బాయునమయందు
నెట్టియెడల స్వామి యేమరండు సురాళి పూజనంబు హృదయరాజనంబు. 228

ఉ. తక్కిన వానరేశ్వరులు త్వాదృశులైనను కాకపోయినన్
నిక్కము కించిదూను లని నేననుకొందును వారిలోన నే
యొక్కఁడుగాని యచ్చట నయోధ్యకుఁ జేర్చితి రయ్యవార్త తా
నక్కడిసైన్యము ల్గొని మహోత్ముఁడు మా భరతుండు వచ్చెడున్. 229

గీ. ఇప్పటికిఁగూడ నీవు కావేమొ యన్న సందియముపోవలేదోయి సత్కపీంద్ర!
యంత వడితిని నేను రామావనీశుఁ డెప్పటికి వచ్చునో చెప్ప మీవునాకు. 230

ఉ. ఏమియు లేదుగాని ప్రభువే యిటకుం జనుదెంచి దానవ
శ్రీమడియింపఁగావలయుఁ జిత్తమునందలి దుఃఖవహ్నిచే
నీమలినంపు నేల దహియింతున రామున కప్రతిష్ఠ యౌ
స్వామియు నింతయల్పమునఁ జాలకపోయినట్లు చేయుటల్. 231

వ. అనుచున్న జానకీదేవింగాంచుచు నంజనాతనయుండు సీతా యథార్థస్వరూపం
బెఱుంగ లేక చిత్రప్రతిమ వలెనిలిచిపోయి తన యింతటి సముద్రలంఘనం
బనవసరం బేమో యని భావించుచుండ నామె మరల నిట్లనియె. 232

క. స్త్రీ ప్రకృతి చిత్రమైనది యీ ప్రభువకుఁ నాకు దెలియు నది నాయందెం
తో ప్రేమ కలఁడ టంచును నా ప్రేమను నాకుఁ జెప్ప మంజనవుత్రా. 233

వ. పురుషుండు స్త్రీయందు స్వామ్యత్వ స్వాత్మత్వము లను రెండు భావములు
గలిగియుండును. తాను దానియందు రమించవఁడు గాని దానికిఁ దాను స్వామి
నన్న యహంకారమ్మె ప్రధానంబుగానుండు నది స్వామ్యత్వమ్ము తాను
దానియందె రమించు నది తనలోని భాగ మ్మది స్వాత్మత్వమ్ము. 234

క. ఈ రెంటిలోన స్వామికి నౌరా! నా యందు నెద్ది యధికమ్మో! నీ
వా రాము విప్రయోగ ప్రారంభము లెట్టివో ప్రవంచింపు మనన్. 235

గీ. హనుమ యిట్టు లనియె నది చూచితిఁ బ్లవంగ విభుని సూర్యసూతి విప్రలంభ
మివుడు రామభద్రు నీ భవద్విరహంబు చూచినాఁడ బోల్కిసాంపులేక. 236

ఉ. ఏ నొకనాఁడు స్వామికడ కేగితి నేదియొ మాటలాడ సం
ధ్యానిభృతారుణచ్ఛవులయందున వెన్నెల లేగుదెంచె శో
భానత వీచికల్ వెలగవండుల గుజ్జవఁ బెర్గుపోని న
ట్లానతవైరి హో జనకజా! యని మూర్ఛను ముగ్గెనే సతీ! 237

ఉ. మిత్రయశోనిధానము సుమిత్రసుతుండరుదెంచి చెప్పఁ జా
రిత్రవతీ! రఘూత్తముఁడు తృప్తిగ భోజనమాచరించు నే
రాత్రియు నేవవల్ తెలియరాదట, కమ్మనివస్తువున్నచో
నేత్రములన్ జలంబులు ధునీగతిగాఁగ బరిత్యజించుచున్. 238

చ. చరమ విశాలశర్వరుల స్వామియు నొక్కరుఁ డుత్తరీయముం
బరచి శయించుఁ గొండ వయిభాగమునందలి ఖాలమీఁదఁ దా
నురవడి లేచిపోవు మఱియుం చెనుభక్తిని నేనుపోయి వ్ర
స్తరమునయందుఁ బండుకొనెదన్ శిలమంటలు మండిపోవఁగన్. 239

ఉ. తల్లి! ధను స్సాకండు భుజితామరసంబున వ్రేలుచుండ నా
యుల్లకమూర్తి జంగమ మహోహరిపీల శలాకవోలికం
బల్లవువాగులందు గిరిపైఁ జెనుబండలయందు దెల్లనౌ
గల్లముతోడ స్వామి తిరుగన్ గనుచుందురు వానరేశ్వరుల్. 240

ఉ. శ్రీయుతమూర్తి యొంటిగఁ జరింపఁగ నేగును గొండలోయలో
నాయన యెందు నెందుఁ జనునారయుచుందురు వానరేశ్వరుల్
పాయని రాజునాజ్ఞఁబడిఁ బల్లవపాణి మఱింతనంత సీ
తా యను నిట్టపిల్ప వినవో గిరులందుఁ బ్రతిధ్వనించుచున్. 241

ఉ. ఆరమణీయమైన విరహంబు వినన్ వినువేల్ల సీత క
న్నీరయి యంజనాతనయునిం గని యోయి కపిప్రవీర యీ
పారనవత్రనేత్రునకుఁ జూఁగిలి మ్రొక్కితినమ్మ వచ్చి యీ
ఘోర నిశాచరుం గనువుకొట్టుట నా కొఱకంచు నమ్మితిన్. 242

ఉ. ఇంతటి ప్రేమయైనను గపీ! రఘురామునియందు నమ్మరా
దింతటి ప్రేమ నాఁడు గల దేకద కానల కేగుదెంచునాఁ
డింతటి ప్రేమయైనఁ బతియే యొక ధర్మముకోసమైన నం
క్రాంతిని బొందఁగా విడుచు నా నృపధర్మమతండె నేర్చెడున్. 243

వ. అని యిందనుకఁ దనచేతియందే యుంచికొనిన యుంగరమును గనులఁ జూచి చూచి దేవి యిట్లనియె నోయీ! యీ యుంగరమనేకమధురకథాధిదేవత. ఒకనాఁడు స్వామి నిదురపోవుచుండగా నే నాయనకుఁ దెలియకుండ నీ యుంగరము తీసి నా ప్రేలికిఁ దొడిగికొంటిని. స్వామి తరువాత ప్రేలికుం గరము లేమిఁ జూచికొని యే నదిలో జాఱిపోయినదో యనుకొనఁగా నే నవుడు తిరిగి వచ్చి యిచ్చి నవ్వితి నదియొక పెద్దశృంగారలీలగా నమాయకతా మధు సరోమూర్తులయిన యప్పటి మా యున్న యాశ్రమస్థ వృద్ధతపస్వీను లాడుకొనిరి. 244

క. మా యిద్దఱి ప్రేమకథా వ్యాయతి నెలయేళ్ళు లెఱుఁగు నద్రు లెఱుంగున్
నా యిప్పటి దుఃఖకథా వ్యాయతి యీ వార్ధి యెఱుఁగు నాకసమెఱుంగున్.

మ. పొరి నా దుఃఖమెఱుంగు వార్ధి గగనంబుల్ రెండు బాహోధురం
ధర వేగంబున నీకు లొంగినవి యున్నా! రామసౌమిత్రులున్
స్థిరబాణంబుల లొంగదీసెదరు వార్ధిన్ మీరు దైతేయు నం
గర రంగంబునఁ జీల్పవచ్చు బటువేగ వ్రక్రియారంభులై. 246

మ. తొలుతన్ వింటిని వాలి రావణుని మిత్రుండంచు నాపావపం
కిలునిన్ వింట వధించి కైకొనియె సుగ్రీవున్ రఘూత్తంసుఁడు
జ్వలుఁ డాస్కందన నీతివేత్తృమణి యభ్యామర్ద దక్షుండు శ
త్రులు వెన్కం జొరకుండఁజేసె రణమందున్ రావణున్ దాకుచో.

ఉ. కొంతగ నీతి కిందు వనుకూలముగాఁ గల దయ్య సుంత వృ
త్తాంము నే నెఱింగితిని నాశరనాథుని తమ్ముఁడొక్కఁడై
శాంత మనస్కుఁడుండె నిట సాధువు వేరు విభీషణుండు న
న్నెంతయు రామచంద్రునకు నిమ్మని చెప్పచునుండు గొల్పులో.

గీ. అతని వెద్దకూఁతు రనలయన్నది నాకు వచ్చి చెప్పఁ దల్లి వంపునిటకు
నద్దికూడ మనకు వనుకూలమైనది యెత్తివచ్చు లోకాలు యింక మిగిలె. 249

ఉ. రంధ్రము లేని శత్రునిఁ బరాభవముం బొనరింప వ్రేఁగగున్
రంధ్రము గల్గు నీ దనుజరాజు విభీషణువేర మీరు నీ
రంధ్ర మహోకపీశ్వర ధురా చమువుంగొని రండురాజ్య సై
రంధ్రియు వానిఁ బాసి చనుఁ బ్రాణ చయంబులతో మహోకపీ. 250

క. వే బవరమెత్తి రండీ యే బాడబవహ్ని మంటి విచ్చట లోలో
లేబరమగుగతి రక్షఃస్త్రీ బాలలభీతి వహ్నిఁ జెందించుటకున్. 251

గీ. దనుజు పెట్టిన వత్సరాంతంబు గడువు రెండుమాసాలలోనఁబూర్తి యగునోయి
నెల తిరుగకుండఁ దీసికొని వెన రమ్ము రాఘవుని నీవు వావరేంద్రా! మహాత్మ.

క. చనిపోవు ననంతరమున హనుమా! మనమద్ది చూతుమా; యైనను న
న్నను గోసుకతిందురటన్న ననవ్యాయుగను గలదు నా మనమనకున్. 254

క. మీ యంగదుఁ డన్నాఁడని యోయీ చెప్పితివి నీ వహో నాకును న
ట్లేయున్న దనువు లఱుమున్ శ్రీయుతు రఘురాముఁగను వదృష్టముకలదా!

ఉ. కంవన మంజులస్వన సుఖంబు లుషస్సమయానిలంబు లా
గింపుల వర్ణశాల కిటకింబడి వచ్చు తరంగలందునన్
సంవెగ తెక్కలట్లు సరసంబులు ప్పిగ్గము లౌచు నిద్రలే
మంపులుపీడకున్న వతి మంధరవక్షములన్ స్మరించెదన్. 255

చ. వివృతిసమంబుగా మృదు నవీన మనోహర మందహాస సం
భవము దివావినూతనము భావము తోఁవఁగఁ దమ్మివ్రూవురే

క విడిలునట్లు ప్రాణముల కమ్మనితావులు గువ్వ మన్నయ
ట్లు వెలయఁజూచు ప్రాణవతి లోచనయుగ్మము బుద్ధినెంచెదన్. 256

మ. అమరారాధన తత్పరత్వమున నిత్యం బగ్ని హోత్రావసా
నమునన్ ధూమము క్రమ్మినట్టి నయనాంతంబందు రక్తాంబుజ
త్వము దీపింపఁగ శ్రద్ధయున్ నడలి చెంతన్నున్న షీక్షించి చి
త్తము పొంగారగ వెల్గుచిమ్ము వతినేత్రంబుల్ స్మరింతున్ మదిన్. 257

శా. మా నర్మోక్తులు నంతయేని వినిపింపన్ రానియట్లైన దూ
రానన్ గార్ముక హస్తుఁడై మఱఁది సంరక్షావరుం డుండ నే
వో నాతో సరసంబు లాడు చనుజుం డొక్కఁడు విన్నట్లు జి
హ్వానృత్యం బొవరించుస్వామి వరిహోసాక్షుల్ స్మరింతున్ మదిన్. 258

శా. సంధ్యోపాసన చేసి వ్రాలుచు మందసంబందు హేలాకృపా
వంధ్యుండై కమఁగొంచుహంసచయమున్ వార్మగ్నమున్ గౌతమిన్
సంధ్యాకాంతిసమస్త హేమములు హంసవ్రాతమం చూడి న
న్నుం ధ్యానించెడిస్వామి లోలవములుకన్నుల్ నేనుధ్యానించెదన్. 259

చ. వదలక యూనుపోకలను వాకొను చింకను జాలులే మఱిన్
విదురనుబోద మంచు మఱి నిద్దురపోవఁగనీక యేదియో
మొదలిడి ప్రొద్దుపోయి యరమోడువులం గనుగొంచు నన్నుఁగ్ర
క్కదలిన హోసరమ్యములఁ గన్నుల నెంతు సుషప్తిచారులన్. 260

ఉ. ఓయి కపిప్రవీర! వతి యొప్పగు కన్నులకాంతి వారకన్
నా యెద మాసిపోయినది నా యెద పూర్వమె చచ్చిపోయెనా
నా యొడలందుఁ బ్రాణములు నాటుకయున్నవి యెంతలోఁతుగా
వీ యొడ లింక నిల్చు నని యెంచను రెణ్నెలలైనవానరా! 261

క. వదివెలలు నిదురలేకయుఁ బదివెలలుగఁ దిండిలేక బ్రతికితి ననఁగా
వది రామవార్త మఱి వినియెదనని విన్నాను మఱియు నేలా బ్రదుకన్. 262

గీ. వార్ధి దాఁటినాను వనుధాత్మజాతను జూచినాను నేను చూచినపుడు
బ్రతికియుండె సీత వదభక్తురాలంచుఁ జెప్పుమ వైని నేమి చెప్పఁగలవు. 263

వ. అనిన హనుమంతుఁ డీమె యోగిని నిర్మమురాలు నీతివిశారద యుద్ధనీతికుశల
భక్తురాలు దీనురాలు నీమె యొక నూతనాగ్నిశిఖయని భావించి యీ తల్లికి
నేనేమి సేవచేయగల్గుదునని భావించి యిట్లనియె. 264

క. నే నేగుట యేమీ మఱి తా నరుదెంచుటయు నేమి తరుణతమాల
స్థానీయ కాంతిదేహుఁడు దానవసంహార మేమి తత్త్వాకారా! 265

క. ఏ యోగశక్తిచేతను గాయము నిలిపితివొ యింతగాఁ బదిమాసా
లా యోగశక్తిచేత మహీయుని రాముని ననుగ్రహింపంగదవే. 266

మ. తుహినాంశూదయ ప్రార్థిశా గగన పాధుచ్ఛిన్న పాండుప్రభా
మహితోద్యన్నవపాలభాగ! జనసీ! మన్నింపవే! రామకా
ర్యహితారంభుఁడు వాయుసూనుఁ డమ వేరాతారమున్ విల్పవే
మహనీయంబగు వార్ధిదాఁటితిన యీ మర్యాద దక్కింపవే. 267

ఉ. నీకును రామచంద్ర ముఖనీరజ దర్శనవాంఛ దుర్భరం
బై కనిపించెనేని జగదంబ! యిఁకేటికి జాగు లెమ్ము ర
మ్మా కినల ప్రమాత్తచరణా! చరణంబును బెట్టుమమ్మ నా
యీ కొనతేరియున్న బుజ మెక్కుమ నిన్ బతి చెంత దించెదన్.

శా. నా యీ యంసము మేరుసానునిభ మెన్నన్ రామభూచక్రభృ
జ్జాయన్ ప్రసవణావనీధర సమంచత్ర్పాగ్దిశాకందరా
ప్రేయోవాసి నవాజిరంబున మహోత్సంగారవల్యంకికా
ధ్యేయాకార వధూనవాకృతిని నిన్ దింతున్ మనోజ్ఞాకృతిన్. 269

క. అల్లికొనిన లోమంబులఁ దల్లీ! యిది వట్టువఱువు త్వచ్చరణ లసత్
వల్లవయోగ్యము లవలీపల్లీదళ సౌకుమార్యభాసుర మంబా! 270

శా. కా దీ కార్యముచేత రాఘవునకున్ గా మున్నదే నుంత మ
ర్యాదాలోపమటన్న రేపటికి నిన్నే తెచ్చి యిచ్చోట నే
నే దింవంగలవాఁడ నెట్లరిగితో యేరీతి నే తెంచితో
యీ దైతేయుల కెల్ల గుండె దిగులై యేఱుల్ బలెన్ బాఱగన్.

మ. అనినన్ మైథిలి నవ్వి యిట్లనియెఁ దాతా! నీదు నుత్సాహ మే
మన నీ యాకృతి స్వల్పమైనయది నీ యాశామకూలంబుగా
దనెదన్ బర్వునఁ దూలిపోయెదవు కాదా! నేను నీయంప మె
క్కిన నా కాళ్ళులు నేల కంటుఁగదవే! కేశేశ్వరా! యక్కటా. 272

ఆ. అనిన హనుమ యిట్టు లనియెఁ దల్లివి యిట్టు లంటి కాన నూరకుంటి నమ్మ
యీ బుజాలమీఁద నెక్కించుకొంటిని రామలక్ష్మణులను రాఘవులను. 273

క. తన వేయిపడగలందున ననంతుఁ డవనిని విధాన నఖిల ధరిత్రిన్
తన బుజములందు మోయంగనుజాలుదు నేను శిశిర కల్హారదృశా! 274

క. తనతెక్క యొకీకను మఘవుని వవికి నొసంగి తిరిగిపోయిన వినతా
తనయుని మాదిరి నేను గగనముం గొలిచెదన శిశిర కల్హారదృశా! 275

క. రవివెంట నాకసంబున దివా సమయమందు నెల్లఁ దిరుగుచు తల్లీ!
నవ శబ్దశాస్త్రములను జదివితిన్ శారద పయోద దీపిత నయనా! 276

చ. వరశివుఁ బానవట్టముగఁ బట్టిన శేషుఁడుపోలె లంక చు
ట్టిరవుగఁ జుట్టి తోఁక నొకయేపున మాఁపునఁ బెల్లగించి ని

ర్భరగతిఁ బోయి రాఘవుని పాదసమీపమునందుఁ బెట్టెదన్
బరమవికుంఠభావనిధి స్వామిముఖంబును నీవ చూడఁగన్. 277

శా. ఆ యుద్ధంబది వార చేయుదురు తా మా చోట నేచోటనో
నా యీ కార్యము తీఱిపోవును మదాంధక్లిష్ట దుశ్చిత్తు డై
తేయుం బ్రాణముతీసి రమ్మనఁడుగాదే స్వామి లేకున్న లం
కాయాగంబును నేన యొక్కరుఁడిటం గావింతు సంపూర్తిగా. 278

చ. మఱియును నా బుజాన నిడి మా జననీ! నినుఁగొంచుఁబోవ నే
మరు వియదధ్వమందున మహోగ్రులు దానవులేమొ యేగుదెం
తురని భయంబొ నాదయిన తోఁకచివళ్ళ మహావిచాలనో
ద్ధుర వవమానసంచయ విధూతులు వార్ధి వశింతు రంబికా! 279

ఉ. ఎంతటివాఁడు కావలయు నెవ్వఁడు యత్ప్రతిభా విశిష్టుఁడై
యంతటివాఁడు నేనగుదు నవ్వఁడు తత్ప్రతిభావిశిష్టుఁడై
యంతక ప్రాంగణస్థిత మహోధ్వజవ ద్భుజదండతీవ్రుడన్
జింతితకార్యముల్ తనరఁజేయఁగఁ గల్పతరూపమానుఁడన్. 280

వ. అనుచున్న యాంజనేయుని మూర్తి క్రమక్రమవర్ధితమై మేరు మందర సంకా
శమై ప్రచండానల ప్రభమై యొప్ప జానకీదేవి పర్వతసంకాశుఁ డామ్రవక్త్ర
మహాబలు వజ్రదంష్ట్రనఖుని మహోభయంకరాకారునిఁ గాంచి కనులవ్వలించి
యోయీ! నీ యీ యాకృతికన్నులకు వేగైనది. ఇంక నువసంహరింపుమనిన
మారుతి తొలి చిన్నరూపై నిలిచిన సీత యిట్లనియె. 281

క. నీ వెంతవాఁడ వంటివొ నీ వంతటివాఁడ వగుదు నిఖిలదనుజ మా
లావిక్రమహేలా వరిభావన బాహోప్రచండ! వవమానసుతా! 282

ఉ. అబ్బురమంది తిన్ ప్రభమందున నంబుధి దూకినా వటుం
చబ్బుర మేమిరయ్య మఱి యంబుధు లింకొకమూఁడు గాని నీ
నిబ్బరమైన గుండె మును నిల్వవు కాల్వలు నీకు వార్నిధుల్
గబ్బి నిశాచరుండు తృణకల్పుఁడు నీకు మహోకపీశ్వరా! 283

శా. తాతా! రాముని యూహ నామదికిఁ జిత్రం బౌచుఁ గన్పించునీ
వేతాదృగ్ప్రతివీర నిర్మథన సాహిత్యైకవారాశివై
దూతత్వంబు భజింపఁగా మఱియు నెందుం దాను లోకత్రయీ
భీతి ప్రౌఢ ధనుష్కుఁడై కపిచమూ విస్తార మింకేటికో. 284

క. నన్ను భుజాస్కంధంబున నెన్నఁగ గొనిపోవు టంచు నేటికిఁగానీ
యన్నాదమ్ముల నిద్దఱ నెన్ననం గొనితెమ్ము దైత్యవిధ్వంసముగా. 285

ఉ. ఉద్దవిడిన్ ధనుర్యుగము మూని నిలంబడి రేని యన్న! వా
రిద్దఱిముందు నిల్వఁగల రెవ్వరు యక్షులు రాక్షసుల్ సురల్

తద్దయు రామచంద్రు కనుదామరసం బఱమూఁత యెఱ్ఱనై
యద్దిన భూతకోటికి నిశాగతి కాదటపే కపీశ్వరా! 286

ఉ. ఇమ్ముగ నీదునంసమున నెక్కితి నేని భవత్ప్రచండ వే
గమ్మున కేనుతాళకయ కంధిజలంబున వ్రాలిపోదు శీ
ఘ్రమ్మునఁ దోడి తెమ్మిటకు రాముని లక్ష్మణు నా కదిన్ సహా
స్రమ్ముగ మేలు సేయుటగుఁ జండపరాక్రమ వార్నిధానమా. 287

చ. వరపురుషున్ స్పృశింప నని వల్కుట నిన్నుఁ బరాభవించుటౌఁ
బరపురుషుండ వెట్లగు దపాపివి పాపవు కన్నబిడ్డ వం
బురుపావిలోచనంబులను బోయి రఘూద్వహుఁ గొంచురమ్ము నీ
కరయ సముద్రలంఘనము సత్వలవంతము తా నగుం గపీ! 288

గీ. బిడ్డయే కార్యమును జేసిపెట్టి నేని బిడ్డయే కార్యమును జేసిపెట్టి నంద్రు
పురుషనిప్రయోజకత్వంబుపొల్లువోవు రాముఁడు ప్రయోజకులయందుఁ బ్రథమ
మూర్తి. 289

ఉ. రావణు నీవు చంపుదువు రావణుఁ జంపగలండు లక్ష్మణుం
డా వెనుకం జయించి రట యాతని వాలియు నర్జునుండు తా
నే విధి జంపునో తెలియ దీతని నా రఘునేత వాని శి
క్షావిధి వానికే తెలియు సాగర లంఘన శౌర్యసాగరా! 290

గీ. తండ్రి చేసిన నొకటియుఁ దనయుండద్ది చేసిన నికొక్కఁడా యని చిత్తమందు
నీవు నేనును ననుకొందు మీ విచిత్రలోక మది యనుకోద యట్లు కపిరాజ. 291

వ. అనిన జానకీదేవి మాటలకు హనూమంతుండు పిగ్గువడి సమాశ్వసింపఁబడి
ప్రశంసింపఁబడి లాలింపబడి ప్రేమింపబడి గౌరవింపఁ బడి నిశ్చలుండై నిలిచి
కొండొకనేపటికి నిట్లనియెఁ దల్లీ! నేను నిత్యబ్రహ్మచారిని. 292

ఆ. ఎంతబిడ్డనైన నింతికన్నులఁ గన్నయట్టి యువుడె చూచినట్టి బిడ్డ
పెరిగినట్టిదు వరపురుషునితో సమానంబు గాదె ధాత్రి నయవయోధి! 293

చ. వరపురుషున్ స్పృశింపనని వల్కిన వల్కు త్రిలోకవంద్య మ
బ్బురముగ నీవు రాఘవులు పూజ్యులు ధాత్రిపతుల్ మహాత్ము లా
దొరలకు నింటికోడలవు తోరముగాదగు నీకు నిద్ది నీ
చరణము దువ్వ రవ్వ శిరసా వరిధార్యము స్త్రీ జగత్తుకున్. 294

ఉ. కాదని నేను లక్ష్మణునికంటెను గొప్పఁటె యాతఁడేమొ బా
ణాదులచేతఁ జేయగలయట్టిది నేనునుగాని బాహా పా
దాదులచేతఁ జేసెదన యంతియ భేదము వారు మానవుల్
పైదలి! నేను వానరుఁడ పావనశీల! త్రిలోకపావనీ! 295

వ. కాని నేను వచ్చితిని సీతను జూచితి నన్న నభిజ్ఞానరహితంబుగ నావంటివానిని
గూడ నమ్ముటకష్టము నీవేదియైన ననుగ్రహింపు మన జానకీదేవి హనూ
మంతుఁడు మనసులో నొచ్చుకొన్నాఁడని యనుకొని యతనినొవ్వ్ పోవునట్లు
నధిక్రవ్రశ్రయార్హంబునుంగా నిట్లనియె. 296

ఉ. మానిత శౌర్యవార్ధి యనుమానము మాత్రముకాక నీకభి
జ్ఞాన మటంచుఁ గావలయునా! భవదీయబలంబు నీ కభి
జ్ఞానము సర్వలోకముల నత్యగుణంబున కీ వొకం డభి
జ్ఞానము రామచంద్రుఁడును నమ్మఁడొ! విన్ను మహానుభావుఁడై. 297

ఉ. చూచితి సీతనం చనిన శూరశిఖామణి నీదు మాటలోఁ
జూచితివం చెఱుంగుఁజుమి శూరశిఖామణి రామచంద్రుఁడున్
జూచితి నంచు నింకొకఁడు క్షోణితలంబునఁ జెప్పగల్గునే
నీ చతురత్వమున్ మఱియు నీ భుజశాలిత యేరి కుండునో. 298

ఉ. ఆనతవైరి వట్టి వరిపోసవు మాటగదయ్య నీ కభి
జ్ఞానముగాని కావలయు నంగతి నల్లని యాకసం బభి
జ్ఞానము నీకు నల్దెసల సాఁగెడు శ్రీ వవమానుఁడే యభి
జ్ఞానము నీకు రాఘవుని సత్యవచస్కృత గుర్తు నీ కటన్. 299

ఉ. మిత్రుఁ డటంచు నో హనుమ! మేదిని నెవ్వఁడు చెప్ప గల్గు సౌ
మిత్రిని గూర్చి నిన్ విడి యమేయ మహోసుగుణాభిరామ! చా
రిత్రవయోధి! నిన్ననుసరించెడు సత్యము నీదువాక్కులో
మిత్రయశోనిధానమ రమించు యముండును నగ్నిహోత్రుఁడున్. 300

ఉ. ప్రాణము జీవకోటికిని వాయువు నీ జనకుండు, నా జగ
త్ప్రాణున కీవు ప్రాణమవు బంధుర విక్రమబంధు! లంక ని
ర్వాణముగాఁగ నున్న రఘురాముని కార్యము మేలుకొల్పగా
స్థాణుఁడ వీవు సర్వవసుధా నవజీవనమూర్తి! పావనీ! 301

చ. పొరి నలుదిక్కులన్ వెదకఁబోయిరి వానరయూథనాథు ల
బ్బురముగ నంచుఁ జెప్పితివి పొల్పుగ దక్షిణదిక్కువచ్చి న
ట్టిరు వదునార్వు రంటి వ్రకటీకృతశేముషి! యంతమంది వా
నరులను నిన్ను నేరి రఘునాయకుఁ డుంగర మిచ్చెనేకదా! 302

ఉ. అయన యుంగరమ్మె మఱి యాయన చేతికిఁ గొంచుఁబోయి యి
మ్మాయన గుర్తువట్టున మదక్షి నిరంత వరిస్రవ న్మహో
భోయిత బాష్పధారలను బుచ్చిన యూరువులన్ నిరంతర
ధ్యేయుఁడ వీవె సీత కని తెల్పును స్వామికి నంగుళీయమే. 303

చ. రహిఁ దన కానియట్టి యువరాజ పదాంకమునుమ్మి యుంగరం
బహితునిచేతఁ జిక్కినవు డాతఁడు సేయఁగవచ్చు నయ్య వే

యహితము, నద్ది యిచ్చె మహితాత్ముఁడు రాముఁడు సీదు చేతికిన్
విహితుఁడు నిమ్ము మించి రఘువీరున కుండు నటయ్య మారుతీ.

గీ. అమ్మనాకును గనిపించె నంచుఁజెప్పఁ మంతకంటెఁ నభిజ్ఞాన మనవసరము
అమ్మఁగొనిరాకపోతివా యనినసీవుకొంచురమ్మంటివా యను మంచితముగ.

గీ. నీ కభిజ్ఞాన మిచ్చిన నీవు వెడలి పోయెదవు నీవు సైతము పోయె దేని
యీ మహారాక్షసులమధ్య నేమిదిక్కు నాకుఁ జెప్పుమ యంజనానయన నంద!

చ. త్రివిధ పరాక్రముండయిన దేవునిఁ జెప్పి నినున్ వచింపఁగా
నవు నయినన్ వరించితివి నంబగ నన్నును నందుచేత బి
డ్డవు వచియింపరాని దకటా! యొకఁ డుండునె యీ రహస్య మీ
వు వినఁగరానిదం చొకటి వూహనమాన వియత్ప్రరాగతీ! 307

ఉ. అమ్మెయి గానలం దిరుగనై చనుదెంచినయవ్వ చిత్రకూ
టమ్మునఁ దొల్తనుంటి మచటన్ శివుదిక్కునఁ బర్వతమ్ము పా
దమ్మున తొల్లుపాక నొకదానిని వేనుక పర్వతమ్ము నం
దమ్మును మీకుఁ జెప్పవలెనా గిరివాసి ప్లవంగజాతికిన్. 308

గీ. ఎంతలోతు కావలసిన నంతలోఁతు కలుగు నీళ్ళులు గల మడుఁగులును దీర
ములను ఫలవృక్షములుఁబుష్పములు విహారయోగ్యధారుణి వేఱొకఁడున్నె జగతి.

క. తిండికిఁ ద్రిప్పలకు మఱఁదియుండి మఱన్నియును సాఁకుచుండ నడవిలో
నుండుట యుబలాటమ్మై యుండగ నటువంటిచోట నుండుటయుఁ గపీ. 310

ఉ. రాజకుమారుఁడై తిరుగరాదు యథేచ్ఛముగా నయోధ్యలో
నే జనుఁనా మహోటవుల నిట్టుల నుండె నటంచు నేమియుం
గోజఁడు నన్ను వెంటఁగొని కొమ్ముల వెక్కు గుహాళిజొచ్చు ను
ర్వీజము లెక్కుఁ జెర్వులుమఱిన్ మఱిఁజొచ్చు మహాస్వతంత్రుఁడై.

ఉ. ఇప్పుడు పెద్దవాఁడయి మఱి యటవీవననంబు ప్రాంతయై
నప్పిన పెద్ద మానిసితనం బలవాటయి మరొని వల్లెలన్
బొప్పెలు కట్టి దానవసమూహముతోఁడి మహాహవంబులం
గవ్వగ నన్ని కవ్వడునుగాని మఱవ్వడు కేళిబుద్ధియై. 312

ఉ. పాతిక యేండ్లవాఁ డవుడు స్వామియు బంధుర కేళిలోలుఁడై
నాతుక నేను వెంటనె చనన్‌వలె రానన వీలులేదు నే
నై తనవెంట వచ్చితిఁగదా యటవీతతి కింకఁ దూఁకెడుం
గోతులఁ, బ్రాఁకెడుం దరులకున్, బహు క్రూరమృగాళి నూకెడున్. 313

సీ. తొలి తేనియల చెమ్మకిలువ లేఁదూడుల గొట్టాలతోఁ బీల్చుకొంచు నేము
నిభృత భ్రమరపాళి నిశ్చల ధృతహస్త కుట్మలుల్ ప్రాఁకించుకొంచు నేము

వెనుకగా నేగి నన్నని పిట్టలను జెట్టు కొమ్మల లంకించుకొనుచు నేము
జిలుగు సీతాకోకచిలుకలతో గుట్టకొమ్మలపై దూఁకికొంచు నేము
గీ. జానవద బాలకుల కేళిసరసమెల్లఁ బ్రాముకొని బిట్టు చూఁగొన్నాము నాఁడు
తల్లిదండ్రుల కేళులు తనయులకును నెట్టి యూహలు కలగించు నెఱుఁగలేను.

చ. అల నొకనాఁడు పెద్దది తటాకము ప్రక్కనయున్న యేఱు క
య్యలుగను గోపి నీరముల నార్చిన దేన్గులు మున్గలోఁతు కా
వలెనని నన్నుఁ ద్రోసి వను బైకిని తీయమబోలె దూఁకి వెన్
జలచరకేళిగా నను వెనంగొని నీళ్ళను బల్లటిలుగా. 315

శా. కేళీమోహనుఁడైన రాముని భుజాకృష్టన్ వికృష్టన్ బయో
నాళీసంచరణైకశీలుని తనూనాళంబు నే వీడకన్
హాళిందొందగ నొడ్డు చేరితిమి మే నారంగ వే పోలుచున్
నాళీకంబుల నెజ్జ యేర్పఱిచి యున్నామందు నందమ్ముగా. 316

ఉ. నా తొడపై శిరం బునిచి నాథుఁడు నిద్దురపోవుచుండగా
నా తెలికన్ను లెప్పలయినన్ మఱి మూఁతలు వడ్డ నెంతలోఁ
బ్రాంతిగ నొమ్ము పైని నొకబాధగఁ దోఁచి విలోచనంబులన్
మూఁతలు విప్పి చూచితిని ముక్కున వాయస మొండు చిల్పఁగా. 317

ఉ. ఒద్దికగాఁగ నొత్తిగిలు చూరక చేతుల నన్నుఁ దాఁకుచున్
నిద్దురమత్తుచేతఁ గమనీయ మనోహర లోచనంబులన్
దద్దయు నొక్కసారి యరతామర మొగ్గలువోలె విచ్చుచున్
ముద్దుగ నవ్వి నన్నుఁ గని, మూసి కనుల్ వతి నిద్రపోవఁగన్. 318

క. నా కదలికతో స్వామికి వే కదలికకల్గు నిద్ర విడిపోవున టం
చా కాకి మరల గీఱిన వే కదలకయుంటి నేను విభుమీఁది దయన్. 319

శా. నాకున్ నిద్దురవచ్చుచున్నయది యైనం గాకి వామీఁదికిన్
రాకన్ మానదు సుంతనే గదలినన్ రాముండు నిద్రాచ్యుతిం
జీకాకుంబడు నంతగా శ్రమవడెన్ శ్రీరాముఁడేనట్టులే
కాకింజూచుచు నూరకుంటి నదియుం గారాడు చిత్రమ్ముగా. 320

క. పోవును వచ్చును మఱియుం దా వక్షము గీఱు కాలఁ దాచును ముక్కున్
నే వారించిన యది లేదా వాయసమునకు సర్వధా కేళియుగా. 321

ఆ. మరల స్వామి కనులు తెఱచి నాతొమ్మున నెత్తుగీత లర్ధనిద్రఁ గాంచి
నపాజపారిహాస్యసంపద వెలయంగా నిట్టులనఁదొడంగె నేమి చెప్ప. 322

మ. వతి నేనిద్దురపోవ నీకుబుకులై వచ్చున్ జుమీరాగ మం
చతివా! నా దగు గోరుగుచ్చుకొనఁగానైనన్ మఱిన్ లేదటం

చతృషామూర్తి వటంచుఁ దెచ్చితిఁగదే యాహో వనీదేశ మం
చతినిద్రాభర నేత్రములో తెఱచు చిట్లంచున్ గనుల్ మూయుచున్. 323

క. నాకుం గోపము వచ్చెను నాకోపము చూడలేదు నాథుఁడు నిద్రా
స్వీకృతిచేసెను మఱియును నాకాకము మరల గీఱెనా వక్షంబున్. 324

క. స్త్రీప్రకృతి చిత్రమోయి కపిప్రవరా! వారు స్త్రీత్వవిషయకమగు బా
ధా ప్రకటన చేయకయ త్రపాప్రాచుర్యంబుగాఁగ బ్రదుకుదు రకటా! 325

గీ. తల్లితోఁ జెప్పదురు మఱి తనయులకును జెప్పదురు చిత్రమైనది స్త్రీజనంబు
నతివ బాధను గనిభర్తయడుగవలయుఁ జెప్పకయ తప్పనప్పుడు చెప్పదురది. 326

ఉ. వాయస మేమొ గీఱుఁ జను వచ్చును నాథుని నిద్ర లేపి యీ
మాయద్విజంబు చూడుమను మాటయుఁజాలును, బ్రాణమొప్పదే
పాయని బాధయుంబడుదు వాయస మింతకు భక్షమందునం
గీయుట కారణం బిచట గీసిన దంచని చెప్పనొప్పదే. 327

క. ఈ వైలక్షణ్యమ్ము మనోవృత్తిని స్త్రీజనమ్ము నోయుచు నుండున్
దా వాయసంబు కండలు గావించెను నాదుతొమ్ము కపికులజ! శిశూ! 328

క. నెత్తురు ముద్దై స్వామియు నొత్తిగిలుటలోనఁ దడియు నొరసిన నిద్రా
మత్తత నెడగొ మేల్కని యత్తఱి ననుఁ గ్రోధకాళి నరసి యడుగుచున్. 329

చ. కడఁగి నమీవమం దరుణకాంతి దృశాశిత చంచులందు నె
క్కుడు గరువంబు కన్నులను గూడిన యా బలిభుక్కుఁ జూచి న
న్నడుగఁగఁగ గన్ను వార్చి యవునన్నటులన్ దలయూఁపితిన్ మఱిం
గడునరి కాకి స్వామి కనఁగా జనుదెంచి యురంబు దాఁకఁగన్. 330

వ. అంత స్వామి యొకతృణంబుతీసి బ్రహ్మాస్త్రంబు సంధించి దానిపై విడిచె నది
యింద్రునిబిడ్డ బ్రహ్మదత్తవరంబున నది వరితమ్ములైన యింద్రాది లోకమ్ముల
కేగి నిరాశ్రయమై మరల స్వామి పాదములే యాశ్రయించె. 333

ఉ. బిడ్డనుబోలు కాకిపయి విడ్చె విరించిమహాస్త్ర మివ్వాడే
ర్పడ్డ నిశాచరాధమునిపైఁ బ్రభు వేమిపొనర్చుఁ గన్నులం
గుడ్డలు గప్పి నెత్తివయిఁ గొట్టినయట్టులఁ జేసె రాక్షసుం
డొడ్డులఁబోలె గాక మఱి యొక్క విధంబున వీనిఁ జేయునౌ. 334

మ. తనరన్ రామునివార్తయుం ద్రివిధచిత్రం బొందు ప్రేమించి ధా
త్రిని శ్రీరామునిఁగైకవోలెఁ బతి కార్తింగూర్చుచున్, రెండుస్వా
మిని ద్వేషించి కబంధునట్లు తుదకున్ మేల్గూర్చుచున్, రాముచే
తను శిక్షంగనిమూఁడు కాకివలె నంతన్ శ్రేయముం బొందుచున్. 333

మ. మెడలోఁ దాళినిగట్టె వామవదమున్ మెట్టెన్ గరస్పీకృతిం
గడకంజేసె నటించు నే చనవుచేఁ గంజాక్షు రామున్ దడం

బడి యే వల్వనియూహ చేసితినొ యా పాపంబు నే నందెదన్
గడు నన్నున్ క్షమియింపవే రఘుపతీ! కళ్యాణవారాన్నిధీ! 334

మ. తనతండ్రుల్ బహుమేధయజ్వలది బ్రాంతా! బ్రహ్మవిజ్ఞాను లెం
దును నాతండ్రుల లటంచు నా యెద నదే ద్రోహంబు భావించియుం
టినొ యాపాపము వచ్చి యిప్పటికి నంటె న్నన్ను నీరీతిగాఁ
గను నన్నున్ క్షమియింపవే రఘుపతీ! కళ్యాణవారాన్నిధీ! 335

చ. అడవికి వచ్చు చున్నయవుడైనను రక్కసులన్ వధించు న
ప్పుడయిన నీవు నాయెడల మోహముమిక్కిలిగాఁగ జూపున
ప్పుడయిన నాకునే వెలితిపుట్టెనొ నీదెస నాయెడంద నొ
త్తెడు నఘలేశమున్ రఘుపతీ! క్షమియింపవె జానకీపతీ! 336

ఉ. కేకయి రాజ్యమున్ భరతుకైవసముం బొనరింపఁగా మముం
దోకొని యుల్ల వేలువులతోఁగు గుహుండును దాఁట వేయఁగాఁ
గైకొన కెన్న వామనను కాంచెనొ భాగతావచార మ
ర్థికృత వృత్తియై రఘుపతీ! క్షమియింపవె జానకీపతీ! 337

ఉ. వికత మున్నయవ్ల వతియే తమిజేత మదీయపాదముల్
చేకొని స్వీయపాదములఁ జేర్పఁగ నూరకయుంటి దుష్టకా
మాకృతిచేత నేను నదియంతయుఁ బ్రేమయటంచు నెంచి సా
ధ్వీకృతి మాలితిన్ రఘుపతీ! క్షమియింపవె జానకీపతీ! 338

శా. ఓ నాస్వామి! హృదంతరాంతరమునం దున్నావు నాథుండవై
యేనోభూన తతిన్ సుదర్శనపుబర్హిన్ నీవు ముట్టింతు వ
జ్ఞానంబంతయు భక్షినందకమునన్ నెరింతు నీయందు నా
ప్రాణంబుల్ నిలఁబెట్టితిన్ రఘుపతీ! పాలింపవే శ్రీపతీ! 339

శా. జ్ఞానాకారులు నీవు నీ యనుజుఁడున్ నైరించి నాకోస మ
జ్ఞానుల్గావయి మాయలేడి వెనుకం జన్నారు ప్రేమంబునన్
దానా చెల్లెలిభర్తవట్టి మరియాదం జేసి, యా తప్ప నా
తోనే పోవలెనా ప్రభూ! రఘుపతీ! తోడొదువా! మత్పతీ! 340

ఉ. ముద్దియ లందకత్తియలు భూమితలంబున కర్దరా! మఱిం
దర్దయుఁ ద్వాదృశుల్ హృదయతామరసంబున కర్దరా! మఱీ
వొర్దిక నట్లు చేయు నెడ నూహను నా బ్రతుకెర్దరో! ప్రభూ
తర్దయుఁ బ్రేమఁజూడగదె దాశరథీ! కరుణావయోనిధీ! 341

చ. ఒకనెలదాఁటినే బ్రదికియుండను రామవ! నన్ను నీదు త
మ్మికనులఁగాంచు కోరికయు మేకొనె నేనియు నింతలోన వా

ర్థికి నొకనేతు నిర్మితిని దెత్తువొ యీ కపిమీఁద వత్తువో
మకర మహోలయానికి నమస్కృతులం బొనరించి నిల్తువో. 342

శా. ఆధారంపడి యుంటినోయి కపిరాజా! నీ పయి న్నేను మ
న్నాథుం జెప్పెడితీరులోఁ గలదయన్నా! స్వామి దోఁతెంచుటో
సాధూత్తంసమ! వాగ్విశారద! యుదంచద్దివ్య దౌచిత్య రే
ఖాధారేయ! భుజావరాక్రమ నమాక్రాంతోగ్రవారాన్నిధీ! 343

ఉ. మేలగు బ్రహ్మచారివయి మేదిని భార్యయు భర్తృవేమ యీ
గోలలు నీ వెఱుంగ వవి కోటివిధాలు విభిన్నవృత్తులై
స్థూలముగాఁ గనంబడెడు సుందరులుం బతు లంచు వార లే
కాలమునందు నే విధముగాఁ దలపోయుదురో మహోకపీ! 344

ఉ. కామమునందు లగ్నము జగమ్మఖిలంబును, జిత్రచిత్ర మీ
కామము నిట్టి దంచును జగద్విభుఁడైన రఘూత్తముండు శ్రీ
రాముఁడు చెప్పలేడు, రఘురాముఁడు సైతము ధర్మకీర్తులం
గామముగల్గువాఁడగు, నికామ మకాముఁడు గాఁడు మారుతీ! 345

మ. ఇది నా భార్య యెవండో దీనికొనిపోయెన్ వాని నే జంపి నా
సుదతిందెచ్చి సుఖంబు పొందెద నటంచున్ వేఁడు భావించు నొ
ప్పిదమై కాంత కృతార్థురా లగును బృథ్విన్ వానికిన్ భార్యయై
వది ధర్మాలు బుజావ వేసికొమనో వాఁడంగనాలోలుఁడా. 346

ఉ. తొమ్మిది కాదయా మఱియుఁ దొమ్మిది నేర్చినవైన శబ్దశా
స్త్రమ్ములు పూరుషుండు మదిరా నయనార్థము నంగలార్చు మా
ర్గమ్మున నెంతయేనిఁ బొసఁగంగను జెప్పెడునట్టి విద్య క
ష్టమ్మయినట్టి దీవు నరసమ్ముగఁ జెప్పము స్వామికి న్ననున్. 347

గీ. చూచినది చూచినట్టుగా దూఁచినట్లు చెప్పఁగదవయ్య నెలదాఁటి సీత బ్రదుక
దంచుఁ జెప్పము నెలలోన నాతఁ డిటకు వచ్చునట్లుగఁ జెప్పము వనచరేంద్ర!

ఉ. శ్రీనిధి యొక్క కాకికథ చెప్పితి వంచనకోకమీ యభి
జ్ఞానముకోసమై యిదియు స్వామి యెఱుంగును నే నెఱుంగుదున్
దానుగ వాయసం బెఱుఁగు దానిని గవ్వడి నీకు వాయసం
బైనను జెప్పిపోవదు కదా! కపిలోక జగత్పురందరా! 349

గీ. అతఁడు వన్నవ్వు వరిహాస మాడినాఁడు వల్ల యీ వరిహాసమే యప్పు డవ్వ
డాడుచుండున యతిరహస్యంబునిద్ది మాయిరువురకె తెలియు నీ మాట లేమొ.

క. అది నీ కెందుకు స్వామికి నిది తెలిసినయంత యింక నెది తెలియదు తా
మదిలోవల స్వామికి దయ యుదయింపంగ నిద్ది యొకఁడె యోయి కపీంద్రా!

వ. అని సీతాదేవి తన కొంగున మున్న ముడి యూడఁదీసి చూడామణి చేతఁగైకొని దానివంక నిమేషంబు నిశ్చలంబుగఁ జూచి హనుమతో నిట్లనియె. 352

క. ఇది సీవును రావియెడల దుదియుం జెందింప బ్రదుకు దాఁచితినిక నా
సదయుఁడు వచ్చు నటంచుమ నిది ధైర్యమువచ్చి యిప్ప డిచ్చుచు నుంటిన్.

మ. ఇది నీ కీయఁగ నాకు నిష్టమును లేనేలేద యిప్పించు చు
న్నది నా యీ స్థితి దీనిఁ గన్గొనినచో నాథుం డయోధ్యాపురా
స్పదవృత్తంబును మాతృదేవతను గౌసల్యామహాదేవిఁ దం
డ్రిదయన్ నాదెన నత్తప్రేమ నివి యన్నిఁటిన్ స్మరించున్ మదిన్. 354

చ. విరతము కైకయీ వదననీరజ కేసర లగ్నమత్త బం
భరభరవక్ష్మలోముఁడగు మామ యొకప్పుడు కోసలాత్మజా
గురుతర శోకభారమునకుం దొలఁగింపుగ నిచ్చె దీని నా
ధరణితలేశ్వరుం డిదియు దైవతరాజునకే నొసంగఁడున్. 355

మ. ఇది మాయత్తకుఁ బెన్నిధానమగు, నాకిచ్చెన్ మహాదేవి, నా
యెదలోనన్ రఘురామచంద్రుఁడును లోకేశుండుగా నున్నయ
ట్టిది గుర్తించుచు గాన్కగాఁగ, నది పాఁపెన్ దీని నేనే ధరిం
చుదు వే ప్రాణము పోవునప్పుడు త్యజించున్ సీత యీరత్నమున్. 356

గీ. నేను చనిపోయి యిచటనున్నానటంచు చెప్పుమీ యిద్ది స్వామికిఁ జేతి కిచ్చి
మరల బ్రతికించుకొమ్మను మణినొసంగి మాతృవదనమారాధనా మహితబుద్ధి.

చ. అడవికిఁ వచ్చేఁ గాన జగమంతయు వానికిఁ దండ్రి యన్న నె
క్కుఁడు కలదంచుఁబ్రేమ యనుకొంద్రు నిజంబుగఁ దల్లియున్నచో
నుడుగని బ్రేమ యుల్ల చనిపోయిన ధత్తయెయైన రామ చం
ద్రుఁ డొసఁగుపావకోత్ల భరతుండు గ్రహించియ యుండడెవ్వడున్. 358

గీ. మామ పోయినయందుకు స్వామి నన్ను మాఅడించె, నటైనచో మాఅడింప
నయ్యెడిదికాదు నాకు దానత్త యన్న రామునకు నింతయని చెప్పరాదు హనుమ.

క. ఇది నాకె తెలియు నిది తెలియద యెవరికి మణిని గొంచునాయనకిమ్మా!
త్రిదివుల వని యటు లున్నను వదలి యిటకు వచ్చునయ్య వానరరాజా! 360

వ. అని సీతాదేవి యా చూడామణిని హనుమచేతి కీయగా నతఁడు దానిని జేతఁగైకొని శబ్దంబు కానిది శబ్దమైనది, వికారమ్ము లేనిది వికారమైనది, హిరణ్యగర్భునివంటిది, ప్రణవంబును జేత ధరించినట్లు భరింపలేకపోయి, నోటఁ బలుకురాక వలుకకుండఁ బోవుట పాడిగాక వెగుల్చుకొని యిట్లనియె. 361

ఆ. స్వామి వచ్చు నమ్మస్వామి తప్పకవచ్చు స్వామిఁ దెత్తు నా బుజాల మీఁద
రాఁడ యేని స్వామి రమణి! న న్నింతగా నేల పంపు నింత యేల చేయు. 362

ఉ. రాముఁడుగాని లంకకును రాఁడని చెప్పఁగ వీలులేదు త
ల్లీ! మహనీయమైన చమువివ్వఁడు యుద్ధము లేదటన్న వా
రేమియుఁబోరు లంకవయి నెత్తగనేవలె వారలెల్ల బా
హామదవృత్తు లెప్ప డెవు డంచును బోరికిఁ గూరుచుండగా. 363

శా. సుగ్రీవుండు విచిత్రమౌ కపి కపిక్షోణిన్ మఱిం గెల్చి బా
ణాగ్రంబందున నా కొసంగితివి నీకా యవ్వ నేఁ దీర్చెదన్
సుగ్రీవుం డను ఫేరు మార్చికొనెదన్ సూ! రావణుం జంపి కం
బుగ్రీవన్ గొనిరాకయున్న నముచుం బోరాడి తాఁదెచ్చెదున్. 364

ఉ. అర్థము లేనిమాట లివి యంబుజలోచన! శంకరుండు వా
మార్ధము లేక బ్రద్దవలె నాడినయట్లుగ నీవు లేమి చే
నిర్ధనునట్లు స్రుక్కెడిని నీరదదేహుఁడు రామచంద్రుడున్
వ్యర్థముగాదె నేను చటులాంబుధి దూఁకుట యింత చేయుటల్.

క. అన్నము జిహ్వాకు నెక్కదు కన్నో యురమూఁతవడదు కమలాక్షునకున్
నిన్ను వదలి రాముఁ డనుచు నన్న వదార్థంబు కమల కగవడునటవే. 366

వ. అనిన జానకీదేవి యోయి ప్రియంవదుఁడా! అట్లే పోయిరమ్ము. సర్వదేవతలు నీ మార్గరక్ష చేయుదురుగాక యని. 367

చ. అతని మహానుభావుఁ గడువందువఁ గన్నది కోవలావనీ
వతుల యనుంగుబిడ్డ గుణభాస్వరునిం బరమేశదీప్తి కా
యతనముఁ జండశౌర్య సకలామర దారచయంబు చువ్వనా
తితనము పొంద నా రఘువతిన్ నతిచేసితి నంచుఁ జెప్పుమీ. 368

ఉ. ఓయి! సుమిత్రపేర్మినట యొక్కటితక్క నెఱుంగ వీవు తా
నా యతిలోకశీల కులమందున నెయ్యది వచ్చె నేనిఁ దా
నే యఖిలంబు నాదుకొను నెల్లయునోర్పునకున్ నిదాన మా
శ్రీయుతచిత్తకున్ మఱియుఁ జేయుదు నేను నమస్కృతుల్ సదా. 369

క. ఆ తల్లి కొడుకు లక్ష్మణు నీతియు వినయంబు నేర్పు నెఱిఁ దల్లి తిథి
క్షితివ్రతకున్ ఫలములు నా తనయా! యతని నడిగినా నని చెవుమా. 370

చ. ఎవఁడు సమర్థుఁడై మఱియు నెంతకుఁజాలునొ యాతఁడొక్కనిన్
మివులగ నాకు సాయపడుమీ యని కోరిన వేనిఁగోరునో
యవనిని వానికంటెను కృతార్థుఁడు వేఁ డది చేసివెట్టినన్
దవిలి వరంబు చూఱగొనుఁదా నతఁ డట్టిఁడు సూర్యసూతియున్. 371

ఉ. ఎన్నఁడు చూడలే దతని నేమి? కపి వ్రజయూథనాథులన్
మున్నెవు డేను చూచితిని ముందరఁ చూచినయట్లె నా కహో

యున్న దటుంచుఁ జెప్పెద నహోర్వి జ మీకుశలంబు గూర్చి యి
ట్లున్న దటుంచుఁ జెప్పెదు మహాభుజశాలిత రక్షితంబుగా. 372

గీ. తండ్రి చచ్చిన పయిఁ బినతండ్రి నతని నంతభక్తిగా సేవించు నంగదుండు
నంగదుని నేమనడిగితి నంచుఁజెప్పుమ యతనిఁగనవలె నని యున్న దయ్య నాకు.

గీ. పేరు పేరున మీ కపివీరు లందఱికిని శ్రీరామచంద్రుని సకియ సీత
యేమహాదేవికొఱకు మీరెల్ల రణముసేతురో మీకు దివనల్ సెప్పె ననుము.

క. ఏ యగ్ని యజింపని యది ధ్యేయ మ్మే యగ్ని లోక మెల్లెడల రిరం
సాయతి నే యగ్ని తిరుగు నా యగ్నియు నిన్నుఁ గాచునయ్య కపీంద్రా! 375

క. ఆ యగ్నియై రహించెడు నా యాజ్ఞంబడి ప్లవంగనాథా! బిడ్డా
వే యగ్ని దాహకత్వము నీ యెడలన్ లేకయుండు నిజముగ నెందున్. 376

వ. అని జానకీదేవి యూరకుండిన వింక నామెయేదియో చెప్పునని హనుమ ప్రతీ
క్షించి యతఁ డేది యేని చెప్పనని దేవి ప్రతీక్షించి యతఁడు పో నుద్యుక్తుండై
కనిపించి మరలనాగి సీతవంకఁ జూచిన నామెయు మరల నిట్లనియె. 377

గీ. కోమలములైన పతియడుగులకు నా నమస్కృతులు చెప్ప మయ్య మన్నన్నకమున
నెవనికొల్దుమ్ము భూషణాయితముగాఁగమనలు నాతనికిని మన్నమస్కృతులివి.

సీ. పావటఁ జెంగల్వ పూవరాగమ్ముగాఁ గన్నులయందునఁ గజ్జలముగ
మోమున లొద్దుగపూవుల దుమ్ముగాఁ బెదవిపై మంకెనల్ పుప్పొడియుగ
మెడలోన చందనమ్ములు లేపంబుగా ఱొమ్ముపైఁ గుంకుమ దుమ్ముగాఁగ
జనునంబునందు భూస్వరవత్రములుగాఁగఁ జరణాన లాక్షారసంబుగాఁగ

గీ. మూరుగంబురగాఁగ జంఘోరులందు స్వామి పాదాంబుజాత రజంబు పాల్చు
గడగి నామన్కి యాతని కాలిదుమ్ము మన్నమస్కారములు చెప్పమా కపీంద్ర!

సీ. ఎవుడు నేదియుఁగోర నే కోర నొకసారి నా కోర్కి యెఱ్ఱించు నల్లచీర
మఱియుఁ గ్రొక్కారునెమళ్ల జరిపోగులను నంచులోన మాలలుగఁ గలది
మే మయోధ్యాపురి మేలుగా నున్నట్టి దినములలో జరిగినది యిద్ది
సాగెను దానిపై సాయంతనంబున ధరియించితివి గను ల్వీరియుచుండ

గీ. అద్దివర్షర్తువును స్వామి యరిగి పాదచారి కాశ్మెల్ల బురదగాఁ జూఱులగను
వచ్చి యాచీరయంతయుబాడిగాఁగఁ దుడిచికొన్నాఁడు నాకనుల్ ముడుచుకొనఁగ

ఉ. అప్పటినుండి నాదు బ్రతుకంతయు నాతని కాలిదుమ్ముగాఁ
జొప్పడె నోయి దుల్పుకొనుచో మఱి వట్టిన క్రొత్తదుమ్ముగా
నెప్పటి కప్పుడే తుదకు నేమయిపోయెను దుమ్ము లేవిచో
నెప్పుడు నిద్రవట్ట దిది యీ పదిమాసము లెట్టు లయ్యెనో. 381

వ. అనిన హనూమంతుఁడు.

శా. తల్లీ! రాఘవుఁ డేగు దెంచును సముద్వచ్చావ వల్లీ సుమం
బెల్లన్ బుప్పొడిచల్లు నీదునొడలున్ మృత్స్నా మనోజ్ఞంబుగా
మల్లీ కుట్మలవన్మనోజ్ఞము భవన్మాధుర్యసీమాన్యము
త్తుల్లంబౌన పరీమళంబులఁ గకుప్పల్ స్వాదువై శాఖలై. 383

వ. అనీ పునఃపునఃప్రణామంబులు చేసి వలగొని మాఁగుఁగన్నులతో మాలు
గుకన్నులతో నెలవుతీసికొని వెనుకంజగా వెడలిపోవు ప్రయత్నంబు సేయుచు
నామెకనులలోఁ దానంత తొందరగా పోవుట యిష్టములేమి గుర్తించి యామె
యేదో చెప్పఁబోవుట భావించి యామె నేమి చెప్పఁదలచితివి నేను సావధా
నుండనైయుంటి నన్నట్లు నిలంబడ నామె యిట్లనియె. 384

శా. నిమ్మున్ రావణుఁ జంపవద్ద యనినన్ నీ కేమొ కష్టంబుగా
నున్న ట్లెంచితి వందులోని వినిగూఢోద్దేశమున్ దెల్పెదన్
నిమ్మిం దక్కువజేసి కాదు సుమి యీ నీ బాహాశౌర్యంబు నో
యన్నా! వార్ధి దివానిశంబులు తరంగారావమై మ్రోగెడిన్. 385

శా. శౌర్యం బన్నది వాయువుం బలెను భాస్వత్కాంతివోలెన్ మహా
ధుర్యంబైచను నీటివోలె నొకటై ధూర్వాహియై మందమై
కార్యప్రక్రియ దేశకాలవశతం గన్పించు లోకంబునన్
శౌర్యం బన్నది కూడ నట్టిదియె దీక్షంబట్టి భేదించెడున్. 386

ఉ. దీక్ష యటన్న దా వెనుక తెచ్చినయట్టి నిదానభావనా
లక్షణమై చెలంగు నవలం బురుషప్రకృతి స్థిరంబుగా
లక్షితమౌను దైవపు బలంబున రక్షితమౌను దేశకా
ల క్షతిఁగాంచకుండ నవలన్ మఱి భాగ్యము చూచుచుండగా. 387

ఉ. నర్వము శౌర్యమే యొకనిశౌర్య మదొక్క యెడన్ ఫలించు నీ
గుర్వనుభావ మొక్కటియుఁ గూడిన యింకొకఁడింక వొక్కటిన్
బర్విన హేతుతాబలము వట్టును వేరొకచోట నల్పవం
దుర్విని గానిపించు మఱియున్ బెనుశౌర్యము కాలయోగ్యతన్. 388

చ. మన కనుకూలమై చనినమాదిరిఁ గవ్వడు నొండు, చేయఁబో
యిన ననుకోని వేవొ యుదయించి ఫలంబున బాహిరించు, నా
వనియె మఱొక్క వేళ ఫలవంత మగున్ కడుస్వల్పయత్నముం
గొని, తనశౌర్యమందుఁ గనుగో సకలంబును లేదు చూడగన్. 389

చ. హరియు హరుండు నిద్దఱు మహోద్ధతులుల్ గద, కాలకూట మా
హరియును మ్రింగఁ జాల నవె, నా హరు దాఁటిన రాక్షసాళి నీ
హరి మడియించు, శౌర్యమువయందువ భేదము కల్గునంద మా
యిరువురయందు భేద మని యేటికిఁ బావము కట్టుకోవలెన్. 390

చ. ఒకఁడొకఁ డాచరించు మఱియొక్కఁడికొక్కఁడు చేయు దానిదా
నికి నతఁడాతడాతఱి గణించిన యోగ్యత కల్గువారలై
ప్రకటితశక్తి నిద్దఱును బంధురతాగతిచే సమానులై
యొకనికి లొంగినట్టిది మరొక్కనిచేతికి లొంగ దెందుకో. 391

ఉ. రాముని భార్యఁ దీసికొని రావణుఁ డిచ్చట కేగుదెంచె నా
రాముని కేమొ లోకువగు రావణుఁ డింకొకఁ డేగుదెంచినన్
రాముని గన్నయట్టులఁ బెఱన్ గనఁడంతియకాక రావణున్
రాముఁడు చూచినట్లు కనరాదుగదా పెఱవానికైననున్. 392

గీ. అతఁడు నాభార్యఁగొనిపోయె నన్నకోవమతనికుండును నీ కెట్టు లది ఘటించు
ధర్మవిఘటన మని నీకు, దానియందు దీనియందును భేద మెంతేని గలదు. 393

గీ. చేసినంతవఱకుఁ జేసితి మాతని భాగ్యమట్టిదంచు వదలె దీవు
నొక్కవేళ ఫలిత ముదయయించవరాకుండ నెదురుతిరిగె నేని నదియుఁ దుదకు.

క. అతఁడట్లు వదలిపెట్టఁడు మృతియైనను మృతిని గాంచు మేలగు వంచున్
మతి నతఁడు కాంచు బాధను మతి నీ వేటికిని గాంతు మఱియుం గనుమీ.

గీ. పెట్టఁబొందిన యాతఁడు పట్టిచేయు యత్నమునకును పెట్టలేనట్టివాఁడు
చేయుదానికి భేదంబు చెందకున్నె యిద్దఱు సమానులే శౌర్య మెనయువేళ.

గీ. తీవ్రతను భేద ముండును దీవ్రతం బురస్కరించుక యూహామార్గంబునందు
భేద ముండును దైవంబు వినతమగు వధంబునన్ భేద ముండును ధర్మవేది!

గీ. వానివని వానిచేతిలో వ్యర్థమైన మూగి లోలోన దుఃఖించు మూరకుండుఁ
బరునిచేతిలో నది పాడువడిన వాఁడు పాడుచేసె నటందురు వాయుతనయ!

మ. ఎవరో గెల్వనువచ్చుఁ జంపుటను దా నెవ్వండునున్ జేయలే
దవనిన్ మున్ దివిజారి రావణునిఁ దా, మేలా మఱిం జేయలే
దవురా! యంతటితప్ప వారిదెస వీఁడా సేయఁడీ రాక్షసేం
ద్రు వధింపంగనురానిశక్తి కలదా తోరంబుగా వీనికిన్. 399

చ. చెలువుగ బ్రహ్మచేత శివుచేత వరంబులు గాంచె సీతఁడా
వల నవియెట్టివో మఱియు వాని ప్రతిక్రియ యెట్టిదో మహా
బలుఁడవు నీవు వానితలవైనిని మోదెదు నెంతదెబ్బకుం
దలవగులంగ రానిదగు ధాత వరం బది యున్న నే మగున్. 400

గీ. రాముఁడయిమాత్రమప్పటి కేమిచేయుననిన నదియేమిచేయునో మనకు నేల
యతనిభార్యను దొంగిలె నతఁడు చూచి కోవలయుఁ గాని నీకు నాకును వడేల.

వ. తన కర్థమైన దనుకొన్న సీతాదేవి మరల వర్ధమ్ము కాకపోగా మారుతి యీ
యువన్యాసముచేతఁ బూర్వ మాఁమెనువదిలిపోవుట యెట్లా యన్న దిగులు వద

లిపోయి సులభముగా నటునుండి వెలవు తీసికొని వెడలుటయే ఫలముగా భావించి చూడానుజీ భద్రవఱచి.

గీ. రాముఁడే భూమిజాత భర్తయొకఁ డంతెదేని కెంత వెలో మఱి దానికంతె
పావనియుఁ దాను నంతియ వట్టి రామమేదినీవతి దూతగా మిలిగిపోమె 403

ఖం డాం త ము

గీ. ఇది యుషఃఖండ మాత్మసాహిత్యపరమసూక్ష్మరసబిందురూప!దృక్క్రోత్రభూష!
కలితశ్రవణోపజనిమాత్ర కల్పమాన సురవురీ సుఖాదిక సౌఖ్యభరవిధాయి! 404

ఉ. కన్నులలోన నీరు గళగొద్దదికంబును రమ్యకావ్య భా
వోన్నయనంబులం గని మహోనిధి! నా యెద నున్నయట్లుగా
విన్నుఁ దలంచి భ్రాంతిలెద నిర్భరయోగ సమాధి నాథమా
ను న్నిను నిశ్చలాత్ములు కనుంగొనఁజాలని విన్ను యోగులున్.

మేదిని

అతివరిదీనభావ వినతాంతరంగ రంగా యతినియతిప్రదీప్త హృదయాంబుజాతభృంగా
వితతత్రివూర్వదాహనకృపీటధిష్ణేషంగా ఫ్లుతసుమహాశ్చటా నిహతమోహ ధీతరంగా.

❋ ❋ ❋

దివాఖండము

శ్రీకోమలగిరి కన్యా ప్రాకట నవమందహోస బంధురచాంద్రీ
సేక పరిపాక కాంత్యవ ధీకృత భస్మానులిప్తదేహా!నిరీహా! 1

ఉ. అగ్నిమయుండుగా నయి మహోకపి చేరి యశోకశాఖలన్
భుగ్న మనస్కుఁడై మఱియు భూమిసుతా హృదమేయతా మనో
లగ్నుఁడు రామకార్య పరిలంఘిత చిత్తుఁడు తీవ్రభావనా
మగ్నుఁడు దానవేశ్వర విమర్దన చిత్తుఁడు కోపమత్తుఁడై.

సీ. తొలుత రామునిభార్య దొంగిలినాఁడన్న ధర్మకోప మొకండు దారితీయఁ
దరువాత మఱియు నాతనిఁ గాంచి తానుగా వేనుక తగ్గినన్న మనసు కలంచ
జానకీదేవి రాక్షసరాజవధ యోగ్య దేశకాలాదికాధీనచర్చ
మఱియుఁ గోపవు నివ్వ మండించుచుండఁగా నగ్ని కల్పుండైన యనిలసుతుండు
గీ. వార్ధిలో లేచి వచ్చిన బాడబంబు దాని దగదీర్ప జలములు లేనికతన
భూజసంతాన మంటెంవఁ బోవునట్లు పొలిచె శిఖిశిఖాగర్భ విభూతి మెఱయ.

గీ. నీతి వథమున రిపురాజు దూతయందు నరినృపాలునిదైన సామర్థ్యమింత
యంచునేర్పంగవలయు వాఁడధికుఁడైన నొగిఁదెలిసి యగ్గి నురికిన నుఱుకనిమ్ము.

ఉ. సామముచేత నీ యసుర చక్కఁబడండు, విభీషణుండునున్
భూమికుమారియున్ రఘువిభున్ వచియించిరి మున్ను, దాన ము
ద్దామత్రిలోకవైభవ నిదానునకుం బనిచేయదున్, ధృతి
యామలమో! నుపాయమునయందున రెండు వథంబు లొప్పెడున్.

ఉ. ఇచ్చట వాలి రావణుఁడు నిద్దఱియందున మైత్రిలోన బీ
టిచ్చెడునట్లు సీత యిట నెంతయుఁ గీటున ద్రోసిపుచ్చె న
భ్యుచ్చయమూర్తి రాఘవుఁడహోయది మేలగు నిందు నద్దియుం
జిచ్ఛఖ గాలయావనముచేయుట యీ పని యోర్వ దద్దియున్. 6

చ. మిగిలె విభీషణుండు విషమించుట వానికిఁ బుట్టలేద యెం
చగ నొకక్రూరజాతి నొకసాధువు పుట్టిన సాధులన్ దలన్
మిగిలెడివాఁడు వాఁడగు నమీకవథమ్మునఁ దోడికత్తివాఁ
డగు నని లేద శాత్రవరహస్యము నేర్వను నైన నయ్యెడిన్. 7

సీ. ద్వంద్వయుద్ధమున గోల్తలసేయ భార్గవ జేతతో మదిలోన భీతిజెంది
ఖరదూషణాదుల శైవడి వారల పై నేగు ఫలితంబు లోనఁ దెలిసి
గగనాగ్ర నికషంబు కల్లోలవార్ధి దాఁటి రాఁడనునట్టి ధైర్యమూనె
వాధైర్య మెల్ల న న్నరసినయంతలో నిట్టనిటారుగా నేలఁగూలి
ఆ. యొక్క దుర్గధైర్యమూనియుండును మహోచమువు లేక యిది యసాధ్య మనుచుఁ
జను ప్లవంగ చమువు సంగతి చెప్పఁగా వలయు నితనితోడఁ గలుచతోడ. 8

క. ఎవఁడో వచ్చెనువెళ్లెన యెవఁడో యనిలెక్క సేయఁ డెవఁడోచూపిం
పవలయుఁ జూపించుట భూధవసీతి రఘుపతి సీతితత్పరుఁడు గదా! 9

చ. ప్రభువగు రామదూత యిట వచ్చునె దొంగతనంబుగాఁగ దా
ప్రభువువిధాన వచ్చుఁ బ్రభుభాతిఁ జనున్ బ్రభుదీప్తిమత్తయౌ
నిభము విధాన నేను చరియించెదఁ గత్తులగ్రుమ్మ నీకెకాం
ద్రు భువన ఘూర్ణనంబుగ సరోవన ధారుణి కచ్చరంబుగన్. 10

గీ. చూచిరమ్మన్నయెడలఁ గాల్చుటిదియైనఁ జూపులోనగ్నికలవానిఁ జూడుమనుట
కాల్పవలసినదానినిఁ గాంచుమనుట తనరఁ బూర్వాపరా విరోధంబు కాదు. 11

చ. తమరికి రాఘవేంద్రులకు దగ్గర దావును గాద యింత దూ
రము చనుదెంచి వేఱొకండు రానుకూలము కానియంత దూ
ర మిచటి సీతి యెట్టిది వరాక్రమవంతులు వేరు వేరు దు
ర్గ మెచట భేద్య మేమియును గానకపోయిన వాఁడదూతయే. 12

ఉ. ఒక్కఁడు దూత వారినిధి యూరును నేకముచేసిపోయె వాఁ
డొక్కరుఁడన్న రేవు ప్రభు వుగ్రచమూసహితుండు వచ్చుచో
నిక్కడి దానవాళికి మతెక్కడి ధైర్యము కాలునిల్వఁగాఁ
ద్రొక్కి కొనంగలేరు కపిధూర్వహులం గనిపిక్కచూపుచున్. 13

ఉ. అన్నిటికన్న ముఖ్య మయినట్టిది రావణు నేను నిద్రలోఁ
గన్నది కామభావ వరికల్పితదైన్యపువేళ యందునం
గన్నది వాని దర్పమును గాంతియుఁ గన్నులలోన భావనా
నన్నత వీని నేర్పుకయ చన్నది చన్నది కాదు దూతయై. 14

మ. తనకున్ మిక్కిలి యిష్టమైనయదియున్ దైవంబుచే మాసిపో
యిన దుఃఖంబగు, నన్యపూరుషులచే నేనుంతయిన్ మాసిపో
యిన ఁ గోవంబగు, నిష్టమెద్ది యన? నా యిష్టంబు భేదించుచుం
డును బ్రాణిప్రకృతి ప్రధానముగ నెందున్ జీవకోటిం బొరిన్. 15

క. దైవము ధర్మము గలిగిన యే వారికి దార సుతుల నిష్టము పొచ్చౌ
భావించు భోగవస్తుల వావిష్కృత మౌన యిష్ట మన్యజనులకున్. 16

క. ఈ తోఁట భోగవస్తువు దైతేయున కతఁడు ధర్మదైవ విదూరుం
డీ తోఁట భగ్నవఱిచిన దై తేయుని కోప మనుమితంబగు నెంతో. 17

వ. అని ఆంజనేయుండు దండనీతి నిశ్చయించి నంత. 18

ఉ. ఆతఁడు సాధువంచు హృదయంబున నెంచె ద్విజవ్రతానముల్
రాతిరి స్వాగతం బొనెఁగె రాతిరిపోయి దివోదయంబుతో
సీమీతఁడు ఘాతుకుం డగుట యెంతో బయల్పడె సీతఁడుంగ్రుధా
చాతురియై దివాచర నిశాచరుఁడై విహరింపఁజొచ్చెడున్. 19

చ. వదినెల లుండె నీ సుదతి వక్షుల తోలికి రాద వృక్షసం
వద కొనగోట గిల్లద కృపాగుణరత్న పయఃపయోధి నీ
నరమలబుద్ధి జేసెన ప్రసంగము నమ్మెన పక్షిజాతియున్
మదమగునో లదూనిలుని మాదిరిం జెట్లను బెల్లగించెడున్. 20

ఆ. కొలఁది యంగుళముల కొలఁది దేహమువాఁడు వెరిగి వెరిగి వృక్ష వితతి మించె
చెట్లకొమ్మలందుఁ జొంగనాలగు వాని చేతఁ గాంచె జెట్లు చెంగనాలు. 21

సీ. ఒక చెట్టుమీఁది పక్షికదంబకంబు భూకంపమయ్యె నటంచుఁ గదలిపోయెఁ
బ్రక్కనుండిన చెట్లపైనున్న ద్విజరాజి చదలువెన్నోతకు బెదరిపాఱె
వచ్చి యే చెట్టుపై వ్రాల నెంచిన నైన నావేళ కా చెట్టె యవనిఁ గూలె
చివర విరాశచేసికొని యాకసమందుఁ బిండుకట్టి చరించుచుండె నవియుఁ
గీ. దనర నాశ్చర్యముగఁ బ్రభంజనుఁడితండు కోతిరూపంబుతాల్చి వెక్కువగ వచ్చె
నొక మహోవర్తమునయందు ముగ్గదారి వీ వనఁగ నది యంతయు విచ్చినట్లు.

సీ. కొన్ని యూశలు త్రెంచుకొన్నట్లు కొమ్మలు ఛిన్నమ్ములగునుఁ కచ్చితముగాఁగఁ
బ్రేతాకృతిని గొన్ని ప్రీలి నగము నేలకు నంటి ఓట్టు ప్రేలాడుచుండు
మఱికొన్ని బహుపుణ్య మహితాకృతులు విమానమ్మెక్కుగతి గగనమున నేఁగు
భీతిచే నఱచిన రీతిఁ గొన్ని భయంకరారావమున ధాత్రియందు వ్రాలుఁ
గీ. గపిమహేశ్వరు వదహస్తభూతములకు వృక్షములు వృక్షశాఖలు ప్రీలిపడెడు
బహువిధములైన సంస్కారఫలము గాంగఁ బృథివియందున జీవులు త్రెళ్లునట్లు.

మ. విహగవ్రాతము తన్మహోధ్వనులచే భీతిల్లి దిక్కుల్ వియత్
కుహరక్రోడము దూఱెనం చనుటలో గొప్పేమి లీలావనీ
గృహ వృక్షాదికరక్షఁబోల్పు దనుజశ్రేణుల్ వినిద్రాణులై
ప్రహారారంభమునం గనుంగొనిరి దంష్ట్రానేత్ర రుద్రాకృతిన్. 24

గీ. లోకమున రాక్షసాకృతుల్మాఱి గుండెపగిలిచచ్చులయున్నది ప్రజలుగాని
కోతియాకారముంగాంచిగుండెపగిలిచచ్చిరట గొంతమంది రాక్షసచయంబు

గీ. వ్యాధి కుదురదు మంచము పట్టినాఁడు కాలుసేతు లాడవు వాని కన్న మృతుఁడె
చాలమేలగుఁ గొన్ని వృక్షములు చెల్ల గింపఁబడలేదు మరలఁ జిగుర్చ దెవుడు.

గీ. ప్రళయకాలంబునందున వారణాసి యున్నపూర్ణామహాదేవి యవనధంబుఁ
బోలె నున్నది వచ్చని పుచ్చపాదు నొక్కఁజానకి యున్నట్టి యుర్విరుహము. 27

గీ. తోఁట యీగతినయ్యె నన్మాటపోయి రాజతోఁజెప్పకుండఁగఁ బ్రాణములను
బాసినట్టి విశాచరుల్ భాగ్యవంతు లంచు వనపాలకులును దలంచికొంచు. 28

మ. కరమున్ మోజనచేసినన్ మఱియు నాకారంబుమాత్రమ్మె వా
నరమే వానరమంచు నెట్టులగు, నింతం జూడ మార్జారమున్

నరియే వ్యాఘ్రముతోడ, వ్యాఘ్రమును నూర్ధ్వాధంబుగా నెంతు రె
వ్వరు వై కేగగ నెవ్వరో బ్రదుకఁగా బాంధించువారక్కటా. 29

క. బెదరించఁగ నఱపులతో నదలించఁగ వట్టికోతియా యిటిదనుచో
స్మద వృత్తికృత ముపోషము గుదిగొను జముకోఱవచ్చె కోతి విధానన్. 30

వ. అనుకొని వనపాలకులు తాము కనిపించిన నది యెక్కడ మీఁద దుముకు
నోయని వడిపోయిన కొమ్మలు చాటుగా దాఁటిపోయి రావఁగునికి విన్నవింప
నేగఁగా. 31

ఉ. జానకి యున్నదం చచటి క్ష్మారుహముం బెకలింపలేద యా
జానకియందు గౌరవవశంబున రాక్షసకాంతలన్ యమ
స్థానము పంపలేదని నిశాచరకాంతలకుం గృతజ్ఞతా
స్థానముగాని కావలయు జానకి, జానకి కాదు వారికిన్. 32

ఉ. అల్కమ్ము వృక్షథంగ విలయూరవ సంతతిచేత నిద్రలన్
మేల్కాని గుండియల్ భయసమేతములై చన నక్కియుండి చె
ట్టు ల్కలఁచంగ మూరుతి కడున్ విరమించుచు దవ్వుచేరఁగా
నుల్కఱి చుట్టుచేరి మఱి యుర్విజతో వచియించి రీగతిన్. 33

చ. నెలఁతరొ! మేమిటన్ దుగతనిద్దురి నుంటిమి యింత తోఁట పు
ల్లలవలె నంత దుష్టపుబలంబునఁ జేసినయట్టి కోతి నీ
వలనున మాటలాడెన యెవండితఁడే పనిమీఁద వచ్చెనో
తెలియఁగఁ జెప్పవే మదవతి! వినిగూఢ దురూహభావనా! 34

చ. ఎల ననబోఁడి! పావమిఁకనేమిటి యాయము యెంతొ దుఃఖపున్
జలనిధి మున్గియున్న దని జాలివహింపఁగ నైన యంత ట
క్కులు తెఱపింతలేని కనుఁగోవల నీళ్ళులు కల్లబొల్లి యే
డ్పులు వయికెల్ల లోవలను బొల్తుక! గోతులు త్రవ్వుజాణవై. 35

క. నీ మగఁడు విచ్చగాఁడని స్వామి వచించినది కాను వచ్చున యిది యే
దో మాలిమి భిక్షావేళామృదువగు కోతి యని బలా! యెంచితిమే. 36

శా. ఇంతింతై మఱి యింతయొ మఱియుఁ దా నింతై నభోవీథిపై
నంతై బొట్టనవ్రేలియంత కపి యేలా యయ్యె నే యంతగా
నింతి! గారడివాండ్రొ! వీ వతియు నీ వీ కోతి యెవ్వండు నీ
చెంతన్ దేనికివచ్చె జెప్పఁగదవే; చిత్తస్థితార్యాగ్నికా. 37

చ. కిచకిచలాడె నద్దియు నొకేవనినొంగను దానిబాస నీ
వెచటను నేర్చినావు మఱి యీవును బల్కితి వట్టె దానితోఁ
గచమును లెంచి వాలమును గత్తెర చెట్టినయట్టి కోతి వీ
విచటికిఁ జేరితే! బ్రదుకనీయవ యేమిటి మమ్ము నిచ్చటన్. 38

మ. దనుజేంద్రప్రియకాననంబు నిటులన్ ధ్వంసంబు కావించు నా
తనితో నీవయి మాటలాడి తనివార్తన్ రాక్ష సేంద్రుండునున్
వినినన్ నీ బ్రదుకున్నదా! మఱి వనీ విధ్వంసముం జేసినం
తన సర్వంబును దేలిపోయెనఁట కాంతా! పిచ్చిజంతా! యిటన్.

చ. ఒక తెవు నీవు చత్తువని యూరును దోఁటయు మంటఁ బెట్టిదే
కొకిబికి యూహదాన! యిదిగోనిదెచూడుము శాస్తియౌన కోఁ
తికి సరి తప్పదింక యువతీ! యతఁడెవ్వడొ నీవు చెప్పు మిం
తకుఁ దలకాచుకో దితిజనాథునకున్ దుదికోపమేచకన్. 40

మ. చెలియా! చెప్పవయేమి నీదుతలలోఁజేజెమ్మ చెప్పన్ మఱిన్
సిలుగై గోళ్ళ చివుళ్ళ బెజ్జములుగా ఛేదించి యా నందు నం
దులలో మండెడునూనె పోయుటకు ముందున్ జెప్పవే! వాడెవం
డెలమిన్ నీవును వాఁడు బాసగొని మీ రేమేమి మాటాడిరే!

వ. అనిన రాక్షస స్త్రీల కుత్సితంపుఁ బలుకులకుఁ గడుపుమంటకు నాకాండతాండ
వారంభ సంరంభంబునకు బెగ్గిలియు నేటికి రామదూత యొక్కండు కనిపించె
నన్న ధైర్యమూని జానకీదేవి యిట్లనియె. 42

క. మీ మాటల యర్థంబుల హో మీకే తెలియవలయు నూరక యే మే
మో మీ రూహింతురు నా కేమో యవి తెలియవలయుఁ ధర్మంబో. 43

క. ఒక్కరు చచ్చినఁ దీపియుఁ బెక్కురు చచ్చినను జేదొ వేరికి వారే
యొక్కడఁ బ్రేమ ఘటిల్లునొ యక్కడి యీవదకు దుఃఖ మందెదరు జనుల్.

చ. బ్రతికినవయన్నినాళ్ళు వెత పొరమెఱుంగని దానికంటెనుం
మృతిగను బెన్నిరెట్లయిన మేలగుఁ జూడఁగ వానికంటెనున్
బ్రతికినవన్నినాళ్ళు పలుపాపములం బొనరించుకంటెనున్
మృతిగను బెన్ని రెట్లయిన మేలగు నంచుఁదలంతు నెంతయున్.

చ. నిజముగ నే నెఱుంగ నతనిన్ మును వెన్నఁడు చూడలేదు యు
క్కజముగ మీరు నే నతనిఁగాంచితి మివ్వుడ యొక్కసారి యు
ర్విజములు వెల్లగించుట కపిప్రకృతింబడి దాని వే నెఱుం
గఁజుడి యెఱుంగ నిక్కువముగాఁ గపిబానవనుగాని నుంతయున్. 46

క. నమ్మిన నమ్ముండు మఱియున్ నమ్మకపోయినను మీరు నమ్మకుం డంతే
యిమ్ముగ నను సరిగా సర్దమ్మును జేసికొనుఁ డంతె రాక్షసులారా! 47

ఉ. అతనిమీఁదగాని హృదయంబునఁగోవముగాఁగ నున్నచో
నాతఁడు సాధువాక్యముల నాడుచునుండిన నైనఁ బ్రొయ్యిలోఁ
బ్రాంతిగఁ బచ్చికట్టై లిడుభాతిగ నుండును రాక్షసాంగనల్
సీత వచించుమాటలకు జిత్తములంబొగ రేఁగుచుండఁగన్. 48

గీ. ఇంత కెత్తినయట్టి కపీశ్వరుండు తాను వచ్చిన సంగతి దానవునకు
నెఱుక చేయుటకే విశ్వయించి యుండు సీత నిస్సంశయంబుగాఁ జెప్పవచ్చు.

గీ. కాని దుష్టుల కరుదేరనైన కీడు చెప్పకుండ రావలయును, సీత యందు
చేత రాక్షసస్త్రీలకుఁ జెప్పలేదు గుండియలయందు వారు గగ్గోలువడఁగ. 50

వ. అంత నుర్విజ పాలనా నియుక్తులను నుర్విజాపాలనా నియుక్తులను రావ
ణుపాలికింజనిన. 51

క. పదిమంది పురుషులందున నది శత్రువు చేసినట్టి యవమానము తీ
ర్చెద ననిపించును, ముగుదల యెదుర ముగుద చేసినదియు హృన్నిరయంబౌ.

క. కోపము లజ్జయుఁ బెను సంతాపము ముప్పిరిగొనంగఁ దన పౌరుషమే
లోపించినట్టు డస్సిన భూపతిఁ గనివారు బెదరిపోవుచు నెదలన్. 53

ఉ. స్వామి! మతో మశోకవన పాలనకార్యనియుక్తులై సదా
స్వామిమహోజ్ఝ చేయుదుము సర్వము చక్కఁగ నుండఁబ్రొద్దుటన్
మేమును దవ్వులం గలుగు మేదినిజాతములందుఁ గొమ్మలం
దేమొ వెటీ ల్పెటీలు మని యింతని చెప్పఁగరాని మ్రోఁతలై 54

చ. చని కనినా మెవండొ యొక చండమహోకపి తోఁటలోఁ బ్రభం
జనుని వలెం జరించెడును సర్వమహోతరు ఖండనోగ్రుఁడై
దనుజమహేశ! సింహమును దాఁకఁగఁ గఱ్ఱనుబూని యెవ్వఁడే
గును మనవింగ్రహింపు మిదిగో యతిదీనుల నాదరింపుమా. 55

గీ. వారు చెప్పినట్టి వానరమే తొల్త మహితనూజితోడ మాటలాడి
యవల నేగి తోఁటయంతయు విఱిచెను ఏమిమాట లాడి రెఱుఁగరాదు. 56

క. ఎలయించి వలుకుఁగాని చెలియయు మఱిమాటిగాఁగ జెప్పదు పతికిం
దెలియవలె నంచువచ్చితి మలముఖుఁజా! కావు మిద్ది యావద వచ్చెన్. 57

వ. అనిన రావణుండు వారినిఁ బొండని పంపివేసి దీర్ఘాలోచనావరుండయి చాల
సేపు. 58

ఉ. రాముఁడు పంపకున్నఁ గపిరాజు ధరాసుతఁ బల్కరింపఁ డా
రాముఁడు పంపినం బ్లవగరాజు వరాక్రమశాలి కావలెన్
దా మహనీయ మీ జలధి దాటుక యిచ్చట వేఁడు చేరలేఁ
డీ మహనీయవార్ధిఁ దరియించిన వాఁడు మహాబలుం డగున్. 59

చ. నరుఁడును గోతి కామగమనంబు నెఱుంగని జాతి యోగని
ర్భరతరశక్తి మింటఁ జనవచ్చును యోగికశక్తిచేత వా
నరులును మానవాళి గగనంబున వేగెడువారు సిద్ధులై
తిరిగెద రంతెగాని యురుదేరరు పాయము సేయ వేరికిన్. 60

చ. ఇతఁ డెవఁడో భుజాబల మహోశ్వరుఁ డిచ్చట్టికైన వేగుదెల
చితి నని యిచ్చటుం దెలియఁజేయుగ నెత్తిన పాపసంబు కా
కితరముగాదు గాన నొకయెవ్వనినో మఱి వీనిమీఁదికిం
జితనముగొంగఁ బంపినను జాలదు చాలినవారిఁ బంపనో. 61

మ. పొలఁతిం గాంచఁ దనంతవాని మఱివేంపున్ బంపినన్ రాముఁడా
వల నా రాముఁడు నొక్క చేతివయిఁ జంపన్ జాలె సైన్యంబు ను
జ్జ్వల దోర్బలగ్రము నొక్క వింశతిసహస్రం బందుచే నాలుగిం
తల సైన్యంబును బంపఁగావలయు నేతద్వీరు శిక్షింపఁగన్. 62

వ. అంత గింకరులను బేరఁ జెలంగునెనుబదివేల రక్ష సైన్యంబును దనంతవారిని
బైనిఁ గోయుచుండఁ గ్రింద నెత్తురుత్రావువారిని రాజకోశకు యుద్ధమునం
జచ్చుటయే బ్రతుకు వరమూర్ధముగా శిక్షింపం బడినవారిని సంకల్ప వికల్పము
లను శక్తిమాలిన మనస్సుగలవారిని హనుమ మీఁదికి బంపినవా [illegible] పై
తోమర ముసల ముద్గరాది మహాయుధధారులై. 63

సీ. ఒకవీల వారివాహకము నల్లంతలోఁ బెరిగి నల్దెసల వ్యాపించె నొ[illegible]
అడవిదున్నలమంద కొడవళ్ళ వంటి కొమ్ములతోడ విజృంభించి వెళ్ళ సొగసి
కాలింది వరదలుకట్టి మిఱ్ఱుంబల్లముల నట్టె మ్రింగుచుఁబోవు నవగే
దవధూమమంత మిన్నువదరి ధరవ్రాలి భువి బిళ్ళవమవుగాఁ బోవు నవగ

గీ. గడు నశోకవనాభిముఖంబుగాఁగ నేగెఁ గింకర సైన్యం బపారగతిని
ఆ చమువు గాలిసోకినసైనం బిట్టి యూడ దాకాశమున బ్రాణి యుపనియండు.

చ. తెలియఁగ గింకరుల్ బయలుదేఱి రవంగను లంకలోవలన్
విలయ మదేదొ కల్గెనని విస్ఫుట మందళికున్ మఱింతలో
నలములు దానవుల్ చలితులై చరియింపగ నాల్గు దిక్కులం
దెలిసెను రాక్షసాళికరుదెంచిన వానరమెల్ల లంకలో. 65

వ. ఒక యేదో మహాంధకారమ్ము పెద్ద తెరకట్టి కాలాంబుదంబువోలె నరుదెంచుచున్న
జూడ యాంజనేయుండు చూచి తనమీఁద మహాయుధంబులు ప్రయోగింపబడుట
తెలిసికొని యా ప్రవాహంబును గ్రుంకించుటయేగాని మరలించులేదని యెఱింగి
పెంచిన మహాభయంకరాకారముతో లంకాపురం బెల్ల నా మ్రోఁతకు దద్దరిల్ల
లాంగూలవిస్ఫోటనంబు చేసి దెసలు మార్మ్రోగు నట్లొట్టనియె. 66

గీ. ఎదురులేదు శ్రీరామున కెదురులేదు లక్ష్మణునకును రామదోర్బలిత చావ
రక్షితునకును వానరరాజునకును నెదురులేదు సుగ్రీవునకెదురులేదు. 67

ఉ. దూతను రామచంద్రునకు దోరుదితోజ్జ్వల తీవ్రచావ హే
లాతరుణేందుమౌళికి పలాయితబాహుఁడ సర్వశత్రు ధా
త్రీతతి కర్షణంబున నరిందముఁడన్ బృషదశ్వసూనుఁడన్
బ్రాంతిగఁ బేరుచేత హనుమంతుఁడ దంతురితోష్మవంతుఁడన్. 68

ఉ. అదటు వచ్చి రావణ సహస్రము యుద్ధమునందు పల్వగా
లేదు నిజంబు నా యెరుక లిప్తకుఁ జంపెద వేయిముంది మా
యా దనుజప్రతాపము మహోగ్రనిజాత్త విపాతనంబులన్
పాదలిమూఁకఁ జంపెదను బ్రహ్మరచండభయ భూపనంబులన్. 69

ఉ. లంకసమస్త మాళీచి యిలాతనయామణి పాదసీరజా
తాంకములన్ శిరఃపదమునం దవధారణఁజేసి రక్కసుల్
లెంకలు డొంకలం బడి ధూళిగతి డెక్కల డేక రామరాట్
కింకరుఁడైన నేఁ దిరిగి కేవల మేగెద వే కృతార్థుఁడై. 70

వ. అంతఁ గింకరశబ్దాశ్రయమైన తమ భయంకరత్వము పరాశ్రయంబై కింకరశబ్ద శ్రవణసంజాత భయ వశంకరులై యా రక్షశ్శ్రమువు లిప్తమాత్రంబు నిలంబడి తెప్పరి పానుమపై బహ్వాయుధ ప్రయోగంబు నేసిన నతండు తానాశ్రయించిన తోరణస్తంభంబునందరి మహోయసదండంబు వెఱికి వరిమగా స్వీకరించి. 71

వ. అది వరిభ్రంబు త్రిప్పటయై యగ్నిమయంబగు చక్రవిభ్రమం
బొ! దనుజరాజి విభ్రమముపొంది యొయ్యంగఁగనైన నుంత నే
రదు గగనంబునుండియొ ధరాస్థలినుండియొ వేస్కనుండియో
యది దెసలందునుండియొ మహోగ్రమదంబ్రిక కాటువేయఁగా. 72

వ. తమవరఁగింప నాయుధశతంబు సహస్రము నేమి యౌనొ దే
హమునకుఁ దాఁకవో తగిలినవ్వరు వానికి బాధకల్గదో
కమలదొగుండె దేహమునఁ గ్రమ్మదొ నెత్తురు నెత్రు పోయినన్
శ్రమయును గల్గదో యిదియు సాగినభూతమె వట్టి ప్రేతమో. 73

ఉ. అల్పముకాని దైహిక మహోనుభవం బొకఁడయ్యె వారికిన్
స్వల్పపుటూహయైన కొనసాగుట నేరనివారి కన్న నం
కల్ప వికల్పభావమది కల్గెను జచ్చెడివేళ నైన నా
యల్పపుఁబ్రాణులందుఁ దుదికైనను కొంచెము చేతనత్వమై. 75

వ. ఇట్లొక ముహూర్తకాలమున జరిపిన హనుమయొక్క కింకరసైన్యనాశంకరత్వమ్ము
విని రావణుండు. 76

ఆ. అంత సైన్య మవ్వ డరుదెంచె గావున నంత సైన్య మవ్వ డవహరించె
తనప్రమాణ మింతయని యింత నేర్వఁగారాదొ యేమొ ఘోరరణమునందు.

క. ఏతాదృశులు మహోగ్ర వ్రాతమ్ములఁ గాని సాధ్యవడ రతఁ డన్య
జ్ఞాతయ యాతఁ డకార్యకుఁ డీతఁడు సాధ్యవడు భేద మీ మాత్రమగున్.

వ. అని తలంచుచుండ నా సమయంబునఁ దన వన్నిద్దఱు మంత్రులలో బ్రహస్తుఁడను వాని కుమారుడు జంబుమాలి యనువాఁడు వరాక్షమాభిమాని యింద్రజి దాదులకంటెఁ దా నధికుఁడ ననుకొను వాఁడు దైత్యరాజు తనకుఁదగిన వదవి యీయలే దనుకొనువాఁడు రావణునితో మాటాడుచుండగా మరలఁ దోఁటకావరు లరుదెంచి.

ఉ. దేవరవారిదౌ ననుమతిన్ వచియింతుము జానకిం గనం
బోవఁగవచ్చినట్టి కపిపుంగవుఁడా గతిఁ గింకరాఖ్య దై
త్యావనికర్షణంబుగ దురాత్ముఁడు బుస్సలుకొట్టి దున్నె నా
వ్రూవులతోఁటలో భవనమున్ ఖురమర్దన మాచరించెడిన్. 80

శా. ఆ ప్రోద్దామబలుండు పింగళ విలోకాభీల దుర్బుద్ధి చై
త్య ప్రాసాదమువంకజూచి వరివేగాభీలుఁడై దానిపై
దీప్రాకారుఁడు దూఁకి పాదముల మర్దించెన్ దురాత్ముండు వెం
తో ప్రౌఢిన్ విడిపోవ దూలములు బాదుల్ గుజ్జులున్ గొమ్మలున్.

గీ. నడిమి దూలంబు కదలించి విడిలఁజేయ నొక చిఱుత నివ్వకణములో నుద్భవించి
కప్పరమువోలె మేడపై కప్పనంటి సర్వప్రాసాదమును భస్మసాత్కరించె. 82

గీ. గాలి దైవ వశంబున నేలనుండి పీడి రత్నాకరము పైకి వీచుచుండె
నయ్యశోకవనంబున కంబుధికిని నిది యదృష్టంబె యూరు లేదయ్యె నడుము.

గీ. ఓరి బాబోయి వాఁడు మహోగ్రభుజగ మఖిల కింకర సైన్యంబు నహరించె
ననిన వినలేదు వారు తా మరిగి వందమంది ప్రాసాదరక్షకుల్ మడిసిరి ప్రభు!

గీ. గుడిని మ్రింగెడు వారికి గుడితలుపులు నవ్వడంబు లన్నట్టుగా నంతలైన
కింకరుల మడియించిన కేశవతికి భవనరక్షకులైర యవ్వడము లకట. 85

వ. తన యుద్యానవన ప్రియత్వము వారికిఁ దనయందైన చనవుగా వారిమాటలవలనఁ
గలిగిన కోపము తన గుండియలో గుడిలోని ధూపమువలె ఁగ్రమ్మికొనఁగానున్న
రావణునితో జంబుమాలి యిట్లనియె. 86

క. నా యంతటివాఁడుండఁగ నో యయ్యా! వీకు నేల యుమ్మలికము ని
ర్జేయ మహావిక్రముఁడను నీ యడుగులయాన వ్లవగనేత వధింతున్. 87

శా. వారాశిస్థిత బాడబాగ్ని చయ మార్పంజాలుదున్ దిక్తటీ
దూరంబుల్ కొలువంగఁజాలుదు సుధాంధోలోక కుద్దాలబా
హో రేఖావరిణద్ధ శౌర్యుడను నీ యాజ్ఞా ప్రతీక్షాకృతి
ప్రారంభాత్ముఁడఁ గోతిఁ జంపెద ననుంబంపంగదే మత్ప్రభూ!

వ. అనిన రావణుని కోపం బంతయు జరుబుమాలిపై మనలి వెంటనే పోయి
తద్వధంబు చూడు మనిన. 89

సీ. అశ్వమూర్ధముల మధ్యంబునందున శ్వేత చామరకాంతులు సంభ్రమింపఁ
జక్రారములయందు నంతరించిన కింకణీధ్వనుల్ హోవముల్ నిగుడఁజేయ
రథమునందున్నయాయుధము లొండొంటితో వొరసిన నడులుముందరకు పాగఁ
గలిపి కట్టిన పతాకారత్న కాంతులు సూర్యకాంతుల వెల్లజాఱ గొవఁగ

గీ. మున్ను గెలిచిన యాహవమ్ముల బిరుదులు కవచమున రంగవల్లులై కానిపింపఁ
జైత్రమాసంబు కలనికి సాగుదెంచు సరణి యుద్ధావనికిఁ జేరె జంబుమాలి. 90

చ. అరదము చూచినంతటన యక్కపినాథు డెఱుంగనయ్యె నం
దరయగ నెక్కువైనది యహంకృతి తక్కువపాలు విక్రమ
స్ఫురణ మటంచు మారకయ చూచుచునుండెను పావమానియా
శరుఁడును మారుతిన్ శితపృషత్కములన్ మెయిగాఁడనేయగన్.

క. కదలఁడు మెదలఁడు వానర మది తెలియఁగ లేక యమర యంబుద ఘాలో
న్మదవృష్టివోలె నెడవని ప్రదరంబులఁ గురిసె వానిపై వలజడిగా. 92

క. కదలక యుండఁగ నేసెను మదిఁ గోవము పెరిఁగి జంబుమాలి ధనుస్సుం
దుద లర్ధచంద్రువోలికఁ గదియఁగ నర్ధశశిశరముఁ గపిఫాలమునన్. 93

ఉ. బిల్లున నెత్తురోడఁగఁ గపిప్రభుఫాలమునందు వాలమున్
ఫెల్లున నేలపైఁ జఱచి భీషణమూర్తిమరుత్సుతుండు కం
పిల్లగ దిక్తటంబు లతిభీకరవైఖరి నావులించి యు
త్తుల్లనవారుణాంబుజ సమూహమునా వదనంబు విచ్చుచున్. 94

గీ. ఎదురులేదు శ్రీరామున కెదురులేదు లక్ష్మణునకును రామదోర్బలిత చావ
రక్షితునకును వానరరాజునకును నెదురులేదు సుగ్రీవున కెదురులేదు. 95

ఉ. దూతను రామచంద్రునకు దోరుదితోజ్జ్వల తీవ్రచావ హే
లాతరుణేందుమౌళికి హలాయిత-బాహుఁడ సర్వదైత్య ధా
త్రీతల కర్షణంబున నరిందముఁడన్ బృషదశ్వసూనుఁడన్
భ్రాతిగఁ బేరుచేత హనుమంతుఁడ దంతురితోష్మవంతుఁడన్. 96

ఉ. ఆదట వచ్చి రావణ సహోదరము యుద్ధమునందు నిల్వఁగా
లేదు నిజంబు నా యెదుర లిప్తకుఁ జంపెద వేయిమంది మా
య్యాదనుజవ్రతానము మహోవనిజాత నిపాతనంబులన్
బాదలిమూఁకఁ జంపెదను బ్రస్తరరాజి విధూననంబులన్.

ఉ. లంక సమస్త మాఱిచి యిలాతనయామణి పాదవారిజా
తాంకములన్ శిరఃపదమునం దవధారణచేసి దానవుల్
లెంకలు డొంకలందున ధూళీగతి డెక్కల డేక రామరాట్
కింకరుఁడైన నేఁ దిరిగి కేవల మేగెద వే కృతార్థుఁడై.

వ. అని సింహనాదంబునేసి యొక్క మహోపక్షంబు వెఱికి వానిపై విసరిన నతండు
బాణపాతంబుల నమ్మహోతరువు శతశకలంబులుగా నఱికిన నాంజనేయుండు
మరల నేగి తోరణస్తంభం బాశ్రయించి కూర్చుండిన. 99

చ. అసురయు వానరేశ్వరు నిరాదరభావము చూచి చాల వె
క్కసవడి వాని నేమయినఁగావి వధించెదనంచు నెఁ

వ్రశరము పెల్చనవ్ దొడిగి వక్రధనుస్సున నూటిచూచి నా
రనమును విడ్చి తొమ్ము విధురంబుగ నాటఁగ రక్త మోడఁగన్.

క. అవ్వటికిని గోవెంబును దెప్పించఁగఁ జాలె మారుతికి మారుతియుం
గుప్పించి యెగసి కనులన్ నివ్వలు రాలంగఁ జూచి నిశిచరవీరున్. 101

ఉ. వానిస్వరూపముం దెలియ వానివయిం బెనురాయిగొంచుఁ దాఁ
దూనికవోలికన్ విసరెఁ దూఁగుచు వచ్చెడురాయి రాక్షసుం
డానతచావయుష్మియయి యంచితబాణములన్ మఱిన్ నమీ
పానకు రాకమున్ను చిద్రువల్ చిద్రువల్ పొనరించెఁబూనికన్.

వ. అట్లు వాని స్వరూపంబు నిర్ణయించి మరల నేగి తోరణ స్తంభం బాశ్రయించిన జంబుమాలి యక్కోఁతి నిజంబుమాలి తమ్ముఁ గికురించుచుండెనని మహా కోపవరవశుండయి రథంబు మఱియుఁ దగ్గఱకుఁ దోలి యాతనిపై బాణములు నిగుడించ హనుమ వాని వ్రతిభకు మించిన వేగముతో. 103

చ. వరిఘము వూని చేఁబిడుగు వడ్డ విధంబున వానిబండిపై
నుఱికి పాయుంబులం బొడిపి యుర్వీత కేతనమున్ హరించి యు
య్యరదము నుగ్గుచేసి ధరయందున నాతనిఁదూల్చి చంపెఁ ద
చ్చిరమును గాలుసేతులును శీర్ణములై వడనాఱుచోటులన్. 104

వ. ఖవ్వీధంబునఁ దద్వధంబు చూచిన తోఁటమాలులు పోయి రావణున కెరిం
గించిన రావణుండు. 105

క. వరిమితవరాక్రములు మఱి ధరణీపతి యాశ్రయమున దర్పోద్ధతులై
చరియింతురు తముఁదామై యెఱుఁగక యెఱుఁగని నృపాలు రిచ్చిన వనపై.

క. ఎఱిఁగిన రాజు గార్యాతురుఁడై తాదృశులఁ గొంత తూఁగించును వా
రెఱుఁగరు తమశక్తిని మఱి ధరణీపతి యెఱుఁగు నెంత దవ్వో యదియున్.

మ. ఒక సైన్యంబె తనంతపోదగదు తానొక్కండు వీరుండు వూ
నికఁ బోరాదు చమూసమూహములతో నిర్వ్యూఢబాహబలా
ధికుఁడై చావకలాప్రవీణుఁడునునై దివ్యాస్త్రవిజ్ఞాతయై
యొకఁ డేగన్వలె వీనిపై కవుడు సాధ్యం డొటపిడ్డించెడిన్.

వ. తన పెద్దబిడ్డ యింద్రజి యెంతవాఁడో యక్షకుమారుఁడునంతవాఁడనియు నతఁడు
తనపరాక్రమ ప్రదర్శనయోగ్యవేళా సంప్రాప్త యశస్కుఁడనియు బుత్రమోహంబు
చేననిపించి యతఁడు తపస్వి మహోస్త్రవేత్త మహాచమూపహితుండై యేగినఁ
గపిం గెల్చునని తలంచి యొకవేళఁ గపి వాని వేమైనఁ జేసెనచో వాని వేమి
చేసెదనో యని ధైర్యం బూని. 109

కోపము మోహము చిత్తం బా కార్యము చేయునేని యాతఁడు వానిం
జేకొని యేదో చేయుఁగ నాకాంక్షించెడిని గార్యమాదిం జెడఁగన్. 110

ఆ. మొదటఁ గొడుకు చచ్చుఁ బిదప వానరునేమి చేయుదలతొయద్దిచేయగలవొ
చేయఁగలవ యేని మాయింవఁబడ్డ కు మారుఁ డెట్లు బ్రతికి మరలవచ్చు. 111

చ. అగలిచి శత్రుఁ బూర్వమున నాతనిచే వధియింవఁబడ్డ బం
దుగు మృతికిన్ బ్రతిక్రియగ నూల్కొను బుద్దిని దృష్టివడ్డ యీ
జగమిది యచ్చమై వెలయు సౌఖ్యము కోరునొ తా నహంక్రియా
నుగమగు దుఃఖమిశ్రితమునున్ ఫలసిద్ధిని బిట్టుకోరునో. 112

ఆ. అచ్చమైన సౌఖ్య మఖిలషింవదు జగ మట్టులైన నజగ మగునయదియు
వికృతమైన సుఖమునకు లొంగు రావణు ప్రకృతి దానియందుఁ బ్రభమమూర్తి.

గీ. నిచ్చలును జంబుమాలితో మచ్చరించు తక్కుమంత్రులయొక్క పుత్రకులు చేరి
యొకరికనుఁగొంచు నొకరునవ్వికొని వారు చూచితేయనంగను జూచితే యటంచు.

చ. వెన మనకన్ననుం బొడిచివేసిన దేమి యతండు గాని స్వా
మి సరసంజేరి యిచ్చకము మేకొనినట్టి ప్రహస్తుఁ డాత్మజా
తు సరగ నింద్రజిత్ప్రముఖ ధూర్వహులందు నొకండుగాఁగఁ జే
సె సరవి మాలివెత్తనము చేయను జొచ్చడ జంబుమాలియున్. 115

గీ. ప్రభుమహోదర్శనంబు దుర్లభము మనకు నల బుడింగిన పోవు లోపలికి నతండు
యముని దర్శనమునకును నబ్లెపోయి వత్తుననిమాటయైనను బంపలేదు. 116

చ. ప్రభువు మహోసమర్దుఁడయి వచ్చిన యాపదయెట్టిదైన దో
ర్విభవముచేత నాఁగఁగల వీరుఁడు గావున నాశయించి న
ట్టి భటుడొకండు వాఁడు ప్రకటీకృతబాహబలుండు కాఁడటం
చుభయములేదు వాని నెగఁజోపు నదేవనిఁ జెట్టుమీదికిన్. 117

చ. ప్రభువున కేమొ చుట్టునను వాఁడును వీఁడును జేరి నీదు దో
ర్విభవముముందునాఁగఁగల వీరుఁ డెవండు భవత్సమానుఁడీ
త్రిభువనమందు లేఁడనుచు ధైర్యనియాడిన నాట్యదర్శనా
నుభవ పయోధులౌ ప్రభులునుం జిఱుకయ్యలకెక్కిపోటులై. 118

చ. అనయము ధాత్రియందుఁ దనయంతటవాఁడు నిజంబె లేఁడు లే
డని యెవఁడో వచించెనని యాతని యందునఁ గూర్మి యేమి జీ
వునకును నట్టి జీవులె ప్రభుత్వము పొందెడు చిత్రమేమి యం
చును బదిమందియుం గలిసి శూరపథంబునఁ బోవువారలై. 119

వ. తమ శక్తి సామర్థ్యము లివ్వడైన రాజునకుఁ దెలియవలెనని రథతురగ వదాతి
సమేతులై యుద్ధసన్నద్ధులై సైన్యంబు లూరివెలువల నుంచి తాము ప్రభుదర్శ
నంబుచేసి యిట్లనిరి. 120

ఉ. ఆఁచి త్రిలోకహార కలితాహవ దర్పము కత్తివాదరన్
రాచినయట్టి నీదయిన రాజ్యమునందున నొక్క శౌర్య కా

ర్యాచరణంబు సేయఁగ విరంత ప్రతీక్షను జేయుచున్న మా
కీ చన వీయ వయ్య దనుజేశ్వర! యీశ్వరభక్తి తత్పరా! 121

ఉ. స్వామివదంబులందు గల భక్తిని జూపఁగ విన్నినాళ్ళుగా
నేము ప్రతీక్ష చేసెదము యిప్పటికిన్ లభియించె నీకపి
గ్రామణి పేర మాకు నవకాశము మాకు ననుగ్రహింపవే
దీమన మొప్ప వానరు వధింతుము నీ వదముల్ ప్రమాణమై. 122

వ. అనిన రావణుండు మనములో వీరుగూఢ నశ్లేనచో బ్రహస్తునకుఁ బుత్రశో
కంబు బ్రత్యేకంబుగా మండదనియుఁ బ్రహస్తుఁడు తన కొడుకు మీఁదఁ దన
కేదో యున్నదనుకొనుటకు వీలుండదనియు నిది యంతయు నక్షకుమారుని
శౌర్యోల్బణహేతు వనియు నూహించి యిట్లనియె. 123

ఆ. జంబుమాలి యొకటి సాహసులార మీరొకటి కాదు నాకు నుర్వియందు
నవ్వడతఁడు నికటమందుండెఁ గావునఁ బంచినాఁడ మీకు భయము వలదు.

మ. మఱియుం జెప్పెదమీకుఁ గోఁతియది సామాన్యంబు కాదయ్య మీ
రొరయంగూడి యెనర్పుఁడాహవము సందూహింపఁగా రాకొకో
క్కరి వేర్వేరుగఁ జంపనెంచును ప్లవంగం బద్ది బంధింపుఁ డే
తెఱపిన్ మీర లొసంగరాదు నుఁడి కోతిన్ మింట రానీకుఁడీ.

మ. అని వంపించిన వారి తల్లులను భార్యల్ సౌధజాలంబులం
దున హోలును గూఢబాష్పములుగా దూపిల్ల వారున్ మహో
దనుజేంద్రుండును వారి యూహల ప్రాదంతర్వీథి నశ్లే గ్రహిం
చెనటం చొక్కరునొక్క రాడుకొనుచెంతే నవ్వులం బోవఁగన్.

ఉ. దవ్వులఁజూ చెమూరుతియుఁ దద్దితిజోగ్ర చమూసమూహమున్
నవ్వులు పింపినాదము లనంతమహోయుధ ఘట్టవధ్వనుల్
రివ్వున విడ్చు బాణములు రింగులు వాఱఁగ నేగుదెంచుటల్
చివ్వకుగాఁక పెండ్లికిని జేరఁగఁబోయెడునట్లు బొబ్బలున్. 127

చ. వది వదకొండుగా నయినభాగము లున్నవి సైన్యమందు నా
వది వదకొడుమందియుగ వాహినినాథులు నుండి రేటికో
గుదికొని రాక, నాల్గయిన కోవలయందున వ్యాప్తమై తమం
బొదుగఁగవచ్చు, నందఱును మూఁకగ వత్తురవేతనీతులై. 128

చ. మఱియును వారికిం బిఱికి మందును బోసెను రావణుండు ని
ర్భరముగ వారియంతటను వారయినన్ మఱి యేమి చేసె యుం
దురో! యొకరొక్క రాదుకొననుం గుమికూడి చరింపనొక్క ప్ర
స్తరమున నందఱున్ జదియఁజాలగ వీలుగ నయ్యె నవ్వడున్. 129

గీ. చమువు గుంపుకట్టి చనుదెంచుటం గన్న మదిని మారుతికిని విదితమయ్యెఁ
దన్నుఁ జంపవలయు నన్నకోరిక కన్నం జిచ్చిపోదు మన్న హెచ్చుభీతి. 130

మ. తనవై నల్పులఁ బంచు నేమిటికి దైత్యస్వామి యీ రీతిగా
దన బాహాబలిమంబు కింకర చమూ ధ్వంసంబునుం గాంచి మె
చ్చనిదా! యొక్కొకవేళ రాజున కనిష్టంబైన సైన్యంబు ముం
దునకుం ద్రోయును ముందు నివ్విధముగా నూహ్యాన్నలాభంబుగా.

ఆ. తనకనిష్టమైన దనుకొన్న సైన్యంబు సైన్యపతులు తొలుత సమయు టొకటి
శత్రుశక్తి కొంత సడలించు టొక్కటి రెండుఫలము లనుసరించు చుండు.

మ. మఱి నాశక్తియుఁ దూఁగిపోవుటది యేమాత్రంబులేదాయెఁ దా
నెఱుఁగన్ లేఁడిది రావణుం డెఱుఁగరా దెవ్వారి కేనుత్తరో
త్తర సమ్మర్దకృతాధికాధిక బలోద్యద్బాహుడన్ నేను ని
ష్ఠురు నన్నుం దెలియంగలేక రివుపున్ డొంగున్ దుదిన్ దీనతన్.

శా. సైన్యంబుల్ మఱి సైన్యనాథులు నుదంచద్ఖడ్గ చాపాళితో
వన్యాసీమను జొచ్చి ఖడ్గములతో బాణాళితోఁ గీశమూ
ర్ధన్యున్ దేహము గాడనేయగ సముద్యత్సింహనాదంబుతో
జన్యక్షోణి ప్రతిధ్వనింప వొనరించన్ మానరవ్యాఖ్యమున్. 134

శా. ఆ విస్పానము లంకలో దశదిశావ్యాప్తిన్ విడంబించి రో
దో నీరంధ్రముగాఁగ నెల్లెడ నమాత్యుల్పొల్చు సౌధాగ్ర సం
తానంబందు గవాక్షసీమలఁ బ్రతిధ్వానంబులం దెచ్చెఁ ద
త్సానుల్ తత్పతులున్ హరింపఁబడి రంచున్ భీతి వెల్లేచఁగన్.

శా. ఆవన్మ్యాలకమై శ్రవశ్శ్లాధముగాఁ యుద్ధరాత్రంబునం
గోపాభీల మృగేంద్రరావము వసీ కోణంబులం జొచ్చి న
ట్లాపీనోగ్ర తదీయకంఠనినదం బాలించి సైన్యంబులా
టోపంబుం ద్యజియించి మోముల జిగుల్ డొల్లంగ భీతిల్లుచున్.

గీ. మరలఁ బురికొల్పినంతట మంత్రితనయులందికొని యాయుధంబులు భిందివాల
ములల ముద్గర తోమరంబులను బూని కీశపతిదేహమునఁ బరఁగించినారు. 137

గీ. వ్రెగ్గడల బిడ్డలయు మహోవితత చావలస్తక విముక్త బాణముల్ మస్తకమునఁ
గంఠమున వక్షమున మూరుకాండములను వచ్చితాఁకినఁగోపించివాయునుతుఁడు.

ఆ. జంబుమాలితోడ సరంబు లాడిన కరణి నాహవంబు జరుపునట్టి
యోర్పు లేక హనుమ యురికి రథాలపై విఱుఁగదన్ని వారు పృథివిఁ దూల.

ఉ. లేవకయుండునట్టు లదలించి ధరాస్థలిఁ బెట్టి దీర్ఘ మా
శీవిష దేహభాగములఁ జెందిన చంచువు కాళ్ళు తొక్కలుం
గా విలయాకృతిం గరుడిగాఁ వదునొక్కరిఁ జంపె నుగ్ర దం
ష్ట్రావిధుతిన్ బదోన్నత భుజా నఖ కుంత విపాటనంబులన్. 140

వ. అట్టి మహోవధంబు చూచుచు గుండె లావటెల్లి కాంగిశీకుడై పోవుచున్న వాని సైన్యంబులను మహోవాలంబుచుట్టి యాపారించి మహోజగరంబు పన్నా మహీషంబుం బెనవెట్టి చంపిన ట్లూపిరాడకుండఁజేసి నిర్జీవుఁ డొనర్చిన నొడళ్ళ నాయుధ ఘాతంబులు లేక యంగవైకల్యంబులు లేక యా చెట్టు చచ్చిరో తెలియరానంత. 141

ఉ. ఈగతిఁ బోవువారి గ్రహియించి వధించుటయేటి కన్నచో
రాఁగల రాము హస్తమున రాక్షససంచయ మిద్ది తక్కునా
ఈఁగలఁ జంపి ప్రాణివధ మియ్యది యంచు గణించుచుంట యే
లా! గణుతింప నాలికి గతాగతప్రాణములేమి ప్రాణముల్. 142

వ. మంత్రి కుమార తత్సైన్యవధప్రకారంబు వినిన రావణుండు భగ్గుమని మండి మున్నతని బలపరాక్రమములకు మెచ్చినవాఁ డివ్వాడతని క్రూరత్వమునకుం గోపించి యట్టివానిని బట్టించి తెప్పించి రాజయోగ్యదండంబు విధింపనలయు ననిభావించి. 143

చ. అదియొకతృప్తి రాజపదమందున నుండినవారికిన్ రిపున్
విదితముగాఁగఁబట్టి చెఱవెట్టి విచారణచేసి న్యాయ్యమిం
పొదవగ భూప్రజావళికి నొప్పుగఁ జేసినయట్లు కన్పడున్
జదియఁగఁ జేత మోహ మొకచాయను బోవుటలేదు జీవులన్. 144

మ. అది యొక్కండు పానర్భనట్టి వని కాదక్ష్మన్ వెసన్ బంధిసన్
బ్రదరాభీలుఁడు చంవఁగల్గు నతనిన్ బంధించి తేలేఁడు తా
నది సాధ్యంబుగఁ జేయ నొక్కనినిగా దై దాల్చురిన్ బంపెనో
నుదితో గ్రాహవకాల సద్య ఉదిత వ్యూహోహచండాత్ములన్.

వ. మహోహవ దోహలుల సద్యస్స్ఫురిత గుహ్యూహారవనాధిష్ణా సమర్దుల ననేక సమ్మర్దనిరూపిత శత్రువంచన చతురుల ననంతబల సమేతుల నైదుగురు సేనా పతులఁ దన కిమ్మలెనవారిఁ దన వంచినవని చతురతతో సాధింపఁగలవారిని విరూపాక్ష యూపాక్ష దుర్ధర ప్రఘస భాసకర్ణులను వారిం బిలిపించి. 146

చ. ఇతఁడు మహోనుభావుఁడు కపీశ్వరుఁడుగ్రవరాక్రముండు న
ద్భుతబలుఁ డాతనింగెలువ ధైర్యబలాఢ్య మహోవరాక్రమా
న్వితుఁడును నస్త్రశస్త్రచయహేత్తయు వ్యూహమోక్షతిక్రియా
ప్రతిభుఁడు చేయగల్గు బెఱవానికి సాధ్యుఁడు కాఁడు వాఁడసిన్.

చ. అతఁడును మింటిలో నెగిరి యాడెడు మిన్నును మన్నుఁజొచ్చొకో
జతురుఁడు తద్విధా చతుర చంక్రమణం బరికట్టఁగల్గు వా
డతఁడును గొల్కదల్చుటకు నైనము వీల్పై నఁగింప కే వృష.
త్కతతి నిబద్ధవంజరముగా నొసరించెడువాఁడు కావలెన్. 148

ఉ. ఆఁతడు వట్టివానర మటం చనుకో నది వీలులేదు ప్ర
స్తీతులఁ గింకరావళిని జెండిన యాతఁడు వట్టికోఁతియా!
కోఁతుల నే నెఱుంగుదును ఘోర భుజాబలులైనవారి వా
రీతనివంటివా రనుట యింత పొసంగ దితం డెవండగున్. 149

ఉ. చేవగలట్టివారు రివుజేతలు కోఁతులు వాలి యొండు సు
గ్రీవుఁ డొకండు నీలుఁడు నరిందముఁడై చను జాంబవంతుడున్
దైవతశక్తిఁ బొల్చెదరు తాద్విధుఁడును మైందుఁ డెవ్వరున్
భావమునందు నెంచినను బట్టరు వీనికి సామ్య మింతయున్. 150

వ. మును మనచేత నాహవము ముంగిలి వెల్లకిలంగఁబడ్డ య
ద్దనుజ కులంబు శత్రువగు దైవతరాజు బృహస్పతిన్ మహో
త్కునిఁ బదవారిజంబులను బూజ యొనర్చి యెదేని హోమముం
బొనరిచి ఘోరశక్తియగు భూతము దీనిని సృష్టిచేసెనో. 151

చ. అరయఁగ మీర లొక్కొకరు నాతని గెల్వగ మించివచ్చినన్
దురమునఁ జంపఁగాఁ గలుగు దోహలు లందఱఁగూర్చి పంపెదన్
మఱియునుజూడ నాతఁ డవమాన్యుఁడుగాఁడు గ్రహించి బాణవం
జర వినిబద్ధుఁజేసి పెలుచం గొనిరావలె నిందు మీరలై. 152

గీ. వానితో నేను మాటాడవలయు వాఁడెవండొ యెందుకు వచ్చెనో వనమునెల్ల
నేల భగ్నంబు చేసెనో యింతమంది నేల వధియించెనో యది యెరుంగవలయు

ఉ. మీ రమితౌజసుల్ బహు సమీక నిరాకుల భావ సంయముల్
వీరులు వానరేశ్వరుని విక్షత గాత్రునిజేసి ప్రాణసం
చారము మానకుండఁ గని చయ్యన తేవలె వాఁడు లంకలో
నేరును జేయలేనిదగు నింతవనిం బొనరించె దుష్టుఁడై. 154

ఆ. బహు సమర్థులైన వార్నల్వ్ రైదుగురింతెచాలు నిగ్రహింప నొకని
వేయిమందిపోయి వెస వానిచుట్టును మూఁగి యఱచుటకునుగాఁ గలారు. 155

వ. నర్మనైన్యంబు మీ స్వాధీనమునందున్నది. మీ రెంతమందివలయుననుకొందు
రెట్టివారుకావలె ననుకొందు రంతమంది నట్టివారిని గొంచుఁబొండు. నాకుఁ
గావలసినది వానిని బంధించి యిచ్చుటకిఁ దెచ్చుట. మీరు వ్రతినిమేషము
తిరిగివత్తురవియే చూచుచుందునని పంపించిన. 156

శా. మిన్నున్ రాచెడి పైఁడి పెక్కెములతో మృత్స్నాభిరంజద్రథో
ద్యన్నేమిప్రచయంబుతో వివుల శంఖారావ విర్యత్తరం
గోన్నేయాంతక కంఠనాదములతో నుగ్రాకృతుల్ పోయిరా
సన్నక్ష్మాగగనంబు లంతఁ జలియించన్ దద్దరిల్లన్వడిన్. 157

చ. నుతబహుయుద్ధనీతి ధిషణుల్ వికపోవలవద్యుజా విని
శ్చిత రివుశౌర్యరేఖు లభిచింతిత దానవరాజకార్యులూ

ర్జితు లతిసత్త్వవంతులు విశిష్టులు పూర్వరణావలేప వ
ర్ధితమతు లేగుదెంచి రధరీకృతశత్రులు సైన్యనాయకుల్. 158

ఉ. ఐదుగు రగ్నిహోత్రులు మహామహిముల్ చలదచ్ఛకుండలుల్
గాదిలి శైవ లింగములు కట్టిన కంఠము లంత పీనముల్
ప్రోదియుఁ గొన్న శౌర్యములు మోములయందునఁ దాండవింప సూ
ర్యోదిత రాగముంబలె మహోజ్జ్వలమూర్తులు వచ్చిరంతటన్. 159

చ. కనికని రా చమూపతులు కాంతిమహేశ్వరు వానరేశ్వరుం
గొనలను మేరువర్వతము కొమ్మొకఁ డిచ్చట నూడివచ్చెనా
ననులుఁడు నంత్యకాలభయదాకృతి వానరరూపమంది వ
చ్చెనొ యన భృంగి కోపవివశీకృత రూపము తాల్చెనో యనన్. 160

చ. చెలువుగఁ బ్రాగ్దిశా కుధర శేఖర మృత్పరిలిప్త దేహుఁడై
జలజహితుండు మల్లరణ సంగతచిత్తుఁడు వచ్చెనాఁ వనీ
దళిత చలత్పవాళ పిహితంబగు చిక్కనిమేనితో మహా
నిలుఁడును బిండుకట్టికొని నిల్చెనొనాఁ గపిమూర్తిఁ దాల్చుచున్. 161

గీ. ఆ మహావీరులం గనినంత హనుమ తనువు పొంగార సింహనాదంబు నేసె
సింహనాదంబు విని సంతసించినారు తచ్చమూపతు లతని యౌదార్యమునకు.

గీ. ఎదురులేదు శ్రీరామున కెదురులేదు లక్ష్మణునకును రామదోర్బలిత చావ
రక్షితునకును వానర రాజునకును ఎదురులేదు సుగ్రీవున కెదురులేదు.

ఆ. వీను రామదూత నెఱుఁగుఁడు సుగ్రీవు బంట సీతఁజూడవచ్చినాఁడ
రాఁజి వేయుమంది రావణులైనను నూది నిలువలేరు నాదు నెదుట. 164

క. అనునంతలోన నైదుగురును నైదాశలకు మలఁగి రూక్షశరంబుల్
నినిచిరి మారుతిమూర్ధంబునఁ జిమ్మనగ్రోవిగా నుబుక రక్తంబుల్. 165

ఆ. తగిన ప్రతిభటుండు నగబడినప్పుడు సంతసంబు బాహుశాలి గాంచు
యుద్ధమాడునప్పు డొగి జీవశక్తి సర్వంబునందుఁ దీవ్రభావమందు. 166

క. ముందొకని జంపఁగావలె నందునకై కొదుకుచుండె సామీరి మఱిన్
ముందునకు దూఁకి దుర్ధరుఁడెందును బాణముల ముంచియెత్తెను హనుమన్.

శా. ద్రోణాస్యంబునఁ గ్రుమ్మరించిన గతిన్ దుర్వారమైయొప్పు వా
బాణాసారముచేత మింటి తుదలం బట్టున్ మతొప్పందునుం
గానీ తా వెదు రీఁది నక్రమొ యనంగా బిట్టు సామీరి యా
బాణాసార జనిష్ఠలంబున ముఖద్వారంబు బంధించుచున్. 168

క. అమ్ముల మబ్బులను సమీపమ్మున కరుదెంచుదాఁక వానరవతి నే
త్రమ్ముల కందక మఱి నేత్రమ్ముల కందినపుడు ఫలితమ్మునుఁ లేకన్. 169

చ. అరదమునందు మున్న గద నంది మరుత్సుతుఁ డంతలోన దు
ర్ధరుని శిరంబు బిట్టు శతధా శకలంబులు చేసె, నంప దూఁ
గరతొలఁగంగఁ గన్పడియెఁ గమ్మలు జేవుఱులందఁ దక్కిన
ల్పురకును నద్ది, దద్రథములుం జనుదెంచున యంపవానతో. 170

వ. అంత నిండుకొలువు తీరి తనసేనా నాయకులు వానరుఁ బట్టితెత్తు రని వ్రతీ
క్షోవ్యగ్రుండైన రావణునితోఁ బరిశిష్టసైన్యం బరుదెంచి దొరాయని దుర్ధర
వధంబు చెప్పి యది చూచి కుపితులై యూపాక్ష విరూపాక్షులు మింటి కెగిరి
యాతనిఁ దలంపడ నతండు నక్షత్రంబు నేలవ్రాలినట్లు క్రిందికి చిగిన నతనితో
వారును దిగిరి. వారు దిగునంతలోపల నతండొక మహావృక్షంబు వెఱికి
వారిద్దఱిను మడియించినఁ గుపితులైన వ్రఘస భానకర్ణులు ధాత్రికి రా నతఁ
డొక పర్వతశిఖరంబు తెచ్చి వారిపైఁ బడవేసిన వారును జదిసిరి.

చ. అతనికి శౌర్యముం బలము నన్నవి యేమియు లేవు స్వామి! మా
రుతమునకుం బదింతలుగ రువ్విన వేగముచేత శత్రుసం
తతి హరియించు నంతియ వినన్ మఱి చెప్పఁగనింతయై చమూ
పతులను జంపుటన్న యది పట్టగలేదు నిమేషమేనియున్. 172

మ. అవినన్ వించునె రావణుండు భయకోపావేశదుఃఖంబులం
గని మౌళిస్థ కిరీట రత్నచయమున్ గాలన్ వెసన్ వేఁడొ త
న్నినయట్టుల్ హృదయంబులోపలను ఘూర్ణిల్లంగ మంత్రుల్ మొదల్
కని దైత్యేశ్వరు సంభ్రమంబడిరి వేకైజోళ్ళుగా నిల్చుచున్. 173

ఆ. అంత రావణుండు శాంతించి తనచూపు వక్షులందు నిలిపె వక్షులందు
నాశ ప్రేమ భయము నాజ్ఞయుఁబెనఁగొనఁ బుత్రునందు నఘులవిత్రునందు.

చ. ఉదయ సరోజ మోహన తనూజ్వలమూర్తి సురారిరాట్ప్రభా
సదన వినూత్న నూత్న సుమసాయకుఁ డంచితమందహాస భా
గ్వదనుఁడు లోచనాంత వరివర్తిత సాధుసరోంబుమీన పు
చ్ఛదళితకాంతి యక్షుఁడును జొంగిలి తండ్రికి మ్రొక్కియిట్లనెన్. 175

ఉ. నీవును వన్నయున్ సురల నిల్చిరి మున్నెపుడో మ తోను నీ
పావనమైన గర్భగత భావనరేఖగఁ దోఁచనవ్వ, డే
నో వివిధాస్త్రశస్త్ర మహిమోజ్జ్వలుఁడైతిని నీ కృపావిశే
షావధిగొంగ నా ఋణము సీఁగెద వానరనిగ్రహంబునన్. 176

చ. నమదమృతాంశులొప్పు రతనమ్ములు కొమ్ములయందుఁబొల్చు నం
ది ముఖవతాక మిచ్చెను మదీయ తపఃపరితుష్టుఁడైన యా
హిమగిరికొమ్ములందునను నిల్లతికంబొనరించు సామి దే
హమునను గాలి యాడువఱు కయ్యది వ్రాలఁగనీను మత్ప్రభూ. 177

చ. అతఁడు శివుండు కానియెడ నక్కట నన్ను నహో మహోహవ
క్షితి గెలువంగలేఁడు, మఱి కేవలమున్ శశిఖండమౌళి దై
వత మయి వానరాకృతిని వచ్చిన నష్టములేదు, త్వత్కృపా
గతియును దత్కృపాగతియుఁగన్న జనుష్మల మున్నె వేఱుగన్. 178

వ. అట్లు సభాగత దానవలోక నయన హృదయతర్పణంబుగ బయలు దేరి సజ్జితా
యుధంబు చతుర్దవాశ్వంబు దివ్యవతాకంబయిన రథ మెక్కి తనసేనతోఁ జని
మహోశ్మశానంబునం దున్న ప్రళయ రుద్రునివలె న మ్మహావానరంబుంగని. 179

చ. ఇతఁడు మహాబలుండు మఱి యీతని గెల్వనురాదు గెల్వరా
దితని మఱింక నీతని గ్రహించుట యెట్లు మఱిన్ మహోచమూ
పతుల కసాధ్యమైనయది పట్టుట యీతనిఁ జేయరాద నే
నితనిని మెచ్చఁజేసెద నహీన ధనుశ్చ్యుత సాయకంబులన్. 180

చ. అని పదిసాయకంబులను నాతని మూర్ధము కంఠదేశ మా
తని వెడఱొమ్ము బాహువులు తత్కటిభాగము నూరుయుగ్మమా
తని చరణంబులన్ నినిచి తద్గతబాధకు వాయుసూనుఁ డా
తనిఁ గనుదమ్ములన్ గనినఁ దద్దనువందున నుంచె బాణమున్.

క. ఏ నాఁడో యెండినయది యైనను మఱి వచ్చియారనట్లుగ బాధా
స్థానమ్ము పానువు చేతన్ వానరపతి తడుముకొనియె ప్రసరదసృక్కున్. 182

చ. అతని వతాక చూచి ముఖమారసి చేతులుగాంచి దేవతా
వతి కరుణా విశేషమును బాల్యము గార్కొక విద్యలో నమ
ర్థతయును గాంచి కంఠ నినదంబున దిక్కులు నిండునట్లు వ
ర్ధితతనువై భయంకర శరీరము తాలిచి మింటనేగఁగా. 183

ఉ. అక్షుడు వానివెంటఁబడి యాకసమందు రథమ్ము వుచ్చుచున్
విక్షత గాత్రుఁ జేయుచును వెక్కసమైన పృషత్క సంతతిన్
గుక్షిని బాణపంచకము గ్రుచ్చినఁ బుచ్చిన యమ్ము లొవ్వ ర
క్తాక్షుఁడు వాయువుత్రకుఁడు తానొకచోటన విల్చియంతటన్.

చ. అసుర కుమారుఁడున్ వదలు నమ్ముల నన్నిటిఁ జేతులందునన్
వెన గ్రహియించుచున్ విఱిచిపెట్టిన ప్రోవులుగాఁగఁ జేసినన్
విసృమర శక్తిచే నసురవీరుఁ డనంత విచిత్రవేగ క
ర్కశశరముల్ నిగుడ్చెఁ గపి కైకొని విర్వగరానియట్టులన్.

వ. అంత హనూమంతుఁడు ధరాతలంబునదూఁకి యొక మహా వృక్షమ్ము వెఱికి
దాని చివురాకులన్నియు దూసి యతనిపై విసరి యా వృక్ష మ్మతనిపై విస
రిన నక్షుం డా వృక్షమ్ము నిశితబాణంబుల ముక్కలు ముక్కలుగా నఱికిన
హనుమ. 186

గీ. ఎదురులేదు శ్రీరామున కెదురులేదు లక్ష్మణునకును రామదోర్బలిత చావ
రక్షితునకును వానరరాజునకును నెదురులేదు సుగ్రీవున కెదురులేదు. 187

ఆ. ఏను రామదూత నేను సుగ్రీవునిబంట సీతఁ గాంచ వచ్చినాఁడ
రాఁజి వేయిమంది రావణులైనను మాది నిలువలేరు నాదు నెదుట. 188

మ. అన నక్షుండును గోప మూనుచు భుజాహంకార ఝుంకార ని
స్వన మౌర్వీరవ దిక్తటీప్రతిరవ వ్యామిశ్ర శాతోగ్ర బా
ణనికాయంబున వానరేశ్వరుని ఘోణంబందుఁ గోణంబుగాఁ
జనగా నేసిన నెత్తు రోఁడెఁ గపినాసారంధ్ర మార్గంబులన్. 189

చ. కపియును గోపగించి యొక క్ష్మాధరశేఖరముం బెకల్చి య
స్రవ నుతుపై మహోగ్రభావశంబున నేసిన నక్షుఁడా గిరీం
ద్రపుఁగొన నమ్ములం బొడిగరాచి మఱిం గపిరాజుమీఁద ను
గ్రపుశరముల్ నిగుడ్చుచును గ్రమ్మి నెడమ్మినుమంతయీయకన్.

గీ. తాను పావని వాని పతాక పెల్లగింపఁగా నెంచి సీయని కేవలమ్ము
వాఁడువసివాఁడ యవమానపఱుచుటేల యేల యని మింటిలోవల నేగుచుండ.

ఆ. ఎచట నెచట నేగ నచట నచ్చట వాని విశిఖచయము తన్ను వెంట నంట
వీనిఁ జంపకుండ విడుచుట యెట్లని హనుమ తలఁచె బాధితాత్ముఁడగుచు. 192

చ. ప్రళయ మహోగ్రఝంఝువలెఁ బావని వాని రథంబుపై హళా
హళిగను దూఁకి దూఁకునని యక్షుఁడు భావనసేయరావటుల్
వెస వెసగా రథాంగములు విర్చి హయంబులఁ జంపి బండి ద
ద్దశమును మింటిలో విసరఁ దారథముం ధ్వజియించె నక్షుఁడున్.

ఉ. అక్షుని బాణపాతముల కందఁడు మారుతి మింటిలో ఁ జల
త్పక్షుఁడు సైనతేయుని విధంబునఁ గన్పడుచోఁ బ్లవంగ హ
ర్యక్షుఁడు కానిపించఁడు లయానిలమూర్తి విధాన నింతలో
నక్షుని క్రిందగాఁజని తదంఘ్రులువూని విదిర్చి యార్చుచున్. 194

ఆ. అహిపు పుచ్ఛమూని యవనవ్యముగఁ ద్రిప్పినట్లు త్రిప్పి త్రిప్పి యవనిమీఁద
విసరివైచె వాని వివిధాంగకమ్ములు వడినయట్టిచోటుఁ బడకయుండ. 195

వ. అంత వాని సైన్యంబు హాహాకారంబుల దిశాభిద్రవణంబు సేయఁ దోరణస్తంభం
బునఁ గూర్చుండి హనుమ వారివంక జూచుచుండెనంత. 196

సీ. వదితల ల్వాలిచె బాష్పంబు శిర్వది కాల్వలుగా దశకంధరుండు
శత్రులౌ ననిమిషసాత్కృతిం జేసిరి కన్నులు తత్ప్రభాగత దితిజులు
లక్ష్మలాది నమల్ విలాస హాసంబులుగాని వేఱే యెఱుంగని నిశాచ
రేంద్రు నంతఃపురిన్ సాంద్ర దుఃఖారావములు వినిపించె నంబుద రవములు

గీ. తూఁగి కపి సింహరావంబు తోఁటలోన నుండి మాటికి వినిపించుచుండెనదియు
నభ్రం బ్రబోధించె గుక్కుట స్వనముహోలె వితతదుఃఖ ద్విపటి లగ్న దితిజకోటి.

ఉ. ఎద్ది యసాధ్యమంచు మది నెంచెనొ యద్దియు సాధ్యమయ్యే నీ
గద్దరికోఁతిచేత మఱి కంజదళాక్షుఁడు రామచంద్రుఁడీ
గద్దఱివంటి గద్దఱుల గైకొనివచ్చును వందమందిఁ జం
చద్దనుజేందిరా వదన చారు సరోజ హిమోగ్రమూర్తులన్. 198

ఉ. ఆదిని దానుపోయి యకటా తన పట్టపురాణియైన మం
డోదరి నాదరింపవలెనో కపిధూర్జటి నిగ్రహంబు సం
పాదనసేయఁగావలెనొ భావమునందు వినిశ్చయంబు లే
కూదినశోకభారమున నున్న నిశాచరనాథుఁ గాంచుచున్. 199

క. నభలోన లేచి నిలఁబడె నిభకుంభ నిభాంసుఁడైన యింద్రజి వానిన్
ఋభురాజ ఫాలరేఖా విభావరీ బాలసూర్యు వెసఁ గన్గొంచున్. 200

చ. పురుషుఁడు జీవ సంకలిత మోహవశంబున నాత్మజాతులం
దరయ విభక్తుఁడై పొలుచు నన్నది, పుత్రుఁడొకండు మృత్యువుం
బొరయఁగ శిష్ములై పొలుచు పుత్రులయందున వానిప్రేమయుం
బెరయఁగజేయు నియ్యదియు పెద్ద నిరూపణసేయు దానినిన్. 201

శా. జ్యోతీరూపముగా విభక్త మగుచున్ జ్యోతిన్సు వే ఱొక్కఁడొ
జ్యోతీరూపముఁ దాల్చి పూర్ణ మగుచున్ శోభిల్లు జ్యోతిశ్చటా
వ్రాతం బాశలఁ బల్చనౌ నొకదెసన్ వ్యాపింపరానట్టి యా
జ్యోతిఃకాంతులు వ్యాప్తిగల్గుదెస సంశోభించు రెట్టింపుగా. 202

ఉ. ఇంద్రజి వాఁడె యక్షుడును నాతఁడె పుత్రగసర్వవాంఛయున్
సాంద్రముగాఁగ నాతని నిశాచర నాథుఁడు చూచి యిట్లనెన్
సాంద్ర మహోమహోనిధిని శత్రు నిరాసన తక్ష నిన్ను వి
స్తృంద్రత మున్నె యెంచమికిఁ దత్తల మందితి నోయి పుత్రకా! 203

శా. ఏనై పోవఁగరాదు వానివయి ధాత్రీశాన మర్యాదచే
నేనై పోయినయట్లె నీ వరిగినన్ వీరంద్రబాహాబలా!
వానిం జేతులు కాళ్లు కట్టికొని రా భ్రాతృప్రియా! కొల్పులో
వానిం బంధితుం జూడఁగావలెఁ ద్రపాప్రాలంబ నేత్రచ్ఛటున్. 204

శా. అక్షునిఁ జంపినందులకు నాతని కిచ్చట బ్రాడ్వివాకు లే
శిక్షను జేతురో యతనిచేతులు కాళ్లులు కట్టితెచ్చి సం
ధుక్షితమైన వహ్నికల మూల్కొని కళ్లులవోలెఁ గాల్చవా
నిక్ష శరాసనాభు వధియించిన యాకపిలోక ధూర్జటిన్. 205

చ. తొలుతనె నిన్నుఁ బంపను గదోయి మహాభుజ శౌర్యవార్నిధీ!
మిలిత మహోనిధీ! తలకు మించినవానికి వీపు నేను పో
వలయునుగాని యల్పముల వంకకుఁ బంపను రాదటంచు నే
నిలిచితి నిన్ను తప్ప దిది నీకుఁ బ్లవంగ నిరాస కార్యమున్. 207

వ. తండ్రికి నమస్కరించి సెలవునైకొని చతుర్దంష్ట్రానేకప రథం బెక్కి కవచకుండల కిరీట కేయూర ధారియై కతిపయసేనా సమేతుండు తప్తజాంబూనద చ్ఛాయా సనాథంబయిన ధనుస్సువూని యింద్రజిత్తు యుద్ధంబునకు వచ్చి దూరానఁ దోరణ స్తంభస్థితు హనూమంతుఁ గాంచి జ్యావల్లి మ్రోయించిన.208

గీ. వాలివధనాఁడు విన్న జ్యావల్లి రవము జీరు చెండల వానలఁ జివుకకుండఁ
గాల ముద్రయుఁ గొంతగాఁ గలిగినట్లు వినఁగవచ్చెను పావని వీనులకును. 209

గీ. మరల శంఖంబువూరించె మఘవజేత మధిత రత్నాకరాంభో భ్రమద్భ్రమీ మ
హా వినిస్వాన మాశలయందు నుడులు నుడులుగా వచ్చినట్టి నైవడిఁ జెలంగ. 210

గీ. దైత్యరాట్సూతి సింహానాదంబు నేసెఁబుష్కలావర్త కాంభోదములను గర్భ
విలులితామ్మయఘూర్ణనావిర్భవత్ప్రచండరావంబులయుఁ బ్రతిస్వనమునాఁగ. 211

గీ. అవ్వి విని యేడ ల్పొందిన హనుమ కంఠ వివరమునఁ జండరవము లావిర్భవించె
నొక గిరీంద్ర మహాకందరోరు ముఖ వినిర్యద్ఘనిల మహోధ్వనిచ్ఛటలుగ. 212

వ. అంత నయ్యిరువుర యుద్ధ దిదృక్షా సమాయాతులై గగనంబున నాగసిద్ధయ క్షవక్షి చక్రధర మహర్షి సంఘంబులు మహారవంబుల నెసంగ వారిం గాంచిన హనుమ దింద్రజితులు తమ ప్రతిస్పర్ధి తనతో సమానుండని నిశ్చయించుకొనిరి.

చ. పిడికిలి తీఁతగా నమర వీరుఁడు విడ్చిన యంవగుంపుల్ల్
నడిమి వథంబునం జనెడు నాగముపోలిక వాయునూతియా
తఁడు వరఁగించు ఱాలు వసుధారుహముల్ నడిమించుటనే పొడిం
బొడిగను జేయు నింద్రజిత్ప్రభూత మహాశిత బాణసంతతిన్. 214

చ. ఇరువురు వర్ధమాను లయి యేసిన తూపులు దూసినట్టి ఱా
లిరవుగఁ దప్పికోను ఘటియింపక మేనునగాఁడ నాటఁగా
నరదవ్వు లోలుచక్రముల నాహతి పొందఁగ దివ్యవిక్రమ
స్ఫురితులు తీవ్రవేగ వరివ్వారిత బాహులు పొల్చి రిద్ధఱున్. 215

చ. అరదము తీవ్రహతాముల నందకయుండఁగ రక్షచేసికో
భరమయిపోయె నింద్రజికి బాణచయంబును దాఁకకుండఁగా
నొఱగఁగ దూఁగగాఁ దొలఁగ నుర్విని మిన్నున దూఁకిపోవఁగా
వెరవును గానరాకయ కపిప్రభుఁడున్ దురముంబొనర్చుచున్. 216

గీ. అతని యాయువుట్లుఁ దీవ్రాశుగములు బఱవఁగా వీలువడలేదు సుర విరోధి
కతని యరదంబుపై దూఁకి యది విఘటన వరవఁగా వీలువడలేదు పావనికిని.

పీ. అనురయాగ్నేయాస్త్ర మరివోసి దూయఁగపేంద్రు శౌర్యాగ్ని రెండింతలయ్యె
నసురవాయవ్యాస్త్ర మరివోసి దూయఁ గపేంద్రువేగమ్ము నేడింతలయ్యె
నసురమేఘాస్త్రంబు ననుసంధితముసేయ హనుమమై నెత్తురు లాఱిపోయె
నసురశైలాస్త్రంబు ననుసంధితముసేయ హనుమకాళాళ్ళయ్యె నాయుధములు
గీ. అస్త్రములఁజోలికింబోయి యసురవీరుఁ డరి మహాశక్తి యభివృద్ధి నందఁ దదను
కూలముగఁజోడుగాఁ దానుకూడఁబెరిఁగి యవధికనరానియాహవంబాడుచుండె.

గీ. హనుమలోఁతు తెలియదాయె దైత్యునకును నసురలోఁతు తెలియదాయెఁ గపికిఁ
జక్రవాళంబు వూఢ్చునే జలధిరాజు వార్ధి మునిగించునే చక్రవాళగిరిని. 219

చ. చెలువుగ వాయుపుత్రకుఁడు చిత్తమునందున నెంచె లంకలో
వల నొకగంధమాదనమె బంధుర వింధ్యమొ పారియాత్రమో
కులగిరియొండులేదు మఱి కూఁకటివేళ్ళను బెల్లగించి య
గ్గలముగ వానివైని వడిగాఁ బడ మొత్తగ బిళ్ళమిత్తిగా. 220

మ. అప్పుడుకూడ దప్పికొనునంతటి వేగము కల్గెనేని తా
నప్పుడు లంకయుండదు గృహంబని యెచ్చటి కేగునో యటం
చొప్పగ నూహచేసి మఱియున్ గపి రావణుజూచు కోర్కియుం
జొప్పడ శాంత భావమును జొచ్చి హనన్ముఖకాంతి యేర్పడన్.

మ. శిలలున్ జెట్లును రువ్వుటల్ వదలి యక్షీణోగ్రరూపుండు తా
నలఘుండై వవమానసూతి నిలిచెన్ పోన్యంబు దీపింపఁగా
నలవిం బంక్తి శిరస్కవృత్తుఁడును బాణాసారముం గుప్పె గు
ప్పిలులన్ దూసినయమ్ము దూయక మహాభీలోగ్ర ఝంఝూగతిన్.

క. కదలఁడు మెదలఁడు మారుతి వ్రదరంబులచేత గాయవడఁ డన్నట్టుల్
విదలించు నంపవానలు మదభల్లుకపతి విదల్చు మధుబిందులునాన్. 223

ఉ. ఆతఁ డవధ్యుఁడం చెఱిఁగే నంతటు రావణసూతి యెంతయుం
జేతమునందు దుఃఖవడి సీత మొదల్ కదలాడుచున్న వా
ర్తాతతి నిగ్రహించి సమరస్థలి లోపల దండ్రియాజ్ఞచే
సీతని నిగ్రహించు తెరు వెయ్యది యంచు మదిం దలంచుచున్.

ఉ. ఈమహనీయమూర్తి వహియించును సర్వమహాస్త్ర దేవతా
స్వాముల సత్కృపాగరిమ సర్వమహాస్త్రము లొక్కతీరు పై
తామహమైన యస్త్రము విధం బది వేఱును బ్రహ్మసత్కృపా
శ్రీమతి నేను వీని నొనరింతును బంధితు నంచు నెంచుచున్. 225

మ. అని పైతామహమైన యస్త్రము మదిన్ ధ్యానించి వద్మాసనం
దనచిత్తంబున నిల్పి మారుతి వయిన్ దావిం బ్రయోగించినం
తన యవ్యాయుతనూఱుఁడున్ జరణహస్తంబుల్ శిరోగ్రీవమున్
వినిబద్ధంబుగఁ గొండకొమ్మువలె నుర్వింగూలె నిశ్చేష్టుఁడై. 226

వ. జీవశరీరసంయోజన భావభూతుండైన సృష్టికర్త తదస్త్రాధిదేవ తయై తద్భియో
జనశక్తిమంతుండై మహాయోగియందు దత్సంయోజన వియోజనము లిచ్ఛామా
త్రములగుట బ్రహ్మదత్తవరం బున హనుమ నిశ్శేష్టుఁడుమాత్రమై తదస్త్రంబు
ననుసరించె. 227

మ. ధరపై వ్రాలినయట్టి మారుతికిఁ జిత్రంబయ్యె బ్రహ్మాస్త్ర ని
ర్భరమౌశక్తియె బుద్ధిపూర్వకముగా వ్రాలంగఁ దానయ్యెనో
మఱిగాల్పేతులు తాను గాని కదలింపంజాలఁడా! చాలు మం
థర సంకల్పనవోదయం బదియు నాత్మంగల్గకుండెన్ మఱిన్. 228

ఉ. కష్టముగాఁగ నున్నయది కాలును జేతులు నాడకున్కి ని
శ్చేష్టత దేహమందుననె చిత్తమునందు ఘటిల్లరా దొకో
క్లిష్టముగాఁగ నున్నయది కేవల మియ్యది బ్రహ్మకున్ మన
స్పష్ట మహాధికారమును జెల్లదొచిత్తము జీవసృష్టియో.

శా. కాలున్ జేయిఁగదల్పఁ జిత్త మది యాకాంక్షించు జిత్తానికిం
గాలుం జేయిఁగదల్పఁజాలు వెను సంకల్పంబులేదాయెఁబో
లోలో జీవగతంబు శక్తి యది యాలోచింప నీ పైని చి
త్తాలోలంబగు నూహనంతతులు జీవాధీనముల్ స్వల్పముల్. 230

వ. ఓదమునందుఁ గూలిన వన్యాగజంబు నాటవికులుపోలె దనుజులు హనుమ
చుట్టు చేరి యతనికనులు తెఱచియున్కి సజీవుఁడని భయ భీతులైదవ్వుపోయి
నిశ్చేష్టుఁడని క్రమముగా నెఱిఁగి సమీపించి యతని శణవల్కసూత్రంబుల
గాఢరజ్జువుల బంధించి పిడికిళ్ళఁ గత్తిపిళ్ళఁ బొడుచుచు శూలంబులఁ గరవా
లంబుల బాధించుచుండ మేఘనాదుండు వచ్చి చూచి యన్యబంధంబు సహిం
పని బ్రహ్మాస్త్రబంధంబు నడలిపోయినదని తెలిసి తనచేసిన యింతవని వ్యర్థులు
వ్యర్థవఱిచిరని పెదవి విఱిచి తన దారిని దానుపోయిన దైత్యులు హనుమను
రావణుగొలువునకుఁ గొనిపో హనుమ. 231

ఉ. రావణుఁగాంచె లోచనధురావ్రహన త్పరిషన్మహేశ్వరున్
శ్రీ వివృతవ్రభా వరవశీకృత సత్ప్రతిభాబ్ధి బ్రహ్మతే
జోవధిభూత ఫాల విమలాన్యుని నాన్యకృదుగ్రశైవల
భ్రూ వలమాన మీనదృగపూర్వసితాంశు వితాన ధూర్వహున్. 232

ఉ. తీవ్ర మహోధురాత్రిజగతీ వరిరక్షణయోగ్య బాహు చం
డవ్రత నిత్య తర్పిత విటాల దృగర్పిత నేత్రలగ్న తే
జోవ్రజదర్శనాసహని శూర జగన్నికషోవలాయమా
నవ్రణ నిర్మితానత కిణవ్రజబాహుని శైలదేహునిన్. 233

ఉ. కుండల రత్నకాంతి వినిగూహిత పీన మనోజ్ఞ గల్లునిన్
జండతరాక్షిరాగ విలసన్నవ వహ్ని వితాను వంచితా

ఖండల శౌర్యభావనికా హరినీల వితర్దికా భవ
న్మండిత దోర్యుగాంతరుఁ గుమారనిభప్రతిభామహోజ్జ్వలున్. 234

క. కని మారుతి మది యిట్లను కొనియె నితఁడుగాని మోహకూలంకష వృ
త్తిని మాని సాధుధర్మా ధ్వనీనుఁడయి యున్న నెంతవాఁడయి యుండున్.

చ. అమృత ఫలంబు జీవిత మహా వసుధారుహ మిద్ది, ధర్మకా
మమె తొలుతన్ మఱిం జవిటిమన్నిట, నర్థఫలంబ ధర్మకా
మ మనిన నెంతయో యిమ్మక, క్ష్మాజత తక్కిన వుచ్చకాయ బే
రమునకు సాగు, నేలఁబడి ప్రాఁకెడుఁ గంటక వ్రత దుష్టమై. 236

ఉ. నశ్వరమైన యీ విలసనంబులదొఁ బరికృష్టి వీర మా
హేశ్వరుఁడైన వీడు ఘటియించిన చండతపఃఫలంబునం
దాశ్వవధీరితత్వము సమాత్తముగాఁగ మఱీఁతయోగ్యుఁడై
వశ్వదికుండుగానయిన వద్ధతి నేనె నిదేమి కామమో. 237

మ. ఒక వైకుంఠమునందొ వెండిమలయందో పొల్చుచుం బాద మ
స్తక దేశంబుల నామరాంబువులు హస్త ప్రోజ్జ్వలచ్చార్ధ్ర నం
దక నీరేజ పినాక ముఖ్యములునో తత్స్థములం గొల్చు వీ
రికి దైవంబట నుండె నిచ్చట దరిద్రీభూత చేతస్కులై. 238

వ. అంత ననమన్మస్తకు నేత్రమనుషమాహార్యక్షు మహోకార్యదక్షు నాజానుదీర్ఘ బాహు
మహోశైలవక్షు నాభీలనేత్రు నిర్భీకు హనుమంతుం గాంచి రావణుం డిట్లనుకొనియె.

మ. సఫణాకంబు మహోభుజంగ మనఁ బుచ్ఛంబుం ప్రసారించి గం
ధఫలీశ్రోత్రపుటుండు వహ్నివలె సంధ్యారక్త కార్పాస శు
ష్కఫలాభం బగు నేత్రయుగ్ముఁడయి వేకైలాసమాడం గ్రుధా
శిఖమో మష్టివిధాన మత్సరతఁ బొల్చె న్నంది నా యందునన్. 240

గీ. నాఁటికోపంబు తీర్చ వానరుఁడుమోలె నేఁటి కరుదెంచెఁగాఁబోలు నీలగళుని
తోడఁ జెప్పక వలదని యాడు గాన భక్తజనతాకృపా సుధావారిరాశి. 241

గీ. ఉరక వనమును బెకలింప నూహసేసె బట్టి లంకనుబెల్లగింపంగఁ దలంపఁ
డితఁడు శ్రీరామచంద్రున కెచట దొరకె నర్వధీశాలి సామిత్రి చాలనట్లు. 242

శా. తా మారీచుఁడు చెప్పెఁ జూచెదవుగా తద్వైరయాత్రాస్థితిన్
రాముం డెంతటివాఁడొ నీవయనియారా! యీతఁడున్ దూతగా
రాముం జేరుట సంభవించె ననివార్యంబుల్ విచిత్రంబుగా
నేమేమో సమకూడు సృష్టిమయ సాహిత్యేక వారాశికిన్. 243

మ. దనుజాధీశ్వరునన్మహోంబునిధి ప్రత్యక్షంబునన్ వానరుం
డును దాఁ గుంచుక పోయి భీనిలయుఁ డెందుం బిట్టగాఁ జరిం
చునటం చెంచిరి కొల్వులోన వివృతాక్షుం డౌచు నిర్భీకుఁడౌ
చు నిలంబడ్డ గపింగనుంగొన దిదృక్షుల్ పొల్చి రాశ్చర్యమై. 244

ఉ. ఇద్దఱు లోచనాంశువుల నిద్దఱ నొక్కరనొక్కరున్ మదిన్
దద్దయు గౌరవించు గనుతన్కులఁ గాంచిన ధీవిశాలురై
పెద్దయు నూహసేయఁగల వీరులు గాంచిరి వానరేశ్వరుం
దద్దయు గౌరవం బలిహితంబయి పొల్చిన నేత్రకాంతులన్. 245

ఉ. అవ్విధిఁ గొన్నిలిప్తలు సభాంతరమందున సూది రాలినన్
నవ్వడి తోఁచునట్లుగను పాగిన నంతట రాక్ష సేశ్వరుం
డెవ్వఁ డితండు తా నిచటి కేటికి వచ్చెను వచ్చి చొక్కవుం
బువ్వులతోఁటనున్ విఱిచి ప్రోవులుపెట్టుట యద్దిదేనికిన్. 246

ఆ. అని ప్రహస్తుమోము నరసి వాకొన్నంతఁ దాఁ గపీంద్రుతోడ దానవేంద్రు
మంత్రి యిట్టులాడె మంజిడి కన్నులు విప్పి చూచు ప్లవఁగవీరుతోడ. 247

వ. నీ పేరేమి? యాంజనేయుఁడు. నీ తండ్రి పేరేమి? కేసరి. నీ తల్లి పేరేమి? మా యమ్మగారిపే రంజనాదేవి. నీ తండ్రి పెట్టినపేరు? నాకు నా తండ్రిపేరే పెట్టలేదు. ఇంద్రాగ్నియమ వరుణ సమక్షమున బ్రహ్మ నన్ను హనూమంతుఁడనెను. అదేనా పేరైనది.

గీ. అనిన వినుచున్న దానవు లాస్యములను లాస్యమాడెడు హాస్య విలాస మెల్ల
మెల్ల మెల్లన జాఱె నమిలతేంద్ర నావగతమైన యనలంబునందుబోలె. 249

వ. నీ వుట్టుటకు దేవతల కేమి సంబంధ మనిన సభలో వికృత వరిహాసంబులు పెలరేఁగి హనుమ కంఠ కుహరవినిర్గత వన్యాఖురిణీ భ్రమీనాదంబు విని యవి సద్దుమణఁగఁగా మరలఁ బ్రహస్తుండు నీ విచ్చటి కేల వచ్చితి వన హనుమ.250

ఉ. ఉల్లమునం దెఱుంగునెడ నొక్కొకజాతికి నొక్కలక్షణం
బల్ల మనుష్యులం దినెడ రక్కట దానవజాతి మీరు మా
కెల్లను జెట్టులం దిరుగుటే వని పత్రచయంబు వండ్లు తిం
చెల్లవనంబులం దిరిగి యీ తనువుల్ కడతేర్తు మెప్పుడున్. 251

ఉ. లంకయటంచు మిక్కిలి హాహాళిగా విని నందనంబొ కా
కింకను బెద్ద యే వనమొ యిచ్చట నుండు నటంచు వచ్చితిన్
వంకను దాఁటినట్లుగను వారిధి దాఁటి భవద్వనంబు మీ
నాంకుని పూవుదోఁట యననొ నొక దోసమె లేక యుండినన్.

వ. నాకు వెగటువేసి తోఁటయంతయు నిఱిచి నా దారిని నేను పోదమనుకొంటిని. ఇంతలో దానవులు నన్నుఁజుంవంవచ్చిరి. ఆత్మరక్షణమునకు నేను వారిని జంవక తప్పినదిగాదు. 253

చ. ఇదియును లాభమే యయిన దీభవదాశరరాజుఁ జూచిపో
వుదమనుకొంటి దిక్కులను బుట్టిన కీరితి మాయరావి వే
వదితల లొక్క యిర్వదియు బాహులతో వెలు లుండు నంచు వ
య్యది నమకూడె పీగతిఁ గృతార్థత గల్గెను నాదురాకకున్. 254

వ. నీ దే యూరు నీ వృత్తి యే మన మాది కిష్కింధానగరము. కిష్కింధా రాజును సర్వజగద్వానరలోక చక్రవర్తియునగు సుగ్రీవునకు నేను మంత్రిని. నీ ప్రశ్న లన్నియు బంధితు నడిగినట్లున్నవి. నేను సుగ్రీవుని దూతను. 255

శా. ఏ బ్రహ్మోన్మ్రముచేతఁ గట్టువడగా నే నైతినం చెంతురో
యా బ్రహ్మోన్మ్రము నే నెఱుంగుదును నాకా బంధముండీఱె నా
కబ్రంబైనది దైత్యనాథుఁ గన నాహో యేమి తేజస్సు నే
మీ బ్రాహ్మ్యంబగు దీప్తి రూపమిది యేమీ! కన్నులుంబట్టకన్.

శా. ఆ సుగ్రీవుఁడు నాదు పాలకుఁడు దైత్యస్వామి వీక్షించి యే
వో సామంబునఁ గొన్ని యాడుమనియెన్ బుణ్యస్వరూపంబులన్
మా సుగ్రీవుఁడు సాధుసత్తముఁడు సమ్యక్శీలవంతుండు బా
హాసంపన్నుఁ డనంతనైన్యపతి మిత్రాయత్త కార్యుండునై. 257

గీ. వాలిచేతఁ దఱుమఁబడి యెల్లదిక్కులు తనకు దిక్కుఱున్ మతంగమౌని
క్షోణిధరమునందు సుగ్రీవుఁడు వసింప వాలి చేరరాని శైలమందు. 258

మ. ఒకనాఁడిద్దఱమున్ మతంగగిరి నేదో రాజ్యకార్య ప్రపం
గకముం జేయుచు నుండ దూరధరణీ కాంతార దేశంబు కం
టికిఁ జండంబును రమ్యమై మఱియుఁ గన్పింపన్ భయాకర్షణా
త్మకమౌ గుండియఁ బోయి చూచితిని గోదండోగ్రులన్ వారలన్.

చ. ఎదురుగఁ బోయి నిల్చి మొగ మెత్తి కనంగను నాకెగుండె యా
నదు వినయాన నేగి రఘునాథులదైన ప్రపన్న భావ మ
య్యది తొలుతన్ గ్రహించితి ననంతరమందున శిష్టమైన యా
ప్రదర భయంకరత్వమును బ్రాణముపీడిన వాలిపాలుగా. 260

శా. ఆతండున్ దనమాట తీర్చికొనె రాజ్యం బిచ్చి సుగ్రీవుఁడున్
సీతాన్వేషణ చేసిపెట్టవలె నక్షీణోగ్ర శాఖామృగ
వ్రాతంబున్ నలుదిక్కులం బనిచె నావంతయ్యె నీ దిక్కు నే
సీతం గాంచితి నీ యశోకవనిలోఁ జేతంబు దుఃఖంపడన్. 261

క. ఒకదాని కొకటి పొసంగక తికమక పడినాఁడఁ ద్రిజగతి వరిష్ఠా
ధిక దైత్యేశ్వర తేజఃప్రకర మ్మేమి యిట సీత వనరుట యేమీ! 262

శా. ఏ తాదృగ్గుణముల్ గలానికిని దా నీ భూమిసంజాతనే
వే తొల్తన్ గొనిరాక కాదుగద యుర్వీజాతకున్ ముం నమా
సీతాంభోరుహలోచనాసమితికిన్ భేదంబు కన్పింపలే
దా తా నైహికమా! వరంబ! యిదికాదా శౌర్యసందీప్తియా!

శా. సీతం గాంచితి నిందు దుఃఖ జలరాశిన్ మున్గియుండన్ బయో
భూతంబై చనువార్ధి నూరు విభవాభోగంబునం దాఁటితిన్

సీతాదుఃఖపయోధి దెన్ తరంగలన్ శ్రీరామవార్తా సమా
సీతాశాంచల మందవాయుకృత శాంతిం గూర్చితిన్ దూతనై. 264

ఉ. కాదని రామమూర్తి యపకారము చేసెను దత్ప్రతిక్రియా
పాదనచేయ నెంచినను బంధులఁ జంపిన వైరవార్ధి నీ
వీఁదఁ దలంచె దేనియును నీవును దక్కువవాఁడ వేమియుం
గాదుకదా! కరాన విల్లుగైకొని వే యెదురాడవచ్చునే. 265

ఉ. అందునఁ జేతకానితన మంతయు నెంతగఁగప్పి పుచ్చినన్
జిందులు త్రొక్కుచున్నయది శ్రీరఘువంశపయోధిచంద్రు విల్
ముందర నుండ బద్దలవుఁటో వెఱవిండ్లు పినాకి కార్ముక
స్పందము పిన్ననాఁటనె దిశా వినిదారణ దారుణంబుగన్. 266

ఉ. ఆ మహనీయమూర్తి కెదురై చనఁగా భయపడ్డదానిలో
నేమియుఁ దప్ప లేదు శివుఁ డేనియుఁ దా నెదిరింపలేడు శ్రీ
రామునిఁ గాదటన్న భృగురాముని కార్ముకవిద్య చూచినన్
గోమల చంద్రమోమకుటు కోటిత కార్ముక విద్య సర్వమున్. 267

ఉ. మంథరమైన శక్తి యసమానముగల్గియుఁ జేయు నే మహా
స్పంధు వజిహ్మగంబు నది జిహ్మగమా యొకదాని కొండు సం
బంధములేని యేడిటిని క్ష్మాజము లయ్యవి తాళములో భుజా
బంధురు డా మహోత్కుఁ డొకబాణమునం బెకలించె నన్నిఁటిన్. 268

మ. అది యట్లుండ నిదొక్కచిత్రము గదయ్యా! దైత్యలోకేశ్వరా!
యెదుగంబోదు సమానమైన బలమోహో యెల్లడన్ మేన న
య్యదియుం దక్షిణపార్శ్వమం దధికమై హస్తంబులం దెక్కువై
పాదలున్ రామున కట్లుగా దతిబలాభోగంబు సర్వత్రమై. 269

ఉ. దుందుభి యన్న రక్కసుఁడు దున్న తదస్థిచయంబు పర్వతం
బొందగ రామచంద్రుఁడు సుఖోన్నతి బొట్టనవ్రేలఁ గాలదా
నిం దగ నాఱునామడల నేలను దూలను లీలగా ఁ బొన
ర్చెం దనరారఁ గన్నులును జెందినఁ జూడఁగనైన చిత్రమై. 270

ఉ. రాతిరిదేవి చెప్పెను ధరానుత రాముని యంపగాథ వే
డోతులువై ధరాతనయ కొక్కవకారముసేయఁ గోపియై
యాతఁడు బాల ఘాసమునయం దొకయస్త్రము నుంచివేయఁగా
ధాత శివుండు విష్ణువును దానికి బోతలు సేసినారలే. 271

క. కన రాముఁడెంతవాఁడో యనుజుండును నంతవాఁడ యది కాకయ న
న్నను బోలు వేలు లక్షలు వనచరు లాసేన లంక వచ్చుట మేలా. 272

ఉ. కుందఁగ జేయ నిన్ను నొకగొప్పగఁ జెప్పుట కాదు కాని నే
నెందుకు వారిముందర మహీధ్రములం బెకలింతు రందతో

నిందున నొక్కరుండ నయి యింతఁగఁజేసితి దైత్యరాజ! వా
రందఱు వచ్చి యీ దనుజ లందఱుఁ జంపుట యేమి వేడుకా.

శా. నీ వెట్లూహ యొనర్తు వట్లె యది కానీ! యీ రఘుప్రాజితన్
నీవే గెల్తువు గెల్చుటన్న దెవుడా నీవో మఱిన్ రాముఁడో
యీ వైపా దెన దానవుల్ కవులు తామే లక్షయో చావఁగా
నీ వా గెల్చిగడించుకోఁగలది లేనే లేద యే సుంతయున్. 274

ఆ. అతఁడు గెల్చి భార్య నవహరించినవానిఁ జంపి నాఁడ నంచు సంతసించు
నీవు గెల్చికూర కేనియు రానట్టి సీతఁ జప్పరించి సిగ్గువడెదు. 275

వ. ఇంతకు యుద్ధమ్ము సంగతి విచారింపుము. నీ కొలువులోని వారిని విచా
రించుకొమ్మను. నీకై వారేల చావవలయును. రాజయిన వానికొఱకు బంట
యినవాఁడేల చావవలయు? నీ జీవునకు రాజా హంకారము. వానిజీవునకు
సేవకాహంకారము. అహంకారము నందుఁగూడ రాజత్వము లేని యీ జీవుల
స్థితి యేమి! 276

ఉ. ఎక్కువమంది చత్తురను మే దెన యాదెన యోడినట్లు గె
ల్వెక్కినవైవునన్ మిగిలి రెవ్వరో వారలు గెల్చినట్లు నీ
తక్కెడలోనరాళ్ళెచటఁ దార్కొనె నాదెసఁదూఁచినట్లో యీ
మ్రుక్కడిజీవకోటికిని బూనెద దోసిలి నిస్సహాయుఁడై. 277

ఉ. నీవును దాన భావముననే చనుదెంచితి రామమూర్తివై
నీవును జావవచ్చు నని నీ వడుగంగనువచ్చు నన్నిటం
జావను నేను వేనికయి చావను నే నటుగాన వచ్చితిన్
నీ విలసత్సహాదనుజ నిర్భర మృత్యువు చెవ్వ వచ్చితిన్. 278

వ. సభయంతయు నిస్తబ్ధమై యుండఁగా నాంజనేయుండు మరల నిట్లనియె. 279

శా. ఈ దృష్టీవ వరంవరా కలితమై యేపారు సృష్టిన్ మఱో
దో దీపించు జడేతరం బయినదై యూహా ప్రకల్పార్థమై
యీ దీపించెడు దాని స్పష్టతకు ధర్మాధ్వంబు నిర్మించెఁబో
వేదంబుల్ మఱి వేద మార్గములు నీవే చిక్కులందీయఁగన్. 280

గీ. కంచెయే చేనుమేసినఁ గలదె దిక్కు లుంగలుంబడ్డ వేదంబులున్ భవత్కృ
తాను వాక విభక్తంబులై చెలంగు నా మహోర్థంబు లెవఁడు వి న్నాడవలయు.

మ. బహుధా జీవుని నేలమార్గమునకుం బట్టించుఁ గామంబు వి
గ్రహమై ద్వేషమున్ గ్రహించు మరలం బ్రాణాధ్వముంబూని యీ
విహృతుల్ సంచలనస్వభావ మనిలావిర్భూతిమృత్యువదా
ర్థహితంబై చను నిగ్రహింపవలయుం బ్రాణంబుతా నైచనన్.

శా. నాకన్నన్ మఱిఁగొప్పవాఁడెవఁడొ యన్నన్‌జూడు దైత్యేశ్వరా
నీ కన్నన్ మఱి గొప్పవాఁడగు హిమానీ సంసదద్రీశ్వర
శ్రీకన్యాహృదయేశ్వరుం డతని నీ హృత్పంజరస్థుండుగాఁ
గైకొన్నావవ వాఁడు నీ వయితివా కాకోల కంఠాకృతిన్. 283

మ. మఱి యీ నిగ్రహ మార్గమై చనును గామం బేకకాంతా విస్ప
త్వరమై, ధర్మగృహీతలై చనిన కాంతాశ్రేణియందున్ విస్ప
త్వరమై రెండవ షక్ర, మన్యజనకాంతాశ్రేణియందున్ విస్ప
త్వరమై మన్ననకన్న మన్నది యధస్తాత్ క్రోన్యధస్తాన్మతీ! 284

చ. వరుల లతాంగులందునను భావనసేసెడు కామధాత్రియుం
బొరలుగ నుండుఁ బో గురుల పొల్తులఁ గోరికి శేషపుచ్ఛ దు
ర్ధరమగు నాగలోకము నధస్థితి, రామునిభార్యఁ గోర్కిదు
స్తరమగునట్టి యంధతమసంబునఁజొచ్చుట దానవేశ్వరా. 285

శా. క్షోణీజాతయుఁ దల్లి యంచు ననిపించున్ జూడ జీవాళికిన్
క్షోణీజాతయుఁ దల్లి యంచు ననిపించున్ నీకు జీవుండ వై
క్షోణీజాతను దెచ్చినావు హృదయక్షోభంబు వారించుచున్
క్షోణీజాతఁ ద్యజింపు మయ్య హృదయక్షోభంబు వారించుచున్.

శా. నీ మౌనంబును జూడ నే నెఱుఁగుదున్ నీ వేల వాక్రుచ్చఁగా
నీ మాత్రంబున కంచు నన్న విధమై యేపారు నల్లెనచో
నామాటల్ వినవద్దు తోనగు ననంత ప్రౌఢరంజత్ఫణా
శ్రీమౌళిప్రభకోటి భీకర ధనుర్నిష్మాత వహ్నిచ్ఛటల్. 287

వ. కొలువంతయు రావణునివంక నిశ్చలమై చూచుచుండ రావణుండు తలలు
వంచికొని కూర్చుండ హామమ మరల నిట్లనియె. 288

సీ. ఏకపత్నీ వ్రతుం డాకార మన్మథుం డజరాజనకుఁ బుత్త్రుండైనవాఁడు
రాక్షసానేక మర్దనమున నింద్రున కాపవంబుల సాయమైనవాఁడు
వంక్తిరథుం డన్న వ్రథచేత నిర్మలితాశాంతముల వెల్గులైనవాఁడు
దశరథుం డన్నట్టి ధరణీవాథునకు మువ్వురు భార్యలందు నల్వురు కుమాళ్ళు
ఆ. శివుని విల్లు విఱిచి సీతమ్మ కేలుకైకొన్నవాఁడు పెద్దకొడుకు స్వామి
భూమి యెల్ల గడ్డిపోఁచగా వదలిన త్యాగమూర్తి రాముఁ డబ్బముఖుఁడు. 289

క. త్యాగమొకఁడె వరమార్థము త్యాగియె మోక్షవథగామి త్యాగం బది స
ర్వాగమములకును మూలము త్యాగాకృతి రామచంద్రుఁ డమృతమహాన్సై. 290

ఉ. సృష్టినమస్తమాతఁడె హరించును గావలెనేవియున్ బునఃసృష్టిని జేయు రాముఁడు హరించుమ ధాత్రి భరించు ధాత్రి వి
సృష్టమగాఁగ నాతనివ్రపాదము లోకచయంబుమన్కియే
యిష్టి సమస్తమూలమగు నీశ్వరుఁడాతని సృష్టియౌఁ జుమీ 291

ఉ. అన్న నెఱుంగుఁజుమ్ము వరమాత్ముఁడటంచు సుమిత్రబిడ్డ తా
నన్న యటంచు గౌరవమె యక్కఱ లే దతఁ డేమి పెద్ద లో
జున్నర పెద్ద తా నధికశూరుఁడు లక్ష్మణుఁడల్ల రామునం
దున్నది శాంతి తమ్మునకు నున్నది శౌర్యము దానవేశ్వరా! 292

శా. ఆ సౌమిత్రినిగూర్చి యిట్టిఁ డనియేలా చెప్పఁ దా నొక్కరుం
డీ సర్వంబగుధాత్రి వూనునుమీ హేలాశరప్రౌఢ మా
లా శీర్షంబుల రాముఁడే శివుఁడు వాలాయమ్ము సౌమిత్రి యే
మోసం బింతయు లేదు నమ్ము శరజన్మం డగ్ని సంభూతుఁడున్. 293

శా. నీ కాయుష్మున స్వస్తియౌ శివునకున్ నీరేజపత్రాక్షుఁడౌ
నా కాకుత్థ్సునకున్ విభేదమును జేయంబోకు నీ రాజ్యమున్
వే కల్పాంతము నుండుగావుత దిశావేదండ కుంభస్థలీ
శ్రీ కల్హార పరీమళంబయినకీర్తిన్ నిల్వ మన్నాథులున్. 294

గీ. అయ్యో! లక్ష్మణస్వామి యున్నంతఱకు రాము నెవ్వండు గెలుచు ధరాతలమున
మేదినీసుతయందు రమించుస్వామి లక్ష్మణుఁడు స్వామిలోముక్క సూక్ష్మమిద్ది.

ఉ. రాముని లోఁగఁ జేయఁగ ధరాసుత దొంగిలి లేదు లాభ మ
ద్ధా మహోనీయ మంజుల విధా ధిషణా విభవాభిరాముఁడా
శ్రీమతితోడ రామునకుఁ జేయు వియోగము లొంగివచ్చెడున్
రాముఁడు మద్వశంవదుఁడు రాముఁడు లక్ష్మణదేవు మైత్రిచే. 296

ఉ. ఆ పరిశీలనామతియు నంతటి సూక్ష్మతమాభిదర్శన
వ్యాపృత బుద్ధి యట్టి విషయాభిముఖీనము హేతుకల్పనం
బా పరముండు లక్ష్మణునియందున దక్క మఱెలిదు లేవు నా
హో పదివందలైన తలలైనను గర్గినవాని కెందునున్. 297

వ. అనుచున్న యాంజనేయునివంక రావణుండు విస్ఫారితనేత్రములతో జూచుచుండ
వారి యిద్దఱు నేత్రాంశు ప్రసారమం దొకా నొక మైత్రి భాసించుచున్నట్లు
సభాగత వృద్ధదైత్య విపశ్చిన్మణులకు భాసించిన మరల హనుమ యిట్లనియె.

క. సౌమిత్రి వైష్ణవుఁడు నీ వేమో శైవుడవు నాకు నిద్దఱు నొకటే
భూమీతనయామణీయును హైమాద్రికుమారి యిద్ద ఱని యున్నదియే. 299

ఉ. ఆమెను గొంచుఁబోయి వెసనాయనకిమ్ము మఱీవు కొంచుఁ బో
గామొగమోటమైనయెడ క్ష్మాసుత నేనును గొంచుఁ బోదుఁగా
నీ మఱి మంత్రులందు నొకనిన్ వెసఁబంపుము నాదువెంట వా
రాముని యొప్పికోలదియు రావణ! బాధ్యత నేనువూనెదన్. 300

వ. అంత హనూమంతుఁడు దైత్యేశ్వరుని మొగమును గన్నులును జూచి యిట్లనియె. 301

శా. నేటన్ రేపటి లంకలో నిచట నగ్నిజ్వాల లౌచున్ ధను
ష్కోటీనిర్గత బాణసంజనితముల్ కూలంకషంబుల్ నిరా
ఘాటప్రక్రియ నుద్భవత్సమసిమల్ క్ష్మాభాత దుఃఖాగ్ని యి
వ్వీటన్ జానకిత్రాడుగా నెచటఁ గల్పించున్ మహోగ్నిచ్ఛటల్. 302

శా. ఇంటింటన్ దమఱింగనూ రుదితముల్ హ్రీశూన్యకల్యాణమ
జ్జింటీ విన్నవవత్సధూప దబలా శిశ్వార్త లోకంబుగా
చెంటన్ మంటలు లేచు నీ పురమునన్ వింటన్ రఘూత్తంసుఁడై
యంటించుంజుమి చూరు చూరునను గోపాభీల వహ్నిచ్ఛటల్. 303

శా. దైవాధీనములున్ జయాపజయముల్ దైవంబు శ్రీరాముఁ డీ
భావం బింత యెఱుంగ నీ దగు పరీభావం బనిర్ణీతమౌ
నా వాలిన్ వధియించుచో రఘువిభుండన్నాఁడు చిత్రంబుగా
నావాక్యార్థము సర్వముం గనిన సీయుండైన సిద్ధించెడున్. 304

మ. ఉరుబా కొండొక శీఘ్రకామముబడిన్ వ్యూహంబు నిర్మించుకొం
దురు తామే తమచుట్టు కొందఱు మఱెందుం ద్రోవలేకుండ ని
ర్భరమున్ దుర్ధరమైన యాస్థితికి నే భంగంబు వాటిల్లినన్
మరణం బెంతయు బుద్ధివూర్వకముగా మన్నించుటే మార్గమై. 305

వ. ఇది శ్రీరామచంద్రుండన్నమాట. నేను చెప్పందగిన దయిపోయినది. ఇంక నీ యిష్టమని యూరకుండిన దశగ్రీవుండు ప్రహస్తుని వంకఁగనిన నతండు హనూమంతుని గాంచి ప్రాడ్వివాకులవంకఁ గాంచి యిట్లనియె. 306

సీ. మాయాజ్ఞ లేకుండ మా పురంబందున దొంగగాఁ జొచ్చిన దోస మొకటి
పుష్పితకాననంబును నిర్భయంబుగాఁ ద్రుంచిపెట్టినయట్టి దోస మొకటి
యదువు పెట్టుఁగఁబోయినట్టి భటాలిని దోరించు టన్నది దోస మొకటి
సభలో మహారాజసన్నిధి నెదిరించి ధూర్తత నెఱపిన దోస మొకటి

ఆ. ఇతనియందు గలవ యిన్ని దోసంబులు ప్రాడ్వివాకు లివ్వి భావనంబు
చేసి యేమి శిక్ష చెప్పుదురో న్యాయ్య శిక్ష మూని విన్నవంబు సేతు. 307

వ. అనిన బ్రాడ్వివాకులు నధికృతులు దీర్ఘ విచారణంబుసేసి యిట్లు వలికిరి. 308

౧. దూతయైనవాఁడు తోడ్తోను చనుదెంచి క్షితివునకును దెలియఁజేయవలయుఁ
జెప్పఁదగిన దేమొ చెప్పనువలయును దూత కాద యితఁడు దుశ్చరితుఁడు.

వ. ఇతఁడు వధార్హుండని నిశ్చయించితిమి. దీని కితఁ డేమి చెప్పి కొనునో
చెప్పికొనవచ్చు నన హనుమ యిట్లనియె. 310

శా. దూతం బంపుట నన్ను రాఘవు కృపాదోషంబు, దుర్జాతియై
సీతం దెచ్చినచోట రాముఁడయి వంచెన్ రాయబారంబు, నే
నైతీవ్రంబులు వీడి యూడితిని, మీరై నన్ను శిక్షింతు రీ
దైతేయ స్మృతి చర్చలందు స్మృతిలేదా దైత్యకృత్యంబునన్.

ఆ. విషమ మైనయట్టి విషయంబునందు, నదూతవోలె నడచు దూతకూడ
నుజనుఁడైనయట్టి సుగ్రీవుఁ డంపించె రాముదూత నగుచు రాను నేను. 312

ఆ. ఉర్విజాత యున్నదో లేదొ తెలియక యరుగుదెంచి యేమి యాడవలయు
తోయనిధిని దాఁటు దూత తా నెట్టిఁ డో తెలియలేరు మీరు దీనజనులు.

వ. అనినఁ బ్రహస్తుండు రాజశక్షంబున నీ శిక్షితు నిందెవరైన నవలంబితురా యునిన
విభీషణుండు లేచి యిట్లనియె. 314

గీ. ఇతనిదూత్యంబు కనిపించునెచట సీత యచట నెఱవంగవలసిన యదియు, సీత
కానుపించక రాజుకుఁ గానిపించు టన్నయది లేద యది దోస మన్నఁగాద.

ఉ. వీది హరింపఁగాబడియె నియ్యది తెచ్చెదనంచుఁ జెప్పి తే
లేద మఱుద్దియున్ వెదకులీల నతండును వచ్చి చెప్పి రా
లేద యొకింత దోషమును లేదట నాయుఁ పూవుదోఁట యౌ
పైదలినిన్ హరించుటకు వాఁడు హరించెను బూవుదోటయున్. 316

మ. తనపై వచ్చినవానిఁ బ్రాణములకై తాఁ జంపఁ డెవ్వాఁడు వా
నిని వాఁ డంచు నెఱింగి చంపుటయుఁగానీ తప్పుకావచ్చుఁగా
ని వితాంతంబుగ రాజదర్శనము వెండిన్ శీఘ్రసిద్ధం బొన
ర్పను దా వచ్చినయట్టి కార్యపు స్వభావం బట్టిదే యైనచో. 317

ఉ. తా ననినట్టిమాట లవి తా ననినట్టివి కావు, నెవ్వఁడో
వీనిసిఁ బంచె వాని వవి, వీనిని వానికి శిక్షచేతఁ య
స్థాననిపాతితంబగున, తా నతఁ డెవ్వఁడు వంచె వీనినిన్
వానికి శిక్ష చేయవలె వాఁడను మన్నవి యీతఁ డన్నపై. 318

గీ. తానుభగవంతుఁడని చెప్పెంగాన నీతఁ డతఁడుభగవంతుఁడని చెప్పఁ టయ్యె నిచట
వాఁడె భగవంతుఁడో మఱి వీఁడు నగునొ వ్యార్థిమాత్రము దాఁటినవాఁడు వీఁడు.

చ. అతనిని దుఃఖవెట్టుటయె యన్మదభీప్సిత మేని యీతఁడున్
క్షితిసుత యింద యుండెనని చెప్పను బోయి వ్రతిక్రియా నిరా
ధృతుఁడయి యంబురాశిని దరింపను జాలక మిన్నుగాంచి వం
చితుఁడయి యక్కటా! తెలిసిచేసెడి దేమియులేక యేమియో. 320

శా. లేఁడీతండు బుజాలపైఁ గొనుచుఁ దేలేఁడా మహాసేన తా
నా డంబోక్తి వయోధిఁ దెచ్చినను దానై తెచ్చినం దెచ్చునో
చూడన్ వచ్చును వచ్చి యాతఁడు రణక్షోణిం త్రిలోకీ భయ
క్రీడానిత్యుని దైత్యలోకపృషభున్ గెల్చున్ రమానాథుఁడై. 321

ఉ. తొలుతటి హేతువియ్యదియు దూత యటన్నది వేఱుమాట యీ
జలనిధి వీడు కాక మఱి చాలఁడు వే ఱొకరుండు దాఁటఁగా
నలఘుని పీనిఁ జంపిన ధరాత్మజవార్తను వేఁడు చేర్చు నా
వల నిది చేర్చ కెవ్వగిది వానికి దుఃఖము పెంచఁగల్గుటల్. 322

మ. మఱియున్ బాలకులన్ వధించె నితఁడున్మత్తాకృతిన్ వీనిని
ర్భర మౌనట్లు వధింప నౌన కపితీఱుంగా ననన్ రేపు వా
ఱరయన్ వత్తురు మువ్వురంగలిపి చేయన్ వచ్చు నా యింత యు
క్కొర, యీలోపున మించిపోయినది యత్కించిత్తు లే దెందునన్.

ఉ. క్రమ్మినయట్టి వ్యాధికిని కారణమై చను శ్లేష్మపిత్త వా
తమ్ముల యత్ప్రకోపజనిత మ్మది దానికి మందుగాని పైఁ
గ్రుమ్మిన లక్షణంబునకు రుద్దిన లేపము రిత్త, వారి రా
నిమ్మను మవ్వ చూత మది యీతనిఁ జంపిన వారు వత్తురా. 324

ఉ. ఇమ్ముగఁ జేంత జిక్కెనని యీతనిఁ జంపిన వారు వచ్చు మా
ర్గమ్మును మూసినట్లగున కావునఁ జంపనురాదు శత్రువ
క్షేమ్మది యే ముఖంబుగను సాగునో సాగెడు దిక్కువట్టి నా
శ మ్మొనరింపఁగావలయు క్ష్మావతిసీతివథంబు పండగన్. 325

గీ. పెరుఁగఁగా నిచ్చియొక దెనఁబెరుఁగుచున్న శక్తి వుంజీభవించిన స్థలమునందు
నఱుకవలయును మఱియును బెరుఁగకుండ నఱుకు మీ దెస నా దెనఁబెరుఁగవచ్చు.

క. తొలుతనె యీతని మంచిగఁ గొలువునకుం బిలిచి తెలిసికోలే దిది యే
తులువకపియొ యనుకొంటిమి తెలిసినవయి రాచసీతి తెరువునఁ జననౌ. 327

గీ. దూతఁ జంపుటయును రాజనీతి కాద యరిబలానకు భయవడినట్టి నేఁత
దూఁత జంపుట చంపి శత్రుని క్రుధాగ్ని కోరి నాల్గింతలుగఁ జేసికొనుట గాక.

క. రివు వను వేరిట విషనర్పవుఁ బుచ్చము దూత, దెబ్బపాటఱి వుచ్చం
బవగతము సేయఁ జని మొండిపాము దగు కాటు ప్రాణ నిర్భరవిషమౌ. 329

ఉ. కోప వశాన సాహసము కొండొక తీవ్రతఁ దాల్చు దావియా
టోపము తట్టుకొంటయుఁ గడున్ భరమయ్యెడు శత్రునందు ను
ద్దీపితవృత్తి యెవ్వఁడును దేఁదగ దెందు విరోధి నిర్దురం
తోపనయట్లు చేయవలెఁజూ! నులభంబుగ వానిఁ ద్రుంపఁగన్.

క. దూతం జంపినవాఁడు ధరాతల నాయక సభా పరాభవ మందున్
భూతల పతులును నమ్మర యీతని మఱి దూత వంప రాతని సభకున్.

చ. అమరున యేని దండ మొకఁడాశ్రయ మయ్యెడు సామదాన భే
దములకు వానికిన్ మివుల దవ్వగు నే ధరణీశుఁ డొక్క దం
డమును సమాశ్రయించి యకటా! తన ధారుణీరక్ష సేయుఁ బా
ర్శ్వములఁ గలట్టి మిత్రుఁడను రాఁబోకుఁడైనను లేకయుండినన్. 332

ఉ. శంకలు మాని యీవఱకు సాగఁగఁ నిచ్చుచు వోన మయ్యె నో
తంకముమాలి వాలి దగు ధారుణి యందలి ద్రోహమందుఁ దూ
ష్ణీంకృతివూన్కి యీవఱకు నీల్గిన దీ వ్యవహార మింత నీ
యంకుర మెంతదూరమగు నాకస మేగునొ చూచి త్రుంచనౌ.

చ. అరి మనరాజు మించఁగలడన్నది విన్నదికాదు మున్ను భీ
తి రహితమైన యిచ్చటఁ దితిక్షయ మే ల్గన చేతికత్తి నా
దర దరమీలితామర శతవ్రమదా నయనాంత కజ్జలా
దర రహితంబు నల్ప మొకదానికి నీతి త్యజింపనేటికిన్. 334

ఉ. రాజు వరావరజ్ఞుడు ధరాసుకృతాకృతి వేదవేత్త వి
భ్రాజిత చంద్రమోమకుట పాదసరోజ మనోజ్ఞ లాండవ
శ్రీ జయగీతి నిర్మితి వశీకృత భారతి, సత్యలోక నీ
తీ జయమాన వేద వరిధీకృత ధీజలధి ప్రభావుఁడున్. 335

చ. అమృతమయుండునున్ ద్రిపురుషాంతరితాంబుజసూతి లోకసం
భ్రమకృదుదార ధీవరిణత ప్రభుభావుఁడు సూక్ష్మధర్మ వి
త్తముఁడు మహానుభావుఁడు కృతజ్ఞ జగన్మకుటాయమానుఁ డు
త్తముఁడును రాజనీతి గత ధర్మ వినిర్ణయభూత చిత్తుఁడున్. 336

సీ. గిరిగరుదగ్ర నిర్ఝరభూత రక్తానఁ గడిగిన యసి వేని గాఢవక్ష
మందు మందీభవత్సింధూర వర్ణంబు వెల తెలఁబోయె, నా వీరమౌళి
నిభృత కంకేకాల నిత్యార్చనాకాల కృత్తకంఠాస్థగ్గరీ దశకము
చేతఁ దా నవదాత శివమూర్తి తాలుము, శోణాధరూపులా శూరమౌళి
గీ. వీనిఁ జంపుటచేయఁడు వీనిరాజు యుద్ధమునకు రమ్మన్నయట్లుండు వదల
నెప్పఁడనిపించుకొనె విధాత్రభయందు నీతి విషయంబునందున లేఁతమాట.

క. శాస్త్రవివశ్చిత్త్వంబును నిస్త్రింశప్రాభవంబు నిజముగనె వృథా
యుస్త్ర నిగ్రహీతు దూతుని నిస్త్రవముగఁ జంపుటంచు నెగడున యేనిన్.

వ. అనుచున్నంత హనుమంతుం డతని ముఖలక్షణంబులకును రాతి తాను చూచిన
విరాడవయవ శాంతస్థభావప్రకటనమ్ములఁ సాధులక్షణంబులకును నొక సామ్యంబు
మాఱ భ్రాంతిగా సమున్నయము కాకుండక యిట్లనుకొనియె. 339

మ. ఇతఁడొక్కండు విశాచరేశ్వరునిభా హీరాయుహూణుండు న
న్మతి చర్చాకమనీయ సాధుమతి నమ్యగ్గర్భిష్ఠ నమ్యక్పరి
మృత శాస్త్రార్థవచోవదాత ధిషణాశ్రీకుండు వాగ్వైఖరీ
చతురప్రౌఢుఁడు గూఢభావుఁడు విమర్షాయత్నక్రుద్ధుద్ధిసమున్. 340

చ. లలితముగాఁగ వాద శబలత్వము కల్గును వీనియందు న
వ్వలుకులలోన వీనికిని బ్రత్యయ మెంతగ నున్నదన్న యా
తలఁపును నిర్ణయంబునకుఁదార్కుట క్కృచ్ఛ్రము చచ్చినట్టి వీ
రుల నొకఁడైన సీతనికి రూఢిగఁబుత్తెంచుఁ గాఁడు చూడఁగన్. 341

మ. మఱి వాదించుమ లక్ష్మణుం డితని సంవాదంబుతోఁ బోల్చినన్
వరగన్ వాదన సాగు వీ రొకటియై సాధింపఁగా నెంచు న
వ్వరమార్థాభిముఖీన లక్షణము నంపాదించు కౌశల్యముం
బొరయున్ భేదము స్వామి తీవ్రతయు నీవుంబూర్తిసాధుత్వమున్.

ఆ. వానివేరు తెలియువలయును బ్రహ్మోష్ట్రుఁడు నన్నుఁ బూనినట్టివాఁడు
వీని వేరు తెలిసికోనువలెన్ దైత్య రాజ కొలువులోని రమ్య బుద్ధి. 343

వ. మఱియు దైత్యేశ్వరుండు తన మనస్సున నిట్లు భావించె. 344

చ. ఇతని వధించు టీతనికి నిష్టము లేదు ధరాత్మజాతఁ దె
చ్చితి ననుమాట యీతనికిఁ జేతనుఁనఁదునఁ జెందరాని న
మ్మతి యయి బుద్ధియుండు రఘుమండమఁ డీచ్ఛటికోగు దేర గాం
క్షీతమయి నీతి యోగ్యముగఁ జేసిన వాఁడనకాదు నాఁజనన్.

మ. అనమాధేయముగాఁగ గూర్చినది గూర్చె మత్ప్రశంసా నము
ల్లసితోక్తుల్ నభ కృతివమతి కల్గన్ హల్లడూహావళం
చ నమున్నీలన మచ్ఛనీతి ధిషణా సంపాదితంబై మఱిన్
వెన రాముం డరుదెంచినప్పు డితఁడే చెంటం బ్రవర్తించునో. 346

ఉ. నేనును కుంభకర్ణుఁడును నిర్భరమైన తవంబుసేసి వ్ర
జ్ఞానిధులై రివూత్కరమునం బ్రళయాగ్నులమోట కోరగా
వీని కదైత్యవద్ధతిని విస్తుట శాంతము నమ్ము గుండెలో
నైనను మత్ప్రతావమునయుందునఁ దా నభిమాన మూనెడున్.

క. బలహీనుల కైవన్ మఱి బలవంతుల విక్రమంబు ప్రహ్లాదమ్మున్
గలిగించుట వారల గుం డెలలో నప్రాప్యభావ నిబిడాశయుఁగా. 348

వ. అనుకొంచున్న దైత్యేశ్వరుని ముఖమండలమ్మున బ్రసన్నతయు మందహాసాం
కూరవత్ప్రకాశంబును దీపింపఁగా సభయంతయు విభీషణోక్తుల కనుకూల ముఖ
చిహ్నముల నొప్ప నొకరిద్ద ఱద్దా విభీషణాయన్న మాటల నాడిరి. అంత
విభీషణుఁడు మరల నిట్లనియె. 349

క. అని వీనినూరకే పంపనురా దీతండు మఱి యవధ్యుడు, వధ్యుం
డును వధ్యత దూతత్వంబున వారింపబడన్ విముక్తుడు కాకన్. 350

ఉ. ఇంద్రజియంతవాఁ డొకరుండీతని బంధితునిం బొనర్పఁగా
సాంద్రభుజా పరాక్రముండు నర్వమహోగ్ర విశారదుండు ని
స్తంద్రుడు గాని కావలనెఁ దత్కృతమై యితఁడుం బరాక్రమా
తంద్రుఁడు గర్వి బాహాబల దర్పము గల్గినవాఁడు తానగున్. 351

చ. అమరున యేని దండ మొకఁడాశ్రయ మయ్యెడు సామదాన భే
దములకు వానికిన్ మివుల దవ్వగు నే ధరణీశుఁ డొక్క దం
డమును సమాశ్రయించి యకటా! తన ధారుణిరక్ష సేయుఁ బా
ర్ష్ణములఁ గలట్టి మిత్రుఁడను రాజొకఁడైననులేకయుండినన్. 352

ఆ. అందుచేత నితని నవమానపఱచి పంపుటమె యోగ్యవధము బుద్ధిఁ జూడ
దూత దండ్యుఁ డగుట నీతివథమ్మునఁ దనరు నీతఁ డధిక దండ్యు డగుచు.

ఉ. ఆవలదూతయం దధికమై చను దుష్టత దండమున్ జతు
ర్థా వినిపాత్యమై చనును దత్ప్రథమంబు కశాభిఘాతమున్
గేవల మూని బుఱ్ఱ గొఱిగించుట రెండవ, దింక దుష్టుఁడై
కావలుఁడైన మూఁడవది గాను విరూపత చెప్పఁగాఁబడెన్. 354

ఉ. లక్షణ సన్నిపాతము బలంబగు శిక్ష తురీయమై చనున్
శిక్ష యొకండు చాల దిటుఁ జెందవలెన్ సకలంబు వీనికిం
బక్షము నూని బిట్టు నవమానము సైతము చేయగావలెన్
దక్షత నాకె కల్గు నను దర్పము తూలు విధాన నొప్పఁగన్. 355

వ. బహు బాణఘాతంబుల నెత్రుచిమ్ముచున్న యితని మేనఁ గశాఘాతం బయి
నట్లే. వానరులకు మూర్ఖజంబులు లేమి మౌండ్యమ్ము లేదు. మౌండ్యం
బందరి రహస్యంబు వతాకా నిర్మూలనంబు వానరులకు లాంగూలంబు తత్ప్రా
ణీయంబు. ఇతని పుచ్ఛంబునకు- గుడ్డలు చుట్టి మానియపోసి నిప్పంటించి
లంకాపురవీథులం దితనిని ద్రివ్వవలయును. లాంగూలంబు వినష్టమై లక్షణస
న్నిపాతంబుతో పాటు తక్కినమూఁడు శిక్షలును జరిగినట్లగునని విభీషణుండు
కూర్చుండిన. 356

గీ. రావణుని దృష్టి ప్రసరించెఁ బ్రాడ్వీవాక సమితియందున వారు శిక్షావచనము
వ్రాయుచుంట విభీషణుపంకఁ గాంచె హనుమ కన్నుల వసిమికాంతి నిలిడముగ.

మ. తన సామర్థ్య మెఱుంగ కట్లనియెనో దండంబు దండంబుగా
ననెనో చంపక మానినందులకు దైత్య శ్రేణి కోపంబు త
గ్గెను నట్లాడెనొ యింతకున్ సహజరక్షస్త్వంబొధర్మంబు కం
చెను దాదైత్యకులాభిమానమె కడిందిన్ గల్గునో యం చెదన్. 358

గీ. శిక్ష వినికూడ నక్కపి శేఖరునకు మొగమునందునఁ బోనట్టి బీగువు చూచి
దైత్యలోకేశ్వరుండు చిత్తమునయందు హత్తుకొనియున్న భావనంవత్తి కలగ.359

క. నా బిడ్డ వీనిఁ జంపఁడు వే బంధితుఁ జేసి పంపి పెడలె వవధ్యుం
డీ బంధురమతి కావలె ధీబలములు విక్రమంబు ధృతియును గలియన్. 360

ఉ. ఖే నితఁ డెల్లలంకయుఁ జరించెన యింతటి బీకరాకృతిన్
దానవు లెట్లు గుర్తిడరు తత్సమయంబున సూక్ష్మరూపముం
బూని చరించెనో యదియుఁ బొందినఁ బెందిన బంధమున్ వృథా
వీనికిఁ దోఁకనిప్పోకఁడు వీటను బెట్టిన గొప్పముప్పగా. 361

గీ. అస్త్రము దహింపకుండినైన వహ్ని యది దహించున యిది భూత మద్ది శక్తి
వారుణాస్త్రంబు తట్టుకోవచ్చఁగాని యుదధిలోవల మునుఁగకయుండు చెట్లు.

వ. శిక్షావత్రము చదివిన వెంటనే దైత్యులు హనుమను బిడికిళ్ళఁ బొడుచుచుఁ
గత్తిపిళ్ళ నొడుచుచుఁ గరవాలంబుల గ్రుచ్చుచు శూలంబుల విచ్చుచు నవ్వోటు
తొలగించుకొనిపోవ. 363

ఉ. ఓదిచికొంచు మారుతియు నూరక యుండెను రాత్రియందుఁ దా
నూరు నమస్తముం గనుటయుంబొనరింపనెలేద యందు నే
దారినిపోవ నెందుఁ జనుఁ దత్సకలంబును జూడ నౌనుబో
తిరికగాఁగ రాముఁడరుదెంచిన వేళకు సీతి నెంచుచున్. 364

వ. మఱియు రాక్షసు లింటింటం దిరిగి బండ్లకొలంది ప్రాంతగుడ్డలు తెచ్చి యత
నితోఁకకుఁ జుట్టుచుండగా నాంజనేయుండు. 365

ఆ. అంతఁ దెరిఁగె మఱి ఘనావఘనుండయి తోఁక పెంచె దూర దూరములకు
కూడియున్న ప్రాంతగుడ్డలలోవల నొకటియేని మిగులకుండునట్లు. 366

ఉ. ఒత్తుగ నూనెలోఁ దడిపి యుజ్జ్వల వహ్నిని బెట్టినంట పె
ల్లెత్తఁగ జేటలన్ వినరి యింతట నంతట నాఁకకుండగాఁ
గ్రొత్తగఁ జుట్టుచున్ మరలఁ గుడ్డలఁ గ్రొత్తగ నూనెపోయుచున్
మత్తులు రాక్షసుల్ దితిజమండలు లందున నేగి చూవుచున్.

చ. దితిజులు పెద్దవీథులను ద్రివ్వగ నెంతురు నందులందు మా
రుతియును వారిలాగి చను రూక్షముఖున్ భయదాకృతిన్ మహో
న్నత సితదంష్ట్రుఁ బింగనయనచ్ఛవిభీకరుఁజూచి తత్పురీ
దితిజులు గుండియ ల్నిలువఁ దేకువ చాలక వల్లటిల్లగన్. 369

క. తోఁపులను వాయించుచు డప్పులుకొట్టుచును నల్గడ ల్కపిరాజుం
ద్రిప్పిరి రక్షోభటులు శకువ్వల రాజాజ్ఞబిట్టు ఘోషల నిడుచున్. 370

ఉ. ఈ కపి దొంగదాగ నిశి నీ మనపట్టణమందుఁ జొచ్చె జా
రీకుఁడు పీడు వీనిది చరిత్రము దుష్టము వేల రాక్షసా
నీకముతోడగూడ వచనీపతిపుత్రుని నక్షుఁ జంపె బే
డీ కపి దూత యంచు వధియించఁగ నాజ్ఞ నొసంగ రేమ్మనిన్.

వ. వీనికి సిగ్గువచ్చునట్లు తోఁకను నిప్ప ముట్టించి యూరిలోపలఁ ద్రిప్పుఁడుఁడనిన. దానవు లేల్ల వచ్చిచూడుండు. 171

గీ. వీనదేహుఁడితఁడు పిప్పళ్ళబస్తా విధాన బలిసినాఁడు వానరుండు
మొండిజాతి యెంత మొత్తిన నబ్బా! యనండు వొప్పి యేడఁ గనఁడు తిరిగి.

గీ. కోతి యని పిన్కిమాత్ర కన్నోననులేదు కోతి యెట్టుండునో యని కొంతమంది
రాక్షసులు వచ్చి చూచిరి రాక్షస ప్రవితతి వితతోగ్రకాంతార పీతిహోత్రు. 172

సీ. దితిజబాలకులు భీతింగొని తలుపుల చెనుక దాఁగికొని కన్నొనయనుండ
దితిజకామినులు వంచితకోపలోచు నంబుజాక్షులో గాయుధులుండ
దారిచెంబడిఁ బోవు దానవుల్ చేతిలో నేపియుండిన దాని మోఁదుచుండ
బంధురుల్ దానవ భటులు పాస్తాకృష్ట బంధుబద్ధులు దిట్టువట్టుచుండ

ఆ. చుట్టుమనిన తోఁక చుట్టుత్రిప్పినయంత చుట్టునున్న దివిజ చూడములను
నూడు దివియలట్టు నూలెలఁ బ్రాఁకగా పానుముఁ ద్రిప్పినార లనుదవితతి.

వ. అంకనములు చత్వరంబులు శృంగాటకములు ఘంటాపథంబులు రచ్చలు క్రాంతలు
రాజమార్గంబులు వివణీపీథులు త్రిప్పి తమ యొడళ్ళు తమదుస్తులు కాలిపోయి
దానవులు పానుము నోకమహోశృంగాటకంబున నిలువగా నవనికా పురంబునఁ
దెలియనిసందులేదు. చూడని దారిలేదు. అజ్ఞాతమైన భవనము లేదు. 173

ఆ. తోఁక నున్న నిప్ప పాకంబునంబడి బాధ యెక్కువయ్యె వానికి
బోయి యంత నూరు ముట్టింపవలయునో జలధి నార్పవలెనో తెలియులేదు.

శా. బంధమ్ముల్ విదలించుకొంచు దనుజవ్రాతంబు ప్రుంజించి వే
సంధు క్రొడఁజిలంబులందుఁ జనుచున్ క్ష్మీణాగ్నిగాఁ బుచ్చుచున్
సంధింపన్ వలె మున్ను లంకను దహించంగా మదిం బూను నా
హం ధుర్యంబుగ నిర్వహించుటకుఁ బుచ్చాగ్నుల్ విజృంభించెడున్.

ఆ. అంతలోన నగ్ని పానుమకుఁ జల్లనై తోచినంత మఱియుఁ దాచినంత
మనసునందు పానుము మహిజాతమహిమంబు తూఁచినంత మొగ్గు తోఁచినంత.

వ. తెలియదు రామచంద్రున కదీనున కచ్ఛటుఁడోకలోన ని
వ్వాలు పుటికొల్పినార లని భూసుత కెవ్వరో చెప్పియుండు ర
గ్గులఁదనయందుఁ జల్లవడనూల్కొనఁజేసెను రల్లి యిద్ది యంతికా
వలె బలువంది చుట్టికొను వహ్ని కవవ్వావ మింత కిల్లఁగన్. 179

శా. అర్చావహ్నులు చుట్టుకొల్పడిన తామై యుండినో దోఁకలోఁ
జర్చాసుందర చందనత్వము నిరూఢంబో పన్నె నాయుండునన్
వర్ష స్నాధువు శీతలత్వ మున్నదానన్నట్లు లేకుండగా
నర్చిమ్మాడ్డివి మత్పితృవ్యుఁడయి నేఁడర్చించు, వశ్రాంతమున్. 380

చ. అనుకొనుచుండ నా పతికు బాకు పడల్చఁగ రాని గాలి వే
ళ్ళున వినరం దొడంగె మొదళులో కదలంగ మహోపనిజములో
హనుమకుఁ బుచ్ఛమండుగల యగ్ని వ్రురావరిష్ట్ర లై లలిం
దు నవనవాణు సంజ్వలన ధూర్వినిధూత శిఖాప్రచండమై. 381

క. సూక్ష్మాకారము గైకొని రక్షస్ముల నవ్వలించి బంధము లురలన్
లో క్ష్మానందన కరుణా సూక్ష్మత భావించి యొడంద బోతల నిడుచున్. 382

శా. విర్భీకుండును రోమహర్షణుఁడునై విర్భంధనుండై నవా
ర్భీర్భారోద్భవహానుండుగా నిజశిరశ్శ్రీమింటికిం దీవమై
నైర్భర్యంబొనలారి దిక్కులను మేనం బొంగి రక్షస్సతి
గర్భస్రావము గల్గ నార్చె దిశ లాక్రందింప దీర్ఘంబుగాన్. 383

ఉ. యుద్ధముచేత యందలి మహోగ్రతకంబెను నాల్గురెట్లుగా
బద్దుండుగాఁగ నున్నతఱి భావముకంబెను వేయి రెట్లుగాన్
గ్రుద్ధమహోగ్రమూర్తి కపి కుంజరుఁ డాకవిమున్ దెనల్ ప్రభా
బద్ధ మహోగ్ని గోళమన భాసిలె గాసిల దైత్యసంఘమున్. 384

సీ. వడిదోనులోనుండి విడినడ్డ సింహంబు గని భీతితో జనులో కాందిశీకు
లైనట్లు, భూమి రెండై చీల మేయుచున్నట్టి మృగావలి యదవద లయి
తునిగిపోయినయట్లు, దనుజులు దశదిశల్ తూలుచుంబోవఁగా దోకచిమ్మ
శిరసులధయందునఁ జీకుకంబులందున నంనంబులందున నంటికొనినఁ
గీ. బాము కాటడినట్లుగి భయముచేతఁ జచ్చినా మని వచ్చి రాశరచయంబు
సొధమిలనండి చూచు రాక్షసచయంబు వట్టమని సైనిభ్రాణాలు సైని వదల.

ఉ. వంచినతోకతో విలయవహ్నికి భీతిలి మూఁగఁ దన్నుఁగా
రించిన దైత్యరాడ్భటులు ద్రీలక యుండఁగఁ బ్రోవుచేసి త
త్రాంచిత చోదనస్థిత మహోయుసదండములొగి వారి దో
రించెను గ్రక్కుచుండిన యుస్కృయ మగ్నికిం బేడు రేఁగఁగన్. 386

వ. అచటనుండి లంకాపురీ సింహద్వారమ్ముమీదికి లంఘించి తన్నుఁగాంచిన రాక్షస చయంబు మహోభయుగ్రస్తంబై రాక్షసభటులయం బతనియెడ నాయుధప్రయోగంబు వ్యర్థ మని కోవము కొలదిఁ బ్రయోగించుట తమకునుద్యోగమృత్యువని తెలిసి యూరకుండ లంకాపురీ పరశురామప్రతికెత్తిన యగ్ని పరశువన విలయకా లధూర్జటిరూన్ను మహోగ్నిభూత ఏంద్రకుండం బన వాలంబు శిఖాజాలంబు చేత నాకాశంబు వెలిగించుచు హనుమ ప్రవిస్తుని గృహంబు చోటికిం జేరి

గవాక్షములు కవాటములు దూలములు ముట్టించి భవనంబు మండుచుండ నిట్లనియె. 387

గీ. ఎదురులేరు శ్రీరామున కెదురులేరు లక్ష్మణునకును రామదోర్బలిత చావ
ర్జితునకును వానరరాజునకును నెదురులేదు సుగ్రీవున కెదురులేదు.

గీ. అంజనాదేవి నా తల్లి యనిలదేవునకును నే వారస సుతుండ నాదూతండ్రి
కేసరి సమాఖ్యుండై నట్టి కీశరాజు నవ్వుఁడే నన్నుఁ జూచి దానవులు మీరు.

గీ. నాదుతండ్రి కేసరియు మంథరుఁడు చంపె శంబసాదనుఁ డన్న రాక్షసుని దనుజ
విశసనము పిత్రుప్రాప్తమౌ విద్యనాకు నేడ్యుఁడే నన్నుఁజూచి మీరియనురులు.

ఉ. తోన ప్రహస్తుఁడప్పు కపిధూర్జటిగర్జనలో నెఱింగెనా
స్థానమునందు వాదన వథంబునఁ దా నధికారి నంచు వి
జ్ఞాని నటించు వాద నివుణత్వము కల్మిని బంధితుం బరి
జ్ఞానము మాలి వేర్చి యవమానము చేయుట యే వివేకమో. 391

చ. మఱియుఁ బ్రహస్తుఁడంత మతిమంతుఁడు భావనసేసెలోపలన్
నిరతము కాలదుష్టత జనించిన దానవజాతి నార్పగా
నరగున మిశ్రశక్తమున జన్మమునందిన జాతి తెచ్చిరీ
సుర లని తీవ్రవేగ భుజశూరులు తీవ్ర వివేకవంతులన్. 392

వ. అతఁడు బంధితుఁడైనాఁ డన్న యానందములో నధిక్షేపబుద్ధి విద్రుతై క్రుద్ధులైన
దానవు లూరివెంట నువన్యసేంప వారివారి నామధేయములు మహాపార్శ్వుఁడు
వజ్రదంష్ట్రుఁడు శుకసారణులు జంబుమాలిసుమాలులు రశ్మికేతుఁడు సూర్య
శత్రుఁడు ప్రాన్వకర్ణ ప్రాన్వదంష్ట్రులు రోమశ ధ్వజగ్రీవ విద్యుజ్జిహ్వా హస్తిము
ఖులుగా విని వారి వారి గృహముల కేగి. 393

గీ. అధికృతులప్రాడ్వివాకులయవనధముల నిప్పముట్టించెఁజని పావనియుఁ బవనుఁడు
గుప్పఁ మనిపించే శిఖలు కకుప్పలందు విప్ప వడగల పాములై వెడలుచుండ.

వ. మఱియుఁ గరాళ పిశాచ శోణితాక్ష మకరాక్ష యజ్ఞశత్రు బ్రహ్మశత్రు నరాం
తక కుంభ నికుంభులు మహోదర్దను లని విని వారి యిండ్లకేగి సర్వము
వరశురామప్రీతి గావించె. 395

ఉ. అప్పుడు కుంభకర్ణుని గృహంబునయందున నింటిచూరులన్
నిప్పనుబెట్టినంత గగనేచరుఁడై చని వాని యింటిపై
కప్పనఁ బెంకు లెల్లఁబెడగా విడదీసి ఘటించె నగ్ని వే
డప్పగ మ్రోఁతగాఁగ వికటంబుగఁ బ్రేల వెదుళ్ళసంతతుల్. 396

గీ. అసితవర్ణంబు గలుగు నయ్యవనధంబు నూర్ధ్వ విలసన్మహోగ్నికి నూర్ధ్వమందు
నసితధూమంబు చెలరేగనగ్నితోఁచెఁ బ్రాంతి నుభయదిశా ధూమకేతువనంగ.

సీ. ముకుం గ్రోవులందు దూనుకవచ్చు గాలికి నిర్ధూతదేహాలై నిలువలేక
యుచ్ఛ్వాస త్వవనవే ళోరుక్షోభారమున నంతకంతకు మోయలేక
కాల్సేతు లాడింపఁగా భూతముల కొడల్వీరుగ నేలంబడి లేవలేక
పైనుండి యొడనెడఁ బడుచున్న మండెడు తబకల మంటకుం దాళలేక

గీ. తనువు నీలాంజనావనీధ్రమ్మువాని నతితర నుష్ణప్తిమూర్తిని ననురవితతి
యొకనవాస్రంబుమోయుచునున్నఁజూచి యూమహామూర్తియెవ్వఁడో హనుమయెఱిఁగె

ఉ. ఇంతటి తీవ్రభావము వహించెనటంచు నుష్ణప్తి వీనియం
దింతటి తీవ్రభావము వహించున డాగ్రదవస్థకూడ దు
ర్దాంతుఁడు వీఁ డగున్ మఱియు రామవ వంశ శశాంక బాణ వి
క్రాంతికి నంజనాచల ధురా వరిఖేదన విద్య చూపఁగన్. 399

ఉ. తోన యితండు నేలఁబడి దొర్లినఁజాలున వప్ప వప్పగా
నౌన కపివ్రజం బితడు నంబుజనేత్రుఁడు నిద్రమేల్కొనం
గా నిదురించు నిప్పటికిఁ గార్తికమానసమునందు నిద్రయున్
మానదు వీనికింక నొక మానములోపలఁ జంవఁ దేలికై. 400

క. అనుకొంచు నాంజనేయుండును నింద్రజిభవనముం గనుంగొని ముందుం
డివ తోఁటలోని ప్రతిమలు తునియలుగా వియుగదన్ని ధూర్వహుఁడగుచున్. 401

సీ. ఐరావతగజంబు పారావతంబు నా విదలించు ముంజేయి వియుగఁదన్ని
యుచ్చైశ్రవోశ్వంబు నుచ్చావచంబుగా మింటిలో మీటుట మంటఁగలిపి
పారిజాత కుజంబు వట్టిగిల్లెడు గోరు గల బాహుమూలంబు గదలఁ దన్ని
యింద్రుచే వజ్రంబు నిచ్చిత్రోచెడునట్టులైన భుజాదండ మగలఁబొడిచి

గీ. యింద్రజిచ్ఛౌర్యచిహ్నంబు లెల్లచెఱిచి వాని వూవుందోఁట నశోకవనము చేసి
దిగుడుబావుల హంపలనెగిచి తిగిచి పుష్పితలతాసమూహంబు భూరుహముల.

గీ. ప్రాగ్దిశావతి యవమాన భరము వాయఁ గ్రమముగాఁ దక్కినట్టి దిక్పాలురకును
గలుగు ధైర్యంబనంగను దొలుత వహ్ని వహ్నియాయింటఁ దనవ్రతావంబుచూపె.

వ. అంత నిచ్చటనుండి యచ్చటికి నేగు నటన్న నిశ్చయంబు లేకయే యెచ్చోట
దిగునొ తా నచ్చోటఁ బట్టుమం చొక ముహూర్తంబైన నుండఁబోక యేమైనన్
సరి వాని ఖడ్గములతో నేఁచంజనన్ నేరక యున్నచోట మహోగ్ని యుత్పన్న
మగుట కొకనిమేషంబు పట్టక యాయుధముల కందక మఱి యాయత
దేహమునఁ దిరుగుచు దైత్యనాయకు నింటిమీఁదికిఁ దానుపోయి వ్రధానమౌ
చైత్యమందున నగ్నివెట్టి వరాభవన్మరుత్వ్రావ్రభావ భాసురాకృతిన్ బురము
పురమెల్ల ముట్టించి భూరిమూర్తి నానావృత్తంబుల సంచరింప. 404

గీ. మేలిపంటను గాపాడ మిడుతలయు నుసుళ్ళ బాధకుఁబెట్టు నెగళ్ళువోలె
మారి మనఁగినయప్పుడు మసనమందు ఫెళ్ళుమని మండుచుండెడు కాళ్ళువోలె.

గీ. ఒక్క యిల్లంటుకొనినచో నూరిలోని పదుగురును జేరి దాని నార్పంగవచ్చు
నల్లె యొకసారి యూరంత చుట్టుపెట్ట నన్నియిండ్లును గలిసి రామార్పణంబు.

గీ. ఇంటిలోనుండి యెట్టులో యీతలఁబడి ప్రాణములను దక్కించుకో భారమయ్యె
మఱియు నాయగ్నినుండి సంరక్షణంబు పిల్లలను జేసికొనుటయు బెడఁదయయ్యె.

ఉ. ఎంచఁగ నంటుకొన్నయెడ నిల్లొకచోటనె యద్ది వేఁడొ యం
టించిననైన నొక్క యెడ నే యొక వేళకు భగ్గుమం చనున్
వంచితలోకతోడ నలువైపులయందున నొక్కసారి యం
టించినతోన యగ్ని వికటీకృతమై వెనువెంట మండఁగా. 408

క. కపిధీతి పోయినది యన్నవులకు లాంగూల ధీతి ప్రాణము లోఁతై
యెవు డెచట చుట్టివేయునొ వవు వక్కట బొగ్గుబొమ్మవలె నైపోవన్. 409

సీ. ఇండ్ల లోపలికేగి యింటిమూలలను విధూతిమైఁజను బూఁజు దులిపినట్లు
ద్వారబంధంబులఁ దత గవాక్షంబుల విహరించు రంగులు వేయునట్లు
శయ్యాగృహాళి భాస్వద్రత్న సమితిమండించుఁగప్పరము వెల్గించునట్లు
పానశాలలయందుఁ బ్రజ్వలింపించు నాగ్నేయమస్త్రము ప్రయోగించినట్లు
గీ. తెలియకయు పాము ప్రాఁకినతీరుగాఁగ గనుచునుండనె దెనలఁ దోఁచును గడింది
యిచట నున్నది మఱి లేద యిచట ననఁగ లేద వహ్ని లాంగూలవల్లి భుజంగి.

శా. ఏకత్రస్థితి మైత్రిభావ రచనాహేవాక మారీతిగా
నాకాశంబున జ్వాలలై చనిన సౌధాళిన్ విలోకించి దుఃఖాకారంబును దీన పత్రములు వ్యక్లానీకములాత్మల్చె వ
ర్ణాకారంబులు భిన్నమయ్యుఁ బొరుగైనం జాలు జాలింబడన్. 411

శా. నానావర్ణ విచిత్రదేశముల నాగ్నాయీ ప్రియిం డంటుచున్
నానావర్ణ విచిత్ర రత్నసుషమా నవ్యత్వ మేపారుచున్
బ్రాణజ్వాలలు నశ్వపోత్రి ఖగరాట్ పంచాస్య శాఖామృగే
శానాస్యంబులుగా మరుత్తనయ భాస్వన్మార్తులం జూపుచున్.

గీ. ఆటులోనున్న వారిది హనుమవుచ్చ వహ్నినార్పంగఁ జన వేఱ బాడబాగ్ని
యనుచు భయపడి వెనుకాడినట్లు తోఁచె నంతరాఘూర్ణమాన దీప్తారవముల.

గీ. తోఁక చల్లార్చినంతన తోయసమితిఁ జిఱుతలైన పాగల్ వెలార్చెన్ బయోధి
మఱియుఁ బ్రతి బింబితమ్ములై మంటలాఱి శిశిరవడి నన్నగా నిశ్వసించె ననఁగ.

ఖం డాం తము

గీ. ఇదిదివాఖండ మభవ! తానేమిచేసెఁ జేసెనది తెల్లముగ నెల్లఁజేసె పూనుమ
పరగ నెల్లరుశ్రోతల స్వర్గసీమ నివసనము స్పష్టముగఁ బ్రమాణీకరించి.

ఉ. గుండియనుండి దుఃఖ ముబుకున్ గనులం దెగఁదట్టికొంచు నా
మొండితనంబు నే జననముం గనునాఁటి గ్రహాప్రకాండ పా
షండత కాని నా హృదయ సారసమందు భవత్ప్రపత్తి లే
కుండుట కాదు నన్ను నెటులో గ్రహియింపవె మత్ప్రభీ! శివా!

భుజంగప్రయాతము.

అటాట్యాభిమానీ! నగాపత్యజానీ! వటీయఃప్రభావత్కృపా రాజధానీ!
నటక్రీడనాలోకన వ్యాప్తతేజ చ్ఛటాపూరితాశాంత చైతన్యయోనీ. 417

* * *

సంధ్యాఖండము

క. శ్రీగళదళ త్పితేతరభాగ పరిష్వక్త తుహినపర్వతకన్యా
శ్రీగంధయుక్తహస్తా భోగ సమానన్నశైత్య ముదితాత్మ! శివా! 1

మ. తెలియన్ మానసికంబు బాధయుఁగ ధాత్రిం గోవదుఃఖంబుల
గ్నులుగాఁ జెప్పెద రద్ది గౌణముగ నాకున్ రాము దేవేరికి
స్గల యీ భావములందు వాచ్యతను సంధానించితిన్ రెండుఁదిం
గలయున్ ముంగల లోనికిం బయటికింగాఁ దత్తలవ్యాప్తికై. 2

మ. తనకుం గల్గుఫలంబు మానసిక చింతారూప పాపంబుచే
దము వాక్కర్మలు నుత్తరోత్తరము సంధానించు లోకంబునం
దున దుఃఖంబు బలీయమై యొకఁడు తోడ్తో నిగ్రహింపంగఁ జా
లవి కోపంబులఁ బొంగు నేలా యతివేలంబైన మాయాబ్ధియై. 3

శా. శోకం బగ్నియ యైనమం గుములఁబొచ్చున్ లోనలోనన్ మఱే
మో కోపంబిది జ్వాలలై నిగుడునోహో! యాత్మ వెచ్చించుచున్
బ్రాకట్యంబుగ దుఃఖ మొక్కవుడు వైరాగ్యంబు తెప్పించుఁగా
వీ కోపంబది తేద యెన్నఁడు మనో నీరంధ్ర గాఢాంధ్యమై. 4

క. వీ మై పోయినదో మఱి భూమీసుత యొడలు తెలియఁబోని మహాగ్నిన్
స్వామికృతి మంటఁ గలిపితినేమో యని హనుమ భీతియేచిన యెడఁదన్. 5

చ. మఱియు నశోకపీథి చని క్ష్మాసుత దూరమునందుఁ గాంచి ద
గ్గఱకునుబోవఁగా నొడలు కాలఁదొడంగినఁ జిత్ర మయ్యె మం
ధరుఁ డనలుండు తా నొడలఁ దారినవేళను జల్లనై యనం
తరమున వెచ్చ నయ్యె ననినన్ దొలి దెట్టిదొ యిద్ది యట్టిదే. 6

ఉ. పానరఁగఁ దాను దగ్గఱకుఁ బోవుకొలందిని వేడి యొక్కువై
హనుమ యెఱింగెబో యనలుఁడౌష్ణ్యము జానకియందుదాంచి చా
చ్చెను దనతోఁకయం దిచట సీతకుఁ జుట్టున నున్న రాక్షసాం
గనలును దవ్వుదవ్వుగను గానఁగ వచ్చిరి భీతచిత్తలై. 7

చ. హనుమయు దవ్వున న్నిలిచి యంజలివూని మనస్సులోన రా
మునిఁ దలపోయఁగా దొడఁగె భూసుత కన్నులు విచ్చిచూచి న
వ్విన ననిలాధ్వ మంతటు నవీనము గాఁగను శీతలత్వ మే
చినఁ గపిపార్శ్వభాముఁడును జేరె ధరాసుత పాదదేశమున్. 8

క. వీదో యనవలెఁ గావున నో దేవీ! సుఖముగాఁగ నుంటివ యనివన్
భూదేవీ తనయామణి యో దానవ హంత! యిట్లు యుంటి నటుంచున్. 9

ఉ. ఆరఘురామచంద్రుని త్వరాగమనార్థము వేచి యుంటి నీ
తారమణుండు వచ్చునని ధాత్రిజ గుప్పిలిలోనఁ బ్రాణముల్
చేరిచి కూరుచున్న దని చెప్పఁగదయ్య! కపీంద్ర మానముం
బూరితికాక యుండ రఘువుంగవుఁ డీచ్చట వచ్చునట్లుగా. 10

ఉ. ఉర్విజ నక్కటా బ్రతికియుండఁగఁ జూడను గోర్కి యున్నచో
బార్వణచంద్రబింబముఖభానురుఁ డింతకు ముందు రావలెన్
గర్విత వృత్తియౌ ననురకాండము చంపుట నాకు ముఖ్యమా!
వర్వమువోని స్వామి ముఖభావము చూచుట నాకుముఖ్యమా!

మ. అనినన్ మారుతి యిట్లుచెప్పికొనెనమ్మా! వార్ధిబంధించుచో
మన యీ సేనయు దానవవ్రతతి రామస్వామి యత్నంబునం
దున విఘ్నంబులు సేయనెంచఁ బురమందున్ దిరికేలేకయుం
డను నే వారికి నిట్లు చేసితిఁ బురీనాశంబు లోకేశ్వరీ. 12

ఉ. వారక వచ్చు ముట్టడికి వజ్రములున్ మఱి కోటకొమ్ములున్
ద్వారము లెల్ల యంత్రతతి బంధురవీథులు బాగుచేసికో
నేరర యింతలోఁ గపి యసీకిని వచ్చినవేళ రామునై
న్యారభమాణమై సులభమై చను దైత్యనిమర్దనం బిటన్. 13

వ. ఇట్లు జానకీదేవి యనుమతింబొంది తుంగవద్మక జుష్టులైన వనవంక్తులచేత భయమున గగుర్పొడిచినదియుఁ దోయౌఘ విస్వనములచేత నానావ్రవ్రవణ స్వనములచేత రోదించుచున్నదియు నెత్తైన దేవదారువులచేత నిట్టనిలిచిన మూర్ధజములుగలదియుఁ బ్రపాతజల నిర్ఘోషములచేతఁ బాఱిపో నెంచునదియుఁ గదలుచున్న శరన్మేఘములచేత వెల తెలపోవుచున్నదియు మారుతో ద్ధూత కీచకంబులచేతఁ గీచుమనుచున్నదియు మహోజగరముల చేత నుబ్బిన బీఱనరాలు కలదియు వదలిపోవుచున్న కిన్నరోరగ యక్ష్మలచేత సమావృతిత మహోపత్క్మమైనదియు నైన లంకావార్ధి తీరపర్వతంబు నెక్కి హనుమకుప్పించి మింటికి నెగిరిన. 14

మ. వృషదశ్వాత్మజ పాదఘట్టన మహావేగంబు చేతన్ ధరా
వృషదాయోజన హేతులాద్యములు సంధిభ్రాతముల్ ప్రీలఁగా
గషణంబందిన కోటకోడ వెగులన్ క్ష్మాభృత్తు పాతాళభా
గ్విషదృఢ్ఛీర్షములన్ గుభేలునఁ బడెన్ విన్నాడి వడ్డట్లుగన్. 15

సీ. మంద లౌచు శ్రవస్సమాజ మంథరములై దిగదిగ దూఁకు కుందేళ్ళువోలె
నమ్రంబులై శిఖావాళకమ్రంబులై మఱి పర్వులెత్తు నెమళ్ళువోలె
శతములై రివుజిగీషా శృంగ శితములై నలి రేగు నడవిదున్నల విధాన
నా మహోగర్తంబునందు వార్ధిజలాలు పడఁబోసికొనియె శుంభద్ఘరాలు
గీ. వేర్చి విమ్మొన్నతములైన వృష్ణకుంభ
ములను బరువెత్తుచున్న యేన్గుల విధాన

జాలు విదలించుకొనుచు భానురముఖై యు
మోఘముగ దూంకు వంచాస్యముల విధాన. 16

ఉ. ఆదెనం బర్వతంబు గల దంచును వ్రమ్ము గోడకట్టలే
దా దృషదంచలంబులను నానిచి వేర్చిది కొండరాళ్ళ రా
ళ్ళా దెసం దూలి గర్త్తమునయందున వారిధి యయ్యె వార్ధిచే
నా దెస శత్రునాపలకు నైన ప్రవేశ సుఖంబు కల్గఁగా. 17

ఉ. చూచినదానవుల్ మతియుఁ జూడక చూచిరి వచ్చి కొండయుం
దోంచక యందు వారివిధి తోంచి మహోకపిరాజు వేగముం
దూంచి బలంబు మిక్కిలిగఁ దూంచి యెడందలు పెద్దవార్దులై
తోంచి నిశాచర్వేరుని ధైర్య మానకన్. 18

ఆ. ఖంతమంది జంపి యిల్లిల్లు ముట్టింప నేమి చేసె దానవేశ్వరుండు
వర్వతంబు నదిమి వార్ధిఁగ్రక్కదలింప నేమి చేయు దానవేశ్వరుండు. 19

వ. మింటి కెగిరిన హనూమంతుఁడు వూచిన నూవుచేనిమీఁద నేగుతూనీఁగబోలెఁ బచ్చని వరిచేలమీఁదఁ బోవు పొలము పిచ్చుక వోలె ముంచికొనివచ్చు వన్యా ఝరంబు లంఘించు వంచాస్యంబువోలె సటాఘోర సింహజాలంబు నతిక్రమించు శరభ మృగంబువోలె వెనుకనుండి కుప్పించి దూంకుచున్న మనుజీడు వలెఁ దోంచి ముందునుండి కుపితవ్యాఘ్రంబువలెఁ దోంచి వియచ్చరులకు మింటఁ బయనిం చుచున్న మేరుశిఖరంబువలెఁ గావ్పించి శరన్మేఘ శకలవ్యాజ భాల కదళీవన విహారదరుణహంసాకృతి వునస్సాగర సమాయాత మైనాక గిరికుమార కల్పితా కృతి నిరంతరిత జలశీకరసేక రమాసంజీన వాయుభరసమాసన్న జలబిందు సందోహ వరిప్వీన్నశరీరసందృశ్యమాన వియన్నిర్ఝరణీగత కోకనద వరాగ వర్ణ మిళిత జలావర్త మాలాకృతి. 20

ఆ. తొడకు వెనుక నిన్న గుడిదెన కోణంబు నెడమ బుజమునందు నివుడు తూంచి
యన్తమించబోవు నంబుజాప్తుని మూర్తి దారి చెదరకుండఁ దాల్చికొంచు. 21

క. తనరంగ మహేంద్రగిరివైనవె నూటిగ దిగుటకు గగనమున నసాధ్యం
బని గిరిగత కపుల ప్రతిస్వనములు గుర్తుగఁ బనుట పొసంగు నటంచున్. 22

మ. కపిరాట్కుంభ వినిర్గతారవ తరంగ ప్రౌఢమాలోరు వే
గ వునర్భిన్న వునర్వ్యభిన్న నిభృతాకాశాణు శబ్దాయమా
న పృథక్పక్తులచేతఁ దద్రవ మనంతంబై దిశాకామినీ
వవురాకంపన లాస్య కింకిణికుణు క్వాణంబుగా బ్రమోసినన్. 23

క. వివి గిరివైఁగ్రోతుల గమి మనముల భయమంది గగనమండల మల్లం
తవ బ్రద్దలగునొ యని యా స్వనహేతు వెరుంగలేక నందడివడఁగన్. 24

ఉ. లీలగ నింతయున్ భయములేదని చెప్పెను డాంబవంతుఁడు
ద్వేల భుజాప్రభావుఁడు కపిప్రభుఁడైన మరుత్తమాజు వా

భీల గళారవంబు వినిపించెడు వానరవీరులైన మీ
కేల భయం బటం చవనయించెను వారలగుండె దూకుడున్.

శా. ఆ సంరావమునందు దోచెడినిగాదా! కార్యసాఫల్య రే
ఖా సమ్మోదమటన్న నందఱును నిక్కంబన్న నాకాశ వీ
థి సాంయాత్రికుఁ డాతఁ డెందు దిగవో ధీనేర్వ కస్మత్ప్రతి
శ్రీసంరావము గుర్తువట్టుటకుఁ జేసె న్నాదమం చాడుచున్.

శా. ఋక్షస్వామి గళోగ్రరావ లయవార్ధి ప్రౌఢపీచీ విచి
త్రక్షోభంబులు వాయువీథిని దిగంతంబందు వ్యాపించి శ్రో
త్రక్షోభంబుగఁ జిట్లి చిళ్ళనయి సంధ్యానంబు రెట్టింపగా
నక్షుల్ మూయుట నేరరైరి వివృతాస్యక్లిష్టులై వానరుల్. 27

చ. పిలిచినయట్లుగాఁగ గపిభీకరరావము ధాత్రిపై జనన్
బలికినయట్లు ఋక్షపతి బంధురరావము మించికిం జనన్
నలువురు చూడగాఁ జదలునన్ జనుదెంచు నవారుణచ్ఛవుల్
వెలసిన చిన్న తార కపిభీకరమూర్తిగ నుబ్బి వచ్చుచున్. 28

క. అలఘుప్లవంగ కోలాహలవేలాతల ధరాధరాగ్రమునందున్
సులఘుశరీరుఁడు ప్లవాలెను సలలితవృక్షములఁ బత్రసంతతి రాలన్. 29

క. మూఁగిరి ప్లవంగ సంతతి మూఁగిరి కనుతుదల హనుమ మహిత తనుఁగనన్
పాగిరి చుట్టుం జేరఁగ వేఁగిరి తద్వాక్యవితతి వినుకోర్కి మెయిన్. 30

సీ. కనిపించినది సీత కనిపించిన దటంచు నిట్టనిటారుగా నిలువఁబడియె
చూచితి జానకిం జూచినాఁడను జానకీదేవి నంచుఁ జెక్కిళ్ళ నవ్వె
నల యశోకవనంబునందుంచె దుష్టుఁడౌ నసురయంచును మొగమందు బిగిసె
అతిదీనురాలు దుఃఖాంభోధినిర్మగ్న వైదేహి యంచుఁ గోపంబు గాంచె
గీ. నంత జాంబవదాది వృద్ధావళికిని బదనమస్కృతులంజేసెఁ బవననుతుఁడు
వాయుదిశ నస్తమింపంగా వారిజాతహితుఁడు దక్షిణదిశ నేచె నిరుల గములు.

శా. సంధ్యాలగ్న మనస్కమైన కపిరాజశ్రేణి నేత్రచ్ఛటా
వంధ్యవ్రక్రియఁ జీకటుల్ బలియుచుం బ్రాగ్దిక్కునందుండి గా
ఢాంధ్యమ్ముల్ వరుణాశఁ గ్రమ్ముకొన నింద్రాశన్ సరోజారి సా
యంధ్యాయ ద్యువచక్రవాక హృదయాహ్లాదంబుగాఁ దోచినన్.

సీ. శీతాంశుకిరణముల్ చివరల నెఱ్ఱనైన విధానఁ దోచె వానరచయంబు
పొగరు వెన్నెల మహేంద్రగిరిరాళ్లు చిగిర్చిన విధానఁ దోచె వానర చయంబు
సీతాసతీవార్త చెవులదొన్నియల నానఁగ నెంచుచుండె వానరచయంబు
ఒగి భయంకరమూర్తి యువసంహరించు హన్మను గాంచుచుండె వానరచయంబు

ఆ. జాంబవంతుఁ డంతటం బల్కె నచట జరిగినయది సమగ్రముగ వచింపు
ఏమి యేమి జరిగె నెం దెందుఁ దిరిగితి క్ష్మాతనూజ యెట్లు కానిపించె. 33

ఉ. అంగదుఁడిట్లుగా ననియె నా ధరణీసుతఁ గూర్చి చెప్పుమా
యంగన దుఃఖమగ్న యని దచ్చెరు వయ్యెడు నాకు, దైత్యనా
థుం గని లెక్క సేయదొ సుదుర్లభ భోగములన్ వరింపదో
ముంగల నున్న దానవసమూహము తర్జనలన్ జలింపదో. 34

వ. అనినఁ గన్నులపై జెక్కిళ్ళపైఁ బెదవులపై సుధాంశుకిరణములు నృత్యమాడు
చుండ హనుమ యిట్లనియె. 35

ఆ. నే నమస్కరింతు నీరజాతాప్తుని సకల వివిధ శబ్దశాస్త్రగురుని
నే నమస్కరింతు నీరజేక్షణ నీరజాక్షి గూఢయోగశాస్త్ర గురువు. 36

సీ. మీ యందఱుంగూర్చి మేదినీ సుతతోడఁజెప్పితి మన కపిసేనమాట
యందఱ నడిగినా ననిజెప్పి మన్నది యందులో యువరాజు నంగదు నిను
మైందుని ద్వివిదుని మఱి జాంబవంతుని గీశాధిపతిని సుగ్రీవుఁ బేరు
వేరఁ దానడిగెను వృథ్వీతనూజ ద యావారిరాశి దైన్యాంబు రాశి
గీ. భర్తకునునింతగా సాయపడుదు మంచుమనయెడల నార్ద్రచిత్తయై మనలుదేవి
యామె మనలను దయచూచు నన్నమాట యగ్ని మనల దహింపలేదన్నమాట.

చ. కనుకని యూరకే యనుట కాదు నిజంబుగ నగ్నియున్ దహిం
చను గలశక్తి కింతయును జాలదు గుడ్డలుచుట్టి తోఁకకుం
దనుజులునూనెపోసి యరుదారఁగ నివ్వనుబెట్టి లంకయం
దున నను ద్రివ్వ చుఱ్ఱు మనెనో యొకయించుకయేని నాకటన్. 38

మ. అనఁ జిక్రోడ మనోజ్ఞ వృచ్ఛ విహృతివ్యాపార పారీణ మో
హనలాంగూలము స్నిగ్ధలోమమును జ్యోత్స్నాంశుప్రసారంబులో
నన భూమీధర సానుసంచర మహానాగంబునాఁ జూచి యం
తన భావించిరి సర్వవానరులు సీతాదేవి యగ్నిత్వమున్. 39

ఆ. అంత జాంబవంతుఁ డాంజనేయునిఁ దోఁక చిచ్చు దనుజ లేల తెచ్చుకొనిరి
మహిజ తోడ నీవు మాటాడుచుండంగ నేరుగాని చూచినారె నిన్ను. 40

క. నా మారుతి మాటాడితి భూమిసుతతోడ నేనుపోయిన కార్యం
బేమో మిగిలిపయ్యెఁ నా మదికి నశోకమను వనంబును బెలుచన్. 41

వ. నిష్ప్రతివుష్పంబు నిశ్శాఖంబుగావించిన నఱువదివేల కింకరులన్న మహారాక్షసవీరు
లను, బ్రధానమంత్రి ప్రహస్తుని కొడుకు జంబుమాలిని, మహావీరులను బన్నిద్దఱు
మంత్రిపుత్రులను, జంద్రచూడ ప్రసాదలబ్ధ నందివతాకాధిరామ రథుని నక్షుండను
దనకుమారుని, దైత్యరాజు వంపించి దుఃఖకోపములు పురిగొన నింద్రజిత్తను
గుమారునిఁ బంపించె. వాఁడు నన్నవధ్యునెఱింగి బ్రహ్మాస్త్రంబున బంధించె.
నేనును రావణునిఁ జూచుటకుఁ గాలాతి క్రమంబుగఁ దదస్త్రం బనుసరించితి.

రావణుం గాంచి చెప్పవలసిన మాటలు చెప్పితినన నా రావణు కొట్టివాఁడని
యెట్లుండెనని మహోవానరు లడుగ హనుమ యిట్లనియె. 42

సీ. వండువెన్నెలవోని భసిత త్రివుండ్రాంక కమనీయ ఫాలభాగములవాఁడు
నష్టావదవినిర్మి తాహీంద్రమణిఘణా రమణీయ గండభాగములవాఁడుఁ
గలిత జాంబూనద కర్ణకాకోల కంధరనేత్ర హారకంఠములవాఁడు
షక్షోవినిక్షిప్త వర్వతేశ్వర కన్యకా ప్రాణనాథ లింగంబువాఁడు
గీ. విమలముక్తలువోని జందెములవాఁడు క్రకచవర్దీర్ఘ దంష్ట్రాముఖంబువాఁడు
నల నహంకార మెల్లఁ బ్రోవైనవాఁడు నక్షియుగ్మంబునకును ప్రేగియనవాఁడు.

చ. అతఁడును దత్సహోదరుఁడు నాతనిపేరు విభీషణుండు నం
చితమతు లన్న విక్రమని చెప్పఁగఁజాలము రాజనీతిపాం
డితి యన నింతకంఁటె మరినేరము చూవఁగ వేఱుచోట వా
క్చతురుఁడు తమ్ముఁడన్న వరిషత్పరమేశ్వరుఁ డుగ్రమూర్తియై.

ఆ. వధ్యుఁ డంచు భ్రాడ్వివాకులు దూతయై వీఁ డవధ్యుఁడని విభీషణుండు
తుదకు శిక్ష నాకుఁ దోకయం దగ్నియు వట్టణం బదెల్లఁ బ్రళయవహ్ని. 45

ఉ. ఎన్నఁగ నే నవధ్యుఁడని యెల్ల నెరుంగుదు రిద్దఱున్ మఱే
నెన్నఁగ నస్త్రముక్తుఁడని యెల్ల నెఱుంగుదు రిద్దఱున్ సమా
నన్నము రజ్జుబంధ మది చాలమి నేర్తురు దానవాధ్య సూ
ర్యున్నను వా రెఱుంగుదురెఱుంగరు సంగతమోహచిత్తులై. 46

గీ. రామునకు దుఃఖముంజేయ రావణుండు పేర్చి కోవమ్ము పెంచ విభీషణుండు
నెడఁద నిదమిత్థమని నిర్ణయింపరాదు వారు రాముని నెఱుంగనివారు కారు.

ఉ. మేదిని మోహ మద్భుతము మృత్యువు నిశ్చయమం చెఱింగి సౌ
ఖ్యాదులు స్వల్పముల్ గనఁ బ్రయత్నము సేయుట లోకవృత్తి య
ట్లే దనుజాళి పాటున వటిష్ఠుడు రామున కింతలోన దుఃఖో
దయ మెంతొకొంత మరియుం ఘటియింపగ నెంత్రుస్వామికిన్. 48

ఆ. అనిన నంగదుండు దనుజాధిపుని వాని కొడుకుఁ బిదపఁ జూచికోనువచ్చు
ముందు రామచంద్రు వూవుఁబోణినిగూర్చి వలుకు మయ్యనాకు వాయుతనయ.

శా. నీ తోఁకన్ శిశిరంబుచేసి సకలాగ్ని జ్వాలికౌష్ణ్యంబు తా
సీతాదేవి శరీరమందున వహించెన్ నా వచింపంగనై
దైతేయావళి నేల కాల్పదు సముద్యద్వహ్నికా మాలలన్
సీతాదేవిమహత్త్వమున్ వినఁగ వాచేతంబు కాంక్షించెదున్.

సీ. అషాఢమాస నీలాంభోదవల్లీ విలాస భాసుర తనూల్లాస విభవుఁ
బోయి శ్రీరాముని బొందమ్మి మోము నెవ్వఁడు చూతు ననుట్టి బుద్ధిపోయి

యంత యగ్నిని మేనునందు వహించిన జానకీదేవి దర్శనము చేయ
నారాటపడియెడు నన్నద్ధృదయ వారిజాతంబు భక్తిరసంబు తొనంక
ఆ. మఱియు నీవు గురువు మాదిరిఁ బేర్కొన్న తల్లి యీమె యెంత తల్లి యగును
జెప్ప మనిన పనుమ చిత్తంబునందునఁ బృథ్వితనయ నెంచి యిట్టులనియె. 51

ఉ. కన్నులు కల్గినన్ ధరణికన్యకఁ గాంచవలెన్ నమస్కృతిన్
మన్ననఁజేయ నెంచినను క్ష్మాసుతకుం బొనరింపఁగావలెన్
విన్న ధరాకుమారికను వీనుల పండువుగా వినన్ వలెన్
మన్నను రాముభార్య పదమంజుల సన్నిధినే మనన్ వలెన్. 52

మ. భరమై ధీరుల యాత్మసంపదయు నావర్ష్మ భాసించెడున్
నరగన్ జీవులు కీడుపొందుతఱి యాచ్ఛాదీనులై ధర్మ బం
ధురమార్గంబును బాసిపోయెదరు తోడ్తో గుండియన్ జాఱిపో
దురు నైచ్యానకు లొంగిపోయెదరు విద్రోహోత్ములై పొల్తురున్. 53

చ. ఒగిఁ గనకంబు నాత్మనికషోపల మావద, దానిమీఁద గీ
యంగ నగుపించు నన్నియును, నాత్మగుణంబు వినిశ్చితంబుగా
దగ ధరణీకుమారియె తా నికషోపలమైన యీవదం
దెగఁ బడి గీసి దానిదగు తీవ్రతయిట్టిదటంచుఁ జూపెడున్. 54

ఉ. ఆయమ యాత్మలక్షణమునందలి సూక్ష్మత నేర్వ నెన్ని సా
ర్లో యతనం బొనర్చితిన యూహకు నందదు లేశమైనఁ బ
ద్మాయతనేత్ర దైత్యవతియందున జాలనిబోండు సూక్ష్మరే
ఖాయతిగాగ నొక్కఁడది యన్నిటికన్నను నాకుఁ జిత్రమై. 55

సీ. విరహిణి యన్నచో విరహిణి కాదన్నఁ గాదు రాఘవమనఃకమల లక్ష్మి
భయభీత యన్నచో భయభీత, కాదన్నఁ గాదు దైత్యేశ్వరు కాళరాత్రి
దీనురాలన్నచో దీనురా ల్కా దన్నఁ గాదు దైత్యాంగనాగ్ర నిగృహీత
యవగత ధైర్య నా నవగత ధైర్య, కాదన్నఁగాదు మురారి దత్తసమయ
గీ. యొక్కయేడాదియేగడువొన్నఁగె నసుర యొక్కనెలమాత్రముమిగిలియున్నదందు
నవ్వటికేరామచంద్రుఁడు నరుగుదేఁడు ప్రాణములువాయు యోగమార్గమున సీత. 56

ఉ. సాంవఱి నాఁటి కొవ్వదల చూపక యిట్టులె యుండె నేని తా
లింపులువెట్టి తిందురు నిలింప విరోధులు జానకీసతిన్
దెంపరి సీత ప్రాణములు తీపికొనున్ మునుముమ్ము తాను నై
రింపఁడు దైత్యనాథుఁడు దరిద్రితబుద్ధి ధరిత్రికన్యచే. 57

గీ. వానికోపంబు నేఁ జూచినాను నేనుచెట్టుపైనుండనటకువిచ్చేసె నతఁడు
తృణముగా వానిఁ జూచె ధాత్రితనూజ ఘణము విప్పిన యపిలోలెవాఁడుపాలిచె.

శా. కత్తింగైకొని కిన్కతో ధరణిజా కంఠంబు ఖండింపఁబో
గత్తిం గైకొనె ధాన్యమాలిని సమాఖ్యం బొల్పు తద్భార్య యా

నెత్తిం దూఁకియ యుండుదున్ గరుడినా నేన్, నేన సుగ్రీవుఁడా
యత్తంపాటొనరించు నీ సకలకార్యం బంతలోఁ బండఁగన్. 59

ఉ. ఉన్నదియున్కిగాఁ బ్రదికియున్నది జానకిదేవి చేరెడా
కన్నులలోనఁ బ్రాణములుగా రఘువీరుని దారిఁ గాంచుచున్
మన్నది మన్కిగా గగన మండలవాయు మహాపథాంతరా
పన్నసురాళి దుఃఖిత దృశా సుషమాసిత దేహవల్లియై. 60

క. కన్నుల నిద్దుర యెఱుఁగద యన్నము తిని యెఱుఁగదింతప్రాణాధారం
బన్న రసాకృతి రాములసన్మామాక్షర సుధారస వృషత్కుంబుల్. 61

వ. అంత వియత్తటాకభర జ్యోత్స్నాప్రవాహంబులు దిశాకేదారంబులు వండింప,
సమీపనక్షత్రంబులు కాజవ్రాలు దూరతారకలు నమ్మవ్రాలపోలిక విడంబింపఁ,
జేలనడిమి పెద్దగట్టుమీఁద బెండలు వ్రూచినట్లు పాలపుంత కనువింత గూర్ప
నంగదుం డిట్లనియె. 62

సీ. నీవు పోఁగల్గుదు నీవు రాఁగల్గుదు వాకాశమందు మహాభుజోగ్ర
నరగ నింకింత పాగరమైన మఱి యింత వార్ధియైనను వేగవైనతేయ!
నేను రాఁగల్గుదు వీరధి వందయోజనములు తక్కినజననముకూడఁ
గొంత కొంతగను దక్కువగాఁగ వత్తుర యీఁదించుకొనిపోద మిద్దఱమును
ఆ. వెడలి నీవు తగుల బెట్టి వచ్చితిలంక కేగియిపుడు వెల్లగించి వత్త
మవనిజాత దెత్త మంబుధిలో ముగ్గిరత్నములను దేని రాణ యేమి. 63

గీ. చూచి రమ్మన్నఁ గాల్చివచ్చుట కడింది యంతకన్నఁగడింది కాదా ధరిత్రి
జాతఁ గైకొనిపోవుట సత్యసంగరుండురాముండు నువరితుష్టుండుగాఁగ. 64

శా. ఎట్లుం బోదుము తల్లి చూడవలె ముందేనిగి నన్ బుత్రునిన్
గట్లంబొర్లుచు నుండెఁ గోర్కులు తటాకంబైన నా గుండియన్
బిట్లింతున్ నిమిసంబులోన దనుజశ్రీ, వాలినూనున్ ననున్
బీల్వెత్తన్ హృదయంబు గాంచును, భయాభీలుండు దైత్యేంద్రుఁడున్

వ. అంత హనూమంతుండు కంపిత తనూమంతుండు వైదేహీ నిరాకృతిభావ
నా ష్ణుండు తదువన్యాననమాశ్వసననిత జనకరాజదుహితృ మనోవిలక్షణతా
ఽ ధుబిందు వరిస్పిన్నహృదయతామరసుం డిట్లనియె. 66

ఉ. ఈ వ్యవహార మంత సులభేప్సితసిద్ధికరంబు గాదు నే
నా వ్యవసాయబుద్ధి నయి యాడితి నోడితి నూహ, జాతి దే
శవ్యవధానమందుటఁ బొసంగమి లోన నెఱింగితిన్ నమీ
క్షావ్యవసాయమాత్రకృతిసాధులు దూతలు లోకమందునన్. 67

మ. మనభుజముల్ రథంబు లివి క్ష్మాసుత యిక్కడ నెక్కివచ్చునా
కనకన భావభూతులయి కా రిమమంతయు గర్భభూతులౌ

తనయులు మానవేశ్వరుల తన్నులు సూర్యునిసైనఁ జూడ రం
దున జనకాత్మజాత యన నూతన ధర్మపథ ప్రణీతయై. 68

క. మన యూహాపథము వేఱును మనయాచారమును వేఱు మానవుల మనో
వినిభృత వర్తన యనితర మనితరమా రాజవంశమగు నయపథమున్. 69

వ. అంత నర్థమ్ము తెలియక యంగదుండును దెలిసి జాంబవంతుండు నూరకుండిన వెన్నెలలు వెలుంగుగన్నియల శిశిరాపాంగ పితకాంతి ప్రసారరేఖా శాఖాయ మానంబులై మింటఁ బారాడివెరుంగుత్రచ్చిన వేళఁ, జిందిన మీఁగడతరకల వలెఁ గొండరాళ్ళఁ జీరాడి, సౌధసుధాకర్మ వేళఁ గారువుల తెప్పలవై నిలిచిన సుధాశకలంబుల వోలెఁ గపి సమూహాష్మ్రంబులఁ దారాడి, తల్లాంగూలంబు లయందు భుజంగ నిర్మోకములవోలెఁ జెలంగి, పరిపోసభామర సురసరిన్మధుర తాండవారంభ పరిస్ఫరిత చంద్రచూడ దక్షస్థిత శిశిరశీకరంబులు వోలె హనుమ కనురెప్పల మలంగి, జాలుగా వ్రాలుచున్న శరదారంభ కృశీభూతవననిర్ఝర లఘు జలంబులవోలెఁ గొండరాళ్ళ యంచులఁ దొలంగి రమణీయతా సీమలగుచున్న మైందద్వివిదు లిట్లనిరి. 70

మ. దమితారీ! గగనంబునం గడలిమీఁదన్ బోను రా నంత రా
యములున్ లేకయ సాగెనా! సుఖముగా నాకాశయాత్రన్ నమ
గ్రముగా నేగితివా! సురారిపుర వ్రశ్క్ష్మా సమారక్షణో
గ్రమతుల్ పోవఁగనిచ్చిరా దనుజులుం గామాకృతుల్ ధూర్తులై.

క. తా మడుగ నెంచినట్టిది తా మడుగను లేనియట్టిదాని నడుగఁగా
దా మైందుఁడు వానరతతి యామెయిఁ గనుచుండ నిట్టులాడె హనుమయున్.

శా. కాకింకిన్ మఱి యోజనంబు లవి మీకన్నం బదోయిర్వదో
పైకిం బోదును నేను వంతెయగు నాపై నచ్చటన్ వానలెన్
మీకున్ సాధ్యమె సర్వమున్ గనినచో మీమీ ప్రతాపంబులున్
వాకొంటిన్ దితిజాధినాథు సభలో వార్ధ్రియ్యఁగా గుండియల్.

శా. మద్యాహ్నారు విదారితంబగు వియన్మధ్యంబునన్ రామవాం
చద్బాణాంత గరుద్విసర్గత మహోంచద్వాయు రేఖోరు శా
ఖోద్బుద్ధంబుగ ఝంఝుళై ప్రళయవాయుశ్రేణి పెల్లేచఁగా
సద్బంధుం డగు రామచంద్రుని శరాసారంబుగా నేగుచో. 74

క. తన యిచ్చవచ్చినప్పుడు ననుఁ గొగిటబూను వచ్చినాజనకుఁడున
న్నును ముద్దులాడుఁ జెక్కిటననిలమహోకారుఁ డౌట నస్మత్పితయున్. 75

చ. కొడు కొకకోనఁ దండ్రి యొకకోన జగంబున నెన్నిమేండ్ల కో
కొడుకును దండ్రిచూచుకొను గొందఱ కద్దియుఁ గూడ లేద చె
ల్లుడు యుగముల్ పురాణముల లోపల విన్నటువంటిమాట యిం
ద్రుఁడు నఱకెన్ మహోచల గరుత్తతి యప్పటిమాట యక్కటా!

ఉ. చేకొని నాకలోక వతి చేతిశతారము భీతిచేత మై
నాకుఁడుపోయి సాగరమునన్ వినిగూఢత దాఁగియుండెఁ దా
నీ కొడు కేమొవచ్చి యిది యెచ్చటొ నాగజగత్తునందునన్,
నాకమునందుఁ దుట్టతుద నాటినకొమ్ముగఁ దండ్రియచ్చటన్.

చ. భరమగు కార్యసంతతిని బట్టి జగంబునఁ దండ్రు లోర్చికొం
దురు మఱి మేనకాహృదయ దుఃఖము చెప్పెడిదేమి గుండియన్
మఱియును రాయిచేసికొని మన్నది మన్కిగ మన్న తల్లి యు
బ్బురముగఁ గుండియన్ గరగిపోయితి నేనుగ బ్రహ్మచారినై. 78

ఉ. ప్రాకటరీతి నుత్తరము పత్రము లే దల తండ్రికిం గుమా
రాకృతి కొక్కసోదరి కృతాకృత సోదర భావ వచ్చి ము
ల్లోకపు బాటసారి యవలోకనముం బొనరించి పోవు న
స్తోకము చిఱ్ఱుబన్ను మనుచున్ దగ వచ్చియురానియట్లులై. 79

శా. ఆకాశంబున దవ్వుపోవఁగనునై యశ్రాంతమున్ శ్రాంతియై
నాకున్ వ్రేఁగగునంచు లోఁ దలఁచి మైనాకుండు విశ్రాంతిగా
వే కాలూనఁగ నేను వార్నిధివమో వీచీ వినిర్ధూతమో
ఘాకారుండయి వచ్చినాయెదుర శృంగాభీలుఁడై కన్పడన్. 80

ఉ. పావము ప్రేమతో నెదురువచ్చెను పున్నెముసేయఁ బోయినన్
బావముగాని తా నెదురువచ్చిన దన్న విధాన వాని నేఁ
డో వరమోగ్రుఁడొ దితిజుఁ డొక్కఁడు వచ్చె నటుంచు బాద వి
శ్లేషము చేసితిన్ గిరియుఁ జిట్టిన సానుధరిత్రి డీల్పడన్. 81

వ. అతఁడు కాదయ్యా! నే నిందుకు వచ్చితి నన నేనందుకు చాల విచారపడి
యతని మైత్రి పాటించి ముందుపోఁగా. 82

గీ. ఎంత యుపకారమైన నిశ్చింతముగను జేయఁగావచ్చు సామాన్యజీవికైన
నరయలోకోత్తరునకు సాయపడఁ బొమ్ము చేరి ని న్నందఱు పరీక్ష చేయువారె.

ఉ. ఒక్కఁడు చేయఁ బోయి పనియుం జెడఁ గొట్టుటకంటె నెవ్వఁడున్
మిక్కిలిచేయకుండుటయె మేలు జగద్ధితమైన కార్యమున్
నిక్కము చక్కఁ జెట్టఁ గల నేరువు కల్గునొ లేదొ నాకు మిన్
దిక్కున నేగుచుండఁ గని దేవతలందఱు సంశయించుచున్. 84

ఆ. తాను నాగమాత దాక్షాయణీదేవి సురస దారికడ్డుసొచ్చి నిలిచెఁ
బెడకు మలఁగియైన బెసికిపోనీయద యకట మ్రింగి కదలు నంట నన్ను. 85

ఉ. నన్ను భుజింతునంచు గగనంబున నాగతిఁ బట్టువట్టి కూ
ర్చున్నది తన్ను మించి చన నొక్కఁడు నేరని బ్రహ్మమాట మీఁ

ద మ్మిలుచున్న దే నొకండు దాఁటిన నింకొకఁ డొచు విఘ్నములో
మున్నుగ నంచు దేవి నొక మోసము చేయదఁలంచి గుండియన్.

క. మరి నేను పట్టునంతగఁ దెఱువుము నో రనిన నామె తెఱచుచు నుండెన్
బెరుగుచు నుంటిని నేనును మురప ముఖబిలంబు మిన్ను చొచ్చుకొ వనిగా.

చ. అనుకొనకుండ నాయమయు నాగతి నేను పొనర్చినాఁడ వీ
లునఁ గనుమూయుచుం దెఱచు లోనన మిన్నును బట్టకున్న మూ
ర్తిని నతిసూక్ష్మమూర్తినయి దేవి ముఖంబునఁ జొచ్చి వచ్చి నం
తన యహిమాతయొక్క చరణంబుల వ్రాలి నమస్కరించుచున్.

వ. తల్లీ! యింత యల్పశరీరుఁడు సీక్ష్మత్తు నేమి యార్పఁ గలండననద్భాక్షాయణి
నవ్వుచు వి న్నెవ్వ రేమిచేయఁ గలరు పోరా! కోతినన్యాసీ! యని ముద్దుగా
ననిన నామె యనుమతిఁ గని మరల మింటంబడిన. 89

సీ. వలిపంపు సన్ననివలువనాఁ గనిపించు మబ్బులోఁ దెల్లఁ దామరలు పొడువ
మృదుకడార చ్ఛవిచ్ఛదమైన మబ్బు సీరలలోని పైఁడిమువ్వలు ధ్వనింప
గంజిమడతలోలె గలగలై వెళవెళ లౌ మబ్బు మణికిరీటాలిఁ జూప
మృణ్ణ కాంతిం బొల్చు మబ్బులలోన వేల్పుల వీణియలయు నీడలు చెలంగ
గీ. నసితజలదంబులందున హయముఖములు గాఁగఁగట్టినతెఱ్ఱులుకనబడంగ
నింగిలోవలనేఁ బయనించుచుండ నంతలో నంబుదచ్ఛాయ లంతరించె. 90

గీ. ఆకసంబున ముందు మహోనిలం బధోముఖంబుగ సుళ్ళు సుళ్లై మలంగ
నింతలోన నేనును సమాకృష్టఁ డగుచునింతగా క్రిందికేగుచున్నట్లు తోచి.

మ. కడకన్ నీడనుబట్టి క్రిందిని లాగంగల్గు దయ్యంబుగా
నెడఁదన్ భావనచేసి క్రిందిదెసకున్ వీక్షింప ఘోరంబుగా
వెండదొ నోరునువిప్పి కన్పడియె నా వెంటన్ సమాకృష్టఁ డై
యడఁగన్ వేళకు దాని దంతములమధ్యన్ ముక్కలైచావగన్.

క. బంధురముగ నది నోరును సంధింపఁగ శీఘ్రముగను జాలదు మఱి సం
బంధించు నామిషంబును సంధించెడు నోరు క్రమత సమకూడంగాన్. 93

చ. అదియును నోరుమూయఁ గలయంతకుమున్న మహోగ్రమైన త
ద్వదన బిలంబునం దశనిపాతమువోలిక దూఁకి గుండియం
గుదిగొని యాంత్రసంతతులు గోళ్ళలఁ జీలిచి ముద్దచేసి దా
ని దవడ లంటికోక ముమ నేనయి మింట వినిర్గమించితిన్. 94

వ. చచ్చి వెలకిలంబడి నీటిపైఁ దేలుచున్న తిమింగలమువోలె సముద్ర గత ఝంఝూ
వర్షములఁ జిక్కి శీర్ణమైకొట్టుకొనిపోవుచున్న పెద్దనావ వలె నిర్వ్యక్తమైన పెద్దలం
కవలె నా ఛాయా గ్రాహిణి కళేబరంబు సముద్రజలంబులఁ గనిపించుచుండఁ గా

బోయి పోయి లోకలాంధవుఁ డస్తమింపఁ బోవుచున్న లంకానగరంబు దవ్వునం
గాంచితి. 95

ఉ. మూరెఁడు కన్నఁ దక్కువగుమూర్తిని దాలిచి కోటగోడపైఁ
జేరి పురప్రవేశమును జేసి చరింప మహోభయంకరా
కారముతోడ దానవి యొకర్తుక నన్నును గాంచి యెవ్వఁ డో
రోరి యి దేల చొచ్చితివి యూరని నన్వధియింప నెంచఁగన్. 96

ఉ. దానవిఁ జంపఁ గా దదియు దానవిఁ జంపుట కామరూపముం
బూనిన దైత్యునాజ్ఞయది పోయిన దానవివెంట లంకలో
దానవరాజునాజ్ఞ చెడెఁ దానవభావము లేక దానవుల్
దానవరాజునాజ్ఞ యిఁ కదాఁటఁగ జంకరు దానిచావుచే. 97

చ. అతని భుజాపరాక్రమమునందునఁ బ్రత్యయముండు మున్ను నే
డతని భుజాపరాక్రమునందునఁ బ్రత్యయమాఁగు దానవ
ప్రతతికి లేనిదై చనిన ప్రత్యయ మాజ్ఞ గ్రహింపఁ జాల దా
యతియగు నాజ్ఞపోయినది యన్నియుఁ బోయెను దైత్యరాజకున్. 98

గీ. ఇనకులేశుఁడు రేపుదండెత్తివచ్చినపుడు తెలియును రావణునాజ్ఞనిట్లు
నేను చంపిన ఫలితంబు దానవాళి యతని నెదిరించుటకు వెనుకాడఁ బోరు.

ఆ. ఆజ్ఞ లేనిరాజు నవనిపాలన మేమి యాజ్ఞ లేనిరాజు నాశ యేమి
యాజ్ఞ చచ్చె నంచు నతనికిఁ దెలియమి యంతకంటె ఘోరమగు వివత్తు.

చ. మృగయులు గోయి త్రవ్వి యట మీఁ దను జెత్తచెదార ముంచి వ
చ్చగఁ గనిపించునట్లుగను పల్పిన నందుఁ బ్రపాతమందు నే
నుఁగువలె రావణుండును గనుంగొనఁ జాలక యాజ్ఞ లేని బం
దుగులయు సైన్యనాథులయుఁ దోఁచనియూహలలో దిగంబడున్. 101

సీ. యోషాభవ త్రాగ్భిభూషామణీశ్ జిగీషాశువులు మింటికిం జలింపఁ
గృత్స్నభిన్నిర్గత జ్యోత్స్ననదీవంక మృత్స్నాంశు నమితి భూమికి దిగంగ
మృగరాట్భరణహీన నగరాట్భిఖరడీన ఖగరాడ్వినిస్వానకములు చెలఁగ
మౌళి నవాంశురింఖోళి నుపాంశులతాళి విస్పష్టీకృతంబుగాఁగ
గీ. రేయియెల్ల మూర్తి విశేషరేఖ నెఱుఁగనైన సంతుష్టి కపిరాజు లాననముల
సాంపు లొలుక స్పష్టంబుగాఁ జూడనయ్యె నుజ్జ్వలోజ్జ్వల హాసరేఖోల్బణములు.

క. తొలిసంజ యెఱ్ఱవెలుఁగులు మలఁగిన క్రొంజివురు గున్నమామిడితోవు
జ్వలవాయుధూత మౌచుఁ జదలునన్ జనుచున్న దనఁ గదలె గపిచయమున్.

క. ఇనకిరణ సముజ్జ్వల దక్షిణ వక్షచ్ఛదము గాఁగ జిఱుమేఁతలకై
స్వనరహితము ఖగసంతతి యనిబద్ధాబద్ధమాలమై చమనట్టుల్. 104

క. అరుణారుణ గరుదంచల మరాళసంచయము మింటిమార్గంబున ని
ర్భరతర శరదురుమానస సరోవరజలంబుఁ గూర్చి చనుచున్న క్రియన్. 105

క. విఱుగుచునుండిన సూర్యుని యెఱుపు లొకటఁ దెల్పెగట్టి పేలామాలా
భరమై మంథరమై యుత్తరమై మిన్నెగసి చనువిధం బెసలారన్. 106

ఆ. అంత మింటినుండి యాతపంబులు గోరువెచ్చనగుచు నున్న వేళయందు
పొలముపిచ్చుకలయు నులివుపోలికఁ గపివితతి కిచకిచలును వినఁగవచ్చె.

ఆ. మఱియు నంతలోన మబ్బులలోనుండి తుఱుఁగలించుచున్న యుఱుముపోలెఁ
దూగి పెద్దకొండ దొర్లించుచున్నట్టి పెద్దరవము వచ్చు వింటినుండి.

గీ. మఱియు మగవులి చంపిన మహిషరాజు చుట్టునుం జేరి యెఱుచికై తట్టులాడు
కొనెడు వ్యాఘ్రకుటుంబము గుఱ్ఱులట్లు ప్లవగసంతతి రావంబు పొరుదెంచె.

ఆ. తుదలవంగి నిక్కుతోఁకల గమిఁ బ్రక్క నొక్కయాకు వంగియున్న జొన్న
కంకె లొప్ప చేనివంక వీచిన గాలి సన్నయాల లొప్పెఁ జదలునందు. 110

వ. కపిరాజియు రామసుగ్రీవులయుఁ బరస్పర సంగమాభిలాషాగ్రస్తమైన యాకాశంబు
కిష్కింధవైపునకుఁ జూపచుట్టవోలెఁ జుట్టుకొంచుండఁగా గిష్కింధ కనతిదూరం
బున నెగురుచున్న సేనయొక్క పరిశ్రాంతిఁ దిలకించి యంగదుండు సేననాపి
విశ్రాంతి గైకొమ్మన్న స్థలము సుగ్రీవుని మధువనమై యిప్పచెట్లు ద్రాక్షతీగలు
ఖర్జూరాదివృక్షములు కంటి కింపొదవఁ జమువు డిగ్గి. 111

క. కేరింతలు నాల్కలతుది యూరింతలు శ్రాంతిఁ బాసి యునికిని వాంఛల్
నూఱింతలుగా గపితతి యూరింతలలోన నున్న యుత్సాహముగా. 112

ఆ. ప్రవలలోన నున్న భాండంబులం జేరి వేగిరించి చేయి వేయఁ బోయి
యాఁగు మన్నయట్లునై గుండియలయందు మొగముమురకటించి మగిడివచ్చి.

ఆ. చెట్టుమీఁది కెక్కి యుట్టిగా వ్రేలాడు శీధుభాండములకుఁ జేయిచాచి
కీశరాజునాజ్ఞ భాసించినట్లయి యవనిరుహములందు నవతరించి. 114

ఆ. ముగ్గఁ బండి యున్న మోవైన గొలలనుతీవ్రభావమునను ద్రెంచఁబోయి
ప్రభునియొక్క యసితఫాలంబు గనిపించి మనసు లలమటించి వెనుక తగ్గి.115

క. వారలలోఁ బ్రతివానికి ధారణి తనుజాతఁ జూచెఁ దానే యన్న
ట్లారంభించిన యూహోదారప్రాగల్భ్యభరమె తగ్గినయట్లై. 116

వ. శ్రీరామచంద్ర ముఖదర్శన సమభిలాషా సముత్సాహంబుకంటె సీతాన్వేషణ
మహాకార్యచారితార్థ్యభావ సంజనితానితరసంతోషరేఖాసమున్మీలనముకంటె గత
బహుదినసమనుభూత మహోదుఃఖాయాస నిరాకరణ మానసోల్లాసంబుకంటె సుగ్రీ
వాజ్ఞ బలవంతమై మనస్సులందు గూర్చుండఁగా. 117

సీ. గీసి కట్టిన ఘటశ్రీసాధు సిమసిమ స్నిగ్ధాసితచ్ఛాయ కన్నులొత్తి
విరియఁ బండి మధుచ్ఛవిస్థితిఁ బుష్పంధయాతిథేయఫలాలి యక్షులొరసి
యాజ్ఞ లేకయ యదృచ్ఛాయాత యాత మాలాబద్ధమధుకర ప్లవనమెంచి
బుగులుకొన్న చతుర్విమూఢ దిక్పాలిత మాదన వరిమళోన్మాద మెత్తి

ఆ. చూచి చూచి యెంచి చొక్కి వానరరాజి కన్ను లప్పగించి కడఁక మారి
గుండె లంతనాపి కొనలేక కొనలేక ప్రాణభయమునందు బండఁ బారి. 118

వ. ఆ జాలువారిన సన్నని మంచుతుప్పరలచేత నివతళింపఁ బడి ప్రొద్దుట బూఁ
దేనెల చెమ్మ లురికినవియుఁ బ్రొద్దెక్కఁగా నెండ కాకలకుఁ దెల్లదనముడిగి రేకల
యంచులు ముడుంచుకొని తేనియ జితించిపోయి పైకి నెండువారి గోధుమవన్నె
తిరిగిన యిప్పపూవులఁ బోలెఁ జెట్లక్రిందఁ బడియున్న వానర సమూహంబు
గాంచి యంగదుఁ డిట్లనియె. 119

ఆ. ఒకనివలనఁ బొంది యువకృతి వానికి నొక్క చన వొసంగకున్న తేఁడు
తేఁడనంగ నగునె తేఁడు సుగ్రీవుండు తేఁడులందు నట్టి తేఁడు కాఁడు.

చ. అతఁడు కృతజ్ఞతావరమమైన స్వరూపము వాఁడొకండు త
ర్పితుఁడయి యెంతయేని బచరించును దృప్తిని నీకు ధారుణీ
సుతఁ గనకున్న నీ మెడకు జుట్టినత్రాడవు వాఁడు ధారుణీ
సుతఁ గనినప్పు నీ మెడకుఁ జుట్టిన పూవులమాల వాఁడగున్. 121

గీ. పోయి శుభమును వినిపింపఁ బోవువాఁడు
బిక్క మొగమున నేగి కన్పించెనేని
తొలుత గుండె గుభేలుమం చలఁతఁ బొందుఁ
బతి సుఖము సాజమౌ పొంగు పడయలేదు. 122

వ. మీరీ మధువనంబు యథేచ్ఛంబుగా నుపయోగింపుఁ డనిన 123

సీ. కునుకుచుండిన కోఁతి కుప్పించెనో యేమొ ద్రాక్షతోఁటను వినిద్రాణమయ్యె
ప్రాణమ్ములరచేతఁ బట్టి యుండిన కోఁతి శీధుభాండం బరచేతఁ బట్టె
పాగులుచేఁ దాపంబుపొందుచుండిన కోఁతి తన్కు సురాకుల్య మున్కలాడె
హోళిఁ బొందుచుఁ గనుల్ తేలవేసెడు కోఁతి యాకులలోఁ గన్ములప్పలించె

గీ. శీర్ణమైన పత్రంబుల శిశిర మేగి యెఱ్ఱచివురుల మధుమాస మేగుదెంచె
ననఁగ వనధాత్రి వృక్షశాఖాంతరముల దుఃఖిసుఖి వానరశ్రేణిఁ దోచెనంత.

వ. మఱియు ధ్వస్తమైన యాగోలాంగూల జాలమ్ము పునఃపునస్సురాస్వాదనంబు
గావించుచు నంతరాంతరములఁ గిచకిచలుగా నొక్కరి నొక్కరదలించుచు నెత్తు
లపై జేతులిడుకొని గొంతుకూర్చుండి సురాభాండమ్ములవంకఁ గంచు మలఁగి
తొడలు వీపులు గోళ్ళతో గీకుకొనుచు నొకండొకఁ డానికూర్చుండుచు నవ్వుచు
వట్టిగింజలు రువ్వుచుఁ బరువు లెత్తుచు నెలవులవెంట నురువులెత్తుచుఁ జెప్ప
బోవు జానకీక్షేమవార్తా పరిపూర్ణ ముఖమండలములవలె బహుఫలముల గుంజుచే

నింపికొనిన చెక్కిళ్ళ సంచులతోఁ గుప్పించి యెగచుచు సంచరించువేళఁ
బ్రమత్తులయిన వనపాలక వానరులు తెలిసివచ్చి చూచి వారింపరాఁగా. 125

క. ఒక్కని నలువురు చేకొని రక్కించరచి యగడుచేపి రాపిడిపెట్టన్
దక్కించుకొంచుఁ బ్రాణము లొక్కఁ డొకఁడు పాఱిపోయి రూపిరి మిగులన్.

క. దధిముఖుతో వనపాలకు లధిపతితో సూర్యసూతికగు మాతులుతో
వ్యధితాత్ములు వచియించిరి క్రుధామతులు తిరిగి వచ్చు కోతుల చేష్టల్.

వ. అచటి కేగి దధిముఖుఁడు నంగదునిఁ గాంచి నీ కిది తగునా యన నంగ
దుండు సురాపానవివశుండు విఱుంగబఁడి నవ్వగా దధిముఖుఁడు కోపించి
సురాపానంబుసేయు కొందఱువానరుల గెలంకుల నున్నవారిఁ దాడింప నంద
ఱును జేరి దధిముఖుఁ దాఁక నతఁడు నెదిరించి వారితోఁ గయ్యమాడఁ గపులు
వానిమీఁద జాలును వృక్షంబులును విసరుచుండ నతండు పలుమంది కెదురై
యొక్కఁ డగుటయు నాకయ్యంబు మధువనప్రక్ష నిర్మూలనం బగుటయుఁ
జింతించి వారిని వదలి మింటనేగి శ్రీరామలక్ష్మణ సహితుండయిన సుగ్రీవు
నకు నివేదింప సుగ్రీవుండు శ్రీరామచంద్రునితో నిట్లనియె.

ఉ. శ్రీరఘురామచంద్ర! యతసీకుసుమాభశరీర! మత్సఖా!
ధారుణిజాత కన్నడియె ధారుణికన్యకఁ గానకున్న నం
భోరుహనేత్ర నాదువనముం దెకలింపరు వానరుల్ మహా
వీరులు నంజనాసుత వివేక కళాపరిరక్షితాత్ములై. 129

ఉ. వెంగలులై చరింపరు వివేకనిధుల్ కపివీరులందు మా
యంగదుఁ డన్న యోగ్య సమయజ్ఞుఁడు నా మన వెట్లుపోవునా
సంగతి సర్వముం దెలియు జక్కగ వానిని విప్ప డిట్లు సే
యంగను నాకుఁ గోవమిసుమంతయు రాదని వాఁ డెఱుంగుఁ జూ.

ఉ. కొట్టిన పిండి నా హృదయ కోమలభావము వానికిన్ మఱిం
బట్టిన పట్టు నేమియయివచ్చిన నెగ్గు నటున్న ధైర్యమున్
గట్టిగఁ జూచి నేమ నెది కాదనఁ జాలనొ దానిఁ జూచి వే
పట్టికొనున్ మఱిన్ జనకుపట్టి కనంబడె నెంత గట్టియో. 131

క. అని దధిముఖుఁ గన్గొని వారిని వెంటనె రమ్మటంచు శ్రీరాముని యా
జ్ఞను జెప్పుమన్న దధిముఖుఁడును గన్నుల నప్పలించుడుం జనుమన్నన్.

మ. వదునేనీఁకలు గల్గు ఱెక్క కుదియింపన్ జంట ఱెక్కన్ మఱిం
బదునేనీఁకలు ముడ్చు చాశ్వయుజమన్ మాసాఖ్యమౌ షష్ఠి నే
ల దిగంజొచ్చెడునట్లు మేఘ మన నేలన్ వ్రాలియేతేర యా
మ్యదిశం జన్నకపుల్ ధరారజము మున్నె కంకణంబోయనన్.

మ. ధ్రువతేజుల్ శితషక్షధావదచలేంద్రుల్ వే యమాశావరీ
ష్టివిధిం జన్న కపీంద్రరాజి చనుదెంచెన్ వ్రాలు నున్సంజలో
నవసీభాగము డిగ్గి వానరపురీహార్మ్యాభిముఖ్యంబు చెం
దొవతోఁటల్ బలెవిచ్చిరిం గపిమహేంద్రుల్ సూర్యసూతింగనన్.

మ. పరితోపృక్షక పత్రధూనన నభస్వద్వేగమై వచ్చె ని
ర్భరమై యా ననునంజ దక్షిణ దిశావ్యాకోచమై చన్న వా
నరయూథంబు తదుగ్రవేగకృత మంధానాకృతిన్ ధూళి యు
ర్వర నల్పాతపమార్గముల్ చిలుకఁగా స్వల్పీకృతాభ్రంబుగన్

వ. అంత బ్రస్రవణగిరి మహోసవిధదేశస్థిత మహాప్రస్తర నిషణ్ణులై ప్రతీక్షావ్యగ్రుల
యిన రామ లక్ష్మణ సుగ్రీవ పురతస్థితులు జూంబవ దంగద హనూమన్ముంద
ద్వివిదాదులయిన వానర ప్రముఖు లొత్తిగిల్లి హనూమంతుని ముందు రమ్మన
నతండు శ్రీరామచంద్రునకు నమస్కరించి యిట్లనియె. 136

ఉ. కాంచితి సీత బాష్ప కలికావలి కాంతకపోల, రామనా
మాంచిత నిత్యకంపిత సితాధర, భీకరదైత్య కామినీ
సంచయభర్త్సనోక్తిచయ సంచలలోచన వారిజాత వ
క్త్రాంచల, విప్రయోగదహనాగ్రశిఖామయదేహ లంకలో. 137

చ. మఱి గడువిచ్చె దైత్యుఁ డొకమాసము మాసరనీలమేఘసుం
దర భవదీయముగ్ధ ముఖదర్శన మప్పటిలోనఁ గానిచో
సురరిపువాణ్మహోసనము జొచ్చు నిరామిష దేహయష్టి దు
ర్భరతర జీవనోగ్ర మృగభామిని యొక్కతె సీత వేరిటన్. 138

వ. శ్రీరామచంద్రుండు కాంచితి సీత నన్నమాటలు విస్తృతనేత్రుండై వినినతోడన
నద్యఁ ఫరనిర్వృతభూతుండై యనంతరవాక్యంబు వినలేదని తెలిసి హనుమ
మరల నాగి యా మాటలే చెప్పఁగాఁ దదర్థవర్యాలోచనాజనిత బాష్పవ
ర్యాకులిత లోచనుండై ముహూర్తమాత్రం బట్లే నిలిచి యటనుండి లేచి
గిరిశిఖరాంతరమ్మునకుఁ బోవుచుండ హనుమ శ్రీరామచంద్రు ననుసరించె.139

మ. ఒకచో రాముఁడు కూరుచుండి యదియేదో యేదొ యూహించికొం
తకుఁ బార్శ్వంబునఁ గాంచినం గనఁబడెన్ నమ్రాస్యుడున్ వీరరు
జ్ఝకుళప్రాయకరద్వయుండు హనుమంతుం డంత రాముండు చం
ద్రకళాభోసుఁడు కూరుచుండు మని సన్నంజేసె సామీరికిన్. 140

ఆ. కనులఁ ద్రావె స్వామి కపిలోక ధూర్జటి సులికి హనుమ కూరుచుండలేదు
స్వామికరయుగంబు సామీరిఁ గౌఁగిలించఁగనుబోయినట్లు సంచలించె. 141

చ. ఇతఁడు సముద్రము గడచె నెట్టులు దైత్యుని పట్టణంబులో
నితఁడును గుప్తిగాఁ జనియె నెట్టులు దుర్జనమైన రాక్షసా

వృతిమెయిఁ దట్టుకోఁగలిగె నెట్టులు జానకిఁగాంచె నెట్టులా
క్షితి సుతతోఁబ్రసంగమునుజేయఁగఁ గేవలమీతఁడే తగున్.

క. అనుకొంచు సీతతో నేమనిపల్కితి వెట్లు పల్కి తని యడుగఁగ రా
మునిఁగాంచి యాంజనేయుఁడు మనమున నచ్చెరువుపొంది మఱియిట్లనియెన్.

క. తొలుత రఘువంశరాజుల యలఘుచరిత్రంబు పాడి యాలించెడు మం
జుల ఫాల యెదుర నిలిచితిఁ దెలిపితిఁ దదనంతరత్వదీయ చరిత్రన్. 144

ఉ. ఇమ్ముగ వానరేశు ఘటియించిన చెల్మిని నేను చెడ్డ స్వ
ప్న మ్మనుకొన్న దుష్టమగుభ్రాంతి చెడన్ భవదీయవిప్రయో
గమ్మును జెప్పితిన్ బహుముఖంబుగ లంకను దొచ్చు నీదు బా
ణమ్ములు చెప్పితిన్ దనుజనాథు పురంబున సేగి చెప్పితిన్. 145

క. జలజాక్షి నమ్మదంతకు జలజాక్షా! నీ శరీరసంస్థానమ్ముం
దెలుపు మన నా యెఱింగిన తెలివిడి చెప్పితిని నమ్మె దేవి రఘుపతీ! 146

ఉ. నమ్మక మొప్పఁగా నొసఁగినా నపు డుంగరమున్ సబాష్ప నే
త్రమ్ముల నామె నీవు నిదురంగన మున్ను ఋషీంద్రవాటి పా
ర్శమ్మునసుండి తీసికొని తాల్చిన హేల ఋషీంద్రవత్సు ల
బ్రమ్మును జెప్పె జానకి కృపామతి నన్ను **నను**గ్రహించుచున్.

వ. అనిన శ్రీరఘురాముండు నామె యెట్లున్న దనిన హనుమ యిట్లనియె. 148

గీ. లలితవేదాంతులగు మిథిలాపురీశులకును గూఁతురు రాఘవులకును దీప్ర
ధర్మవథులకుఁ గోడలు ధర్మవత్ని నీకు నిత్యసత్యవ్రత నిష్మనకును. 149

ఆ. రామచంద్రుండు తనలోనఁద్రవ్వికొంచు నోయిహనుమంత! యేమన్నదోయి సీత
నీవు చూచినదానికి నీవు చూచినట్లుగా నేమి ననుఁ జెప్పమన్న దనిన. 150

ఉ. వూని నముద్రసంతరణముం బొనరించెడు వేళ వచ్చి నీ
తో ననిపోఁడు వాయనము, తోయజనేత్రుఁడు నమ్ము రాముఁ డం
చానతవైరి! నిత్యవరిహోనమనోజ్ఞవచోనిబంధ! తా
నైనను ఱొమ్ముగీఱి చను నా బలిభుక్కథ చెప్పె గుర్తుగా. 151

ఉ. **తా**మరబొడ్డు దేవరయుఁ **దా**మరకామవుదైవమున్ **శర**
స్థామర వారికుల్యమగు **నా తొ**లిదైవముమాకుఁ జేతఁగా
దా మహనీయమౌ శరము నగ్నిని బావుట యన్న త్వత్కృధా
భ్రామిత ఘనశేఖర ప్రబంధము చెప్పెనుస్వామి! గుర్తుగా. 152

గీ. అనిమఱియు నిద్దియిచ్చెనంచనిలసుతుండు నొగ్గిబొడ్డుమాణిక్యమ్ము నూడఁదీసి
మానవేంద్రుని దోసిలిలోన నుంచెఁ బ్రాణవరమార్థభూతమౌ దానిలోన. 153

వ. అంత బహుసంవిధాన స్మరణసంజాత పరిదీనతా పరమసుకుమారంబులయిన శ్రీరామచంద్రుని యక్షులరసి హనుమ యిట్లనియె.

చ. తన తరువాత నిమ్మణిని దాల్పగ నీయమ యర్హురాలటం
చును బ్రియమై భవజ్జనని క్షోణిజ కిచ్చెను దీని నిమ్మణిన్
మును దివిషజ్జగత్పతియు భూపతి కిచ్చెను మీదుతండ్రి కా
యన యొసఁగెన్ భవజ్జనని కాయమ కియ్యది ప్రాణభూతమై. 155

వ. అనిన రాముం డూరున్యస్తప్రకోష్ఠక వామకరతలన్యస్త చిబుకభాగుండై హనూ మంతుని నేత్రాంతపుంజీభూత బాష్పాంబులై కంచు ముఖపద్మం బూర్ధ్వాధఃకంపంబు సేసె నంత నంగద లక్ష్మణులును జాంబవత్సుగ్రీవులును శతవలి మైందులును సుషేణ ద్వివిదులును నీల వినతులు మొదలుగా జంటజంటలుగ బ్రస్రవణ పర్వతప్రస్తరంబుల నన్యోన్యకథా కథన వ్యగ్రులంగాంచిన హనుమ శ్రీరామచంద్రునియొద్ద నెలవుగైకొనిపోఁగా నా రాత్రి యన్న ఫలాహారంబుసేయునపుడు లక్ష్మణుం డిట్లనియె. 156

ఉ. ఆ వనరాశిపై బుజమునందున నెక్కుము కొంచుఁబోదుఁ ద
ల్లీ! వెస సాగుదెమ్ము లవలీసుకుమారమనోజ్ఞ హోనుఁడో
దేవుని పాదసన్నిధిని దించెదనంచు వచించెనంట య
ప్పావని పైని రావణుని వచ్చి వధించెద మంచు నయ్యెడన్. 157

వ. అనిన శ్రీరాముండు మఱి కొంచురాలే దే మనిన. 158

క. ధరణిసుత యనంగీకృతి వరపురుషస్పర్శనంబు పరిహార్యంబున్
మఱియును భయవశమున సాగరమునఁ బడిపోవచ్చుఁగా యదియొకఁడున్.

చ. సకల చరాచరంబు, రఘుసత్తము డొక్కఁడు మూలముట్టుగాఁ
బెకలించి సత్కృపాగుణముఁ బేర్మిఁ బ్రతిష్ఠితముం బొనర్చు న
య్యకలుషశౌర్యు భార్యనయి యక్కట! యెవ్వఁడొ చేతకానివా
నికి నెలనాగవోలికగ నేనయి దొంగగ నేగుదెంతునా. 160

గీ. రావణుఁడు దొంగ దొరసుమీ రామచంద్రుఁ
డేను నీ వెంటవచ్చిన నేమి యగును
దొర యయిన రామచంద్రుండు దొంగ యగును
ఆత డయినఁ గాకున్న నే నగుదు నయ్య. 161

ఉ. ఏది యయోగ్య మింతకును నెక్కుడు రాఘవవంశ రాజ మ
ర్యాదకు నీ హృదబ్జమున రామునియందునఁ గల్గియున్న మ
ర్యాదకు నేను మెచ్చితిన యాయనయే ననుఁ గొంచుఁబోవలెన్
గాదని యన్నమాటకును గందనకాయను గందఁబోకుమీ. 162

వ. అని మహాదేవి యన్న దంట. జాంబవంతుఁడు తనతోఁ జెప్పెనని యంగదుఁడు చెప్పెనని శ్రీరామచంద్రుని ముఖమండలంబు నందలి సహజ మందహాసరేఖ

నన్నని కుంచియతోఁబైవి నొత్తి నట్లున్నందులకు నన్నగారి పారిహాస్యంబు సహి
జత్వంబు నొందినందులకుఁ దాను సేదదేఱి లక్ష్మణుండున్న. 163

ఉ. ప్రస్రవణాద్రిపై శిశిరధామునిడు నామడు వెన్నెలల్ పురా
ణస్రజశీర్ణ పుష్పములునా విరియంగను వానరవ్రజం
బస్రము లింత నేత్రములయం దందొలయం జలియై ప్రలంఘనా
జస్రహళాహళి న్నిదురచాలిక పోరు కపోష్ణరక్తులై. 164

ఆ. అంతఁ బ్రొద్దుపోయి యరుదెంచి సుగ్రీవుఁ డివకులేశుఁజూచి యిట్టు లనియె
నోయి రామచంద్ర! యో సాధులోక చూడామణీ! సుధాసుధీమనోజ్ఞ! 165

ఉ. రావణుఁగూర్చి యాతఁడు పరాక్రమవార్ధి యంచుఁ దీవ్రతే
జోవిభవాధికుం డనుచు శూరశిఖామణి యంచు వేదవి
ద్యా విలసత్పయోనిధి యటంచును దీవ్రవిచిత్ర శేముషీ
సేవధియంచు మారుతి వచించెనఁ టద్ది రహస్య వైఖరిన్. 166

ఉ. ఇంద్రజి యన్న రాక్షసకులేశ్వరసూతి విరించి యస్త్రపున్
సాంద్రమహస్సుచేతఁ గపిసత్తము బంధితుఁ జేయ దైత్య దే
వేంద్రు సభాప్రవేశ మొలయించుక రావణుఁగాంచి వచ్చె ని
స్తంద్రపరాక్రమాంబునిధి తాఁ బవమానసుతుండు రాఘవా! 167

చ. అతనినిఁ జూడఁగావలయు నంచు నశోకవనంబు భగ్నదూ
షితముఁగఁ జేసి రావణుని సేనల భగ్నముచేసి మంత్రి రా
ట్సుతులను సంహరించి తుది జొచ్చిన యింద్రజి యమ్ముచేత వం
చితుఁడనఁగా నటించి దరిసించెను దానవలోక భర్తనున్. 168

ఉ. శ్రీరఘురామచంద్రునకుఁ జెప్పఁగ వద్దనెనంట సిగ్గుచే
మారుతి కోపగింతు వని మానసమందున నెంచి తొల్తగా
ధారుణిజాతఁగాంచి వనధారుణి సంస్థిత దైత్యకానన
శ్రీరమ వే విభగ్న మొనరించెను రావణకోపమెత్తఁగన్. 169

క. మఱి రావణుఁడూడక మరలిరాఁ గపికిఁ బ్రాణ మొప్పలేదట దానన్
విఱిచి వనము రాక్షసవతి దరిసెనముంజేసె వలచె దానవరాజున్. 170

గీ. మఱియునొక హాస్యరసమైనమాటకలదు అందఱముమేము మున్నెనీవన్నభయము
అసుర రాజున కనిశ్చయంబు చేయ వచ్చి పావని యది యెల్ల భక్తియనెడు.

వ. మఱియు మారుతి యచ్చట నొక గొంఱెవని చేసె నది నీకు జెప్పవచ్చునో
రాదో యనిన శ్రీరామచంద్రు డది యేమి యని యడుగమి సూర్యసూతి
యూరకుండి మరల నెలవుగైకొని వెడలిపోవుచు నిట్లనుకొనియె. 172

ఉ. ధారుణిజాత కన్పడియె ధారుణి కన్యక వచ్చినట్లె యం
భోరుహలోచనుండు రఘువుంగవుఁడించెడు నేది చెప్పినన్

శ్రీరఘుమూర్తి యచ్చెరువు చెందఁడు చిందినమందహాస రే
ఖారుచిరచ్ఛవుల్ మలయు కన్నులఁ గాంచుటయొండె గొప్పయై.

గీ. అతఁడు మనయందు స్నిగ్ధభావాభిరాముఁడనిన విషయంబుతక్క సుంతైన తెలియ
దన్యవిషయంబుహృదయమీఁడన్నమెడల హృదయమిచ్చినయట్టులేమెఁదఁదోఁచు.

ఉ. అంతట శిష్టయామిని దురంతపుఁ గ్లిష్టములైన కాష్ఠలన్
సంతతధారగాఁ గడచెఁ జల్లనితోఁగును గొండయంచులం
దెంతయుఁ బోసికొన్నటుల నిట్టిప్రమాణముతోడ నేగినన్
వింతగఁ బ్రాచిరాళ్ళు కనిపించున పట్టినవండు వన్నియన్. 175

వ. **వండునీళ్ళ** కావిపట్టిన స్వామి దోవతి యుత్తరీయములు స్వామి యెండవేయఁగాఁ
దొలినంజ ప్రకాశించువేళ సుషేణ శతవలులు శ్రీరామచంద్రదర్శనంబు చేసి
యిట్లనిరి. 176

ఉ. ఇక్కఱినంపుఁ గార్యమిది యెవ్వఁడు నేరఁడు చేయఁగా వతం
డొక్కఁడుదక్క బాహాయుగళోగ్రపరాక్రమ వహ్నిమాలికా
ధిక్కృత ద్విగియద్వలయదేశుఁ డధీశుఁడు సర్వకార్యపున్
ఫక్కికలందునం చవుడు వల్కితి మెల్ల ఘటిల్లెకా ప్రభూ! 177

గీ. ఎందుకో వట్టికొన్నారఁటితని కొక విరూపమే శిక్ష యని పుచ్ఛరూపితాగ్నిఁ
దన్ను మార్వేంటఁ ద్రివ్వఁగా దగులబెట్టె లాలితవిహారి లాంగూల లగ్న వహ్ని.

గీ. మనము దండెత్తిపోయిన దనుజపాళి మనకు విఘ్నమ్ములను జేయు మమతలేక
కొంపగోడును మఱిచూచుకొంచునుండ్రు దానవవినాశ ప్రథమసోపానమిద్ది.

చ. మఘవమనోజ్ఞ నీలమణిమండలవండుల దేహవల్లరీ!
రఘుపతి! లోకమోహన పరాక్రమవార్నిధి! చిక్కణాంబుదా
వఘన! మరుత్సుతుండు గుణవంతుఁడు నాలుగుదిక్కులందుఁ గా
ర్యమునుఁడు జానకీ తరుణి నారసి కన్గొనివచ్చెనో ప్రభూ! 180

చ. మధుర తమాల వల్లవ సమాజ రమా జనితాంగదీధితీ!
పృథుహరిణాంక కాంతి విదిరిన మనోహర మందహాస నే
వధిపదనాభిరామ! గుణవంతుఁడు మారుతి నాల్గుదిక్కులం
బుధిచితనూజకై వెదకి వే కనివచ్చె నయా మహాప్రభూ! 181

చ. సరసిజపత్రలోచన విభావిభవాంబుది! శ్లాఘ్యమాఘ్యనుం
దరతరమందహాసవదనా! సదనాయిత సత్కృపాగుణా!
తెరువరి యంజనాసుతుండు దిక్కులు నాల్గింట నేగి సీత వీ
తరుణిని గాంచివచ్చెఁ బ్రభు! త్వన్మదురాజ్ఞ గ్రహించి రాఘవా! 182

వ. అని మువ్వురు మహాసేనాపతులు నొక్కరికంటె నొక్కరు రాముని సౌందర్య మెఱింగినవారివలెఁ దృప్తిఁగాంచుచు హృదయపరిపూర్ణ మహోత్సాహులై రామ చంద్రానుగ్రహప్రాప్తి కలిగినట్లుపోఁగా. 183

శా. ఆసాయంతనవేళఁ బ్రస్రవణ శైలాధిత్యకా వీథులం
దాసీనుండయి రామలక్ష్మణులతో నంభోజ మిత్రాత్మజుం
డాసేనావతులం జమూవితతి నాహ్వానంబు గావించి యా
త్రాసన్నాహ వినిర్ణయోగ్రవరిషద్వ్యాపార పారీణతన్. 184

ఉ. జానకి గానకున్న .c గపినంతతిఁ గాననజాత వృక్షసం
తానములందురుల్ కొనఁగ దార్చెద నంటిని నాల్గుదిక్కులం ।
గానఁగఁ బంపునప్పు డదికాదు ధరాసుత లేద చెంత పె
ల్లూనఁగ నేన తార్చి కొనియుందుము గంఠమునందు రజ్జువున్. 185

గీ. మూఁడుదిక్కుల లేనట్టి భూమిజాత
నాలుగవ దిక్కునందు నున్నది యదృష్ట
మచట లేనట్టి యాయమ యిచటఁ గలద
యయయొ యిట నుండవలె నన్న నియమ మేమి. 186

శా. వాగ్దానం బొనరించి నీవదియుఁ దీర్పంజూచికోఁగాఁ గృపా
దృగ్దీప్తిం బరమేశ్వరుం డొలసి రాఁడే స్నీవు నీదైన యా
వాగ్దానంబును నేమి యౌను ధిషణాపారంగతుల్ మీర లీ
దృగ్దోస్సారులకల్మి నీవళుకు నందెన్ నేఁటి సాఫల్యమున్. 187

చ. ఇది ప్రథమాంకమైనయది యింకను నిర్వహణంబుదాఁక యీ
మొదలిటి బీజమందునను మోసులులేచిన వెద్దవృక్ష మై
పొదలినదాఁక మీరలు చమూపతులందఱు లంకమీఁద నె
త్తెదముకదా భవద్విమలధీవిభవంబున సాయ మొప్పఁగన్. 188

శా. రామాజ్ఞాపరిపాలనం బిది సముద్రంబున్ విలంఘించి యు
ద్దామ ప్రక్రియ దైత్యనిర్మథన విద్యాపాగుండైన వాఁ
డామీఁదం బచరింపలేఁడనుచు లే దామాత్ర శ్రీరామునిన్
సౌమిత్రిం బొనరింపలేరని యనం జాలంగఁ దా నున్నదా. 189

వ. అనిన జాంబవంతుండు లేచి మన దండయాత్ర యొకరాజు మఱి యొక రాజుమీఁదికి జనునట్లు కాదు. మనకు రథగజతురగపదాతులులేవు. కందెన కట్టనక్కఱలేదు. కనువు సమకూర్చునవసరములేదు. మందుర విచారణలేదు. పాథేయ ప్రసక్తిలేదు. మనసేన యేవనమందు విడిసినను వారి యాహారము వారే చూచుకొందురు. రామలక్ష్మణులకు భోజన మక్కఱలేదు. శత్రుబ లాబలంబులు విచారించి బయలుదేఱుటయే పరిశిష్టము. తద్విషయపరిజ్ఞాత మారుతి యనిన హనుమ యిట్లనియె. 190

ఉ. రావణకుంభకర్ణులును రావణపుత్రకుఁ డింద్రజిత్తు నీ
మూవురు లంకలోవల నమోఘపరాక్రము లందులోవలన్
రావణుశౌర్యమున్ దెలియరాదు మఱిన్ విధిచేఁ బినాకిచే
రావణుఁ డేమియేమగు వరంబులు పొందెనొ చావులేమికిన్. 191

క. అతఁడు మహావిద్వాంసుం డతనికిఁ దనతప్పు తెలియు నది శల్యంబై
యతనియెడఁద నాటికొనియె నతనికి మఱి చావు తెచ్చు నది రామునిచే. 192

ఉ. లంకయు నగ్నిచేతఁ దగులంబడ లోవల మాడిచచ్చునన్
శంకను నిద్రలో మునిఁగి సంస్మృతిమాలిక కుంభకర్ణునిన్
గింకరు లెంతోమంది వెలికింగొని తెచ్చిరి మోయు చీడ్చుచున్
గంకదు పిడ్గుమ్రోఁతయును గాఢతమంబు తమమ్ము సుప్తిలై. 193

ఉ. లేవఁడు యుద్ధవేళకును లేవఁడు వానిని గాఢనిద్రలో
నే వధియింపఁగావలయు నె ట్లన మేల్కొను నిద్రమత్తుతో
నావలఁ జంపరాదతని నవ్వఁడు దోసములేదు గాఢమా
యావిలజీవుఁ డాతని మహోవధ మెవ్వటికైన మంచిదే. 194

అ. అసురరాజు తమ్ముఁడతనిపేరు విభీషణుండు మఱియు నాతఁడొండు కలఁడు
రామచంద్రునకును సౌమిత్రియున్నాఁడు కడఁగి రావణునకుఁ గల డతండు. 195

క. ఉన్నది యొక్కటి భేదం బన్న యధర్మాత్ముఁ డతని కది యే మగునో
యన్న యరయ ధిషణాసంపన్ముండా విషయ మెంతవఱ కెనఁగెడునో. 196

చ. వరమ యథార్థభావమతిభాసురుఁ డుజ్జ్వలనీతివేత్త బం
ధురతర భావ నావథనుదూర వినీత మనఃప్రవృత్తి బం
ధురుఁడును భక్షపాతరహితుండును సత్త్వగుణాఢ్ది యాతఁడ
బ్బురముగ రాక్షసాన్వయము పొంలె నిరూఢమహాభిమానుఁడున్.

ఉ. శత్రువు సుస్థిరుండయిన శత్రునిదైన రహస్యమేది యా
శత్రుని సుస్థిరత్వమును సాగఁగజేయు నెఱుంగ వానిచా
రిత్రముయొక్క లోఁతుల నెఱింగియుంటవలెన్ దదీయచా
రిత్రము భేదనీతి వచరించి యెఱుంగుట యత్నమయ్యెడున్. 198

ఉ. దైత్యపురీ చమూవతుల ధామములందున నొక్కయిల్లు దొ
ర్గత్యము నొందలే దనిన రాజ! విభీషణు నిల్లొకండు సౌ
మత్యముగాదు నేనతని మానసమున్ మనవైపు త్రిప్పఁబే
మత్యభిరామనీతికి వినూతన మాతనిచేత మొప్పెడున్. 199

క. ఇదియును జరుగఁగవలసిన యదియు నిమేషములమీఁద నవనీసుతక
న్తుదలు కపిసేన మింటం బొదలిన మబ్బు తెరనీడపోడిమి చూచున్. 200

సీ. అనినంతలోన మార్తాండసూతి విలోచనాంతంబులం దాజ్ఞ యవఘళించె
నొక్క వానరుని కంఠోద్గీర్ణ రావంబు వటుహవిస్వనవిడంబనము నెఱవె
మఱియొక్క వానరేశ్వరుని కంఠరవంబు భేరీవినిస్వానభోరమయ్యె
నింకొక్కవానరు హుంకార గర్వంబు ఢక్కా ప్రతాడన స్పక్కమయ్యె

గీ. జయ! మహావీర! శ్రీరామ! జయ యటంచు
జయ! మహాస్వామి! లక్ష్మణ! జయ యటంచు
జయ కపీశ్వర! సుగ్రీవ జయ యటంచు
కలితకపివీర రావసంకులము లగుచు. 201

వ. అంత మహాసర్వసేనాధిపతియైన శ్రీరామచంద్రుని యాజ్ఞగా శతసహస్రవానర సేనా సమన్వితుండయిన నీలుండు మార్గవర్యక్షేక్షకుండుగా గజగవయగవాక్షులు దక్షిణపార్శ్వరక్షకులుగా గంధమాదనుండు సవ్యపార్శ్వరక్షకుండుగా జాంబవత్సుషేణులు సేనాకుక్షిరక్షకులుగా హనూమదంగద భుజస్కంధారూఢులై శ్రీరాములక్ష్మణులు సుగ్రీవసేవితులై నడువ దశకోటి వారవీర నాథుండు శతవలి సర్వసేనాధక్షావిధానచణుండును కోటిశతపరివారుండు కేసరియుఁ బనసగజార్క్ష తిబలులు తత్పార్శ్వరక్షణకుఁగా జాంబవత్సుషేణులు సుగ్రీవుని ముందుంచికొని సేనాజఘన భాగంబు రక్షించుచుండ దరీముఖ ప్రజంఘ రంభ రభసులు సర్వ చమూ గమయితలుగా శ్రీరామచంద్ర సేనాసాగరంబు దక్షిణ దిశాసాగరా భిముఖంబుగా నడువ నడువ మార్గంబున సహ్య పర్వతంబు తగిలిన.

ఉ. వానర వాహినీ నినదవల్గుతరంగ విమూర్ణయద్ధరీ
స్థానముగాఁగఁ దద్గతనదర్ప విభుగ్న ఫలావనీజ చూ
డానతిగాఁగఁ దద్గమనడంబర చిత్రితహాస ఫేన లు
క్సానువుగాఁగఁ సహ్యగిరి సైన్యము ముందర సాగిలంబడెన్. 203

క. ఇటు దక్షిణాద్రి గాలుల కటు సేనాసాగరాగతానిలములు తొ
ల్తటివలెఁ దూలక గిరి మిక్కుటముగఁ దా నిల్వఁ ద్రొక్కుకొనెఁ బుణ్యమతిన్.

ఆ. అంతఁ దిరుగుచున్న యచటి వానరరాజి చేత సహ్యగిరి విశిష్టమూర్తి
కానిపించె రాళ్ళు క్ష్మాజములో చేతనత్వంబు గనిన పర్వతంబువోలె. 205

చ. చివురులుకూడ భోజనముచేసెడు నక్కపిసేన యొక్కటుం
గవిసిన చిట్టు సహ్యగిరిగాన మఱిన్ నరిపోయెఁ గాని వే
ఱవుగిరి యెంతక్ష్మాజములైన నసహ్యతతాల్పకున్నె తా
మవుర క్షమాధరంబు లనినంతన నన్నియు నౌనె ధాత్రిలో. 206

మ. ఒక పుణ్యంబున సహ్యవర్యతముపై నుల్లోల సౌఖ్యానిల
ప్రకరం బుత్తరదిక్ప్రయాతమయి వీవంగా గగుర్పాటు పో
లికయై వానరసేన కన్పడియె నోలిం దత్ప్రభాజాలవీ
చికతై బంగరు కొండవోలెఁ గనిపించెన్ దేవతావాసమై. 207

క. ఇరుదెసలం దేగెడు వానరసేనాదళవశంబునన్ స్వామి కృపా
ధురమున నొక్కలు మొలచెనొ మఱియును గిరిపతికి నన్నమాదిరి పాలిచెన్.

చ. నలువుగ నద్దికొండ యను నామము మిక్కిలిదాల్చెఁబో విశా
ఖలవలె రామలక్ష్మణులు కన్పడఁ దక్కినతారకావళుల్
బలెఁ గపిరాజు తోవఁగ బలంబున దైత్యచయంబు మృత్యు వ
ల్లల నికటస్థలంబునకు లాగుచుమండినయట్లు తోఁచుచున్. 209

గీ. కపిచయము వీడిపోవఁగా క్ష్మాధరుండు
తాను తా నన్న యట్టు లున్నానొ లేదొ
నాఁడు మున్నున్నయట్టు లున్నానొ లేదొ
యనుచుఁ దనుగాన మెయిఁ జూచికొనఁదొడంగు. 210

ఆ. ఎవరివలనఁ గష్టనివహంబు లనుభూత మగునొ వారి విరహ మనుభవించు
బంధుజనము సహ్యపర్వతరాజున కట్టిదైన దొలసెఁ జుట్టరికము. 211

చ. మతిఁ గులకాంతలున్ శిశుసమాజముకంటెను వేసినన్నిధి
స్థితియు సుఖానుభూతిపరిధిం గలిగించునొ వానినన్నిధి
స్థితి కలుగంగ భార్యలను జెందిన యూహలుకల్గఁజేయు నం
చిత శశిరావిలాళి దయచేసెను వానరసేనకుం బయిన్. 212

మ. వకుళస్ఫూర్జక నాగవృక్షములపై పైఁ గేతకీ సింధువా
రక వాసంతులపై మధూకధవ చూర్ణాంకోల హింతాల నీ
వక చూతార్జున కోవిదారముల పైపైనుండి మందానిల
ప్రకరంబుల్ చనుదెంచి వానరచమూప్రాణంబులం దాడుచున్.

మ. ఒక దూరంబున జిన్ని వల్వలములం దుయ్యేలగా నూఁగు హం
స కదంబంబులు పిల్చినట్లు వినిపించన్ గాలిలో నీలలై
సుకపిశ్రేష్ఠులు బిగ్గవట్టికొని రాశుప్రోత్థవాంఛా తరం
గకముల్ శ్రీరఘురామచంద్ర- ముఖలగ్న ప్రాణనేత్రాంశులై. 214

మ. గలితానేక సమాప్తబంధములుగా గంధద్రుమస్కంధరా
జుల నావృత్తశరీరముల్ భుజగరాజుల్ వీడిపో వానరేం
ద్రులు తద్భూరిభుజంగకంధరములందు న్నొక్కి ప్రమందించి రం
గల దంష్ట్రావిషవహ్నికల్ మిడుగురుల్గా గాననాంధ్యమ్మునన్. 215

క. అయ్యో! భుజంగరాజులు వెయ్యేండ్లులుగాఁగ బట్టు వదలక గాముల్
దయ్యంబులయిన శిరములు ప్రయ్యలుగాఁ జదిపినారు వానరసేనల్. 216

వ. అట్లు భగ్నవకుళ తిలక చూతాశోక సింధువార కరవీర తినిశంబు, దీర్ణాకోల కరంజ వృక్ష న్యగ్రోధ తిందుక జంబు కామలక సీవంబు, నవకీర్ణ రమ్యప్రస్తర వాయువేగ ప్రచలితకాననద్రుమంబు, విఘట్టిత ధాతుప్రవృతరేణు సంభార

మయిన మలయంబునందు సర్వగోలాంగూల సైన్యంబు యథేచ్ఛావిహారణంబు
సేయ శ్రీరామచంద్రుండు మహేంద్రగిరి శిఖరంబెక్కి. 216

భుజంగవిజృంభిత.

పాతాళాయాతాహిశ్రేణీ బహుళ కుటిలగమనవిభావనాద్భుత మాలికా
నీతాస్పీతప్రౌఢశ్లేషానితర జలచరనిచయ నీలవర్ణ సితచ్ఛవిన్
స్రోతోవ్రాతవ్యాకీర్ణాంబు క్షుభితచల సితకిసలపోమవల్క తరూజ్జ్వలున్
ద్రేతాధూతక్రీడా ధూమాతిపథచలిత సురగణ దివ్యభూషసముజ్జ్వలున్.

అష్టమూర్తి.

నాకస్పృగ్ధృతి నేగున్ నతమహోసార మాఁగున్ నగమహోకృతిజోగున్
బాకారివ్రముఖసారవ్రణతి గంభీర రేఖా వ్రవిమలాద్భుతతేజఃప్రాకారాంతర నిగూఢ వ్రచలనాభోగ ధర్మ వ్రసరణాంచితమూర్తిన్
లోకాలోక కుధరాంభోలులిత వర్యాయమూర్తిన్ లుఠనమంథరమూర్తిన్. 219

వరాహము.

దిక్సీమాంత క్రమిత ధిమిత ధిమక ధిమక వటుతరమృదంగోద్యత్
వ్రక్వంరావముల నటన చతురశఫరశకుని నిచయకృత సాహాయ్యున్
వ్రాక్స్పష్టిన్ వెలుచు జలజభవకృత నుతిభరిత వవన ఘటనానేహాన్
వ్రుక్వందీపిత మహితచరు నిహితనుత రుచిర మహిమహోధ్యాయున్. 220

వ్రగ్ధర.

సంత్రస్తవ్రాణిలోకజ్వలిత వలమహోచండు మైనాకభూభృత్
సంత్రాణోపేత కార్యచ్ఛదన వదనవిచ్ఛాయ గంభీరభావున్
సంత్రైవిద్యవ్రశస్త క్షతిరహిత సమజ్యామహోధ్యేతృసామర్
జ్మంత్రాయాత వ్రకీర్ణోన్మధురరవ మహామండలీభూతరావున్.

వ. అంత నమ్మహోదక్షిణపాథోనిధిస్థామి నాలోకించి శ్రీరామచంద్రుండు. 222

గీ. చిక్కెనన్నట్టి శత్రువుఁజేయి చాంచి యందుకొనఁబోవు నంతలో నందనట్టి
యెడము దీపించినట్లుగా నెడఁదలోనఁ దన్నిమేషానుయాత తంద్రాళుతఁగని. 223

క. తో నున్న యంగదుం గని యీ నీరధి చూచినావె యింద్రవిరోధిన్
మైనాకు దాచినాఁడన వానత మస్తకముగాఁగ నంగదుఁడనియెన్. 224

గీ. స్వామి! రాఘవకుల తురాసాహ! హనుమ సంతరణవేళ మైనాకు సఖ్య మింత
సంతరించెనుజుమి తురాసాహాఁ డనినఁ బ్రభువు వ్రక్కన సుగ్రీవు వంకఁగాంచి.

క. విడియింపుము సేనల నీ జడనిధి వేలావనాంత సైకతసీమన్
మడియింపుము తప్పించుక విడిపోవఁగ నెంచు నే కపింగాని మఱిన్. 226

ఎ. ఈ వేలావనులు సఫల కదళీనారికేళములు గుల్మములు ఖాదనయోగ్యస్వల్పాక్ష
తిమత్వలాభిరామములు రేగువండ్లు చిన్నరేగువండ్లు మొదలుగాంగలవి మంచినీ
టిదొరువులు తీయించి సేనకందఱకు వనులలో స్వేచ్ఛావిహారము కలిగించునది
యని చెప్పి యందఱుఁబంపించి తమ్మునితో నేకాంతంబుండి యిట్లనియె. 227

చ. విదితముకాక చిత్రమనిపించుచు నున్నది నాకు, నీవు మీ
వదినె వదంబులే యెఱుఁగువాఁడవు నీకు నెఱుంగరాదు, నా
సదమలశీల నేత్రజలజాతము ళందునఁ జూచినట్టి లు
న్నదినుమి యీ వయోనిధి గనన్ బరిసీల గభీరరేఖయై. 228

శా. అన్నా మైథిలు లాడబిడ్డలకు వేదాంతార్థ సంభార భా
వోన్నత్యంబు జితించి రక్తమున నేత్రాబ్జంబులట్లుండునా
యెన్నండైనఁ ద్వదూర్మిళానయన సాహిత్యంబులో లోఁతులం
గన్నావా! యొక యుర్విజాత కనులే కంధిప్రభావంబులా. 229

ఆ. కంధి వెనుక సీత కన్నులలోని నన్ గొలుచు క్రొత్తవలపు కొలంత కలదు
నడుమ నిలిచి నన్ను జడధి ప్రతారించు సీత కన్నుదోయి చెందఁగలనొ. 230

శా. మత్సేవామతి నీవు భార్యను దలంపంబోవు నేనైనఁ గ్ర
వ్యాత్సంహారమతిన్ దదర్థమయి నిల్వంబోదు నా బుద్ధి యీ
మత్సాహార్దము నెల్ల గుత్తగొనెఁబో క్ష్మాజాత నా బుద్ధి దీ
ర్ఘత్సాంద్రదృష్టిక మేమి మేల్భవదుదర్కంబే ప్రశస్తంబగున్. 231

క. ఇది నా కెప్పుడుఁ దెలియును మదవతి నా ప్రాణచయము మద్దేహము నా
యెద మేధ బుద్ధి సర్వము నిది యెఱిఁగిన దనుఱుఁ డెంతయే నొనరించెన్.

చ. మలయము మీఁదనుండి కసుమాలవుగాలులు వచ్చి గుండెలో
వలఁగలగుండు పెట్టునను వల్కునఁ గ్రొత్తదనంబు లేద యీ
జలనిధి కేమివచ్చినది సన్ననినాలులలోని లోపాల్
మలయజశక్తి తాల్చుననుమాటకు నేమియనన్ వలెన్ మఱిన్. 233

చ. సలలిత ధారుణీ గగన సాగరముల్ మన ప్రేమముందటన్
నిలువ వటంచుఁ జెప్పెడిది నీరజలోచన చూచుచుండగా
నిలువఁగఁజాలె ధారుణియు నీరధి యిప్పుడు చాలెఁ జోటు జో
లెలుగల యాకసంబు మిగిలెన్ మఱి యిద్ది దశాంగుళంబుగన్. 234

ఉ. ధారుణికన్యతోఁ గలసి తాఁ దొలిసారిగ రామచంద్రుఁడీ
వారిధి గాంచియుండినను వాని సుఖం బది యెట్టులుండునో
యౌర! పయోధి యై నడుమ నడ్డమువచ్చెను నాకు సీతకున్
వారధి మాకుఁ జూపులకు వంతెనకట్టిన దుబ్బి వచ్చుచున్. 235

మధ్యాక్కర.

మీ యన్నవదినెల ప్రేమ మృదునవామేయరహస్య
మో యన్న యీ విరహోర్తి నొదిగియు న్న నానోట
నీ యెఱుంగనియట్టి దున్నె నిర్వ్యాజనిర్మల భక్తి
మాయురే సృష్టి మర్మంబు మన్నించు మతితోడ నీవు. 236

మ. ఒక యేఁడాది గతించె నీవఱకు నోహోదైత్యనాథుండు జా
నకిఁ గొంపోయి మఱీంతకున్ బ్రతికి యున్నాడం గదా నేను జా
నకినింబాసి నిమేషమున్ బ్రదుక నన్నట్లప్ప్ర డా యెల్లవా
రికి దీపింపఁగఁ జేయు నా చరితమే రీఢా ప్రమాణం బగున్. 237

క.ఒకవేళ దానవుడు జానకి బెడపావంగ బ్రతుకునా యితడం చూ
హాకలిమి నటుచేసినచో నకటా! యాతనికి నెంత నన్యాయమగున్.

మ. నిన్నుంబాసి నిమేషమున్ బ్రదుకనే నీరేజపత్రేక్షణా
యన్నా నెన్ని సుఖాత్తవేళలను మోహావేశ సంభారరే
ఖొన్నత్యంబు వహించి లెక్కయిడు మయ్యా! యానిమేషంబు లే
మన్నన్ జీవుండు తన్నిమేష పరమార్థానీత మోహోద్ధియో. 239

గీ. చిత్తమున నాకు నిజముగా సీతమీఁదఁ బ్రేమ యున్నదాయని యనిపించుచుండె
లేనిచో నింతదవ్వు తూలించినాఁడ వాలియనుజుని సుగ్రీవుఁ బరమసఖుని. 240

శా. అన్నా! యింతపయోధి యీ కుధర మీ యాకాశ మీగాలు లా
సన్నాగ్నేయ శిఖాకలాపములు నీ సంధ్యా పయోదంబులున్
నన్నున్ నన్నును గాక యుండగఁ గలతంబెట్టు నా యూహలో
కన్నన్ మిక్కిలి సీతపై వలపు నుద్దాటించుఁ జిత్రంబుగా. 241

ఉ. ఎప్పుడు మేను తాల్చితివొ యీ తనుసంగత లక్షణంబులుం
దప్పవు, సీత యీ జలధి తత్తటవర్తిని యంచు వార్తనుం
జెప్పెను సూనృతోక్తి కపిశేఖరు ఁ డింతటిదవ్వుఁ గాంచఁగా
నప్పతి దాఁటుగాఁ దనువు నక్షులు చాలవు హీనశక్తులై. 242

మ. రమణీ దుఃఖ సమాత్తమీ విరహ మారంభించెనా! నాఁటికిన్
శ్రమణీ సాధు సమాగంబునను నా స్వాంతంబునం దగ్గి శాం
తముగా నాఁటికి నేఁటికీ యనల మన్నా! యున్నదున్నట్లె యు
గ్రముగా నున్నది సుంత పొన్గువడ దారంభచ్ఛటాత్రవ్రై. 243

చ. దళముగ గుండె వ్యాజరహితంబగు ప్రేమము కోరుచుండు, ని
శ్చలమతి సీతయున్ శ్రమణి సాగెద రా గతి, సూర్యసూతితోఁ
జెలిమి ప్రయోజనంబు మఱి చెందినదై యొక యచ్ఛపుందనం
బొలయదు, శాంతితేదు హృదయోగ్రవియోగ నవాగ్నిదీప్తికిన్. 244

శా. ఈ కంధిం దరియించు చెవ్వు దనుజుం డేపాటివాఁడో మఱిన్
నాకోదండమునందు నెంతవఱు కున్నాఁడో మఱేఁకెన్ని నా
ళ్ళో కాంతా విరహంబు తట్టుకొనలే కున్నానయా! శాంతి రే
ఖాకారంబుగ నైనఁ గల్గనియెడం గాలూఁదలే నన్నటుల్. 245

క. దగ్గరలో నున్నవి యీ యగ్గి యువశమించు దినములన్న కొలందిన్
బగ్గెకొలంది లోలోవల భగ్గని యనిపించు శక్తిపర్యాప్తముగన్. 246

మ. మఱియుం జూడుము లక్ష్మణా! మదవతీమద్విప్రయోగవ్యధా
భర మెన్నన్ శ్రమణీ సమాగమముచే బాధావనోదంబుగాఁ
బరఁగెన్ దానికి దీని కేమియగు సంబంధంబు భూమీసుతా
విరహంబందుచు దాని తత్త్వమును సేవింతున్ విచిత్రంబుగన్. 247

ఉ. జాడలఁబట్టి వారినిధి సంతరణంబును గూర్చి నేను నీ
తోడ వచించుచుంటి నని దూరమునం గవు లెంచుచుండ్రు రా
పాడిన గుండె వారినిధి పట్టదు నాకు, ధరాకుమారికా
క్రీడల నెంచుచుం బలవరించుచు నుంటిని నిష్క్రియుండనై. 248

ఆ. భూమి పట్టరాని యీ మహావానర సేన వార్ధి దాఁటు చింతలేక రామ
చంద్రుఁడొకఁడు భూమీసుతా విప్రయోగవార్ధియందు జోగుచుండె. 249

సీ. మన మిద్దరము నిందు మాటాడుచుండంగ నెంతసేపైనదో యెఱుంగుదటవె
చెట్లయాకులలోని చిన్ని సందులనుండి యెల్లడఁ బడు నిందు నెండపొరలు
నందులో నొండు నీదైన శీర్షంబున వ్రాలుచున్నట్టిది వల్లభముగ
దిగిక్రమమ్ముగఁబాదయుగముమధ్యమ్మునఁబడియున్నయది కాంతిచెడియయివుడు
గీ. కంధిదాటు ప్రయత్నంబు కలిమి మనము కానిపింపఁగవలయు నీ కపివరులకుఁ
గడఁగి శాత్రవ దళనంబు కలిమి మనము కానిపింపఁగవలయు నీ కపివరులకు.

క. ఈ గుండెలోని యలమట సాగుదలకుఁ గొంతయైన శాంతి ఘటిల్లన్
సాగర సంతరణ విధా నాగూమతి నౌదుఁ గపిచయాభీష్టముగన్. 251

వ. అనునంతలో సుగ్రీవాంగద శరభమైంద జాంబవద్ధనూమంతులు తీవ్రరాజకార్య
ముఖులు వచ్చి వినయావనతులై యొదిఁగి నిలువ సుగ్రీవుం డిట్లనియె. 252

సీ. దైత్యనాయకునకుఁ దమ్ముఁడం టాతని పేరని చెప్పె విభీషణుండు
నతఁడు విభీషణుం డనుట యథార్థమ్మె యతనిఁ జూచెను లంకయందు హనుమ
యన్నకు నతనికి నవనీసుతన్ వీడు మని యీతఁడును వీడ నని యతండు
వానికి వీనికిఁ బడక యగ్రజుని పరిభావమంది పరిత్యజించి
ఆ. నిను సమాశ్రయింపఁజనుదెంచినా నంచుఁజెప్పుచున్నవాఁడు చేరి యతఁడు
నొక్కరుండు కాడు నున్నారు ముగ్గురు వానిమంత్రులన్న వారుకూడ. 253

చ. అతఁడు విభీషణుండయిన నౌనవు నన్నది చెప్పుచుండె మా
రుతి, మఱి యన్నతోఁ దనవిరోధము నాతఁడు చెప్పుచున్న సం

గతి, యవు గాములుం దెలియగానివి, ముందు సముద్రమంత శ
త్రుత నిడి యింత దగ్గరివిరోధము నమ్ముట యంచుఁ బుట్టదున్.

క. దైతేయ నాథుఁడు కుటిల నీతికళాప్రవణబుద్ధి నిశ్చయముగ నీ
రీతి మన యానుపానులు చేతోగతి తెలియుకొఱకు చేయఁగవచ్చున్. 255

ఉ. అవ్వల గూఢచారుఁ డను టాతఁడు కాకనుబోవవచ్చు నా
మువ్వురి మాటయేమి యట మువ్వురిలో దనుజాభిమాన మే
రవ్వయు నుండ దంచు ననరాదుగదా, తొలుదొల్త నాతఁడే
యివ్విధమైనవాఁడనుచు నెట్లు వినిశ్చయ మాచరింపనౌ. 256

ఉ. నీవఖిలార్థవేదివి మనీషిశిరోమణి వూహాలందు నీ
త్రోవలలోన దోసములు తోఁచవు, సర్వనిరూపకాత్మ మా
ర్గావధిగాఁగ వెల్లవిషయంబులు చూతువు నీవు, నిశ్చితం
బై వెలయింపఁ జేసిన వథాంతరమందున మేము పోవఁగన్. 257

ఆ. మంత్రి యైనవాఁడు మఱియు సేనావతి చెప్పవలయుఁ దనదుచిత్తమేమొ
యిద్దినాకుఁ జూడ నిటునటు సందిగ్ధమైనయట్లు తోఁచు ననియతముగ. 258

మ. మఱి యీ చెట్టున మంచి చెడ్డలను కొమ్మల్ రెంట నేకొమ్మ న
త్వర మాభూషితమో మఱెయ్యది యసత్త్రశ్రీకమో నేర్పక
స్థిరమో బుద్ధి గ్రహింప నొక్కఁడదియున్ వేవ్వేతరం బైనచో
డెఱుపొందఁగానఁ గుజంబె మొట్టమొదటన్ ఛేద్యంబుగా నొప్పదే. 259

చ. మఱియు నసత్తుతో గలసి మానుగ సత్తునుగూడ నాశనం
బొరయునటన్న సత్త్వకలశోంబుధి వీవు, సమస్తసత్త్వమే
యెరవుననైన లో నిమిడి యుండును నీదు మహాశయోధిలో
నరయగ రాజనీతివిషయంబని యిచ్చట నిట్లు చెప్పెదన్. 260

ఆ. అల్పమైన పనికి నధిక ప్రయత్నంబు స్వల్పఫలమునకు నధిక కష్ట
ముభయధా ప్రదూష్య మొప్పఁబోవరు నీతి వేత్తలయినయట్టి విమలమతులు.

ఆ. అంత వారితనయుఁడనె నిట్లు సౌమిత్రి వజ్ర నిలిచి ప్రభునివంకఁ గంచుఁ
ద్రిజగతి విమోహ ధీధిత్యనూనాన్య భక్తపాలన స్వభావమహిత. 261

చ. అరయఁగ నంజనాతనయుఁడాడిన దానినిఁబట్టి యీ నిశా
చరుఁడు విభీషణుండు దనుజప్రభు నం దధిమాన మొప్ప ని
ర్భరమగు నీతివేత్త గుణవంతుఁడు కానఁగ వానిగేహమున్
మఱి ధిషణాపయోధి హనుమంతుఁడు కాల్చనులేదు లంకలో. 262

క. ఒకదానికొకటి పొసఁగనివి కదా దనుజాభిమాన విషయము సాధు
ప్రకృతియుఁ దండ్రి వచించిన ప్రకటంబగు సందియంబు పాయక నిలుచున్.

చ. ఒక విషయం బిటన్ గలద యుగ్రభుజాబలవారిరాశిదై
త్యకులమహేశ్వరుం డితఁడు నద్దియెఱింగిన మాటయైనఁద
ప్పక నిను నాశ్రయించుటకు వచ్చెననవ్ భవదీయ దివ్య సా
యక మహిమం బెఱుంగఁగలయంత వివేకముకల్మి చెప్పెదన్. 265

చ. అతఁ డరుదెంచెఁ జెట్టమతి నందము, మంచితనంబు వానియా
కృతి మతులందు లేనియెడఁ గేవల మంజనసూతి వాని యి
ల్లు తగులఁబెట్ట కేల వదలెన్ వదలెన్ గపి పర్వలోక గీ
ష్పతి, మఱి వాఁడగున్ సుగుణవంతుఁడు కొంతకుఁగాదుకొంతకేన్. 266

ఆ. పరమదనుజుఁ డైనవానిఁగూరిచి నేను చెప్పలేనుగాని శ్రీనిధాన
కొంత మంచి వానిగుండెలో నుండిన నిన్నుఁ జూచి యెట్లు నిలువఁగలడు. 267

క. నీ దర్శనం బొసంగుము పాదులు వెల్లగిలివచ్చు బహుపూర్వ జనుఁ
ప్రాదుర్భూతము సుకృత మ్మాదైత్యేశ్వరుని వదకమంతయుఁ జెడఁగా. 268

చ. అతనిఁ బరీక్షచేయు మతఁడాగనుజాలిన స్వీకరింపు మూ
ర్జితహృదయాంతరాంతర నిషేవిత భావముదాఁక గాంచు నీ
శితతరదృష్టికిన్ నిలువఁ జేష్టలలో వివరీతలక్షణం
బతుకకయున్న మాటలు యథార్థపథంబున సంచరించినన్. 269

మ. తన కాంతామణి రాజనీతిధిషణాతాత్పర్యమున్ లేద యుం
డిననున్ సాగద చండశాసనుఁడు వానిం జెప్ప వీ లున్నదా!
తనవుత్తుఁడును లోకమోహన కళాతాత్పర్యనిష్ణాత యం
చును నీ మోమునుగాంచుచున్ మరలు కొంచున్ రాఁడముమ్మాటికిన్. 270

గీ. పేర్చి యీ హేతువులుగ విభీషణుండు దనుజరాజ్యంబునకు సమస్తప్రభుండు
ఎటు తిరిగి యున్ననున్ గుండె కెదురుపోవు నీశరంబులు లంక మండించుగాక.

మ. తనతో నుండిన మువ్వురం దెవఁడొ యీ దైత్యేశుభావంబు వూ
నినవాఁ డుండఁగవచ్చు నన్నయెడలన్ నీ వెంట నున్నాము మే
మును మాలోనొకనిన్ వచింపఁదగు నామోసంబు నూహింతుమం
చును నాథుండవువాని యూహఁబడినెంచున్ సేవకుండెవ్వడున్.

వ. అనినంత సుగ్రీవ హనూమంతు లిద్దఱును దెలియరాని ప్రక్క చూపుల నవి
స్పష్ట మందహాసాంకురితాననులైయుండ శరభుండిట్లనియె. 273

ఉ. రాజితబుద్ధియైన యువరాజు వచించినదెల్ల యుక్తమై
రాజిలు, న విభీషణుని రావణు మువ్వురి వేఱు వేఱుగా
గోజి యథార్థమున్ దెలిసికో నగు, మంచి గ్రహించి సేవ్యతా
భాజనమున్ గ్రహించుకొను పాడియె పాడి జగంబునంతటన్.

మ. అనినన్ మైందుండు స్వామితో ననియె నయ్యా! దేహసంస్థాన ద
ర్శనమాత్రంబున భావవిక్రియలు సర్వంబున్ పరిజ్ఞాతమై
చను నీకున్ ధరసర్వజీవులయెడన్ సాధ్యం బసాధ్యం బటం
చును నీ కొక్కటి లేదు సర్వవిషయాశుప్రజ్ఞా ధీవృత్తివై. 275

ఆ. అతఁడు యోగ్యుఁడయిన నన్మద్వ్యవోవృత్తి ధర్మపథమునందుఁ దప్పినట్లు
అతఁడయోగ్యుఁడయిన నఖిలభావరహస్యమతివి నీవుగాఁ బ్రమాణ మచట. 276

వ. అనిన జాంబవంతుం డిట్లనియె. 277

ఉ. తాను విభీషణుండ నని దానవుఁ డాడెన యౌనొ కాదొ వాఁ
డౌనని చెప్పగల్గినది యంజనినూనుఁడు మొన్నలంకలో
వానిని జూచే గావునని వానినిఁ జూచినయప్పు డిట్టి వాఁ
డౌ నని యేదొ యొక్కపొడ యాతఁడుగాంచిన నిర్ణయంబగున్. 278

శా. బంధుప్రీతి కులాభిమానములు జీవప్రత్ననిర్మిత్యురీ
బంధమ్ముల్ తొలిధర్మ సంశ్లథ విధా బాంధుర్య రేఖామహో
కంధుల్ దానిని దాఁటి యెవ్వఁడు నినుం గాకుత్సునిం జేరు మో
హాంధుం డంచును గాకఁ జూడవలె దైత్యశ్రేష్ఠుడౌనీతనిన్. 279

ఉ. ఆప త్యజించి యొక్కరుఁడు నాత్మజనంబుల యందు గోవరే
ఖా సముపేతబుద్ధిని నొకండును గేహము వీడివచ్చు స
న్న్యాసిగఁ గోవకారణమునన్ మఱి యీతని కంతవెట్ట యే
లా సముపేత మైనదియె యద్ది యెఱింగిన నిశ్చయంబగున్. 280

ఉ. అంతరమందు గూఢముగనై సఖులొక్క ప్రయోజనంబుచే
నెంత విరోధమైన వెలయింపఁగఁ జేయగవచ్చు బైకి న
య్యాంతర మూర్జితం బభినయంబున గోపనసేయవచ్చుఁ గా
లాంతరమందుఁగాని తెలియంబడ దొక్కొకనీతి సేఁతలో. 281

చ. ఒక బహుసూక్ష్మభావ మిట నున్నది పెద్ద వరాక్రమాభిమా
నికిని మరింతయౌ కుటిలనీతికిఁ బొంతన లే దితండు దై
త్యకులవిధాత రావణుఁడు తా నయి బిట్టుపరాక్రమాభిమా
ని, కుటిలయుద్ధనీతిని గణింపఁడు శౌర్యపథాగ్రయాయియై. 282

గీ. నా, హనూమంతుఁ డిట్లనె నన్నుఁగాంచి లంకలో ధాత్రితనయ శీలంబుఁగాంచి
రాముఁడెవ్వఁడొ నేరగారాని వాని కన్న నవివేకి యుండఁగాఁగలఁడె ధాత్రి. 283

గీ. శివధనుస్సు నడుమఁ జించ భార్గవరాము వంచ సింధ్రసుతుని త్రుంచ రాము
నెఱుఁగరానియెవఁడొయెవ్వాఁడొ యెఱిఁగినయతఁడు దైత్యరాజునమజుఁ డితఁడు.

గీ. అతని గేహమ్ము వేనమ్ము నతని మొగము శాంతభావ నిధానముల్ జనకజాత
కాదనుచుఁజెప్ప నివ్వఱుకాదు తొలుతనుండి యీతఁడు చెప్పఁచుండె నచట.

ఉ. ఇచ్చిన నిచ్చెదున్ శరణ మిచ్చిన నీయక యున్న మింటిలోఁ
జొచ్చునొ వార్ధిలోవలను జొచ్చునొ యంతటి సన్నిధానమున్
వచ్చిన స్వామికిన్ దెలియఁబట్టక యూరక దానవాళితోఁ
జిచ్చుట యేలనం చిటకు సాగె విభీషణుఁడంచు నెంచెదన్. 286

వ. అంత సుగ్రీవుండు మరల నిట్లనియె. 287

గీ. మనకు రివురాజయొక్కమర్మములుతెలియనెంతగానుండు వారికినంతయుండు
నొగ్గియుద్ధమ్ముముందుకూర్చున్నయపుడు వేగిరంపాటుకలిమిమున్ దూగరాదు.

గీ. అతఁడు మన పక్ష మను నిర్ణయంబు గని సపత్నులరహస్య మెఱుఁగ నౌ వానివలన
నింకఁ గనిపించినాఁడంచు నెల్లవాని నమ్ము టస్మద్రహస్యమ్ము నమ్ముకొనుట.289

ఉ. అంతగ రామచంద్ర శరణాగతిమైఁ జనుదేర నెంచుచో
నింతయుఁ గాలమాగవలె నేటికి? మిన్నున నేగుదేరఁగాఁ
బ్రాంత పయోధియై యువరిభాగ వియత్తు సఖంబు శత్రువున్
బ్రాంతముకానిదై విపినభాగ వియత్తునుగాక యుండునా! 290

ఉ. తక్కినవారి నెప్పగిది దానవుఁ డంపును వారిలోవలన్
మిక్కిలి మంచివాఁడనుచు మీరనుకోఁదగినట్టివానినే
యిక్కడి కంపు, నంపె, మఱి యిక్కడి మీరటులే తలంపఁగా
జిక్కనివానినీతి తుది చెందినదాఁక నెఱుంగరానిదై. 291

క. త్రాడో పామో తెలియక
త్రాడేయని చేతితోడఁ దాఁకినఁ బామే
వాఁడైన నేమి యగు మఱి
ద్రాడైనను మంచిదేకదా యుభయమునన్. 292

వ. కజ్జతో నొక్కదెబ్బ కొట్టినఁ బామైన జచ్చును త్రాడైన స్వీకరింపవచ్చునన శ్రీరామచంద్రుండు. 293

క. మీరొక్క రొకరు బుద్ధి స్వారాజ గురుల్ మఱేను వానిఁ గనిన నౌ
గా రక్షఁపతి యనుజుని మీ రాడినదాని నేది మేలో తెలియన్. 294

వ. అనిన శరభమైందులేగి విభీషణునితోఁ దిరిగిరా. 295

సీ. హారకిరీట కేయూరాది మణిభూషణాసీతకాంతుల మేని వానిఁ
బదివదుల్ తెలినీటి పడియల కాంతుల కనుల జగాజిగుల్ కలుగువాని
మేరుభూమిధర శృంగార సామ్రాజ్యల కాంతిమ దంసభాగంబువాని
అలవాటులేని కన్నులలోని వెలుఁగులు వెలికిని బ్రభువుపై వెలుచువాని
ఆ. దనుజదేహ సహజ దంష్ట్రాయుగంబును నాననమున కందమైనవాని
నొడలి పొందికకును యోగ్యమౌ నుడుపులందంబు నినుమడింపఁదాల్చువాని.

సీ. దివిజ భాగీరథీ భువననంతరణవేళా గుహోక్షులలోని మ్లానకాంతి
కనదుపానద్యుగీ కరసంగ్రహణకాల భరతుకన్నులలోని ప్రన్న వెలుఁగు

సుగ్రీవ దౌత్య భానురచారితార్థ్యవే ఖాంజనాసుత పిశంగాక్షిదీప్తి
యానీతనవఫలాభ్యవహార చలదనేహస్సాధుశ్రమణీ దృశాంతరేఖ
గీ. ఉరక జానకి చూచుచు నున్నయట్టి కనులలోని ప్రశాంత రేఖా నిరూఢి
సాధుసమ్మిశ్రణాచ్చ సమాధిపోలెఁ బెనచుకొనుచున్న కన్నులతనుకువాని. 297

సీ. భోగిభోగచ్ఛటా స్ఫురిత జిహ్వించలా లోలలీలా సమాలోకనమ్ము
తతచర్మభస్త్రిసంగత దీప్తనందకత్సరుపార్శ్వగత మణి స్తంభ దీప్తి
బ్రాహ్మీముహూర్త సంప్రాప్త ప్రాచీదిశానూరు బాహాగ్రప్రసారకాంతి
మధువైరికంఠ నిర్మాల్యభూత ద్వారమండలీధృత వనీమాల వెలుఁగు
గీ. వలచు బహుజన్మగత వైష్ణవప్రవత్తి కృతపతాకాభిరామ రేఖికలతోడి
బోర్లగిలఁబడు చిఱు గవ్వవోలె లలిత లలితమర్యాదమైన ఫాలంబువాని. 298

సీ. సహజవినమ్రతా విహరణ స్ఫూర్తిగా నంసభాగమున నల్లంత వంపు
నేత్రార్ధ మీలన నిభృతలక్షణముగాఁ బక్ష్మలంబున సుతపాటు కండ
సాధు ప్రశాంత లక్షణముగాఁ గ్రిందికి మలఁచిన మీసల పలుచఁదనము
పుస్తీలు జులపాలు భూషణాధిక్యాభిలాష నేరని సౌమ్యలక్షణంబు
గీ. కనినయంతన సాధు వంచు ననిపించు నొక విలక్షణమైన యాంగిక చలనము
చల్లఁబడ నేత్రములు దిదృక్షన్ ఘటించు వినయమాకారమూనినతనువువాని.

చ. తన హృదయాంతరస్థమగు ధారుణీదేవి సుతావియోగ వ
హ్నినవశిఖా ప్రదీప్తి తన నేత్రసరోజ మనోజ్ఞకాంతిచేఁ
బొనుఁగు పడంగఁ జేయుగతిఁ బొల్చినవానిఁ దలంచినంతనే
యొనరుగఁ బ్రాణమే నడుగకుండగ నిచ్చున యన్న యాతనిన్. 300

వ. నయన ప్రభాతాంబుజ హృదయ మధువనీ తర్పణాభిరామంబుగ శ్రీరామ చంద్రుండుగాంచి జానకిం దొంగిలినవానినేమి వీని నవమానించిన వానినైన సకుటుంబంబుగా నశింపఁజేయుదునన్న యూహకలవాఁడైనట్లు సర్వజగదను గ్రహభావంబు నేత్రాంతరంబున దీపింప విభీషణుండు ప్రథమదర్శన సమకాలో ద్భూత విస్మయభావం బువశమించిన యనంతరం బిట్లు భావించె. 301

క. కరచరణాద్యవయవ విస్ఫురణం బీదృశముగాఁగఁ బొల్చునె ధాత్రిన్
పురుషాకృతి యీదృశ సుందరభావం బింత దవ్వుదాల్చునె ధాత్రిన్. 302

గీ. ఊహలోనున్న సౌందర్యమొదిగి మానుషంబు నీ రూప మగుట యాశ్చర్యకరము
ఊహలో నింత సౌందర్య మొదుగునొక్కొ యిది వివర్తవథంబున నెనఁగవలయు.

మ. అటులయ్యున్ హృదయంబు లాగెడిని మోహోవర్త మాహోవరి
స్ఫుటవృత్తిన్ కనుగోని యప్పుడు గుణాంభోరాశి బాధావగా
నటనాంభఃపరివూర మే పగిదిఁగన్న క్షక్షిశక్తిన్ సుదు
ర్ఘట సౌందర్యము లాగుచున్నది మనఃప్రత్యక్ష మార్గంబులన్.

సీ. మునిచాన రాతిరూవును బాయఁజేసిన యమృతపాదము కవటాకు దనము
ఒమదగ్ని కొడుకును చరణ విఘాతమ్ము చేతు నన్న కురువు చిక్కఁదనము
తిగకంటివాని విల్తిగిచి మిన్నెగచు ద్రోర్లతికదొ వ్రూలపొట్లముల తనము
నెలఁతుక యడవిలోనికి వత్తు నన్న నంగీకరించు మతి నాజూకు తనము

గీ. ఎట్టులెట్లుండు నని మది నెంచినానొ యట్టులట్లున్న యవికదా యంతకంటె
మెట్లు మెఱ్ఱైనయట్లుగా మింటిలోనఁ గట్లు గట్లుగదోఁచు మైకాంతి జిగులు.

మ. అది దైత్యుం డొకఁ డింత భక్తుఁడగునే యంచున్ విచారించునా
పద నాపాలికి లేకయుండఁ దొలుతం బ్రహ్లోదు డేపారెఁబో
మది నన్నున్ సుకుమార భావముననే మన్నించుఁబో స్వామి క
న్నుదలన్ బించెముపివ్వ క్రొన్నెమలి చిందుల్ గాఁగభావించెదన్.

వ. అంత శ్రీరామచంద్ర విభీషణ పరవ్వరావలోకనా నిమేషంబు లనిమేషతం గనుచున్న కపీరులందు హనుమ విభీషణుం గాంచి యయ్యా! శ్రీరామచం ద్రుని కేదొ చెప్పికొందునంటి వననతండు పులకితశరీరుండై శ్రీరామచంద్రుని పాదములకు నమస్కరించి. 307

మధ్యాక్కఱ.

అవధారు! శ్రీరామచంద్ర! యసురరాజైన మా యన్న
యవమానవఱచి న న్నంపె! అచటు నీ కం తిష్టమైన
తవిలి యాతనితోఁడ జావు తరలిపో! దనుజావశదుఁడ
యవుర! నీ మోము చూపకుమురా! యిట నంచును దనకు. 308

క. నిను శరణు పొందుచుంటిని గొనకొని నను నమ్ము చారికుఁడ గాను ప్రభూ!
నను స్వీకరింపు దయ నంచును గపితతి మోములందుఁ జూచుచు నిలువన్.

క. ఆ చూచు నతనిఁ గపితతి ప్రాచీనుని సఖునిఁబోలెఁ బరిక్షీంపన్
శ్రీ చారు లోచనుఁడు వతి ప్రాచీనామరుని సమభిభాషించె నిటుల్. 310

వ. నీకు శరణ మిచ్చితిని. నీ యన్నయెవఁడు? వాని బలపరాక్రమము లెట్టివి? సాహాయ్య సంపత్తి యెట్టిది? చెప్పుమనిన విభీషణుండు శ్రీరామచంద్ర! రావ ణుండు సర్వభూతములకు గంధర్వోరగ రాక్షసులకు నవధ్యుండు. వానికంటెఁ జిన్న వాకంటెఁ బెద్దయైన కుంభకర్ణుండు శక్రప్రతిబలుఁడు. వాని సేనావతి ప్రహస్తుఁడు కైలాసమున మాణిభద్రునిఁ బరాజితునిఁ జేసినవాఁడు. దశగ్రీవ పుత్రుం డింద్రజిత్తు సంగ్రామసమయ వ్యూహామం దగ్ని మపాసించి యదృశ్యుండై యవధ్యకవచుండు శస్త్రాస్త్ర వేత్త పొలుచు. మహోదర మహాపార్శ్వకంపనములు లోకపాలకులు సేనావతులు. దశకోటినహస్రులు కామరూపులు రాక్షసులుకలరు. రావణకుంభకర్ణులు బ్రహ్మచేతఁ జావులేకుండవరము పొందినవారనిన శ్రీరామ చంద్రుండు. 311

ఆ. బ్రహ్మవరముమాట బ్రహ్మయే చూచి కోవలయు దీప్త విశిఖ వహ్నియందు
వాని మూర్ధదశక మేను వూర్ణాహుతి వెలుతు నారికేళఫలములట్లు. 312

క. ఆశశితారకముగ నీ వాశర రాజ్యంబు నేలుమా! రామధనుఃశ్రీశిత శరాగ్ని పొగ లంకాశాలల నిత్యవహ్నిగా నెసఁగు ననన్. 313

క. ననురాజద్రోహి నటంచని బంధితుఁగాఁగఁ జేయునందాక మతో
ఁని యచటు బాసి వచ్చితి నిను శరణము పొందుకొఱకు నీరజనయనా! 314

చ. చిలుకకుఁ జెప్పినట్లుగను జెప్పితి నాతఁడు వానివుత్రుఁడో
తలవగ నేనుగాని పినతండ్రిని నాల్కకు వచ్చినట్లుగాఁ
బలికెఁ బిడౌజు నస్త్రవినిబద్ధు విరించివచో విముక్తునిన్
నలువు నహంక్రియా పరవశత్వము నోటికి నుద్ది మాన్పగన్. 315

వ. అనుచున్న విభీషణునిఁ గపివీరులంద ఱట నేమి జరిగిన దేమిజరిగినదని పర్యాయ కృత ప్రశ్న లడుగుచున్న రావణానుజుండు లంకా దహనానంతరమున రావణుండు మంత్రులఁ బిలిచి యుద్ధనీతి విచారించునెడఁ దాను జానకిని వదలు మని చెప్పఁగా రాజు నాఁడు నిరుత్తరుఁడై వెడలిపోయి మరలఁ బెద్దసభచేసినవుడు ప్రహస్తేం ద్రజిత్కుంభకర్ణ నికుంభాదులు స్వాహంకారవచో విడంబనులుగాఁ దాను మరల జానకిని వదులుటయే వారిజీవములు నిలుచు మార్గ మన రావణుం డతని యచ్ఛోటునకుఁ జెందమి బహూక్తుల నువన్యసింపఁదానులేచి వచ్చితి ననుచుండ.

సీ. హాసఫేనముల మత్స్యకులీర మకర సందోహంబు లెగురుచుఁ దొంగిచూడ
నభ్రంకషోత్తరంగాంభశ్చటా పారిషదరాశి యట్టహాసనులు నెఱప
నవనూత్న జలధరానత నీలకాంతి సంహతి రామదేహసామ్యంబు నెఱప
తీవ్రవసమాయాత తీరదేశ తరంగ విధృత పాతములు కవ్వించుచుండ

గీ. జలవిహంగారవంబులు వలుకరింప నెట్లు దాఁటెదవో దాఁటు మిచట నంచు
నతివిభీషణమైన మహోద్ధఁగాంచి స్వామి యీరీతి ననె విభీషణునితోడ.

మ. ఉదధిన్ దాఁటుట యింతనేన యిది యెట్లో చెప్పఁగానీవు చా
లుదువే? యచ్చట బంధులం చనక మాలోఁ జేరి యుద్ధాన వ్రా
లుదువే? వారలు చావ నాకు నిది యేలో నాక యాలంక నే
లుదువే? యన్నిటికంటె వార్ధి యిది మేలో తా ననుల్లంఘ్యమై.

గీ. అన విభీషణుండు నవనీసుతాభర్త మాటలోని హాస్యమంజులతయు
నాంతరమున నున్న యర్థగాఢత్వమ్ము గడుసుఁదనము నెఱుఁగఁగాంచి యవియె.

చ. సగరులు త్రవ్వినట్టి దిది సాగరుఁ డీవునుగూడఁ దత్కులా
నుగముగ జన్మయెత్తితివి నూల్కొని ప్రార్థనముం బొనర్ప నీ
వుగ 'నహి' నాఁగవార్నిధికిఁ బోలదు నీ వడుగంగఁజాలదా!
తెగఁబడి యిచ్చు నెట్టిఁడును దెంపరియై మఱిలోభియైననున్. 320

వ. అనినఁ గపులందఱు నెబాసనిరి. లక్ష్మణుండు చాల బాగుగ నున్న దనియె నంత శ్రీరామచంద్రుఁడు దీక్షాప్రయత్నంబున నుండ రావణునిచేతఁ బంపింపఁబడిన చారికుని శుకుఁడనువానిని వానరసేనావతులు పట్టికొని మర్దింప వాని మొఱ్ఱ శ్రీరామచంద్రుడువిని వారు వానిని ప్రమదింపకుండ వదలిపెట్టించి నియతుఁడై దర్భాస్తరణంబున శయానుండై జలధి రాజుం ప్రార్థించుచుండ. 321

చ. లలిత భుజంగమాభము తలాడగ దక్షిణహస్తమూని వి
హ్వల జగదేక రక్షణసమర్థము సార్థభవత్ప్రపత్తి మ
త్కలిత వివిత్తి వారిజనికాయ వినీల పయోదమాలికా
లలితమనోహరంబును తలాడగ దక్షిణహస్తమూనుచున్. 322

మ. శివకోదండక లస్తకత్రుటన నిస్సీమప్రభావంబు భా
ర్గవ దోరుగ్ర రుజా చికిత్సకము రక్షఃప్రౌఢవక్షఃకవా
ట విభేదాయసతాడనోగ్ర వటుదండం బూష్మభాండమ్ము మా
ఘవతాశ్మవ్రతివీరకాంతి విభవాక్రాం తాఖిలాశాంతమున్. 323

శా. ప్రాలీఢాఖిలసృష్టిబీజము మహాబ్రహ్మాండ సౌధస్థలీ
మూలస్తంభము సర్వలోక జగదంభోరాశి సంశోషణా
భీలోద్యగ్ర మహోనిదానము దిశావేదండ కుంభస్థలీ
కూలాసంస్థితశక్తిభద్రము తవఃకూలంకషస్థానమున్. 324

వ. ఇట్లు త్రిరాత్రోషితంబునేసి లేచి లక్ష్మణుం గాంచి యిట్లనియె.

గీ. ప్రార్థ్యమానుఁడౌ నాతఁడు ప్రార్థితమున నెసఁగునట్టి వేళావేళ లెఱుఁగకున్నఁ
బ్రార్థనముచేసి యేమి లాభంబుగలదు ప్రార్థనానర్హుఁడగునట్టివానివలన. 326

చ. తన స్థితి యెన్న నీ కుల విధాతలు సాగరులెల్లఁ జేసి వె
ట్టినది, భగీరథుం డచటు డింపి సురాపగఁ దెచ్చి నింపి వె
ట్టినయది, జీవనంబు వికటీభవదేతదహంక్రియాకథల్
మనకడఁబుట్టి నిల్పొగడు మాదిరి నున్నది మేనమామతో. 327

క. తన వాఁడని వెఱవాఁడని కనఁడు విరంతాధికార గర్వితమతి ధ
ర్మనితాంతబుద్ధి కాఁడెవ్వనినో దానవుని గొప్పవఱువఁగ జూచున్. 328

ఆ. సామమందె కార్యసాఫల్య మున్నచో నేల చెప్పరుదు మహీయు లింకఁ
దక్కుపాయములను ధాత్రి యసాధువు సాధుజనము నల్పనంఖ్య మిచట. 329

మ. ఎవఁడోయొక్కఁడుసత్త్వమున్ వెలిచి తా నీదౌష్ట్యబాంధుర్యమా
ర్పవలెన్ నాఁబ్రయతించు ముబ్బడిగ నౌరా! సత్త్వనాశంబు, లే
శ విధిన్ దౌష్ట్యము నార్ప, విల్లున నిమేషంబందు రాపిల్లు దౌ
ష్ట్యవిధిన్ గోరునఁ ద్రుంచుదానికిని గొడ్డంటన్ విదారించుచున్.

గీ. మురికిగుంట నొండు వూడ్పగాఁ జక్కెర పోయ నేల పాపమును హరింపఁ
బున్నెమెత్తు కెత్తుపోయుదురా! పంకహరణమునకు వలయు నాతపంబు. 331

మ. సరగన్ రాముఁడు విల్లుగైకొని ధనుష్టంకారమున్ జేయ న
బ్బురమై యారవమెల్ల మింటిదెనకుం బో కంబురాశ్యంతరాం
తర జంతువ్రతతిశ్రవఃపుట విభేద వ్రక్రియల్ సేయ సా
గర వారుగ్ర తరంగముల్ పిహితమై కన్పట్టె యాదస్తతిన్. 332

ఉ. నిర్దయుఁడౌచు రాఘవుఁడు నీరముపై మసలన్ బృషత్కభా
గ్దుర్దశపొంద జంతువులఁ దూల్పఁడు వేఁడిశరాంతవీథిలో
మర్దనచేయఁడంతటన మానవ రుద్రునిఁగాంచి జంతువుల్
కుర్దన రక్షణం బఱి నిగూహన మందెఁ బయోధి వారిలో. 333

ఆ. అంత రామచంద్రుఁడనె ముందు చెప్పక కొట్టినాఁడ టన్న కొఱతలేక
యోయి వార్ధిరాజ! యోయి గర్వోన్నత! రామచంద్రవాగ్నిరాదృతిచణ! 334

శా. నీ గర్భంబున నున్న జంతుతతిచే నీలోని రత్నాళిచే
నీ గాంభీర్యపు హేతువౌ జలముచే నీకింత గర్వంబు నో
యీ గర్వాంధ! యొకొక్కటిన్ క్రమముగా నేతున్ విదారింతు బై
వైఁగా దేనియు నింకఁ జేయుదున చల్పాదింతు వెందాకనో. 335

ఉ. లే దనమర్దుఁడై యడుగ లేదు నినుం గపిసేన మింటిలో
నీఁదగలేదు నీజలము లీఁదనుజాలదు సుంతదారి యీ
వే దయనంచు నేను వెలయించిన ప్రార్థన వమ్ముసేయు చ
ల్పాదితనంబు నీయదియ పైననఁబోకుము తప్ప నాదిగా. 336

శాలూరము.

అంతన్ రఘువరివృద్ధ ధనురుదిత శరనికర సర ధనలవటుతర శిఖా
వ్రాంతంబగుచు జలధి బహులకుహారనివస దసురమకరతతి తతతనూ
సంతానములు తెకతెకలయి తహతహలయి తికమకపడి వడిగుడుసులై
యంతర్జలముల నసుచయములురలి సగము వెలకిలఁబడి చలనమురలెన్.

దుర్మిలా.

ధరణీతనయాహృదయేశ్వర బాణనితాంత మహోగ్ని శిఖావలిచే
వరుణాలయ భాగ్యహజంతుతతి వ్రళయాగతియైనగతిం బొలిచెన్
ధరణిం గన నాశ్రయమందినచోఁ దగ నావదయైనఁ ద దాశ్రితులం
బొరయంగనుమానకయుండునొ దుర్భరముల్ సిలుగుల్ బహులాకృతులై.

కిరీటము.

వారిధియెచ్చటిలోఁతులులోతులు వారకచొచ్చెడియమ్ములచేతను
నేరనిమాదిరి లోవలలోవల నివ్వలుపోనెడి యమ్ములచేతను

తూరినచోటులఁజిక్కనినెత్తురు తూములుకట్టెడు నమ్ములచేతను
దీరిక నూరక నూపిరి లేవఁగఁ దీసుకపోమెడు నమ్ములచేతను. 339

హంసి.

శాతార్చిర్వార్ధ్యాంధుర్యంబుల్ జలనిధిజలములు నలసలఁగ్రాఁగన్
పాతాళస్థప్రాణిశ్రేణుల్ వలవలభరమయి యసువులు వేగన్
యాతాయాతాయాసక్లిష్టానువులయి యలమటఁబడివడి యాదో
వ్రాతంబెల్లన్ వార్వాసంబుల్ వదలి దివమునకుఁ జనగెగురంగన్.

నరేంద్ర.

జ్వాలములై తరంగశిఖరములను వన్నని రేఖగ ధూమ
జ్వాలలు లేచి యల్లుకొని నభమున వల్లులు వృక్షములయ్యెన్
నీల తమాలకాననము విలువన నింగికి లేచెడునట్టుల్
హేలహేలమ్ము క్రొత్తది జలనిధియందుదయించినయట్టుల్. 341

గీ. అడుగు మాడునో పొంగులై యాకసంపుటంచులం దొల్కిపోవునో యన్నయట్లు
పట్టికొని దించుటకునైనఁ బట్టులేక క్షీరభాండమ్మువలె వార్ధి చిందులాడ. 342

గీ. పోయి శేషభోగి మూర్ధంబునందున వెట్టతగిలి పృథ్వి విహ్వలింప
జలదరింప మేను సౌమిత్రి శ్రీరామచంద్రుకరము వూనఁజనునో యనఁగ. 343

గీ. కుండవైన నిడిన కుండలో నున్న వీర్వొదలి మనలఁ గ్రాఁగి మ్రోయునట్లు
పాకవైరి ధాతృలోకంబు లంటుకొన్నట్లు రవము లెసఁగ నచట వెచటొ. 344

క. ఒక మాడువాసన వయఃప్రకరంబులయందునుండి బయలు వెడలునాఁ
దెకతెక లయి వాయుతరంగకములు ఘ్రాణేంద్రియములకడ విలవిలలై. 345

క. అనుపానముకొఱకు జలమ్మును మఱిగి తరుఁగఁ గషాయమును గాంచువిధం
బున రామమూర్తి చూచుచు వననిధి దూరాన నైన వచ్చుటలేకన్. 346

ఉ. కంధిని గాంచి రాఘవుఁడు కన్నొమలందు ముడిన్ ఘటించి కో
పాంధువుగాఁ గ్రమాత్తమయినట్టి ద్వితీయము రత్న భేదన
స్కంధము మాని మూఁడవది కైకొని శోషణమున్ బృషత్కమున్
సంధిలఁజేసి భీమమగు చావమునం దిటులాడెఁ గంధితో. 347

గీ. ఎవనిదొవనితొందరనెఱుఁగవలయువాఁడె వెఱయాతఁడు నెఱుంగవలయు ననుటకు
నాదిదోసము రత్న సంతాననిలయ! విస్వరనిరంత రవ తర్జనస్వభావ! 348

శా. ని న్నింకింపఁగ లోక మెట్లు నడచున్ నీరాకరాపేతమై
యన్నన్ దా నది యెట్లుగా నడచెనో యట్లే క్రుధావంతు లీ
మన్నుం దవ్వకమున్న సాగరులు నీక్ష్మాయున్నదౌ నద్ది లే
కున్నం బ్రాణము పోవునం చనెడు మోహోహో సమూహోద్ధియై.

గీ. ఒక దురభ్యాసమునఁగూడ నుర్విజనము నర్ది లేకున్న బ్రదుకలే మంచుఁ దలఁప
నట్టు లనిపింప వింతయైనట్టి నీటి పాదు వలయునె యక్కఱలేదు సీవు. 350

ఉ. నిన్నింకించిన మించిపోయెడిదిలేనేలేద యేమాత్రమున్
ప్యాన్నాళీక దళాంతరాంతరవన ద్విరాచ్చ లింగంబులో
నున్నాఁడాయన మెచ్చగాఁ దనిపి గంగోర్మిచ్చటాపూర మీ
మన్నుం బల్లము నింపఁగా మరల సంపాదింతు నేఁడెల్లిలో. 351

ఉ. స్వామి ధనుస్సు త్రుంచితిని జానకికోసము సైపు మంచు నే
నేమె యదెప్పుడో యడుగనేవలె రెండును గల్పిచేసెదన్
స్వామి ధనుస్సు లెక్కయిడ జానకికోసము, లెక్కచేసెదన్
నీ మొగ మింత చూచి కమనీయము క్రూరమహోప్రరంచరన్. 352

క. అనునంతఁ గడలి మినుదవ్వున గర్భాలయమునఁ దలుపులు తెఱచిన య
ట్లనిపించిన దేవళమునఁ గనిపించెను దేవతాప్రకాండముహోలెన్. 353

వ. అంత శ్రీరామచంద్రుఁ డతని వార్ధిరాజుగా నెఱింగి యతఁడు వచ్చినతరువాత
సవర్యాహీనతామర్యాదాహేతువై చేతివిల్లున్కిఁ గాంచి యెక్కిడిన శరంబు వదలు
స్థలంబు చింతించి వార్ధికనిష్టమైన చోటఁ బడుఁగాక యని యా యమ్ము
వదలిన. 354

ఉ. ఉత్తరదిక్కునం దుదధి యుమ్మలికింపఁగఁ బావపంకిలో
ద్భత్తులు రాక్షసాళి జలధిం జులుకింతురు దుష్టజంతు మాం
సాత్తి విదూషితంబయిన యాననసీమల వుక్కిలించి లో
కోత్తర పుణ్యభూమి ద్రుమకుల్య యటన్నది యచ్చటం బడెన్.

క. ఆ నీర మెండిపోయెను దానవసంతతులతోడఁ దచ్చురవహ్నిన్
దా నంత కడలితేనికి లోనన్ స్థరియించె శరవిలోడన మెల్లన్. 356

ఉ. మంకెనచెట్టు విచ్చుకుసుమంబులతోఁ జిఱుమల్లి జాజు లి
ర్వంకలఁ గొల్వఁగా నెదురువచ్చినయట్టుల వచ్చి వచ్చి రా
మాంకమునందు సాగర మహోపతి జప్పునిబిడ్డ జాజిపూ
లుంకువనాఁ గవేరసుతయుం గనిపించిరి దేవతాకృతుల్. 357

ఉ. నిస్తులభక్తియై యతిథి నీరజ నేత్రుఁడటంచు నెంచి ద
ర్భాస్తరణంబునం దునిచి యర్ఘ్యము పాద్యము లిచ్చి శీర్షక
న్యస్తకరద్వయుం డినకులాభరణం బమృతాక్షికాంతి యా
పస్తరణంబు నెంచి తన బాణవిదారణ తప్పనెన్నుచున్. 358

గీ. గంగవదములెఱిగి కావేరినిం గాంచి మందహాసవదన సుందరుండు
అంబురాశిపతికి నంజలించుచు సృష్టి ప్రథమమూర్తి నిమ్నుఁ బడసినాఁడ. 359

మ. అనుచున్ సాగరరాజ! నీవు మఱి నా యభ్యర్థనన్ బెద్దమ
న్ననగాఁ జూచితి పిన్నవాఁడనక దిఙ్నాగేంద్ర కుంభస్థలీ

జనితోద్యన్మదదాన వాఃవరిమళస్నానార్ద్రిముద్గాకృతీ!
నిను రప్పింపక తప్పదాయెను రసస్నిగ్ధాఖిలాకారకా! 360

మ: కనలోకోత్తరవాహినీ జగదమోఘస్నిగ్ధ సౌందర్య భూ
మిని గావేరినిగూడఁ దెచ్చితి సముస్మీలద్దయావార్ధివై
పినతమ్ముం గననామె వచ్చినది మీ ప్రేమంబు నాకింత లో
చనభాగ్యంబును బిట్టుగాఁగ సమకూర్చున్ మానసానందమున్. 361

వ. అని మరల గంగానదికిం బ్రణమిల్లి లక్ష్మణునిం జూపి. 362

ఆ. నే నయోధ్యలోన లేనాయె మీకును దగు సపర్య నెఱవందగునె యిచట
రమ్యభోగమూర్తి రత్నాకరుని నిమ్ము శిలలవయి నిషణ్ణుఁ జేసెనాను. 363

శా. అంతన్ సాగరరాజు రాము ననె మర్యాదావధీ! మీరలీ
ప్రాంతమ్ముల్ చనుదెంచినా రని మహాభాగీరథీదేవి తా
నెంతో కోరికఁ జూడవత్తు ననఁగా నేతెంచితిన్ నేనునున్
సంతోసంబడి తానువత్తు ననుచుం జన్దెంచెఁ గావేరియున్. 364

శా. దృప్తారిప్రమదాక్షి బాష్పజలవార్ధీ! రామచంద్రా! పృథి
వ్యాప్తేభోగగనానిలంబులు స్వభావం బేఁ దదాకారుఁడన్
శత్రుంబోలె సమర్థతారహితుఁడన్ స్వామీ! నిరంతోగ్రవా
రాప్తింబొల్చెద వార్వికారుఁడయి మాహాత్మ్యంబు దీపింపన్.

గీ. అమరవాహిని మీయింటి యాడుబిడ్డ మఱియుఁ దన యధికారవుమాటలాడు
నిదియిదియటంచు నే వచియింపవచ్చినాఁడ రఘుకుల రామచంద్రా! కుమార!

మ. నలుఁడ న్నాతఁడు పొల్చు నీదు కపిసేనన్ వాఁడు నిర్మాణ ని
ర్మలశిల్పజ్ఞుఁడు విశ్వకర్మ సుతుఁ డంభశ్రేణి నుంభించెడున్
శిలలన్ నీళ్ళులతేల్చగల్గు వరమిచ్చెన్ వానికిం దండ్రి నీ
ళ్ళులో మున్గకయుండ రాళ్లులను దాల్చున్ దత్కరాధూతములే.

ఉ. వీరుని జూడవచ్చితిని చిన్న మఱిందిని నన్ను మించి కా
వేరి కుమారలక్ష్మణుని వెక్కసపాటు భవద్రిరక్షిషన్
వారక వార్షుకాహముల వల్గదురీకృత నిత్య నృత్యవే
గారభమాణమై కనిన కన్నులు చాలక యుమ్మలించుచున్. 368

గీ. ఇంతవేవు నేన యీ మాటలాడుట యప్పగారు మాటలాడ దనిన
గంగ యనియె నేమికలదు మాటాడగ నన్ని మీరు మాటలాడితి రని. 369

మ. తనపై దాఁచెడు వేళ భక్తిమెయి సీతాదేవి యన్నట్టి వా
క్యనికాయంబు స్మృతింబడన్ దివిజగంగాదేవి నేత్రాబ్జమం

దున ధారామధు బాష్పబిందువులుగా నూల్కొన్న దుఃఖంబునన్
వనజాతాక్షుని కన్ను చెమ్మగిలెఁ దద్వాత్సల్య సంస్పర్శచే. 370

సీ. కౌసల్య మృదుపాదకంజాతముల మ్రొక్కి సెలవు కైకొన్నప్డు చెమ్మలేదు
తండ్రిపోమె నటించు తమ్ముఁడు భరతుండు పిలుగుపొందినయప్డు చెమ్మలేదు
సీతావియోగ రాశీభూతదుఃఖమ్ము చెంగలించినయప్డు చెమ్మలేదు
అల విరాధ కబంధు లాక్రమించిన వేళఁ జెట్ట మూరితిగొన్నఁ చెమ్మలేదు
ఆ. దివిజగంగ కంటిచివరల కన్నీరు చినుక రాముకనులు చెమ్మగిల్లె
నని సుమిత్రబిడ్డ యంభోజలోచనామరకృపీట తత్ప్రమహిమ నెంచె. 371

క. శ్రీదయితుని తత్ప్రముల్లోఁ బాదము కరుణాగుణంబు పావిత్ర్యంబున్
వే దివిజగంగవలె నుత్పాదించెను వాని స్వామి హ్రాలేయాద్రిన్. 372

వ. అంత సాగరరాజు పోయివత్తునన నన్యోన్యం బందఱు నమస్కారంబులఁ బూదా
భివందనములఁ బ్రాంజలుల మందహాసంబుల వినయసూచి నయనకాంతుల నొక
రొక్కరి వదిరి సౌమిత్రి వారిని సముద్రంబున మోఁకాటి లోఁతువఱకు సాగ
నంపి తిరిగివచ్చిన నతనిం గాంచి శ్రీరామచంద్రుం డిట్లనియె. 373

గీ. ఆత్మవతిఁ దూల్చినానని యప్పగారు కోపపడునంచు నెంచితి నాపె జగద
ధీశ్వరకృపాగుణైక సాహిత్యమూర్తి యొక్క మాటయు ననలేద యోయి చూడు.

క. నా రాతి గుండెతనమును నేరవు నాగంగఁ జూచి నీరయిపోతిన్
వారాశిలోని నీరము నీరా! యీ గంగలోని నీరమె నీరా! 375

ఆ. మఱియు ఋష్యశృంగమౌనినిఁ బట్టి నే గౌరవింతు నప్పగారి శాంతఁ
బరమురాలు దివిజభాగీరథింబట్టి గౌరవింతు బావగారి జలధి. 376

వ. అవు డొడ్డున నిలుచుండి చూచుచున్న నల నీలాది వానరసేనావతులలో సాగర
రాజు నలునిం బిలిచి యతనితో మాటాడుచుఁ గడలి మిన్నునఁ గొంతదవ్వపోయి
యంతర్హితుండుగా నలుఁడు తాను సముద్రముజల మధ్యంబున మున్కిగాంచి
యీఁదికొం చొడ్డునకువచ్చి నవ్వుచు సముద్రవతి మాట లందఱుకుండెప్పి
యందఱుం గలసి శ్రీరామచంద్ర దర్శనంబు చేసిన నలుం డిట్లనియె. 377

శా. నాకుం దోఁచగలేద నీ వడుగనైనన్ లేద వారాశి వ
న్నాకారంబుగఁ జెప్పినంత స్మృతిమార్గాయాతమై యొప్పెన
య్యా! కంధిన్ గిరిరాజియుం దరునమూహాం బూని నిర్మించెదన్
గా కీ సేతువుమీఁదుగాఁ గపిచమూకాండంబు లంకంజనున్. 378

క. వదియోజనముల వెడలువు త్రిదశవిరోధివతి దైన దేశముదాఁకన్
గదియించెద వంతెన వృక్షదృషత్సంతానఘటన సత్యముగాఁగన్. 379

చ. దెసకక జవ్వ జవ్వనక బీటులు విచ్చక యూగులాడకన్
ముసరి మహోశనుల్ కపిచమూతతి దూఁకిన నైన యాడకన్

కసిబిసిగాకయున్ జరణఘాతములం బడి రాళ్ళకోపు వె
క్కసమునగఁ బోటియై బిగువు కగ్గక మొగ్గక బండలెత్తినన్. 380

గీ. తిరిగివచ్చెడు నప్పుడు దితిజరాజ రథతురగకుంజరములతో రామవచ్చుఁ
దత్పదాఘాతచక్రసంధాభ్రమణముత్పరఁ దిరస్కృతిసేయు మంథరత కలుగ. 381

చ. మనవని తీరినన్ జలధిమంథరగర్భమహోవయో నిబం
ధనమున శ్రద్ధయున్ నడలినన్ యుగముల్ భవదీయ సేతుబం
ధనకృతచిహ్నముల్ చెడవు నా రచనావటు శిల్పపాటవం
బనితరమై త్రికాలనిబిడాచ్ఛయశోనవమూర్తి! మత్ప్రభూ! 382

ఆ. కోటిమందియైన కోఁతు లందిచ్చెడు కొండ లట్టు విట్లు రెండు చేతు
లాడినట్లు లేనియట్లుగా నిర్మింతు నీవు బాణచయము నెఱవునట్లు. 383

వ. అంత శ్రీరామచంద్రునివద్ద నెలవు తీసుకొని నలాదులు సముద్ర తీరంబు చేరిన నందఱు సేతునిబంధన యెట్లు చేసెద వని యడుగ నలుండు నడచుచు మందమందహాసంబుల మీర చూతురుకదా యంచు నాలోచించుచు నడుమ నడుమ నిట్లు చెప్పందొడంగె.

గీ. అఁ కలము లుంచి వై మట్టియండ లదిమి మిద్దెలకుఁ బైనికప్పు నిర్మించినట్లు
ఘోరకాంతారవృక్షముల్ కూర్చి తొలుత మహిత శిలలను బైని సమర్పవలయు.

క. సులభముగఁ దేలుఁ దరువులు జలములపైఁ బెట్టవచ్చు శైలము లైనన్
జలయానపాత్రలం దేన్గుల నెక్కించినవిధానఁ గొంకక బిట్టున్. 386

చ. ఎగుడు దిగుళ్ళు కోణములు నెంతయుఁ గోసలు మీ రగల్చి వా
రగ దిగఁదన్ని తెచ్చిన ధరాధర శేఖరముల్ లతాతరు
స్థగితములై సమత్వమును దాల్చు బయోనిధి నేలవాలుగా
దిగఁబడకుండ వానరవధీనముగా సుఖయాన యోగ్యమై. 387

శా. నా కేవో తెగవచ్చు చున్నవి నిరంతం బైన యూహల్ సుశి
క్షాకల్పోక్తములైనయట్టివి స్ఫురితంగైకొన్న చందంబునన్
వాకుం దండ్రివరంబె, నేర్చినదియైనన్ లేద యే కొంచెమున్
లోకం బిద్ది పరంపరామతిధురాశ్లోకంబు ధారాస్థితిన్. 388

వ. కొంతదూరం బిట్లు నడచి యొకచో పాఠాత్తుగ్గా నిలిచి యెగిరి గంతువైచి యందఱుం గాంచి నవ్వి చిటికవైచి వదక మంతయుఁ గుదిరినది. సేతు వంతయు నిర్మించితిని. ఇంకఁ బ్రారంభింతము నాల్గయిదు దినములకంటె నెక్కువ పట్టదు. 389

గీ. ధాత్రిధర యొక్కఁడిచటు నాధారవరచి తూగి యీ సేతు నిర్మితి పాగవలయు
లంకలో నొక్కశైలంబు లంకెయిడుదు రంధురం డయిపోమె నిర్మాణ మనఁగ.

వ. సమూలంబు వెకలింపఁబడినట్టివియు బోదలయం దగిలింపఁబడినవియు వెళ్ళునఁ దన్నగా నడిమికిఁ జీలినట్టివియునైన యనేక పాలాశ్వకర్ణధవవంశకుట జార్జున తాల తిలక తినిశ బిల్వ నవ్వవర్ణ కర్ణికార చూతాశోకవృక్షముల చేతఁ ద్రాల దాడిమ నారికేళ విభీతక వకుళ ఖదిర నింబాదితరు సమూహంబులచేతను వేల్పుమొత్తె దువలు సావిత్రిగౌరిదేవీవ్రతోద్యాపనంబు చేసినవడువున మహాసాగరం బునఁ దెప్పలై యూగుచుండ. 391

చం. ఒకఁ డొకడున్ మహోగ్రులు లయోగ్రమహోశ్వసనాభులైన ది
వ్యకవులు భీమసాంద్రవనిఖిలాళువి నంగతసర్వవృక్షముల్
వెకలిచి వార్ధిలో వినరివేయగ నంచెలమీద దోఁచెఁ బ్రా
యికముగ దక్షిణావథము సీఁకలుతీసిన కోడిపోలికన్. 392

సీ. తలపాగ కొన లయానిలవేగమునఁజేసి యెగిరిపోయెడు నంచు నెంచెనొకఁడు
వక్షవాతముచేతఁ బార్శ్వమ్ము పార్శ్వమ్ము వే మయిపోయెనో యెఱుఁగ డొకఁడు
మును శతారముచేతఁ దునిఁగిపోయిన తొక్క లెవ్వ వచ్చె నటంచు నెంచె నొకఁడు
ఇలమొండెముండగాఁ దలమింటిలోనెట్టులెగురుచున్నదో తాన యెఱుఁగ డొకడు
గీ. కపివరుల పాదదాహా విక్రమమువలన నవహారింపఁగఁబడిన వింధ్యాటవీ మ
హా ధరాధరేంద్రచయంబు ప్రాణనిష్క్రమణము వేఁడల జీవులమాదిరిగను. 393

వ. అట్లు నిర్మింపఁబడినసేతువు తొలినాఁడు వదునాల్గుయోజనంబులు మలినాఁడు నిర్వదియు మూఁడవనా డిరువదియొకటియు నాల్గవ నాఁడిర్వది రెండుఁ దుదినాఁడు మువ్వదిమూఁడు యోజనంబులుగా లంకాతీర మహోవర్వతం బొక్కఁడా దెన లంకెగా నిర్మింపబడి.

గీ. పానుమ వ్రతియోజనంబున నాకసమున కెగురుచు శతాశని నిపాతముగను దూఁకి
గట్టి చూచి నరే యనఁగా నలుండు మించుకనుల నాతనిఁ గొఁగిలించుకొనియె.

గీ. సకల దైతేయ దానవ్రచండముగను జముండు దక్షిణహస్తమ్ము చాచె ననఁగ
క్ష్మాధ్రకర్కశవల్లి లోమంబుగాఁగ నల వినిర్మిత సేతుబంధనము బొలిచె. 396

గీ. వామశర తాడనము సాగరమ్ము మేన గండెకట్టి తేలిన దనంగా నముద్య
దశ్మనిచయ ధాతూజ్జ్వలదరుణిమముగ నలవినిర్మితసేతుబంధనము బొలిచె. 397

వ. అంత హనుమదంగద భుజస్కంధారూఢులయిన రామలక్ష్మణులతో మరల వాన రచమూవ్యూహంబు దశయోజన చతురశ్రము వరిణావ్రచండమయి యర్ధదినం బున సాగరతరణం బాచరించి లంకాతీరమ్మునఁ దీరమ్ములేని చమూసాగరంబు సింహనాదఘోర రావంబు నుత్సాహాలంఘన తరంగనాట్యంబు రక్తస్రిరస్కార వరీహాసఫేనంబు గగనవ్రసారిత పుచ్ఛసమిత్యుద్ధీన మకర మత్స్యంబు ముఖారు ణీమ స్వీకృత సాంధ్యరాగంబుగా.

సీ. ప్రళయానిలము వీచె వసుధ ప్రకంపించెఁ బృథ్వీరూహంబులు వెల్లగిల్లెఁ
బర్వతాగ్రమును వేవథువందె మేఘముల్ నిర్భరమాంసశోణితము గురిసె
సాంధ్యకాలము రక్తచందన సంకాశమయ్యె సూర్యునియందు నగ్ను లురలె
రజనీపతియుఁ గృష్ణరక్తాంశు వర్యంతుఁడయ్యెఁ దారకలు ధూమాంశులయ్యెఁ
గీ. గాకములు శ్యేనములు గృధ్రకాండములును నేలపారుగ నేగె ధూర్జనదములుగఁ
బర్వె వఱుడులు భీతముల్ సర్వపూర్వసుర కపీశ్వర నాశనసూచకముగ.

ఉ. ఆతల దానవప్రభువులందఱు వానినిఁ గాంచి వానరో
త్పాతములంచు నెంచి బహుభంగుల హోనము లాచరింపగా
నీతల వానరప్రభువు లెల్లరు వానినిఁ గాంచి దానవో—
త్పాతములం చెఱింగి బహుభంగులఁ దాండవమాచరింపఁగా. 400

శా. సీతాజానియు దానవేంద్రువురి గాంచెం గాంచి వల్మాఱు ము
న్నేతత్పట్టణమున్ దహించినటు లూహించెన్ మఱింజూచి తా
నే తత్పట్టణమున్ దహింతునని లో నెంచెన్ మఱింకెన్నో సా
ర్వేతజ్ఞానకి విప్రయోగశిఖి సాహిత్యైకధారాస్రుతిన్. 401

ఖం డాం త ము

మ. ఇదిగో! సుందరకాండమోయి! యభవా! హీరాచ్ఛలింగంబ! నా
యెదలో నుంచిన దీపమా! పులకితహ్రీమగ్న హృద్యారసా
రద! నా గుండియ రామభూర్జటులతో రాపిళ్ళుగాఁ బెట్టిన
ట్టిది కైకోవె! సురావగాంబు వరిపాటీజాటకోటీ! శివా! 402

క. మనసును నీకై వెచ్చించినవారికి ముక్తి చెందుఁ జెందదు పోనీ
ధనమును గీర్తికి వెచ్చించినఁ దప్పక స్వర్గసుఖము చెందించు శివా! 403

గీ. దీని విన నెంచినట్టి ముక్తీలతేఁడు ప్రభృతి శ్రోతల కిడుమయ్య స్వర్గసుఖము
నింక నాముక్తిమాట పోనీ!శివా!లయాంతమునకేని నేమనీవగుట కలదు. 404

శా. నా యనినట్టి మాట యిది నమ్మగఁజాలరభక్తులౌ జనుల్
పాయఁగరానియట్టి భగవంతుని భావన వెద్దకొండ బ
ర్వె యెదఁ గూరుచున్నయది యాపెనుభారముచేతఁ గ్రుంగెదన్
జేయుదు నిత్యభక్తజనచేతనశక్తికి నంజలుల్ శివా! 405

చ. వదివదివీడు నన్ను నెద భావన సేసెడు నంచు నీవు సుం
తదయన వచ్చి నాదునెడఁదం జరియింతువు కొంతసేపు నీ
పాదలికావేళ నేమి యయిపోదునొ యంచు భయంబు పుట్టెడున్
గదిలెడు జీవభావము వికారము సైతము మాన్పవే శివా! 406


చామరము.

మామకీన భావవార్ధి మందరాయితాకృతీ!
సామినేత్రమందహాస సత్కృపానతాకృతీ!
కోమలాదికన్యకా నిగూఢనార్ధచితాకృతీ!
భామనోజ్ఞ భక్తిదీనభావనావరిష్కృతీ! 407

శంభువృత్తము

శ్రితహృత్పద్మాంతర సంస్పందాయిత రేఖా విజ్ఞేయాకారా!
క్షితిభృత్కన్యాధర కాంతిశ్రీ వివశీ భూతాంతర్వ్యాపారా!
ప్రతనుప్రాణాంతరవర్తీ! భ్రూనతవల్లీ రేఖోద్య త్పుష్పా!
వ్రతసంవిద్వేదన మర్మప్లావిత భక్తాళీ నిర్యద్భాష్పా! 408

ఓం తత్సత్



SRIMAD RAMAYANA KALPAVRUKSHAMI

Jnanapith Award Book (Telugu 6 Volumes

SUNDARA KANDAMU 5th Volume

by VISWANADHA SATYANARAYANA



1895 - 1976

VISWANADHA PUBLICATIONS

Viswanadha Puram

Maruthinagar - VIJAYAWADA-520 004.